ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 43 సంచిక : 5 అభివృద్ధి మాసపత్రిక మార్చి 2015 ₹ 20

ప్రత్యేక సంచిక

# కేంద్ర బడ్జెట్ 2015 -16

**ప్రపంచ ఉత్పాదక కేంద్రంగా భారతదేశం**
అమితాబ్ కాంత్

**బడ్జెట్ 2015-16 అభివృద్ధి, ఉపాధి, సంక్షేమంపై ప్రభావం**
డి.కె. శ్రీవాస్తవ

**మహిళా దృక్కోణంలో కేంద్ర బడ్జెట్**
సీత. ఎం

**ఆర్థిక సర్వే కేంద్ర బడ్జెట్‌కు నడుమ**
అశిమా గోయల్

**రైల్వే బడ్జెట్ ప్రగతిపథాన నూతన ఒరవడి**
జి. శ్రీనివాసన్

ప్రత్యేక వ్యాసం
**14వ ఆర్థిక సంఘం సిఫార్సులు : సమాఖ్య స్ఫూర్తికి నిదర్శనం**
ప్రభాకర్ సాహూ



విశేష వ్యాసం
**జాతీయ నైపుణ్యాభివృద్ధి పథకం : ఓ ముందడుగు**
స్వదేశ్ సింగ్

# కేంద్ర బడ్జెట్ 2015-16 : ప్రాధాన్యాలు

- **ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం**

❖ **ముద్రా బ్యాంక్**

► మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ రీఫైనాన్స్ ఏజెన్సీ(ముద్రా) బ్యాంక్ ఏర్పాటు చేసి సూక్ష్మ యూనిట్ల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సహం కల్పిస్తారు. ► ఈ బ్యాంక్ ప్రధాన మంత్రి ముద్రా యోజన క్రింద సూక్ష్మ-రుణ సంస్థలకు రుణాలు అందిస్తుంది. ► దీనికిరూ.20వేల కోట్ల కార్పస్ ఫండ్‌తో పాటు, రూ.3 వేల కోట్ల రుణ గ్యారంటీ కల్పిస్తారు.

► ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులకు రుణమంజూరులో ప్రాధాన్యత.

❖ **నీతి ఆయోగ్‌లో అటల్ ఇన్నోవేషన్ మిషన్ ఏర్పాటు**

► నవకల్పనలకు, ఆర్ అండ్ డి మరియు సాంకేతిక పరిశోధనలకు ఊతమివ్వడానికి అంతర్జాతీయ స్థాయి విద్యావేత్తలు, పరిశోధకులతో ఒక వేదిక తయారు చేయడం. ► ప్రపంచస్థాయి నెట్‌వర్క్ ద్వారా నవకల్పనల కూడలిని ఏర్పాటు చేయడం. ►దీని కోసం రూ.150 కోట్లతో నిధి ఏర్పాటు.

❖ **సేతు(ఎస్.ఈ.టి.యు)**

► సేతు(స్వయం ఉపాధి మరియు నైపుణ్య వినియోగం)అనే యంత్రాంగం ఏర్పాటు. ► సాంకేతిక-రుణ, రూపకల్పన మరియు సౌకర్యకల్పన కార్యక్రమం ద్వారా సాంకేతికతతో కూడిన స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించడం. ►దీని కోసం నీతి ఆయోగ్‌లో రూ. వెయ్యి కోట్ల నిధి

- **సామాజిక భద్రత కార్యక్రమాలు**

ఈ బడ్జెట్‌లో వివిధ అంశాలను జోడించడం ద్వారా దేశవాసులకు సార్వజనీన సామాజిక భద్రత కల్పించబడింది. ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, పేదవారికి ప్రయోజనం చేకూరనున్నది.

❖ **ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన**

► కేవలం ఏటా రూ.12ల ప్రీమియంతో రూ.2 లక్షల వరకూ ప్రమాద బీమా ప్రయోజనం. ► అటల్ ఫించన్ యోజన ద్వారా ప్రీమియం, చందా, కాలాలను ఆదారంగా చేసుకుని పింఛను చెల్లిస్తారు. ► లబ్ధిదారుని ప్రీమియం రూ.వెయ్యికి లోబడి ప్రభుత్వం 50శాతం ప్రీమియంను తన వాటాగా ఐదేళ్లపాటు ఏటా చెల్లిస్తుంది. ఈ చెల్లింపు 2015 డిసెంబర్ 31 వరకూ తెరచిన బ్యాంక్ ఖాతాలకు వర్తిస్తుంది. ► ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా ఏడాదికి రూ. 330 రూపాయల ప్రీమియంతో సహజంగా లేదా ప్రమాదం కారణంగా వ్యక్తి మరణిస్తే రూ.2 లక్షల వరకూ చెల్లిస్తారు. ఇది 18 నుంచి 50 ఏళ్ల వయస్సువారికి వర్తిస్తుంది. ► ఎవరూ క్లయిం చేయని రూ. 3 వేల కోట్ల డిపాజిట్లు పిపిఎఫ్ ఖాతాకు బదిలీ, రూ.6 వేల కోట్లతో ఈపిఎఫ్ కార్పస్ నిధితో సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా వృద్ధులు, పేదరిక రేఖకు దిగువనున్నవారికి ప్రీమియంల చెల్లింపులకు సబ్సిడీగా వినియోగిస్తారు. దీని మీద మార్గదర్శకాలను త్వరలో విడుదల చేస్తారు. ► పేదరిక రేఖకు దిగువన ఉన్న వృద్ధులకు వినియోగపడే పరికరాలు, ఉపకరణాలకు ప్రత్యేక పథకం ► సమగ్ర విద్యా-ఉపాధికై నయీ మంజీల్ పథకం ద్వారా స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ లేని మైనార్టీ యువకులకు ఉపాధి కల్పన.

- **మౌలిక సదుపాయాల కల్పన**

► నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్(ఎన్ఐఐఎఫ్) ద్వారా ఏటా రూ.20 వేల కోట్ల కల్పన.దీని ద్వారా ఐఆర్ఎఫ్‌సి మరియు ఎన్‌హెచ్‌బి లాంటి మౌలిక సదుపాయాల కల్పనా రుణాలను అందించే సంస్థలకు ఆర్థిక చేయూతను అందిస్తారు. ► రైల్వే, రోడ్లు మరియు నీటిపారుదల రంగాలకు చెందిన పథకాలకు పన్ను రహిత మౌలిక సదుపాయాల బాండ్లు విడుదల ► ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా అమలయ్యే మౌలిక సదుపాయాలకు జవసత్వాలు కల్పించడానికి, వాటి అమలులో ఉన్న రిస్క్‌ను భరించడం.

- **నైపుణ్యాభివృద్ధి**

► నైపుణ్యాభివృద్ధి,ఔత్సాహికపారిశ్రామికవేత్తల మంత్రిత్వ శాఖ ద్వారా జాతీయ నైపుణ్య సంస్థ ఏర్పాటు. ► ఈ సంస్థ ద్వారా వివిధ మంత్రిత్వ శాఖల్లో ఉన్న 31 నైపుణ్య కౌన్సిల్స్ ద్వారా నైపుణ్యాభివృద్ధికి సమగ్ర నియమాలు రూపొందించడం. ► గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడానికి **దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌషల్ యోజన.** దీనికై రూ.15 వేల కోట్లు కేటాయింపు. ఈ నిధులను డిజిటల్ వోచర్ ద్వారా విద్యార్థుల ఖాతాకు నేరుగా జమచేస్తారు. దేశంలో 70 శాతం గ్రామీణ జనాభా వ్యవసాయంపై ఆధారపడుతుండగా, దీనిలో గ్రామీణ యువత ఉద్యోగిత పెంచడం. ► పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించడానికి నిరంతర నిధులు అందించడానికి ఐటి ఆధారిత విద్యార్థి ఆర్థిక సహాయ సంస్థ ద్వారా స్కాలర్‌షిప్పుల పర్యవేక్షణ. అలాగే ప్రధాన మంత్రి విద్యా లక్ష్మి కార్యక్రమం ద్వారా ఉన్నత విద్యకు రుణాల అందజేత. ఇది నిధుల లేమితో ఉన్నత విద్యకు దూరమైన విద్యార్థులకు ప్రయోజనకారిగా ఉంటుంది.

*మిగతా 71వ పేజీలో*

ISSN : 0971-8729

సంపుటి : 43 సంచిక : 5

మార్చి 2015

# యోజన

చీఫ్ ఎడిటర్ : దీపికా కచ్చల్
సీనియర్ ఎడిటర్ : విజయకుమార్ వేదగిరి
ఎడిటర్ : షఫీ మహమ్మద్

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా
కవర్ డిజైన్ : గజానన్ పి. ధోపే
e-mail : yojana_telugu@yahoo.co.in

*ఆనోభద్రాః క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...

1. కేంద్రబడ్జెట్ 2015-16 : ప్రాధాన్యాలు 2
2. విషయసూచిక 3
3. సంపాదకీయం 4
4. కేంద్ర బడ్జెట్ 2015 5
పత్రికా సమాచార కార్యాలయం
5. బడ్జెట్ 2015-16 అభివృద్ధి, ఉపాధి, సంక్షేమంపై ప్రభావం 9
డి.కె. శ్రీవాత్సవ
6. ప్రపంచ ఉత్పాదక కేంద్రంగా భారత దేశం 13
అమితాబ్ కాంత్
7. మహిళా దృక్కోణంలో కేంద్ర బడ్జెట్ 17
నీత. ఎం
8. 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు: సమాఖ్య స్ఫూర్తికి నిదర్శనం 21
ప్రవాకర్ సాహూ
9. ఆర్థిక సర్వే, కేంద్ర బడ్జెట్‌కు నడుమ 24
అశిమా గోయల్
10. బడ్జెట్ పూర్వ కథాకమామీషు 28
ప్రొ. రవీంద్ర హెచ్ ధోలకియా
11. రైల్వే బడ్జెట్ ప్రగతి పథాన నూతన ఒరవడి 31
జి. శ్రీనివాసన్
12. దర్పణం 33
యోజన సంపాదకవర్గం
13. విజ్ఞాన విపంచి 35
ప్రాతూరి పోతయ్యాశర్మ
14. ఆశలకు ఎర్ర జెండా, ఆచరణకు పచ్చజెండా : రైల్వే బడ్జెట్ 39
ములుగు రాజేశ్వరరావు
15. భారతదేశంలో ఆర్థిక - పన్నులవ్యవస్థ - కేంద్ర బడ్జెట్ 2015-16 41
రోహిత్ జ్యోతిష్
16. జాతీయ నైపుణ్యాభివృద్ధి పథకం : ఓ ముందడుగు 45
స్వదేష్ సింగ్
17. మహిళా భద్రత : ఒక పరిశీలన 50
సైదులు పోలం , డా॥ కె. ఐలయ్య
18. సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా తొలి సంపూర్ణ తెలంగాణ బడ్జెట్ 52
గుజ్జుల ధనలక్ష్మి
19. నూతన స్వప్నాలు, సరికొత్త సవాళ్లు- ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2015-16 56
గుజ్జుల స్వాతి
20. గనులు, పర్యావరణ వికేంద్రీకరణలో స్థూల ఆర్థిక విధాన పునరుద్ధరణ : బడ్జెట్ 2015-16 59
లేఖా చక్రవర్తి, సాహిల్ రావ్‌గోత్రా
21. చమురు ధరల నిర్ణాయక అంశాలు 62
డా. హిరణ్మయి రాయ్, ప్రొ. అనీల్ కుమార్, విజయ్ షెకావత్
22. కేంద్ర బడ్జెట్ : పరిశుభ్ర భారత్ స్వప్నం 65
పత్రికా సమాచార కార్యాలయం
23. రాష్ట్రాల దయాదాక్షిణ్యాలపైనే వ్యవసాయం 67
భువన్ భాస్కర్

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 100/- 2 సంవత్సరాలకు - రూ. 180/- 3 సంవత్సరాలకు - రూ. 250/-**

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డరు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా :** ఎడిటర్, యోజన (తెలుగు),10-2-1, ఎఫ్‌డిసి కాంప్లెక్స్, మహావీర్ హాస్పిటల్ ఎదురుగా, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ - 500 028 ఫోన్ : 23315288, 23314823

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు

# అదివో అల్లదివో

ఎంతో ఎదురుచూసిన ప్రస్తుత ప్రభుత్వపు పూర్తి సంవత్సర బడ్జెట్ మన ముందుకు వచ్చింది. అయితే, అందరూ అనుకున్నట్లు ప్రజాకర్షక పథకాలకు కాక, దేశంలో పెట్టుబడులు,వృద్ధి రేటును పెంపొందించే తీరులో అనేక చిన్న, మధ్య తరహా చర్యలకు ఈ బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. ప్రపంచంలో అత్యంత వేగంగా ఎనిమిది శాతం వృద్ధి రేటుతో ముందుకు దూసుకుపోతున్న మన ఆర్థికవ్యవస్థలో ఈ రేటును ఇలాగే కొనసాగించే దీర్ఘ కాలిక చర్యలను ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ప్రభుత్వ సమ్మిళిత వృద్ధి విధాన దిశగా, దేశ ప్రగతిలో ప్రజల పాత్రను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగు పరిచే దిశగా చర్యలను ప్రతిపాదించారు. ఈబడ్జెట్ ప్రధానంగా, జీవనోపాధి అవకాశాల పెరుగుదలకూ, పెట్టుబడుల అవకాశాల పెంపుకూ, మరో వైపు సమర్థమైన సామాజిక భద్రతను మరింత పటిష్ఠ పరిచే చర్యలకు ప్రాధాన్యమిచ్చింది.

నూతన పెన్షన్ పథకంలో పన్ను శ్లాబును లక్షన్నర రూపాయలకు పెంచడం, ఆరోగ్య బీమా పన్ను మినహాయింపు పరిమితిని 25వేల రూపాయలకు పెంచడం, నిరుపేదలకు కనీసం రెండు లక్షల రూపాయల జీవనబీమా సౌకర్యం కల్పించే ప్రధాన మంత్రి సురక్ష బీమా పథకం, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా పథకం వంటి నూతన చర్యలను ఈ దిశగా ప్రకటించింది. మహిళల భద్రత పై మరింత శ్రద్ధ పెడుతూ, నిర్భయ నిధికి 2015-16 సంవత్సరానికి వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించారు. దేశంలో అధిక సంఖ్యలో ఉన్న యువజనుల శక్తి సామర్థ్యాలను వినియోగించుకునే ఉద్దేశ్యంతో, వారికి మరిన్ని ఉపాధి అవకాశాలను ప్రోది చేసే దిశగా చర్యలను ప్రకటించించారు. ప్రతి విద్యార్థికీ గరిష్ఠంగా ఐదు కిలోమీటర్ల దూరంలోనే మాధ్యమిక పాఠశాల అందుబాటు, వారి సాంకేతిక నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు ప్రత్యేక విద్యాలయాలు, 'నయీ మంజిల్ (నూతన గమ్యం)' పేరుతో అల్ప సంఖ్యాక వర్గాల యువతకు విద్యా, జీవనోపాధి రెంటినీ కల్పించేందుకు ఒక పథకాన్నీ, సూక్ష్మ స్వయం ఉపాధి సంస్థల పరిపుష్టికి Micro Units Development Refinance Agency, MUDRA బ్యాంక్ ఏర్పాటు, దీని ద్వారా, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు ప్రాధాన్యమిస్తూ, సూక్ష్మ సంస్థలకు ఆర్థిక సహాయం, స్వయంఉపాధిలో నైపుణ్యాలను పెంపొందించేందుకు, Self-Employment and Talent Utilization, (SETU) పథకం మొదలైనవి ఉన్నాయి. అలాగే, ఈ నైపుణ్యాల మెరుగుదల విషయంలో తగిన సాంకేతిక సహాయాన్ని అందించేందుకు జాతీయ నైపుణ్య అభివృద్ధి మిషన్ (ఎన్ఎస్‌డిఎం) ను ఏర్పాటు చేస్తారు.

'మేక్ ఇన్ ఇండియా'పథకానికి మరింత ఊపునిచ్చేవిధంగా తయారీ/ఉత్పత్తి సంస్థల ఏర్పాటును మరింత సులభ సాధ్యం చేస్తూ, అనేక చర్యలను ఈ బడ్జెట్ ప్రతిపాదించింది. GAAR (General Anti Avoidance Rules) నియమావళిని తోసిరాజని, వచ్చే నాలుగు సంవత్సరాలలో కార్పొరేట్ పన్నును 30 శాతం నుండి 25 శాతానికి తగ్గించే విధంగా పన్ను విధానాన్ని మరింత హేతుబద్ధం చేశారు. ఫలితంగా దేశం మొత్తానికీ ఒక ఆశావాహ వాతావరణాన్ని కల్పించినట్లయింది. రానున్న ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండీ దేశమంతటా అమలుకానున్న ఒకే విధమైన అమ్మకపు పన్ను విధానం వలన ఇంతవరకూ కలవరపెడుతున్న లోపాలు తొలగి, స్థూల దేశీయోత్పత్తి వృద్ధికి మార్గం సుగమమవుతుంది. వ్యాపార అనుమతుల మంజూరు విధానాన్ని మరింత హేతుబద్ధం, డిజిటలైజ్ చేసి మన దేశంలో ఏదైనా వ్యాపారం చేయాలనుకునే వారికి అనుమతులను మరింత సులభ సాధ్యం చేస్తారు. ఈ చర్యలన్నింటీనీ పరిపుష్టం చేయడానికి మౌలిక రంగానికి కేటాయింపును మరో రూ. 70వేల కోట్లను పెంచారు. అంతేకాక, రూ. 20వేల కోట్ల వార్షిక కేటాయింపుతో జాతీయ పెట్టుబడి మౌలిక నిధి (National Investment Infrastructure Fund, NIIF) ఏర్పాటుతో పాటు, రైలు, రోడ్ రవాణా, సాగునీటి రంగాలకోసం పన్ను లేని మౌలిక బాండ్లను ప్రవేశపెట్టారు. అదే విధంగా నిరుపయోగంగా పడి ఉన్న నిధులను ప్రధాన ఆర్థిక స్రవంతిలోకి తేవడానికి కూడా ప్రభుత్వం అనేక చర్యలను ప్రకటించింది. Gold Monetization పథకం, ద్వారా మన దేశంలో అనుత్పాదకంగా ఉన్న అపార స్వర్ణ నిక్షేపాల విలువను సద్వినియోగం చేసుకునేందుకు సావరిన్ గోల్డ్ బాండ్లను ప్రవేశపెట్టారు. బంగారు నాణేలను ప్రవేశపెట్టడంతో బంగారం పై పెట్టుబడులను ఉత్పాదక పెట్టుబడులుగా మార్చడానికి వీలవుతుంది. నల్ల ధనాన్ని అరికట్టేందుకు మరింత పటిష్ఠ చర్యలను ప్రస్తావిస్తూ ఆర్థిక మంత్రి నల్ల కుబేరులకు/పన్ను ఎగవేతదారులకు జరిమానాను 300శాతం పెంచుతూ, పది సంవత్సరాల కఠిన కారాగార వాసాన్ని కూడా తన బడ్జెట్‌లో ప్రకటించారు. సంపద పన్నును పూర్తిగా రద్దు చేస్తూ, సంవత్సరానికి ఒక కోటిరూపాయలు కన్నా అధిక ఆదాయం ఉన్న వారికి అదనంగా మరో రెండు శాతం సర్చార్జ్‌ని పెంచారు. బడ్జెట్ లోటును పూరించడానికి ఆర్థిక మంత్రి వ్యక్తిగత సేవ పన్నును ప్రస్తుతమున్న 12.36 శాతం నుండి 14 శాతానికి పెంచాలని ప్రతిపాదించారు. ఈ నిర్ణయం అనేక విమర్శలకు గురయినా, ఒక సారి సవరించిన సాధారణ అమ్మకపు పన్ను విధానాన్ని అమలుచేస్తే, మరింత హేతుబద్దీకరించబడుతుంది.

చివరగా, మొత్తం దేశ ప్రగతిలో రాష్ట్రాల పాత్రకు అధిక ప్రాధాన్యమిచ్చి, కేంద్ర రాబడిలో రాష్ట్రాల వాటాను ప్రస్తుతమున్న 32 శాతం నుండి 42 శాతానికి పెంచుతూ, 14 వ ఆర్థిక సంఘం సిఫారసును ఆమోదించారు. దీనివల్ల రాష్ట్రాలకు స్థానిక ప్రాధాన్యమున్న పథకాల అమలుకు మరింత వెసులుబాటు ఉంటుంది. మొత్తం మీద, ప్రజల దీర్ఘ కాలిక సంక్షేమానికి మార్గం సుగమం చేస్తూ, ప్రతి భారతీయుని జీవన ప్రమాణాలనూ మరింత మెరుగు పరుచుకోవడానికి ఈ బడ్జెట్ ను ఒక ఖచ్చితమైన ఆశావాహ పత్రంగా చెప్పవచ్చు. ■

# కేంద్ర బడ్జెట్ - 2015

ఆర్థిక సంవత్సరం 2015-16కి ఎన్‌డిఎ ప్రభుత్వ పూర్తిస్థాయి సాధారణ బడ్జెట్‌ను అరుణ్ జైట్లీ లోక్‌సభకు సమర్పిస్తూ భారత్ అన్ని రంగాల్లో మరింత ఉన్నతస్థాయికి ఎదుగుతుందనీ, యావత్ ప్రపంచం జోస్యం చెబుతోందని తమ బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. పేర్కొన్నారు. మన రూపాయి 6.4శాతం బలపడుతుందని చెప్పారు.

గత కాలంతో పోలిస్తే దేశ ఆర్థిక వాతావరణం అత్యంత సానుకూలంగా ఉందని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి అభివృద్ధి ఫలాలను సామాన్య ప్రజలకు అందించడం ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని ఆర్థికమంత్రి వివరించారు.

2015-16 సంవత్సరానికి ఆర్థిక లోటు లక్ష్యాన్ని 3.9శాతంగా ప్రభుత్వం ప్రతిపాదిస్తోందని, 2016-17లో ఇది 3.5శాతానికి, 2017-19లో 3 శాతానికి తగ్గుతుందని అరుణ్‌జైట్లీ పేర్కొన్నారు. వస్తు సేవల పన్ను వచ్చే సంవత్సరం నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు.

సబ్సిడీలకు సంబంధించి వాటికి కోత పెట్టడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, వాటిని నిర్దేశిత వర్గాలకు సమర్థవంతంగా అందించడం కోసం పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పరచాలన్నది ప్రభుత్వం అభిమతమని ఆర్థికమంత్రి చెప్పారు. సూక్ష్మ సేద్యం అభివృద్ధికి రూ. 5,300 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. 2015-16 లో రైతులకు 8.5 లక్షల కోట్ల రూపాయల పరపతిని అందిస్తామని గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధికి 25 వేల కోట్ల రూపాయలు ప్రత్యేకిస్తున్నామని అరుణ్‌జైట్లీ వివరించారు.

ఆర్థిక వ్యవస్థను దేశ ప్రజలకు చేరువ చేయడానికి వీలుగా గ్రామస్థాయి నుంచి తపాలా వ్యవస్థను బలోపేతం చేస్తామని కూడా అరుణ్‌జైట్లీ చెప్పారు. బ్యాంకుల వ్యాపార లావాదేవీలను సులభతరం చేయడానికి వీలుగా బ్యాంకింగ్ వ్యవస్థలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 2015-16లో బ్యాంకరప్టసీ (దివాళా) కోడ్ తెస్తామని చెప్పారు. కేవలం రూ. 12 ప్రీమియం చెల్లింపుతో 2 లక్షల రూపాయల బీమా సదుపాయం కల్పించే ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతుందని ఆర్థికమంత్రి ప్రకటించారు. ఈ బీమా పథకాన్ని ప్రధానమంత్రి జన్‌ధన్ యోజనతో అనుసంధానం చేస్తామని ఆయన తెలిపారు. వృద్ధులైన లబ్ధిదారులకు ఖచ్చితమైన పెన్షన్ అందించేందుకు అటల్ పెన్షన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు కూడా చెప్పారు. పెన్షన్ పథకంలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ ఏడాది డిసెంబర్ 31లోగా కొత్త ఖాతాలు తెరిచేవారికి ప్రీమియంలో 50శాతాన్ని ప్రభుత్వం భరిస్తుందని అరుణ్‌జైట్లీ చెప్పారు.

దేశ ప్రజలందరికీ సార్వత్రిక సామాజిక భద్రతా వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, మౌలిక సదుపాయాల కంపెనీల కోసం జాతీయస్థాయిలో నిధిని ఏర్పాటు చేస్తుందని ఆర్థికమంత్రి ప్రకటించారు. రోడ్లు, రైల్వేలు, ఇరిగేషన్‌కు సంబంధించి పన్ను రహిత బాండ్లను ఆర్థికమంత్రి ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో మార్పులు చేయడంతోపాటు మరింత పటిష్ఠపరుస్తామని చెప్పారు. బహుముఖాల ముందస్తు అనుమతుల అవసరాన్ని అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కూడా అరుణ్‌జైట్లీ చెప్పారు.

పోటీతత్వ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ప్రపంచ శ్రేణి ఐటి హబ్‌ను 150 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తామని ఆర్థికమంత్రి తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గతంలో ఎన్నడూ లేనంత అత్యధికంగా ఈ ఏడాది 5వేల కోట్ల రూపాయలు అదనంగా కేటాయిస్తున్నట్లు జైట్లీ వెల్లడించారు.

**కేంద్ర బడ్జెట్ ముఖ్యాంశాలు**

- సాంకేతిక సేవలపై పన్నులు 25శాతం నుంచి 10శాతానికి తగ్గింపు.

**పత్రికా సమాచార కార్యాలయం, భారత ప్రభుత్వం, హైదరాబాద్**

- గార్ (జిఎఎఆర్) అమలు రెండేళ్ళపాటు వాయిదా
- రూ. లక్ష పైబడిన లావాదేవీలకు పాన్ నెంబర్ నమోదు తప్పనిసరి
- రియల్ ఎస్టేట్‌లో నల్లధనం చలామణిని అరికట్టేందుకు బినామీ ట్రాన్సాక్షన్ ప్రొహిబిషన్ బిల్లు.
- విదేశాల్లోని నల్లధనం వెలికితీతకు సమగ్ర చట్టం
- అక్రమాస్తులు కేసుల్లో కఠిన జైలు శిక్షతో కూడిన ప్రాసిక్యూషన్.
- ఉపాధి కల్పన కోసం వచ్చే నాలుగేళ్ళ కాలానికి కార్పొరేట్ పన్ను 30శాతం నుంచి 25శాతానికి తగ్గింపు.
- 2015-16 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లోటు లక్ష్యం 3.9శాతం
- ఇదే సంవత్సరంలో రెవిన్యూ లోటు 2.8శాతం.
- ఎఫ్ఐఐ, ఎఫ్‌డిఐ మధ్య వ్యత్యాసాల తొలగింపుతో కొత్త వ్యవస్థ.
- రక్షణ బడ్జెట్ రూ. 2,46,727 కోట్లకు పెంపు
- నేషనల్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ మరింతగా విస్తరణ.
- కర్ణాటకలో ఐఐటి, జమ్మూకాశ్మీర్, ఆంధ్రప్రదేశ్‌లలో ఐఐఎం ఏర్పాటు
- జమ్మూకాశ్మీర్, పంజాబ్, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, అసోంలలో ఎఐఐఎంఎస్ ఏర్పాటు.
- 150 దేశాలకు వివిధ దశల్లో వీసా ఆన్ ఎరైవల్ విస్తరణ.
- వారసత్వ స్థలాలకు 10 నామినేషన్ల ప్రకటన.
- అశోక్‌చక్రతో భారత బంగారు నాణెం జారీ
- మహిళల భద్రతకోసం నిర్భయ నిధికి అదనంగా రూ. 1000కోట్లు.
- ఇపిఎఫ్‌కు ఆప్షనల్ గా ఉద్యోగాల కాంట్రీబ్యూషన్
- సెబీతో విలీనం ద్వారా ఎఫ్ఎంసి పటిష్టత.
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రెవెన్యూ వనరుల లభ్యతనుబట్టి అదనంగా రూ. 5వేల కోట్లు. ఇది గతంలో లేనంత అధికం,
- ట్రాన్‌పరెంట్ ఆక్షన్ సిస్టమ్ ద్వారా 4 వేల మెగావాట్ల ఐదు అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదన.
- రెగ్యులేటరీ వ్యవస్థకు సంబంధించిన చట్టం రూపకల్పనకు నిపుణుల కమిటీ కేవలం రూ. 12 ప్రీమియంతో రూ. 2 లక్షల బీమా పరిహారం లభించే ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన ప్రకటన.
- పరిశోధనాభివృద్ధికోసం రూ. 150కోట్ల ప్రారంభ కేటాయింపుతో అటల్ ఇన్నోవేషన్ మిషన్.
- రైల్వేలు రహదారుల ప్రాజెక్టుకు పన్నురహిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్లు.
- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య తరహా మౌలిక సదుపాయల అభివృద్ధి వ్యవస్థకు మరింత పదేరు.
- మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడి 2014-15 కంటే రూ. 70వేల కోట్లు పెంపు.
- మైనార్టీ యువతకు స్కూల్ లివింగ్ సర్టిఫికెట్ లేకుండా ఉపాధికల్పన కోసం కొత్త పథకం నయీ మంజిల్.
- అటల్ పెన్షన్ యోజన పేరుతో మరో కొత్త పథకం
- సబ్సిడీల హేతుబద్ధీకరణకు పటిష్టమైన నిర్దేశిత వ్యవస్థ.
- ఈ ఏడాది గరిష్ఠ దేశీయోత్పత్తిలో 4.1శాతంగా ఆర్థికలోటు
- రాష్ట్రాలకు మొత్తం వనరుల్లో 62శాతం వాటా.
- యువతకు ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రపంచ మాన్యుఫేక్చరింగ్ హంబ్‌గా ఇండియా.
- దేశ స్వాతంత్ర్యానికి 75 ఏళ్ళు పూర్తయ్యే సందర్భంగా 2022 నాటికి భారత్‌లో ప్రతి కుటుంబానికి ఇళ్ళు.
- ఆర్థిక సంవత్సరం చివరినాటికి 5 శాతానికి ద్రోల్బణం.
- ప్రభుత్వ 3 ప్రధాన విజయాలు జనధన యోజన - బొగ్గుగనుల వేలం - స్వచ్ఛభారత్.

**ఐదు రాష్ట్రాల్లో ఎయిమ్స్‌ల ఏర్పాటు**

కేంద్రం జాతీయ నైపుణ్యాల అభివృద్ధి, ఎంటర్‌ప్రినర్‌షిప్ మంత్రిత్వశాఖ ద్వారా జాతీయ నైపుణ్యాల మిషన్‌ను త్వరలో ప్రారంభించనుంది. వివిధమంత్రిత్వ శాఖలు చేపట్టిన నైపుణ్యాల అభివృద్ధి చర్యలను ఏకీకృతం చేసేందుకు ఇది కృషి చేస్తుంది.

బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆర్థికశాఖమంత్రి అరుణ్‌జైట్లీ ప్రసంగిస్తూ... భారత్ ప్రపంచంలోని యువ దేశాల్లో ఒకటన్నారు. దేశంలోని 54శాతం జనాభా 25 ఏళ్ళలోపు వారేనని ఆయన గుర్తుచేశారు. అయితే కేవలం 5శాతంలోపే యువతకు నైపుణ్యాల శిక్షణ అందుతోందని, వారికి మాత్రమే ఉద్యోగార్హత ఉంటుందని తెలిపారు.

భారత్‌లోని మానవ వనరులను సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజనను ప్రారంభించినట్లు చెప్పారు. దీని ద్వారా గ్రామీణ యువతలో ఉద్యోగర్హాత సామార్థ్యాలను, పైపుణ్యాలను పెంపొందిస్తామన్నారు. ఈ పథకం కోసం రూ. 1500కోట్లు కేటాయించారు. విద్యార్థి బ్యాంకు ఖాతాలోకి నేరుగా డబ్బులు పంపిస్తామని స్పష్టం చేశారు. దీన్ దయాల్ ఉపాధాయయ 100వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తామని తగినన్ని నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు.

జమ్మూకాశ్మీర్, పంజాబ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, అసోంలలో 2015-16 ఆర్థిక సంవత్సరానికి అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలు (ఎయిమ్స్) ఏర్పాటు చేస్తామని జైట్లీ పేర్కొన్నారు. బీహార్‌లో ఎయిమ్స్ తరహా సంస్థను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించారు.

కర్ణాటకలో ఐఐటిని ఏర్పాటు చేస్తామని ధన్‌బాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్‌ను పూర్తిస్థాయి ఐఐటీగా మార్పు. జమ్మూకాశ్మీర్, ఆంధ్రప్రదేశ్‌లో ఐఐఎంలను ఏర్పాటు చేయనున్నారు. మహారాష్ట్ర రాజస్థాన్, చత్తీస్‌ఘడ్‌లలో జాతీయ ఫార్మాస్యూటికల్ విద్యా,

పరిశోధన సంస్థలు ఏర్పాటు. నాగాలాండ్, ఒడిశాలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & ఎడ్యుకేషన్ రీసెర్చ్‌ను ఏర్పాటు చేయనున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో చిత్ర నిర్మాణం, యానిమేషన్ గేమింగ్ కేంద్రం. హర్యానా, ఉత్తరాఖండ్‌లో మహిళలకోసం అప్రెంటిస్ శిక్షణ సంస్థను నెలకొల్పుతారు.

**కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్ర సాయం నిలిపివేతకు నిర్ణయం**

కేంద్ర ప్రభుత్వం 8 కేంద్ర ప్రాయోజిత పథకాలకు సాయాన్ని అందించడాన్ని నిలిపవేయనుంది. 31 పథకాలకు పూర్తిసాయం అందనుంది. అలాగే 24 పథకాల్లో కేంద్ర, రాష్ట్ర వాటాలో మార్పులు జరుగనున్నాయి. 14వ ఆర్థిక సంఘం రాష్ట్రాలకు 42 శాతం వనరుల కేటాయింపు చేసిన నేపథ్యంలో ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ పై నిర్ణయాలు తీసుకున్నారు. అయితే కొన్ని పథకాలు జాతీయ ప్రాధాన్య అంశాలైన పేదరిక నిర్మూలనతో ముడిపడి ఉన్నవి కావడం వల్ల వాటికి కేంద్రం తరపున పూర్తి సాయం అందిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర సాయం నిలిపివేయనున్న ప్రాయోజిత పథకాల జాబితా ఇది.

1. నేషనల్ ఈ గవర్నెర్స్ ప్లాన్
2. వెనకబడిన ప్రాంత అభివృద్ధినిధులు (బిఆర్‌జిఎఫ్)
3. పోలీసు బలగాల ఆధునీకీకరణ
4. రాజీవ్ గాంధీ పంచాయత్ సశక్తీకరణ అభియాన్
5. ఎగుమతుల మౌలిక వసతుల కల్పనకోసం రాష్ట్రాలకు ఇచ్చేసాయం
6. 6వేల ఆదర్శ పాఠశాల ఏర్పాటు పథకం
7. ఆహార శుద్ధిపై జాతీయ పథకం
8. పర్యావరణ మౌలిక వసతులు.

భారత ఆర్థిక వ్యవస్థ 5 సవాళ్ళను ఎదుర్కొంటోందని, వ్యవసాయ ఆదాయం ఒత్తిడులకు లోనవడం, మౌలిక సదుపాయాల రంగంలో ప్రైవేట్ రంగ పెట్టుబడులు బలహీనంగా ఉండడం, రాష్ట్రాలకు పన్నుల్లో అధికవాటాలు ఇవ్వడం వల్ల కలిగే వనరుల కొరత మొదలైన సవాళ్ళు ఎదురవుతున్నాయని, జిడిపిలో 4.1శాతం ఆర్థికలోటు వారసత్వంగా వస్తోందని, దీనిని 3 శాతానికి కనీసం వచ్చే మూడేళ్ళలో తగ్గించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని అరుణ్‌జైట్లీ చెప్పారు.

రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన సేంద్రీయ వ్యవసాయ పథకం – పరంపరాగత్ కృషి వికాస్ యోజన కు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని చెప్పారు. ప్రతి చుక్క నీటితో ఎక్కువ పంట పండించేలా ప్రతి రైతు పొలానికి నీరందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గ్రామ్ సించాయి యోజన పథకం కింద సూక్ష్మ సేద్యాన్ని ప్రోత్సహించేందుకు రూ. 5300కోట్లు కేటాయింపును ఆర్థికమంత్రి తమ బడ్జెట్‌లో ప్రతిపాదించారు.

చిన్న మధ్యతరహా రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు వీలుగా నాబార్డ్ నెలకొల్పిన గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధికి రూ. 25వేల కోట్లను కేటాయించారు. దీర్ఘకాల గ్రామీణ పరపతి నిధికి రూ. 15వేల కోట్లు, స్వల్పకాలిక సహకార గ్రామీణ పరపతి రీ – ఫైనాన్స్ ఫండ్‌కు రూ. 45వేల కోట్లు, స్వల్పకాలిక ఆర్‌ఆర్‌బి రీ – ఫైనాన్స్ ఫండ్‌కు రూ. 15వేల కోట్లు కేటాయించారు. వ్యవసాయ రుణాలకు రూ. 8.5లక్షల కోట్ల రూపాయలు ప్రత్యేకించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పనకు రూ. 34,699 కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థికమంత్రి తెలిపారు.

దేశ ప్రజల్లో అధిక శాతం మందికి ఏ విధమైన బీమా సదుపాయం లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ – త్వరలో 'ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన' ప్రారంభిస్తామని, దీని ద్వారా కేవలం 12 రూపాయల ప్రీమియంతో రూ. 2 లక్షల వరకు ప్రమాద మరణ బీమా పరిహారం లభిస్తుందని ఆర్థికమంత్రి చెప్పారు. అలాగే **అటల్ పెన్షన్‌యోజన పేరుతో** మరో పథకం ప్రారంభిస్తామని, ప్రజల కంట్రిబ్యూషన్ ఆధారంగా దీని నుంచి వారికి పెన్షన్ లభిస్తుందని, ఈ పథకంలో చేరేలా ప్రోత్సహించడానికి ఈఏడాది డిసెంబర్ 31 లోగా ఖాతాలు తెరిచేవారికి 5 ఏళ్ళపాటు ప్రతి ఏటా రూ. 1000కి మించకుండా ప్రీమియంలో 50శాతాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ఆయన వివరించారు. **ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పేరుతో మూడవ సామాజిక భద్రతా పథకాన్ని కూడా ఆర్థికమంత్రి ప్రకటించారు.** సహజ మరణాలకు, ప్రమాద మరణాలకు కూడా దీని కింద రూ. 2 లక్షలు బీమా లభిస్తుంది. ఏడాదికి రూ. 330 లేదా రోజుకు ఒక రూపాయి కంటే తక్కువగా ప్రీమియం చెల్లించాల్సిన ఈ పథకం 18 ఏళ్ళ నుంచి 50 ఏళ్ళ వయసు వారికి వర్తిస్తుంది.

పిపిఎఫ్‌లో రూ. 3 వేల కోట్లు, ఈపిఎఫ్ రూ. 6 వేల కోట్ల మేర ఉన్న అన్‌క్లైమ్డ్ డిపాజిట్లు గురించి ప్రసావిస్తూ ఈ మొత్తాలను ఒక కార్పస్‌గా సామాజిక భద్రత పథకాల ప్రీమియంలకు సబ్సిడీగా ఉపయోగించడం జరుగుతుందని, ఇందుకోసం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తామని ఆర్థికమంత్రి వివరించారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, మహిళల ప్రస్తుత పథకాలన్నీ యథావిధిగా కొనసాగుతాయని చెప్పారు.

రైలు, రోడ్డు, ఇరిగేషన్ రంగాల్లో పన్ను రహిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్లను అందచేస్తామని, ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం ప్రాజెక్టుల మార్గదర్శకాలను మార్పు చేర్పులతో పటిష్ఠపరుస్తామని చెప్పారు. రహదారుల అభివృద్ధికి రూ. 14,031 కోట్లు, రైల్వేలకు రూ. 10,050కోట్లు కేటాయించారు.

సృజనాత్మక ఆవిష్కరణల కోసం అటల్ ఇన్నోవేషన్ మిషన్‌ను ప్రతిపాదించిన ఆర్థికమంత్రి ఇందుకు బడ్జెట్‌లో రూ. 150కోట్లు కేటాయించారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు 'సేతు' (సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ & టాలెంట్ యుటిలైజేషన్) అనే కొత్త వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్థికమంత్రి చెప్పారు. నీతి అయోగ్‌లో ఏర్పాటయ్యే సేతు ప్రారంభ కేటాయింపుగా రూ. 1000కోట్లు ప్రకటించారు.

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించి ఉద్యోగులు రెండు మార్గాలను ఎంచుకోవచ్చు. ఈపిఎఫ్ లేదా కొత్త పెన్షన్ పథకం

ఎన్‌పిఎస్‌లో ఒక ఆప్షన్‌ను ఉద్యోగులు ఎంచుకోవచ్చు. నెల ఆదాయం పరిమితంగా ఉన్న ఉద్యోగులు ఈపిఎఫ్‌కు కంట్రిబ్యూషన్ ఏ మేరకు చెల్లించేది వారే నిర్ణయించుకోవచ్చు. అయితే, యజమానులు చెల్లించే కంట్రిబ్యూషన్‌లో ఎలాంటి తగ్గింపు ఉండదు.

ప్రపంచంలోనే బంగారం వినియోగదారులు భారత్‌లో ఎక్కువ మంది ఉన్నారని చెబుతూ, ప్రస్తుత గోల్డ్ డిపాజిట్, గోల్డ్ మెటల్ లోన్ పథకాల స్థానంలో గోల్డ్ మానిటైజేషన్ పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఆర్థికమంత్రి చెప్పారు. ఈ కొత్తపథకం కింద బంగారం డిపాజిటర్లు తమ మెటల్ ఎకౌంట్‌పై రుణాలు పొంద గలుగుతారు. బ్యాంకులు, ఇతర డీలర్లు ఈ బంగారాన్ని మానిటైజ్ చేసే వీలుంది. మెటల్‌గోల్డ్ కొనుగోలుకు ప్రత్యామ్నాయంగా సావరిన్ 'గోల్డ్ బాండ్'లను ఆర్థికమంత్రి ప్రతిపాదించారు. అశోకచక్రతో కూడిన భారత బంగారు నాణెం అభివృద్ధి పని ప్రారంభమైందని చెప్పారు.

మహిళల భద్రతకు సంబంధించిన నిర్భయ నిధికి మరో రూ. 1000 కోట్లు కేటాయించారు.

కర్ణాటక ఐఐటిని, జమ్మూకాశ్మీర్, పంజాబ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, అస్సోంలలో జాతీయ ఆరోగ్య విద్యాలయం (ఎఐఐఎమ్ఎస్), మహారాష్ట్ర, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఫార్మస్యూటికల్ & రీసెర్చ్, జమ్మూకాశ్మీర్, ఆంధ్రప్రదేశ్‌లో ఐఐఎమ్‌లను, నాగాలాండ్, ఒడిశాలలో సైన్స్ & ఎడ్యుకేషన్ రీసెర్చ్ సంస్థలను నెలకొల్పుతామని అరుణ్‌జైట్లీ ప్రకటించారు.

మధ్యాహ్న భోజన పథకంతో సహా విద్యారంగానికి సంబంధించి రాష్ట్రాలకు రూ. 68,968 కోట్లు, ఆరోగ్యరంగానికి రూ. 32,152 కోట్లు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో సహా గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు రూ. 79,526 కోట్లు, గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధికి రూ. 22,407 కోట్లు, మహిళా శిశు సంక్షేమానికి రూ. 10,351 కోట్లు, జల వనరులకు రూ. 4,173 కోట్లు కేటాయించారు. సాయుధ దళాల అవసరాలకు కూడా తగినన్ని నిధులు కేటాయించారు. ఈ ఏడాది బడ్జెట్ వ్యయం రూ. 2,22,370 కోట్లు కాగా, 2015-16 సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపు రూ. 2.46,727 కోట్లుగా ఉంది.

2015-16 బడ్జెట్ అంచనాల ప్రకారం ప్రణాళికేతర వ్యయం రూ. 13,12,220 కోట్లు ప్రణాళికా వ్యయం రూ. 4,65,277 కోట్లు, మొత్తం వ్యయం రూ. 17,77,477 కోట్లు. గరిష్ఠ పన్నుల ఆదాయం రూ. 14,48, 490 కోట్లు. రాష్ట్రాలకు కేటాయింపు రూ. 5,23,958 కోట్లు. కేంద్ర ప్రభుత్వం వాటా రూ. 9,19,842 కోట్లు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి పన్ను రహిత ఆదాయం రూ. 2,21,733 కోట్లు, ఈ అంచనాలను బట్టి ఆర్థికలోటు జీడీపిలో 3.9 శాతం ఉండగలదని, రెవిన్యూలోటు జీడీపిలో 2.8శాతం ఉండగలదని భావిస్తున్నట్లు ఆర్థికమంత్రి వివరించారు.

స్వచ్ఛ్‌భారత్ అభియాన్ విరాళాలకు 100శాతం పన్ను మినహాయింపును ప్రకటించారు. గంగానది ప్రక్షాళన నిధికి ఇచ్చే విరాళాలపై కూడా ఇదే విధమైన మినహాయింపు ఇస్తారు. క్లీన్ ఎనర్జీ సెస్‌ను మెట్రిక్‌టన్ను బొగ్గుకు రూ.100 నుండి రూ. 200కు పెంచుతారు.

వ్యక్తిగత ఆదాయపన్నులో ఎలాంటి మార్పు ఉండదని ఆర్థికమంత్రి ప్రకటించారు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో కంపెనీలు ఆర్జించే ఆదాయంపై పన్ను రేటులో కూడా ఎలాంటి మార్పు ఉండదు. విదేశీ కంపెనీల విషయంలో ఆదాయం రూ. కోటి మించి రూ. 10కోట్ల వరకు ఉంటే 2 శాతం సర్‌చార్జ్ కొనసాగుతుంది. రూ. 10కోట్లు దాటితే 5 శాతం సర్‌చార్జ్ విధిస్తారు. ఆదాయపన్నుపై 2 శాతం విద్యాసెస్. ఒక శాతం సెకండరీ హయ్యర్ ఎడ్యుకేషన్ సెస్ 2015-16 లో కూడా కొనసాగుతాయి.

**మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులకు ఆర్థికమంత్రి కొన్ని ప్రయోజనాలను ప్రకటించారు**

ఎ. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంకు సంబంధించి మినహాయింపు పరిమితిని రూ. 15 వేల నుంచి రూ. 25 వేలకు పెంచారు.
   1. సీనియర్ సిటిజన్‌లకు ఈ పరిమితి రూ. 20వేల నుండి రూ. 30 వేలకు పెరుగుతుంది.
   2. ఆరోగ్య బీమా లేని 80ఏళ్ళ పైబడిన వృద్ధుల విషయంలో చికిత్సకు అయ్యే ఖర్చులో రూ. 30వేల పరిమితిని అనుమతిస్తారు.

బి. ఎక్కువ వయసు కలిగిన సీనియర్ సిటిజన్‌లకు తీవ్ర స్వభావం కలిగిన నిర్ధిష్ఠ వ్యాధుల చికిత్సకు అయ్యే వ్యయ మినహాయింపు పరిమితినిరూ. 60 వేల నుంచి రూ. 80 వేలకు పెంచారు.

సి. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 80 డిడి, సెక్షన్ 80 యు కింద వివిధ రకాల వైకల్యం కలిగినవారికి రూ. 20వేల అదనపు మినహాయింపును అనుమతిస్తారు.

డి. పెన్షన్ ఫండ్, కొత్త పెన్షన్ పథకం కంట్రిబ్యూషన్‌లకు మినహాయింపు పరిమితిని రూ. 1 లక్షల నుంచి రూ. 1.5 లక్షలకు పెంచారు.

ఇ. సుకన్య సమృద్ధి పథకం కింద పూర్తి పన్ను మినహాయింపు లభిస్తుంది.

ఎఫ్. ట్రాన్స్‌పోర్టు అలవెన్స్ మినహాయింపును నెలకు రూ. 800 నుండి రూ. 1600 లకు పెంచారు.

జి. సీనియర్ సిటిజన్‌లకు గరిష్ఠ బీమా యోజనపై సేవా పన్ను మినహాయింపు లభిస్తుంది.

మార్పు, అభివృద్ధి, ఉద్యోగాలు, పేదల అభ్యున్నతి ప్రభుత్వ లక్ష్యాలుగా పునరుద్ఘాటిస్తూ కుల, మతాలకు అతీతంగా అందరికీ సమానత్వం, సమ న్యాయం అందిస్తామని పేర్కొంటూ ఉపనిషత్తు మంత్రం "సర్వే భవంతు సుఖినో"తో ఆర్థికమంత్రి తమ బడ్జెట్ ప్రసంగం ముగించారు. ■

# బడ్జెట్ 2015-16
# అభివృద్ధి, ఉపాధి, సంక్షేమంపై ప్రభావం

కేంద్రప్రభుత్వం 2015-16 వార్షిక బడ్జెట్‌లో ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి స్వల్ప, దీర్ఘకాల లక్ష్యాలను నిర్దేశించుకుంది. ఆర్థికాభివృద్ధి, ఉపాధి, ప్రజా సంక్షేమం ఈ మూడింటి మధ్య ప్రత్యక్ష సంబంధం ఉంది. ఆర్థిక అభివృద్ధి ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. దీంతో ప్రజల ఆదాయాలు పెరుగుతాయి. అలా సంక్షేమం చేకూరుతుంది. ఈ నేపథ్యంలో 2015-16 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థిక అభివృద్ధి అలాగే ప్రత్యక్ష ఉపాధికల్పన విధానాల ద్వారా ఉపాధి అవకాశాలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది అనే విషయాన్ని పరిశీలిద్దాం.

**అభివృద్ధి - సంక్షేమం - స్వల్ప, దీర్ఘకాల లక్ష్యాలు**

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక వృద్ధికి సంబంధించి 2015-16 సంవత్సరంలో 8 నుంచి 8.5శాతానికి వృద్ధిరేటును లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇక దీర్ఘకాల లక్ష్యాల విషయానికొస్తే రెండంకెలు, అంటే కనీసం 10శాతం వృద్ధిరేటును లక్ష్యంగా నిర్దేశించుకుంది.

సంక్షేమ రంగానికి సంబంధించి 2022 నాటికి అంటే 75వ స్వాతంత్ర్యదినోత్సవం నాటికి ఈ క్రింద పేర్కొన్న 13 లక్ష్యాలను సాధించాలని బడ్జెట్ ఆశిస్తోంది.

- పట్టణ ప్రాంతాల్లో 2 కోట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 4కోట్ల ఇళ్లు నిర్మించడం.
- ప్రతి ఇంటికి 24 గంటల విద్యుత్ సరఫరా, శుద్ధమైన తాగునీరు, మరుగుదొడ్డి, రోడ్డు సదుపాయం కల్పించడం.
- ప్రతి కుటుంబంలోనూ కనీసం ఒక్కరు సంపాదన గల సభ్యుడు ఉండేలా చూడడం.
- పేదరికాన్ని గణనీయంగా తగ్గించడం.
- అన్ని గ్రామాల విద్యుద్దీకరణ
- జనావాసాలన్నింటికీ రోడ్డు సదుపాయం
- ప్రతి గ్రామం, పట్టణంలో వైద్య సేవలు కల్పించడం
- యువతకు విద్య, నైపుణ్యం కల్పించడం
- వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం
- అన్ని గ్రామాలకు కమ్యూనికేషన్ సదుపాయం కల్పించడం
- యువతకు వృత్తి నైపుణ్యం... మేకింగ్ ఇన్ ఇండియా
- దేశంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం
- తూర్పు, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి

ఈ వృద్ధి, సంక్షేమ లక్ష్యాలను సాధించాలంటే కేవలం ప్రభుత్వ సంకల్పంతో అయ్యే పనికాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, శాఖలు, ప్రైవేటు రంగం కీలకపాత్రను పోషిస్తేనే లక్ష్యాలను చేరుకోవడం సాధ్యం అవుతుంది. ఈ లక్ష్యాల సాధ్యాసాధ్యాలను ఆర్థిక విధానాలు, ద్రవ్యవిధానాల కోణం నుంచి పరిశీలిద్దాం.

**వృద్ధి అవకాశం :**

కేంద్ర గణాంక సంస్థ వివరాలను బట్టి 2014-15 సంవత్సరంలో ఆర్థిక వృద్ధిరేటు 8.0 నుంచి 8.5శాతం వరకు

---

**డి.కె. శ్రీవాత్సవ,** చీఫ్ పాలసీ అడ్వయిజర్, మద్రాసు స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్. e-mail : dkscloud@gmail.com

ఉంటుదని బడ్జెట్‌లో పేర్కొన్నారు. అంటే, వృద్ధిరేటు సుమారు ఒక శాతం పెరుగుతుంది. పెట్టుబడి – ఉత్పత్తి నిష్పత్తి 4:1 ఉంటుందని అనుకుంటే, ఈ వృద్ధిరేటు సాధించేందుకు పెట్టుబడుల్లో 4 నుంచి 5 శాతం పాయింట్లు పెరగుదల అవసరం అవుతుంది. ఆ విధంగా చూసినపుడు 2015–16 సంవత్సరానికి మొత్తం వృద్ధిరేటు 35–36 శాతానికి పెరగవలసి ఉంటుంది. 10శాతం దీర్ఘకాల లక్ష్యాన్ని చేరుకోవాలంటే 40శాతం పెట్టుబడి రేటు అవసరం అవుతుంది. అంటే పొదుపు రేటును 37–38 శాతానికి పెట్టుబడి రేటును 40శాతానికి పెంచుకోవాల్సిన అవసరం ఉంది. దేశీయ సేవింగ్స్, ఆపేక్షిత పెట్టుబడి రేటు మధ్య నున్న వ్యత్యాసాన్ని 2 శాతం కరెంట్ ఖాతాలోటు ద్వారా భర్తీ చేసుకొనవచ్చును. ఈ స్థాయిలో ద్రవ్యోల్బణరహిత 10శాతం సుస్థిర వృద్ధిరేటును సాధించవచ్చును. ఈ నిర్దేశిత మార్గంలో కనీసం సగం దూరం అయినా 2015–16 సంవత్సరంలోనే చేరుకోవాల్సి ఉంది. ఈ బృహత్తర లక్ష్యసాధనలో ఆర్థిక ఏజెంట్లు కీలకపాత్రను పోషించవలసి ఉంటుంది. ఆర్థిక రంగంలో కీలకపాత్రదారులు కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు. ఈ రెంటిని కలిపే కేంద్ర ప్రభుత్వం టీం ఇండియాగా పేర్కొంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తోడు తపాల, రైల్వేలు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ పారిశ్రామికవేత్తలు, దేశీయ, విదేశీ పెట్టుబడిదారుల కుటుంబాలు ఇలా అందరూ తలోచెయ్యి వేస్తేనే ఈ బృహత్తర లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యం అవుతుంది. ప్రభుత్వ విధానపరంగా కూడా భాగస్వాములందరూ కలిసి కృషిచేస్తేనే ఫలితం దక్కుతుందని స్పష్టంగా పేర్కొంది.

**కేంద్ర ప్రభుత్వం పాత్ర**

అభివృద్ధి కృషిలో కేంద్ర ప్రభుత్వం కీలకభూమికను నిర్వర్తిస్తుంది. ప్రభుత్వ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా,పెట్టుబడులకు అనుకూల పరిస్థితులు కల్పించడం ద్వారా ప్రైవేటు రంగానికి పరోక్షంగాను ప్రోత్సాహమిస్తున్నది. 2015–16 బడ్జెట్ ప్రతిపాదనలను బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వ ఆదాయంపై గణనీయంగా వత్తిడి ఉన్నందున ప్రభుత్వ ప్రత్యక్ష పెట్టుబడులు పరిమితంగా మాత్రమే ఉంటాయి. 2014–15 సంవత్సరంలో 1.5శాతం పాయింట్లు ఉన్న పెట్టుబడుల వ్యయాన్ని 2015–16 బడ్జెట్‌లో 1.7శాతం పాయింట్లకు పెంచారు. ఈ నామ మాత్రపు పెరుగుదలతో వృద్ధిరేటులో అర్థవంతమైన పెరుగుదల సాధించడం సాధ్యంకాదు. ద్రవ్య బాధ్యత, బడ్జెట్ యాజమాన్యం చట్టం పరిధిలో ఆర్థికమంత్రి పనిచేయవలసి రావడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. 2014–15 వార్షిక బడ్జెట్ సవరించిన అంచనాల ప్రకారం ఆర్థికమంత్రి ద్రవ్యలోటును 4.1 శాతానికి నియంత్రించాలని కట్టుబడ్డారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వరంగ, ప్రైవేటు పెట్టుబడి దారులు, కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు ద్రవ్య సంబంధాలపై ప్రభావం చూపే కేంద్ర ప్రభుత్వ విధానాల వృద్ధిరేటు సాధన సాధ్యమవుతుంది.

రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర

అదనపు పెట్టుబడులు పెట్టే పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం లేని నేపథ్యంలో వృద్ధి గమ్యాన్ని చేరడంలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర మరింత కీలకంగా మారింది. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల అనంతరం నిజానికి 2014–15 ఆరంభం నుంచి ద్రవ్య బదిలీ సదుపాయం రాష్ట్రాలకు ఇవ్వడం జరిగింది. దీంతో ద్రవ్య బదిలీలలో పారదర్శకత ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వాలకు లాభించింది. 2014–15 బడ్జెట్‌లో స్థానిక స్వయంప్రతిపత్తి గల సంస్థలకు నేరుగా బదిలీ చేసిన నిధులను రాష్ట్రాలకు రాష్ట్ర ప్రణాళిక గ్రాంట్స్‌లో కొంత భాగం కేంద్రపన్నుల్లో రాష్ట్రాల వాటాగా ఇవ్వడం జరుగుతుంది. ఈ నిధుల వినియోగంలో రాష్ట్రాలకు సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుంది. ఈ నిధులు ఎలా ఖర్చు చేయాలన్న దానిపై కేంద్ర ప్రభుత్వ అజమాయిషి, అదుపు ఏమాత్రం ఉండదు. ఇలా చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు అదనపు నిధులు అంతగా సమకూరవుగానీ, నిధుల వినియోగంలో సామర్థ్యం పెరుగుతుంది. అంటే నిధులు సమర్థవంతంగా ఖర్చవుతాయి. ఈ సామర్థ్యం వల్ల రాష్ట్రాలు తమ పెట్టుబడి వ్యయాన్ని పెంచుకునే అవకాశం ఏర్పడుతుంది. అలాగే రాష్ట్ర స్థాయి మౌలిక వసతులను సమకూర్చుకునే సౌలభ్యం ఏర్పడుతుంది. ఇది సమగ్ర అభివృద్ధికి మద్దతునిస్తుంది.

**ప్రభుత్వ శాఖలు – ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర**

ఇక పెట్టుబడులను పెంచుకునేందుకు ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు పోషించాల్సిన పాత్ర కూడా కీలకమైనదే. అందుకే ప్రభుత్వం ఇప్పటికీ రైల్వే, తపాలా సేవల పరిధిని విస్తృతపరిచేందుకు ప్రణాళికలను సిద్ధం చేసింది. ప్రభుత్వ రంగ సంస్థలు తమ సేవలను విస్తృత పరుచుకునేందుకు ఇదే సరైన సమయం.

ఇందుకుగాను ప్రభుత్వ రంగ సంస్థలు మార్కెట్ నుంచి నిధులను సమకూర్చుకుంటే, అది ప్రభుత్వ ద్రవ్యలోటులో చేరదు. రోడ్లు, రైల్వేలకు ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో గట్టి మద్దతునిచ్చారు. రోడ్లకు రూ. 14,031కోట్లు, రైల్వేలకు రూ. 10,050కోట్లు కేటాయించారు. ప్రభుత్వ రంగ సంస్థ మూల ధనవ్యయం రూ. 3,17,889 కోట్లు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇది 2014–15 కంటే రూ. 80,844 కోట్లు ఎక్కువ. అలాగే మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు 2015–16లో 2014–15కంటే రూ. 70వేలకోట్లు అధికంగా ఉంటుందని అంచనావేస్తున్నారు. దీనికి అదనంగా అవసరమైన కీలక భూమికను ప్రైవేటు రంగం పోషించాల్సిందే గానీ మరో మార్గం లేదు.

## ప్రైవేటు రంగ భూమిక

ప్రైవేటు రంగం అంటే అందులో కుటుంబ పెట్టుబడులుంటాయి. ప్రైవేటు పరిశ్రమలు, ప్రైవేటు పెట్టుబడిదారులు అందరూ ఉంటారు. మొత్తం మీద కుటుంబాల పొదుపు రేటు గణనీయంగా తగ్గనప్పటికీ జీడీపీ నిష్పత్తిలో చూసినప్పుడు పెట్టుబడుల శాతం తగ్గుముఖం పట్టింది. అయితే, ఇప్పుడు ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టింది, వడ్డీరేట్లు పెరుగుదల ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో కుటుంబ రంగ పొదుపు పెరిగే అవకాశం ఉందని ఆశిద్దాం.

ప్రైవేటు పెట్టుబడిదారుల్లో విదేశీపెట్టుబడిదారులు పెట్టుబడులు పెట్టేందుకు సానుకూల పరిస్థితులు ఉండాలని కోరుకుంటారు. ఇందులో ప్రధానంగా మౌలిక సదుపాయాలు, పెట్టుబడి ప్రతిపాదనల శీఘ్రమంజూరు, పారదర్శక పన్నుల విధానం ఉండాలని కోరు కుంటారు. ప్రభుత్వం ఈ అన్ని విషయాలలోనూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రయత్నిస్తోంది. ఫలితంగా పెట్టుబడులకు సానుకూల వాతావరణం ఏర్పడుతున్నది. రానున్న నాలుగు సంవత్సరాల్లో కార్పొరేట్ పన్నును 30శాతం నుంచి 25శాతానికి తగ్గించాలని భావిస్తున్నట్లు ఆర్థిక మంత్రి ఇప్పటికే ప్రకటించారు. ఇది పెట్టుబడి దారులను ఆకర్షించి, పెట్టుబడులను పెంచేందుకు దోహదం చేస్తుంది. జనరల్ యాంటీ ఎవాయ్‌డెన్స్ రూల్స్ (గార్) కారణంగా కొందరు విదేశీ పెట్టుబడుదారులు దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు వెనకాడుతున్నారు. అయితే నిబంధనలను రెండు సంవత్సరాలపాటు వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం సూచనాప్రాయంగా తెలిపింది. దీంతో మన దేశం లోకి పెద్ద ఎత్తున విదేశీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది.

కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతమున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మిశ్రమ పన్ను విధానం స్థానంలో ఎలాంటి పరోక్ష పన్నుల గందరగోళంలేని సరుకుల సేవల పన్ను (జిఎస్‌టి)ని ప్రవేశపెడుతామని మరోమారు హామీనిచ్చింది. దేశ ఆర్థిక వ్యవస్థలో జీఎస్‌టీ అత్యంత క్రియాశీల పాత్రను పోషించనున్నది. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్తశక్తిని ఇస్తుందని ఆశించవచ్చును.

అయితే డిమాండ్ తరపు నుండి చూస్తే మన ఆర్థిక వ్యవస్థ ముందు ఎన్నో సవాళ్లు, పరీక్షలు ఉన్నాయి. 2014-15తో డిమాండ్ కారకాలుఏ ఒక్కటీ ఆశించిన స్థాయిలో వృద్ధిని సాధించలేదు. ప్రైవేటు రంగంలో అంతిమ వినియమ వ్యయం సుమారు 7 శాతం పెరిగింది. ఫిక్స్‌డ్ కేపిటల్ ఫార్మేషన్ వ్యయం. అంటే పెట్టుబడి కేవలం 4శాతం మాత్రమే పెరిగింది. ఎగుమతులు కేవలం 1శాతం కంటే తక్కువ వృద్ధినే చూపించాయి. ఈ పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థలోని రెండవ పార్శ్వం డిమాండ్ వైపున కూడా రాష్ట్ర ప్రభుత్వాలే గట్టిగా నిలవవలసి ఉంటుంది. ప్రపంచ వృద్ధిరేటు అంచనాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నందున ఎగుమతుల డిమాండ్ మందగించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి చాలా వరకు వడ్డీరేటు తగ్గింపు, ప్రైవేటు డిమాండ్ ఉద్దీపనలపైనే ఆర్థిక వ్యవస్థ డిమాండ్ ఆధారపడి ఉంటుంది. ద్రవ్యోల్బణం మరీ ముఖ్యంగా పెట్రోల్ ఉత్పత్తుల ధరలు తక్కువగా ఉన్న నేపథ్యంలో సాధారణ కుటుంబాల డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.

## ఉపాధికి ప్రత్యక్ష మద్దతు

ఉపాధిరంగం ప్రత్యక్ష ఎదుగుదలకు కేంద్ర బడ్జెట్ ఊతం ఇస్తోంది. నైపుణ్య భారత్ విధానంపై దృష్టిని కేంద్రీకరించడంతో ఇది సాధ్యమవుతున్నది. దేశ జనాభాలో 54శాతం 25 సంవత్సరాల లోపు వయసు గల యువకులే కావడంతో మన దేశం యువదేశం అని బడ్జెట్ గుర్తించింది. నైపుణ్యవృద్ధి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల మంత్రిత్వశాఖ ద్వారా నేషనల్ స్కిల్ మిషన్ ఏర్పాటు చేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఈ మిషన్ ద్వారా వివిధ మంత్రిత్వ శాఖల్లో ఉన్న నైపుణ్య వృద్ధి పథకాలు / కార్యక్రమాలను ఏకీకృతం చేసి 31 అంశాలతో సేవా కేంద్రాల విధివిధానాలను, ప్రామాణికం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన పథకాన్ని కూడా ప్రారంభించింది. ఇందుకుగాను బడ్జెట్‌లో రూ. 1500కోట్లను కేటాయించారు.

అలాగే నూతన వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి అన్ని విధాల సహాయసహకారాలు అందించేందుకు, స్వయం ఉపాధి నైపుణ్య వినియోగం (ఎస్ఈటీయు)పేరిట మరో ఉపాధి ప్రోత్సాహక పథకాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. దీనికోసం రూ. 1000కోట్లు కేటాయించారు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు బడ్జెట్‌లో ఇలాంటి వినూత్న పథకాలను ప్రతిపాదించారు. కష్టపడి పనిచేసే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు రుణ సదుపాయం పొందేందుకు ఎంతో కష్టపడాల్సి వస్తున్నది. ఒక విధంగా ఇది అసాధ్యమని చెప్పవచ్చును అని పేర్కొన్న ఆర్థికమంత్రి, మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ రీ- ఫైనాన్స్ ఏజన్సీ (ముద్రా) బ్యాంకు ఏర్పాటును బడ్జెట్‌లో ప్రతిపాదించారు. రూ. 20వేలకోట్ల క్రెడిట్ గ్యారంటీ కార్పస్‌ను బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ముద్రబ్యాంకు, ప్రధానమంత్రి ముద్రాయోజన ద్వారా మైక్రో ఫైనాన్స్ సంస్థలకు రీ - ఫైనాన్స్ చేస్తుంది. దీని ద్వారా ఇది రుణాల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇస్తారు. ఇది నిమ్న జాతులకు ప్రయోజనం చేకూర్చే స్వాగతించ దగిన పరిణామం.

మన దేశంలో ఎక్కువ శాతం మంది ప్రజలకు ఎలాంటి బీమా సదుపాయం లేదు. ఆరోగ్య లేదా జీవిత బీమా అన్నది మనలో చాలా మందికి తెలియని విషయాలు. అలాగే మన యువకులు వయస్సు పెరగుతుఉన్న కొద్దీ పెన్షన్ సదుపాయం దూరం అయిపోతోంది. ప్రధానమంత్రి జన్‌ధన్‌యోజన విజయవంతమైన నేపథ్యంలో ప్రస్తుత బడ్జెట్‌లో ఆర్థికమంత్రి దేశ పౌరులందరికీ సార్వజనీన సామాజిక భద్రత విధానాన్ని ప్రతిపాదించారు. ఇందులో పేదలు, ఆర్థికస్థోమత లేని వారికి మరింత ప్రాధాన్యతను ఇచ్చారు.

అదేవిధంగా సంవత్సరానికి కేవలం రూ. 12 ప్రీమియం చెల్లింపుతో రూ. 2లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పించేందుకు గాను ఆర్థిక మంత్రి ప్రధానమంత్రి సురక్షాబీమా యోజన పథకాన్ని ప్రతిపాదించారు. అలాగే ప్రభుత్వం 'అటల్ పెన్షన్ యోజన' ప్రారంభిస్తోంది. ఇది ప్రతి ఒక్కరు వారు వారి వాటాగా చెల్లించిన మొత్తం, చెల్లించిన కాలం ఆధారంగా ఖచ్చితమైన పెన్షన్ పొందవచ్చును. ఈపథకాన్ని ప్రోత్సహించేందుకు రూ. 1000లకు లోబడి 5 సంవత్సరాలపాటు ప్రీమియం మొత్తంలో 50శాతం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. 2015 డిసెంబర్ 31లోగా ప్రారంభించిన ఖాతాలకు మాత్రమే ఇది వర్తిస్తుంది.

ఈ బడ్జెట్‌లో ఆర్థికమంత్రి ప్రకటించిన మూడవ బీమాయోజన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఇది ప్రమాదవశాత్తు సంభవించే మరణాలతోపాటుగా సహజ మరణాలకు కూడా వర్తిస్తుంది. రూ. 2లక్షల వరకు ప్రయోజనం చేకూర్చే ఈ పథకంలో చెల్లించాల్సిన ప్రీమియం సంవత్సరానికి రూ. 330 అంటే రోజుకు రూపాయి కంటే తక్కువ. ఇది 18-50 సంవత్సరాల మధ్య వయస్సుల వారికి మాత్రమే వర్తిస్తుంది. ఇలా ఈ మూడు పథకాల ద్వారా ప్రజలకు వినూత్న రీతుల్లో సామాజిక భద్రత సమకూరుతుంది.

పేద మధ్య తరగతి విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు కారణంగా తమకు నచ్చిన విద్యను అభ్యసించేందుకు ఏర్పడుతున్న అవరోధాలను అధిగమించేందుకు ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రధానమంత్రి విద్యాలక్ష్మి యోజన పేరిట ఒక పథకాన్ని ప్రకటించారు. ఐటి ఆధారిత విద్యార్థుల ఆర్థిక సహాయ అథార్టీ ఏర్పాటు చేసి, స్కాలర్‌షిప్‌లు, విద్యారుణాల పర్యవేక్షణ చేపడతారు. దీంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆర్థికమంత్రి నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (నిప్) ఏర్పాటు ప్రతిపాదన కూడా చేశారు. సంవత్సరానికి రూ. 20వేల కోట్లు ఈ నిధిలో చేరుతుందని అంచనా వేశారు. ఇది రుణాలను సేకరించి ఈక్విటీ, ఐఆర్ఎఫ్‌సి, ఎన్‌హెచ్‌బిలాంటి వ్యవస్థాపక సంస్థలలో పెట్టుబడులు పెడుతుంది. రైలు, రోడ్లు, నీటిపారుదల రంగాల్లో పన్నురహిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్స్‌ను అనుమతించాలనే ఆలోచన ఉందని ఆర్థికమంత్రి పేర్కొన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ లోని ప్రమాదాలను తొలగించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి పథకాలను పీపీపీ పద్ధతిలో చేపట్టాలని ప్రతిపాదించారు. అలాగే నేషనల్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ప్రోగ్రామ్‌ను 2.5లక్షల గ్రామాలకు 7.5లక్షల కిలోమీటర్లమేర విస్తరించాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు.

ఈ ప్రతిపాదనలు, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పేదవర్గాల ప్రజలకు చేరువ చేయడంలో ఎంతగానో దోహదపడుతాయి. నిధుల కొరత ఉన్నప్పటికీ దేశాభివృద్ధిలో భాగస్వాములైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థలు, దేశీయ విదేశీ పెట్టుబడిదారులు, బ్యాంకింగ్, ఆర్థిక సహాయ సంస్థలు, పరిశ్రమ వర్గాలు, అన్నింటిని మించి ప్రజల సమిష్టి కృషితో దేశాభివృద్ధి గమ్యాన్ని చేరుకోగలమని బడ్జెట్ స్పష్టం చేసింది. ■


## FORM IV

Statement about ownership and other particulars about Yojana (Telugu)

| | | | |
|---|---|---|---|
| 1. | Place of Publication | : | 10-2-1, FDC Complex, AC Guards<br>Hyderabad, Telangana - 500 028 |
| 2. | Periodicity of Publication | : | Monthly |
| 3. | Printer's Name &<br>Nationality<br>Address | :<br>:<br>: | Dr. Sadhana Rout<br>Indian<br>Publications Division,<br>Soochna Bhavan,<br>New Delhi - 110 003. |
| 4. | Publisher's Name &<br>Nationality<br>Address | : | Dr.Sadhana Rout<br>Indian<br>Publications Division<br>Soochna Bhavan,<br>New Delhi - 110 003. |
| 5. | Editor's Name & Nationality<br>& Address | :<br>:<br>: | Vedagiri Vijaya Kumar<br>Indian<br>Yojana (Telugu)<br>10-2-1, FDC Complex, AC Guards,<br>Hyderabad - 500 028. |
| 6. | Names & Address of the of individuals who own the newspaper and partners of shareholders holding more than one percent of the total capital | : | Wholly owned by Ministry of<br>Information & Broadcasting<br>Government of India,<br>New Delhi - 110 001. |

I, Dr. Sdhana Rout, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Dated : 28-02-2015

**(Sadhana Rout)**
Additional Director General (I/c)
publication Division
Ministry of Information & Broadcasting
New Delhi - 03

# ప్రపంచ ఉత్పాదక కేంద్రంగా భారతదేశం

**జా**తి నిర్మాణ కార్యక్రమంలో భాగంగామేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ప్రారంభమైనది. భారత్‌ను అంతర్జాతీయ తయారీ కేంద్రంగా మలచాలని దీనిని రూపొందించారు. 2013లో భారత తయారీరంగం క్లిష్టపరిస్థితి ఎదుర్కొంది. అభివృద్ధి చెందుతున్న మార్కెట్ గాలిబుడగలా పేలిపోయింది. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనంతగా భారతదేశ వృద్ధిరేటు కనిష్టస్థాయికి పడిపోయింది. బ్రిక్స్ దేశాలు చేసిన హామీలు మరుగునపడిపోయాయి. అంతర్జాతీయ పెట్టుబడి దారులు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో పెట్టుబడులు పెట్టడం ప్రమాదమా? అనే దానిపై చర్చించారు. భారతదేశంలో 120కోట్ల మంది ప్రజల్లో భారతదేశం ఒక విఫలమైన దేశమా? లేదా విజయవంతమైన దేశమా? అనే ప్రశ్న తలెత్తింది. మొత్తం మీద భారత్ తీవ్ర ఆర్థిక సంక్షోభం అంచున ఉంది.

### ప్రక్రియ

ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు మేక్ ఇన్ ఇండియా పుట్టుకొచ్చింది. అసంఖ్యాకమైన స్టాక్ హోల్డర్స్, మరియు భాగస్వామ్యులకు ఇది ఒక శక్తివంతమైన పిలుపు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భాగస్వాములకు, పొటెన్షియల్ పార్టనర్స్‌కి ఆహ్వానం. కానీ మేక్ ఇన్ ఇండియా అంతకు మించి ఒక స్ఫూర్తి దాయకమైన పిలుపు. ఇది ఒక సమగ్రమైన అపూర్వమైన మరుగునపడిన ప్రక్రియ. అతి ముఖ్యంగా ఇది ప్రభుత్వ విధానంలో పూర్తి స్థాయిలో వచ్చిన మార్పును తెలియచేస్తుంది. కాలదోషం పట్టిన ప్రభుత్వ విధానాలకు మేలుకొలుపు. ప్రభుత్వ ఆలోచన తీరును మార్చి బాసిజం నుండి భాగస్తుల ధోరణికి రూపాంతరం చెందిస్తుంది.

### ప్రణాళిక

ఒక ఉద్యమం చేపట్టాలంటే కావాల్సింది స్ఫూర్తినింపే వ్యూహంతోపాటు శక్తి మరియు సమర్థత సమపాళ్లల్లో ఉండాలి. మేక్ ఇన్ ఇండియా కి కావాల్సింద ఇక్లిష్టమైన గణాంకాలు, వార్తా పత్రికల్లో ప్రకటనల కన్నా విభిన్నమైన ప్రచారం అవసరం. ఈ సాధనకు ఎక్కువ అవసరమైనది సమాచార సందేశం. మేక్ ఇన్ ఇండియా కు అన్నింటికన్నా ముఖ్యమైంది నమ్మకం. (ఎ) విదేశీ సంభావ్య భాగస్వామ్యం భారత సామర్థ్యానికి చాటి చెప్పగలగాలి. (బి) 25 పారిశ్రామిక విభాగాల్లో పూర్తి స్థాయిల్లో సాంకేతిక సమాచారాన్ని అందుబాటులోకి తీసుకు రావాలి. (సి) పెద్ద మొత్తంలో దేశీయ, అంతర్జాతీయ ప్రేక్షకులకు సోషల్ మీడియా సాధనంగా దగ్గరవుతూ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.




పారిశ్రామిక విధానం మరియు ఉన్నతి సంస్థ (డిఐపిపి) అత్యంత ప్రత్యేకమైన ఏజన్సీలతో కలిసి ఒక సమూహంలా పనిచేసి కొత్త మౌలిక సదుపాయాలను కల్పించింది. అంకిత భావంతో ఉన్న హెల్ప్ డెస్క్ మరియు మొబైల్ వెబ్‌సైట్‌లో విస్తృతమైన సమాచారాన్ని సాధారణ సరళంగా మార్చబడింది. న్యూఢిల్లీలో సెప్టెంబర్ 25, 2014న మేక్ ఇన్ ఇండియా దేశీయ మరియు ప్రపంచ వ్యాపార దిగ్గజాలు, విదాన నిర్ణేతలు, మీడియా ఉన్నత స్థాయి వర్గాల మధ్య ఆవిష్కరించబడింది. సమగ్ర డిజిటల్ వ్యూహం, పత్రికలు, టీవీ, సోషల్

**అమితాబ్ కాంత్,** ఐ.ఎ.ఎస్, కార్యదర్శి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ & ప్రమోషన్(డిఐపిపి), భారత ప్రభుత్వం

మీడియాలో వచ్చిన విప్లవాత్మక ఆసక్తి ఫలితాలు కలయికే ఈ కార్యక్రమం.

**పురోగతి**

ఇంత తక్కువ సమయంలో గతం యొక్క నియమాలు మరియు అవరోధాలను కూల్చి పారదర్శకతను మరియు స్నేహపూర్వకమైన వ్యవస్థను, వేగవంతమైన ఆవిష్కరణలు, రక్షిత ఐపి మరియు ఉత్తమమైన తయారీ అవస్థాపనలు నెలకొల్పారు. అత్యంత అద్భుతమైన పురోగతి సూచి ఎందుకంటే కీలకరంగాలలో అపూర్వమైన ప్రారంభం. ఇందులో రైల్వేల రక్షణ, బీమా మరియు వైద్యరంగంలో అసాధారణ రీతిలో విదేశీ పెట్టుబడులు వచ్చాయి.

భారత తయారీ సంస్థ క్లుప్తంగా మరియు చొరవ అనే టైటిల్‌తో డిసెంబర్ 29, 2014న ఒక వర్క్‌షాప్ నిర్వహించారు. 25 రంగాలలో పెట్టుబడులను ఏడాది నుండి మూడేళ్ళకు పెంచేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

ప్రపంచ బ్యాంకు బృందంలో కలిసి మంత్రిత్వశాఖ గుర్తించిన వివిధ ప్రాంతాలలో ప్రపంచబ్యాంకు యొక్క వాణిజ్యసరళిని అభివృద్ధి చేపట్టనున్నారు.

సెప్టెంబర్ 2014లో మొదలైన మేక్ ఇన్ ఇండియా క్యాంపెయిన్‌కి 8మంది సభ్యులతో కూడి పెట్టుబడిదారుల సౌకర్యాల సెల్ పనిచేస్తుంది. పెట్టుబడిదారులకు సహాయకారిణిగా ఉంటూ ప్రీఇన్వెస్ట్‌మెంట్ ఫేజ్‌లో అనుమతులు ఇప్పించడం అనంతరం అండగా నిలబడడం ఈ సెల్ విధులు.

భారత రాయబారీ కార్యాలయం, రాయబారులకు కూడా పెట్టుబడులకు అవకాశం ఉన్న వివిధ రంగాల సమాచారం అందించబడింది. జపాన్ నుండి ప్రత్యేక మేనేజ్‌మెంట్ బృందాన్ని సౌకర్యాలు మిరయు ఫాస్ట్‌ట్రాక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రపోజల్ కోసం డిఐపిపి ఏర్పాటు చేసింది. జపాన్ ప్లస్‌గా పేరుగడించిన ఈ బృందం అక్టోబర్ 2014 నుండి తమ కార్యకలాపాలను ప్రారంభించింది.

ఆవిష్కరించిన గంటలోనే మేక్ ఇన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా చరిత్ర సృష్టించింది. 48 గంటల్లోనే 1.08 బిలియన్ మంది ఆసక్తి చూపగా, 94 మిలియన్ల మంది సందేశం చేరుకుంది. జనవరి 31, 2015 నాటికి మేక్ ఇన్ ఇండియా ఫేస్‌బుక్‌లో 3 మిలియన్ల అభిమానులను ఆకట్టుకుంది. ప్రతి 3 సెకన్లకు ఒక అభిమాని కొత్తగా చేరుతున్నారు. ట్విట్టర్‌లో మేక్ ఇన్ ఇండియాకు ప్రతి 32 సెకన్లకు ఒక కొత్త ఫాలోవర్ యాడ్ అవుతున్నాడు. మేక్ ఇన్ ఇండియా.కామ్‌లో పేజీలను 5.67 మిలియన్ల మంది వీక్షించారు.

**వందరోజుల మేక్ ఇన్ ఇండియా**

- 90 మిలియన్ల బ్యాంకు అకౌంట్లు తెరవబడ్డాయి. జన్‌ధన్‌కి ధన్యవాదములు.
- ప్రవేశం మరియు నిష్క్రమణలు సులభతరం అయ్యాయి. ఎగ్జిమ్ నిబంధన అత్యంత సులభం అయ్యాయి. వీటితో ఆరు పిఎస్‌యులు జబ్బుపడ్డాయి. మరియు 5 పిఎస్‌యులు మూతపడ్డాయి.
- పారిశ్రామిక లైసెన్స్ మరియు పారిశ్రామిక వ్యవస్థాపక లాభీదులు ఆన్‌లైన్ చేయబడ్డాయి. ఈబిజ్ అనే సైట్ అందుబాటులోనికి వచ్చింది. దీని ద్వారా అప్లికేషన్‌లు ఫైల్ చేయడానికి మరియు ఆన్‌లైన్ చెల్లింపులు చేయడం సులభతరం అయింది.
- గౌరవనీయులైన ఉద్యోగులు పిఎఫ్ సంస్థ మరియు రాష్ట్ర ఉద్యోగుల రాష్ట్ర ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో రిజిస్టర్ చేయాలంటే ఎక్కువ సమయం తీసుకునేది. ఇప్పుడు ఆ రెండు పద్ధతులు ఆటోమేటిక్ అయ్యాయి. ఇఎస్ఐసి రిజిస్ట్రేషన్ సంఖ్యను వాస్తవకాలంలో ఇస్తున్నారు.
- ఇటీవలే లైసెన్సుడు రక్షణ పరిశ్రమ కోసం భద్రతా మాన్యువల్‌ను జారీ చేశారు.

**ఆటో మొబైల్**

- ఆటోమొబైల్‌లో అతిపెద్ద ట్రాక్టర్ తయారీ, రెండవ అతిపెద్ద ద్విచక్రవాహన తయారీ, రెండవ అతిపెద్ద బస్సుల తయారీ ఇతర అతిపెద్ద ట్రక్కు తయారీ, ఎనిమిదవ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీలు చేస్తుంది.
- భారత కార్ల మార్కెటింగ్ సామర్థ్యం 2020 నాటికి 6 మిలియన్ల పైగా యూనిట్లు.

**ఆటో పరికరాలు**

- భారతదేశం నుండి 35 ప్రపంచ ఐఇఎంఎస్‌యొక్క ఐపిఓలు అమలు చేయబడ్డాయి.
- పొరుగువారి నుండి పోటీతత్వ ప్రయోజనం పొంది 4వ అతిపెద్ద స్టీల్ ఉత్పత్తిదారు.
- కీలకరంగాలకు గాను ఆసియా, జపాన్, కొరియా, యూరప్‌దేశాలవారు ఆర్థిక స్కేల్ కల్పిస్తున్నారు.

**విమాన రంగం**

- 12 బిలియన్లు విలువ కలిగిన ఒప్పందాలు, 9వ అతిపెద్ద పౌరవిమానయాన మార్కెట్.
- 2020 నాటికి ప్రపంచంలో 3వ అతిపెద్ద విమానయాన మార్కెట్ మరియు 2030 నాటికి అతిపెద్దదిగా కావడానికి గల సామర్థ్యం కలిగి ఉంది.

**బయోటెక్నాలజీ**

- ప్రపంచంలో బయోటెక్నాలజీలో 12వ స్థానం కల్పించుకుంది.
- ప్రభుత్వ ఖర్చు ప్రణాళిక : 2012-17 నాటికి ఉత్పత్తి అభివృద్ధికి తోడ్పడే బయోటెక్ పార్క్‌లపై మరింత దృష్టి సారించి 3.7 బిలియన్ డాలర్లను పరిశోధన మరియు ఆవిష్కరణకు ఖర్చు చేయనున్నారు.

**రసాయనాలు**

- ఆసియాలో 3వ అతిపెద్ద మరియు ప్రపంచంలో 6వ అతిపెద్ద ఉత్పత్తిదారు.

- రంగుల పరిశ్రమ విలువ 6.8బిలియన్ల డాలర్లు. వీటి ఎగుమతి వాటా సుమారుగా 75శాతం ఉంది. కీలక అభివృద్ధి కారకాలు పెద్ద జనాభా మరియు వ్యవసాయంపై ఆధారపడడం మరియు బలమైన ఎగుమతి డిమాండ్.

**నిర్మాణ రంగం**

- వచ్చే 20 ఏళ్ళలో పట్టణ మౌలిక సదుపాయాలకోసం సుమారుగా 650 బిలియన్ అమెరికన్ డాలర్లు అవసరం ఉంది.
- పెట్టుబడి అవకాశాలు :నివాస వాణిజ్య రిటైల్ మరియు ఆతిథ్యరంగాల్లో స్థిరమైన నగరాలలో ప్రమోట్ చేయాల్సిన టెక్నాలజీ మరియు ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌లు గ్రీన్ బిల్డింగ్ పరిష్కారాలు.
- భారత్‌లో విదేశీపెట్టుబడి నియమాలు నిర్మాణంరంగంలో నిర్మించాల్సిన స్థలం అవసరాలు మరియు కనీస పెట్టుబడి అవసరాలు తగ్గించబడింది.

**రక్షణ తయారీ రంగం**

- ఎఫ్‌డిఐ ప్రస్తుత స్థితి : 49శాతం వరకు ఎఫ్‌డిఐకి ప్రభుత్వమే అనుమతిస్తుంది. 49శాతానికి మించితే భద్రతకు సంబంధించిన కేబినెట్ కమిటీ ఆమోదిస్తుంది. ఈ విధానం దేశంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రవేశించేందుకు దోహదపడుతుంది.
- అనధికారికంగా ప్రైవేటు రంగం 53శాతం రక్షణ పరికరాలను తయారు చేస్తోంది.
- ఎఫ్‌విసిఐ కింద 24శాతం వరకు పోర్ట్ ఫోలియో పెట్టుబడులను ఇతర పెట్టుబడులను అనుమతించడం జరిగింది.

**విద్యుత్ పరికరాలు**

- డిమాండ్ కారకాలు : మౌలిక సదుపాయాలు సామర్థ్యాన్ని సృష్టించడం, విద్యుత్, గనులు, చమురు మరియు సహజ వాయువుల రిఫైనరీలు, ఉక్కు, వినియోగ వస్తువులు.
- భారత్‌లో 2022 నాటికి ఉపకరణాల పరిశ్రమ వృద్ధి 25 నుంచి 30 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా.

**ఎలక్ట్రానిక్ సిస్టమ్**

- 2020 నాటికి 400 బిలియన్ డాలర్లకు డిమాండ్ చేరుకుంటుందని అంచనా. నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్, నేషనల్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ వంటి పథకాలు తోడ్పాటు అందిస్తాయి.
- పదేళ్ళపాటు 25శాతం వరకు పెట్టుబడి రాయితీ వచ్చేలా ఆకర్షణీయమైన ప్యాకేజీలు ఉన్నాయి.

**ఫుడ్ ప్రాసెసింగ్**

- వనరుల ఆధారంగా లాభసాటి వ్యవసాయం.
- ఫుడ్ పార్కుల ఏర్పాటు, విదేశీ పెట్టుబడిదారులతో సహా ఔత్సాహికులకు అద్భుత అవకాశం.
- పళ్ళు, కూరగాయలు, పానీయాలు, పాడిపరిశ్రమ, మాంసం, కోళ్ళపరిశ్రమ, చేపల పెంపకం, సీఫుడ్స్, ఫిష్ ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, ఆహారభద్రత మొదలైన వాటిలో పెట్టుబడులకు అవకాశం ఉంది.

**ఐటి మరియు బిపిఎం**

- దేశ జీడీపీలో ఐటి - బిపిఎం రంగం 8.1శాతంగా ఉంది. మరియు ప్రజాసంక్షేమంలో చెప్పుకోదగిన పాత్ర పోషిస్తుంది.
- టెస్టింగ్ సేవలకోసం 60శాతం సంస్థలకు భారత్ వినియోగిస్తుంది.
- ఐటి మరియు బిపిఎం రంగాలు 2020నాటికి 300 అమెరికన్ బిలియన్ డాలర్ల ఆదాయాన్ని పెంచుకోవడంతోపాటు మరో 200 అమెరికన్ బిలియన్ డాలర్లు ఎగుమతులను సాధించడమే జాతీయ విధానం.

**తోళ్ల పరిశ్రమ**

- ఎగుమతులతో పాటు విస్తృతమైన దేశీయ మార్కెట్ కొరకు 11 బిలియన్లు అమెరికన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను సాధించాల్సి ఉంది.
- ఏడాదికి 24శాతం వృద్ధి నిర్దేశించడం జరిగింది.
- మెగా లెదర్ క్లస్టర్స్ - సబ్‌స్కీమ్ - తోళ్ళ పరిశ్రమ కోసం సకల సదుపాయాలు, అవసరమైన సేవలతో కొత్త ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

**మీడియా మరియు వినోదరంగం**

- 2018 నాటికి ఈ పరిశ్రమ 14.2 శాతం సిఎజిఆర్ నమోదు చేసి 1785.8 బిలియన్ రూపాయలు ఆర్జిస్తుందని అంచనా.
- 2013లో 125.3 బిలియన్ రూపాయల రెవెన్యూ ఉన్న భారతీయ సినీపరిశ్రమ 2018 నాటికి 219.8 బిలియన్ రూపాయలకు చేరుతుందని భావించడం జరిగింది.

**మైనింగ్**

- భారత్‌కు ఉన్న విస్తారమైన సహజవనరుల దృష్ట్యా గనులను 20 నుండి 30 సంవత్సరాల పాటు దీర్ఘకాలిక ప్రాతిపదికన లీజుకు ఇచ్చింది. అంచనావృద్ధిరేటు - 7 శాతం .

**ఆయిల్ మరియు గ్యాస్**

- ఈ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేలా లైసెన్సింగ్ పాలసీలో సరికొత్త సాధన మరియు కోల్‌బెడ్, మీథేన్ పాలసీ దోహదం చేస్తాయి.
- దేశంలో ఉన్న చమురు నిక్షేపాలలో ఇంకా 45శాతం అన్వేషించాల్సి ఉంది. నగరాలకు గ్యాస్ సరఫరా విధానం కొత్త కంపెనీలకు అవకాశం కల్పిస్తుంది.

**ఫార్మాస్యూటికల్స్**

- దశలవారీగా 2020 నాటికి ఫార్మాస్యూటికల్ మార్కెట్ టాప్ మూడవ ర్యాంక్‌కు చేరుతుందని అంచనా.
- 2016 నాటికి ఔషధ పదార్థాల తయారీలో 7.2శాతం మార్కెట్ షేర్‌లో అంతర్జాతీయంగా 3వ అతిపెద్ద మార్కెట్‌గా భారత్ అవతరిస్తుందని అంచనా.

**ఓడరేవులు**

- 2009లో 575 ఎంఎంటిలుగా ఉన్న సరుకు రవాణా సామర్థ్యాన్ని 2014లో 800 ఎంఎంటిలకు పెరిగింది.
- పోర్టులలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రైవేట్ భాగస్వామ్యం ఇంకా వాణిజ్య కార్యకలాపాలు పెరగనున్నాయి.

## రైల్వేలు

- రైల్వేలో మౌలిక సదుపాయాల రంగానికి 100శాతం ఎఫ్‌డిఐలు అనుమతించింది.
- పోర్టుల అనుసంధానానికి ప్రాధాన్యత.
- మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు : హైస్పీడ్ రైలు ప్రాజెక్టులు – బొగ్గు గనులు, పోర్టుల నుంచి రైల్వేలైన్‌లు, సరుకు రవాణాకు ప్రత్యేక కారిడార్‌లు.

## రహదారులు మరియు హైవేలు

- రహదారులను 4.86 మిలియన్ కి.మీ వరకు విస్తరించడం
- ప్రపంచంలోనే 2వ అతిపెద్ద రోడ్‌నెట్‌వర్క్.
- ప్రైవేట్ సెక్టార్ : రహదారుల మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కీలకపాత్ర.
- వివిధ పథకాల కింద మొత్తం 66,117 కి.మీల వరకు రహదారులను అభివృద్ధి చేయాలని భారతప్రభుత్వం యోచిస్తుంది.

## పునరుత్పాదక శక్తి వనరులు

- 33,792 మెగావాట్లు (2014 చివరికి) పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యంతో ప్రపంచంలోనే 5వ స్థానంలో భారతదేశం నిలిచింది.
- 165 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌కోసం భారత్ ప్రణాళికలు రచించింది. 2019 – 20 నాటికి ఒక్క సోలార్ విద్యుత్ నుంచే 100 గిగావాట్ల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది.
- ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున ప్రోత్సాహకాలు, వేగవంతమైన తరుగుదల, జెనరేషన్ ఆధారంగా ప్రోత్సాహకాలు ఇవన్నీ భారంగా పునరుత్పాదక విద్యుత్ రంగానికి పెట్టుబడులు తెస్తాయని అంచనా.

## స్పేస్

- అంతరిక్ష పరిశోధనను తక్కువ వ్యయంలో చేపట్టడంలో భారత్ ప్రపంచానికి నాయకత్వం వహిస్తుంది.
- భారత్ రూపొందించిన మార్స్ ఆర్బిటల్ మిషన్‌కు 74 మిలియన్ డాలర్లు వ్యయం కాగా ఇటువంటి మిషన్‌ల రూపకల్పనకి ఇతర దేశాలు చాలా ఎక్కువగా వ్యయం చేస్తున్నాయి.
- ఇప్పటి వరకు 30 భారతీయ, 40 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టాం. శ్యాటిలైట్ లాంచ్ సర్వీసు ప్రొవైడర్‌గా భారత్ మారింది. 19 దేశాలకు చెందిన 40శాటిలైట్‌లను లాంచ్ చేయడం జరిగింది.

## టెక్స్‌టైల్స్ మరియు గార్మెంట్స్

- ప్రపంచంలో భారత్ 2వ అతిపెద్ద తయారీ కేంద్రం.
- భారత్ అత్యధిక మగ్గాల సామర్థ్యం (హ్యాండ్‌లూమ్‌తో కలిపి) కలిగిఉంది. ఇది ప్రపంచమార్కెట్‌లో 63శాతం వాటా కలిగిఉంది.
- అతిపెద్ద టెక్స్‌టైల్ ఉత్పత్తిదారులతో పోల్చుకుంటే నైపుణ్యం కలిగిన మానవ వనరుల తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేయడం భారత్ ప్రత్యేకత.

> **గమనిక**
>
> **వ్యాసకర్తలకు సూచన :** యోజన మాసపత్రికకు వ్యాసాలు రాసేవారు తమ వ్యాసాల సాఫ్ట్‌కాపీని పేజీమేకర్ 6.5, అను 6.0 ఫాంట్‌లలో టైప్ చేసి పంపుతూ, వ్రాత ప్రతిని కూడా తప్పనిసరిగా హామీపత్రంతో జతచేసి పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదము /అనుకరణ కాదని మాత్రమే కాక, ఈ వ్యాసాన్ని మరే పత్రికకు పంపలేదు / పుస్తకంగా ముద్రించలేదు అని కూడా పేర్కొనాలి. వ్యాసాలను పేజీమేకర్,మరియు పిడిఎఫ్ ఫార్మెట్‌లోనూ, అలాగే యూనికోడ్‌లో టైప్‌చేసి వర్డ్ ఫార్మెట్‌లోనూ అందచేయవచ్చును. రచనలు 15వ తేదీలోపు హామీ పత్రంతో పంపాలి.
>
> ప్రచురణను నోచుకోని వ్యాసాలు తిరిగి పంపబడవు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వ్యాసకర్తలు గమనించగలరు.
>
> *– సీనియర్ ఎడిటర్*

## థర్మల్ పవర్

- 2012–17లో అదనంగా 88.5 గిగావాట్ల థర్మల్ విద్యుత్‌ను, 2017–2018 86.4 గిగావాట్ల థర్మల్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.
- పెరుగుతున్న జనాభాతో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశం.
- పెట్టుబడులకు అవకాశం : విద్యుత్ ఉత్పత్తి, ప్రచారం మరియు పంపిణీ విద్యుత్ వాణిజ్యం మరియు విద్యుత్ మార్పిడి.

## పర్యాటక రంగం

- భారత్‌కు 2014 నాటికి విదేశీ పర్యాటకుల రాక 7.1 నుండి 7.5 మిలియన్లకు పెరిగింది.
- పర్యాటక అభివృద్ధికి మార్కెటింగ్, ప్రమోషన్ విమానయానంలో సరళీకరణ, ఆన్‌లైన్ ట్రావెల్ పోర్టల్స్ అభివృద్ధి, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం దోహదం చేస్తాయి.
- పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, టూరిజం సర్క్యూట్‌ల మెగా ప్రాజెక్టులు అలాగే గ్రామీణ పర్యాటకానికి మౌలిక సదుపాయాల కల్పనపై ఎక్కువగా పర్యాటక శాఖ దృష్టిపెట్టింది.

## మేక్ ఇన్ ఇండియా.కామ్ గొప్పతనం

- ఏడాదికేడాది 20శాతం వృద్ధి చెందుతుంది. ఈ ప్రాజెక్టుకు 2014లో 162 బిలియన్ రూపాయలు కేటాయించారు.
- ప్రాచీన ఆరోగ్యసంరక్షణ వ్యవస్థలైన ఆయుర్వేదం, యోగా, నాచురోపతి, యునాని, సిద్ధ మరియు హోమియోపతి (ఆయూష్) లకు మరింత ప్రాచుర్యం తీసుకురావాలని నిర్ణయించింది.

ఇవాళ విశ్వసనీయతలో అందరికన్నా భారత్ ముందుంది. శక్తితో పాటు ఆశావాదం మరింతగా కనిపిస్తోంది. పెట్టుబడులకు మేక్ ఇన్ ఇండియా తలుపులు తెరిచింది. బహుళసంస్థలు అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నాయి. భారత్ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగానే కాక శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా రూపాంతరం చెందుతుంది. ■

# మహిళా దృక్కోణంలో కేంద్ర బడ్జెట్

కేంద్ర వార్షిక బడ్జెట్ 2015–16 కోసం ఎందరో ఎంతగానో ఎదురు చూశారు. అందుకు ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశపెడుతున్న తొలి బడ్జెట్ కావడం ఒక్కటే కారణం కాదు. ఇంకా అనేక కారణాలున్నాయి. అందులో ఇటీవల కాలంలో ఆర్థిక రంగంలో చోటుచేసుకుంటున్న వ్యూహాత్మక మార్పులు ముఖ్యమైనవి. మన సమాజంలో కుటుంబ వ్యవస్థలో పాతుకుపోయిన పితృస్వామ్య వ్యవస్థ నేపథ్యంలో ఆర్థిక రంగంలో చోటుచేసుకునే మార్పులు, అభివృద్ధి పంథాలో, వేగంలో వచ్చే మార్పులు పురుషుల మీద కంటే స్త్రీలపైనే ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. ఇదిలా ఉంటే ఇటీవల కాలంలో మహిళల సమస్యలు ముందెన్నడూ లేని ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అందులోనూ మహిళలపై పెరగుతున్న హింస సమాజ దృష్టిని ఎంతగానో ఆలోచింపచేస్తోంది. అంతేకాదు, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇంచుమించుగా అన్ని రాజకీయ పార్టీల ఎన్నికల ప్రణాళికలలోనూ ఈ అంశాన్ని చేర్చారు.

ఇక అసలు విషయంలోకి వస్తే మహిళలపై హింస, దౌర్జన్యాలు పెరిగి పోవడానికి అనేక కారణాలున్నా, మహిళల స్థాయి బేధం ఒక ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మహిళల స్థాయి తక్కువగా ఉన్న వాస్తవాన్ని అనేక అభివృద్ధి సూచికలు కూడా ధృవీకరిస్తున్నాయి. అక్షరాస్యత స్థాయి గత కొంతకాలంగా పెరుగుతూ వస్తున్నా ఇంకా నేటికి మూడింట రెండు వంతుల మంది మహిళలు నిరక్షరాస్యులుగానే ఉన్నారు. స్త్రీ – పురుష నిష్పత్తి ఎన్నో దశాబ్దాలుగా ఆందోళన కలిగిస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి 1000 మంది పురుషులకు 914 మంది స్త్రీలు మాత్రమే ఉన్నారు. ఆందోళన కలిగించే మరో అంశం మహిళా ఉపాధి! మహిళా ఉపాధి తక్కువగా ఉండడం మాత్రమే కాదు. క్రమక్రమంగా తరిగిపోతోంది. 2011–12 జాతీయ గణాంక సంస్థ ప్రకారం కేవలం 22శాతంమంది మహిళలు మాత్రమే ఉపాధి కలిగి ఉన్నారు. మరో వైపు మహిళల ఉపాధి స్థాయి మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పడిపోతున్నది. గ్రామీణ ఉపాధి ఎనిమది శాతం మేర పడిపోయింది. ఇది ఐక్యరాజ్యసమితి లింగ అసమానత్వ సూచిలో ప్రతిబింబించింది. ఐక్యరాజ్య సమితి రూపొందించిన 147 దేశాల సూచిలో మన దేశం 0.617 విలువతో 129వ స్థానంలో ఉంది.

ఈ నేపథ్యంలో మహిళలపై ప్రస్తుత బడ్జెట్ ప్రభావం ఎలా ఉంది అనేది విశ్లేషించుకోవాల్సిన అంశం. బడ్జెట్ లింగ వివక్షత ప్రభావం మూడు స్థాయిలలో విశ్లేషించవచ్చును. ఇందులో సామాజికరంగ కేటాయింపులు, వ్యయం అత్యంత కీలకమైనవి. నిజానికి సామాజిక రంగ కేటాయింపులు, వ్యయం మహిళలకు ప్రత్యేకంగా ఉండవు. అయినా ఈ కేటాయింపుల వ్యయ ప్రభావం మాత్రం మహిళలపై ఉంటుంది. ఇక రెండవ అంశం మహిళలకు ప్రత్యేకించి రూపొందించిన పథకాలు / కార్యక్రమాలు, వాటికి చేసిన కేటాయింపులు, వివిధ మంత్రిత్వ శాఖల కేటాయింపుల్లో మహిళలకు ప్రత్యేకంగా నిర్దేశించిన కేటాయింపులు మూడవ అంశం. (ఈ అంశం నుంచి మహిళలకు ప్రత్యేకించిన పథకాలు / కార్యక్రమాల కేటాయింపులను మినహాయించవలసి ఉంటుంది).

**నీత. ఎం,** సెంటర్ ఫర్ ఉమెన్స్ డెవలప్‌మెంట్ స్టడీస్, న్యూఢిల్లీ. e-mail : neethapillai@gmail.com

ప్రస్తుత బడ్జెట్‌లో రాష్ట్రాలకు కేంద్ర సహాయాన్ని గణనీయంగా పెంచారు. 14వ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సుల మేరకు కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 32శాతం నుంచి 42శాతానికి పెంచారు. కనుక, ప్రస్తుత బడ్జెట్‌ను ఏకోణం నుంచి విశ్లేషించినా ఈ అంశాన్ని తప్పక పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ వ్యయ విధానాన్ని కూడా మార్చి రాష్ట్రాలకు మరింత స్వేచ్ఛను ఇచ్చారు. ఈనేపథ్యంలో కొన్ని పథకాలను రద్దుచేశారు. మరికొన్ని పథకాలకు సంబంధించి కేంద్ర రాష్ట్ర వాటాలలో మార్పులు చేశారు. కొన్ని పథకాలుమాత్రమే కేంద్ర పరిధిలో మిగిలాయి. మరోవంక పన్నుల భారాన్ని పెంచలేదు. ద్రవ్యలోటును నియంత్రించే లక్ష్యంతో తీసుకున్న ఈ నిర్ణయాల కారణంగా కేంద్రం వద్ద నిధులు తరిగిపోయాయి.

**స్త్రీ పురుష సమానత్వానికి వెన్నుముక : సామాజికరంగ వ్యయం**

సామాజికరంగ వ్యయం అనేది ప్రజలందరికి సామాజిక, ఆర్థిక సమానత్వ సాధనలో అత్యంత కీలకమైనది. అయితే అందరికంటే నిమ్నవర్గాలు, మరీ ముఖ్యంగా మొత్తం మహిళలపై సామాజికరంగ వ్యయం ప్రత్యక్షంగా ప్రభావం చూపుతున్నది. సహజంగా మహిళలు అసంఘటిత రంగాలలో పనిచేస్తుంటారు. తద్వారా సామాజిక భద్రతలలేమికి గురవుతుంటారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం వారి విద్య, వైద్యం, గృహనిర్మాణం, పారిశుధ్యం వంటి కార్యక్రమాలపై పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అలాకాని పక్షంలో కుటుంబాల జీవన ప్రమాణాలు పతనమవుతూ వస్తాయి. ఫలితంగా కుటుంబంలో మహిళల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది. అలాగే మహిళలు చేసే జీతభత్యం లేని ఇంటిపనులు, సంరక్షణ బాధ్యతలపై కూడా ఇది వ్యతిరేక ప్రభావాన్ని చూపుతుంది. ఉదాహరణకు దగ్గరలో మంచినీటి సదుపాయం ఉంటే ఆ మేరకు మహిళలపై పని భారం తగ్గుతుంది. అదేవిధంగా మౌలిక ఆరోగ్య సదుపాయాలు అందుబాటులో ఉంటే వెసులుబాటు లభిస్తుంది. అదేవిధంగా సరైన పారిశుధ్య సదుపాయాలు లేకపోవడం వల్ల ఆడపిల్లల చదువులకు అవరోధం ఏర్పడుతున్నది. ఎంతోకాలంగా సామాజిక వ్యవయం పెరుగుతూ తరుగుతూ వస్తోంది. అలాగే, సామాజికరంగ కేటాయింపులు ఎన్నో సంవత్సరాలుగా చర్చనీయాంశంగా ఉన్నాయి. జాతీయ స్థూల ఉత్పత్తిలో సామాజిక రంగానికి చేసిన కేటాయింపులు సిజిబిఏ గణాంకాల ప్రకారం 3.40శాతం నుంచి 2.57శాతానికి తగ్గాయి. ఇందులో ఆహార సబ్సిడీ కూడా ఉంది. అయితే, మారిన ద్రవ్యవినియమ విధానంలో సామాజికరంగానికి రాష్ట్రాలు ఎక్కువ కేటాయింపులు చేయవచ్చును. ఈ అంశాన్ని చాలా జాగ్రత్తగా విశ్లేషించవలసి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలకు నిధులను కేటాయించిన తీరును గమనిస్తే కేంద్రం రోజువారి ఖర్చులు, మళ్ళీ మళ్ళీ చేయవలసిన ఖర్చులకంటే పెట్టుబడులకు పెద్దపీట వేసిన విషయం అర్థమవుతుంది. ఈ పథకాలలో చాలా వరకు ఇప్పటికే అమలవుతున్న పథకాలు కావడంతో, ఈపథకాల పెట్టుబడి వ్యయం సంవత్సర సంవత్సరానికి తగ్గిపోతూ ఉంటుంది. తద్వారా పథకాల అమలు భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుంది. అయితే, ఈ పథకాలను అమలు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటాయా లేదా అన్నది ప్రశ్నకాదు. మొత్తం వ్యయ విధానంపై దీని ప్రభావం ఎలా ఉంటుందన్నదే ప్రశ్న. ప్రస్తుతం అమలవుతున్న సామాజిక రంగ కార్యక్రమాలను, పథకాలను పరిశీలిస్తే, రాష్ట్రానికి రాష్ట్రానికి మధ్య ఎంతో వ్యత్యాసం కనిపిస్తుంది. కొన్ని పథకాలపై చూపిన శ్రద్ధను కొన్ని రాష్ట్రాలు అన్ని పథకాలపై చూపకపోవచ్చును. అలాగే మరికొన్ని రాష్ట్రాలు మరికొన్ని పథకాలపై చూపిన శ్రద్ధ ఇతర పథకాలపై చూపకపోవచ్చును. కేంద్రం రాష్ట్రాలకు ఇస్తున్న నిధులు నిర్దిష్ట పథకాలకు నిర్దేశించకపోవడం వల్ల మహిళల సమస్యల పట్ల రాజకీయ చిత్తశుద్ధి, శ్రద్ధలేని రాష్ట్రాల్లో మహిళల అభివృద్ధి సంక్షేమానికి నిధుల కేటాయింపు సక్రమంగా జరగక అన్యాయం జరగవచ్చును. అలాగే, కేటాయింపు విధానంలో ఎలాంటి మార్పులు వచ్చినా అది, సామాజికరంగంలో లింగవివక్షకు దారితీసే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, ఆరోగ్యం వంటివి ప్రధానంగా లింగ ప్రాధాన్యత గల అంశాలు. దీనికితోడు రవాణా చార్జీలు, డీజిల్ ధరల పెరుగుదల నిత్యావసర సరుకుల ధరలపై ప్రభావం చూపుతాయి. దీంతో కుటుంబ భారం పెరిగి దాని ప్రభావం మహిళలపై పడుతుంది. మహిళలు చేసే ఇంటిపనుల వల్ల కుటుంబం సభ్యులు జీవించగలరు. కానీ ఆమె స్వంత పోషక విలువలు కరిగిపోయి, ఆరోగ్యపరంగా సవాళ్లను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.

**మహిళలకోసం ప్రత్యేక పథకాలు**

మహిళలకోసం ప్రత్యేకించి రూపొందించిన కొన్ని పథకాలు మహిళా సమానత్వ సాధనలో ఒక మంచి ముందడుగు. అయితే, పితృస్వామ్య దృక్పథంతో ఈ పథకాలు రూపొందించడం వల్ల ఆశించిన స్థాయిలో ఫలితాలు లభించడంలేదు. ద్రవ్య వినియమ బడ్జెట్‌లో భాగంగా ఉండే జెండర్ బడ్జెట్ మహిళల ప్రత్యేక పథకాలకు సంబంధించిన సమాచారాన్ని లేదా 30శాతం అంతకంటే ఎక్కువ కేటాయింపులను మహిళలకోసంగా నిర్దేశించిన పథకాలకు సంబంధించిన సమాచారాన్ని తెలియచేస్తుంది. 2015-16 బడ్జెట్‌లో మహిళలకోసం ప్రత్యేకించిన పథకాలకు సుమారు 17కోట్ల రూపాయలను కేటాయించారు. అయితే, గతంతోపోల్చి చూస్తే ఇది తక్కువ.

| | బడ్జెట్‌లో కేటాయింపుల శాతం | జిడిపిలో కేటాయింపులు |
|---|---|---|
| 2011-12 సవరించిన అంచనా | 1.52 | 0.23 |
| 2012-13 సవరించిన అంచనా | 1.32 | 0.19 |
| 2013-14 సవరించిన అంచనా | 1.53 | 0.21 |
| 2014-15 సవరించిన అంచనా | 1.04 | 0.14 |
| 2015-16 సవరించిన అంచనా | 0.94 | 0.12 |

మహిళల ప్రత్యేక కార్యక్రమాల కేటాయింపుల తరుగుదలకు సంబంధించి మహిళల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన నోడల్ మంత్రిత్వశాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ కేటాయింపుల్లో గణనీయంగా మార్పులు చోటు చేసుకున్నాయి. గత రెండు సంవత్సరాల బడ్జెట్‌తో పోల్చి చూస్తూ చాలా వరకు కార్యక్రమాలు, పథకాలకు కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి. కొన్ని పథకాలు అయితే, భారీగా కొతకు గురయ్యాయి. బలహీనవర్గాల మహిళలకోసం నివాస గృహాల ఏర్పాటు, గృహహింసనిరోధక చట్టం (2005) అమలుకు గాను రాష్ట్రాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉద్దేశంచిన పథకాలు స్త్రీ, పురుష సమానత్వంపై బలమైన ప్రభావాన్ని చూపుతాయి. 2001 జనాభా లెక్కల ప్రకారం వితంతువులు, నిరాధార మహిళల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇలాంటి వారికి వసతి గృహాలుచాలా అవసరం. అయితే, గత సంవత్సరం గృహ హింస నిరోధక చట్టం అమలుకు కేటాయించిన నిధులు ఇంచుమించుగా ఖర్చు కాలేదు. ఈ కారణంగానే ఈ సంవత్సరం ఈ పథకానికి నిధులను కేటాయించలేదు. అలాగే పన్నుల వాటాలో పెరిగిన మొత్తం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకం అమలుకు నిధులను ఖర్చు చేసుకోవచ్చును. అయితే, మహిళల భద్రతకు సంబంధించిన విషయంలో కీలకపాత్రను రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం ఆందోళన కలిగించే విషయం.

**మహిళ, శిశు సంక్షేమ శాఖ మహిళల కోసం ప్రత్యేకంగా అమలు చేసే పథకాలకు నిధులు కేటాయింపు**

కౌమారబాలికా సాధికారిత కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ గాంధీ కౌమార బాలిక సాధికారిక పథకానికి కేటాయింపులను భారీగా కుదించారు. కౌమార బాలికల పోషక విలువలు, ఇతర ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన ఈ పథకానికి భారీగా కోత విధించారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వ కేటాయింపులను రూ. 10కోట్లకు తగ్గించి, నిర్భయ నిధి నుంచి రాష్ట్రాలకు నిధులను సమకూరుస్తున్నట్లు బడ్జెట్ పత్రాల్లో పేర్కొన్నారు. ఈ పథకానికి నిర్దిష్టంగా నిధులు కేటాయింపులు లేకపోవడంతో చివరకు ఈ పథకం ఎలా అమలవుతుందన్నది ఆందోళన కలిగిస్తున్న విషయం. మహిళలపై పెరుగుతున్న హింసను నిరోధించడం పట్ల కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ చూపుతుందని అధికారికంగా ప్రకటించారు. అయితే మహిళలు ప్రమాదంలో ఉన్న సమయంలో వారిని ఆదుకునేందుకు ఉద్దేశించిన వన్‌స్టాప్ క్రైసిస్ కేంద్రాలకు కేటాయింపుల్లో భారీగా కోత విధించారు. 2.5 మిలియన్లకు మించిన జనాభా ఉన్న ప్రతి పట్టణంలోనూ అలాంటి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించినా, అందుకు నిధులు ఎక్కడ నుంచి సమకూరుస్తారన్న వివరాలు మాత్రం ఇవ్వలేదు. అంతేకాకుండా షెల్టర్ హోమ్స్ ఏర్పాటు వంటి సంస్థాగత విషయాలకు సంబంధించి బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన లేదు. ఇదికాకుండా, మహిళా, శిశు సంక్షేమశాఖ పరిధిలో మహిళ సమానత్వానికి సంబంధించిన రాజీవ్ గాంధీ నేషనల్ క్రెష్ స్కీం, బేటీ బచావో బేటీ పడావో పథకానికి మాత్రం కేటాయింపులు పెంచారు. రాజీవ్ గాంధీ నేషనల్ క్రెష్ పథకానికి 2014-15 బడ్జెట్‌లో రూ. 62,50 కోట్లు కేటాయిస్తే, 2015-16 బడ్జెట్‌లో రూ. 102.27 కోట్లుకేటాయించారు. ఇది స్వాగతించదగిన పరిణామం. పిల్లల సంరక్షణ ఇతర సంరక్షణ కార్యక్రమల్లానే ప్రధానంగా మహిళలకు సంబంధించిన కార్యక్రమం, ఈ కారణంగానే మహిళలు ఎక్కువగా ఉపాధి లభించే పనులుచేయలేకపోతున్నారు. ఇపుడు ఈ సదుపాయం కల్పించడం వల్ల మహిళలు ఉపాధికల్పించే పనులను ఎంచుకునే అవకాశం లభిస్తుంది. అదే గత సంవత్సరం ప్రారంభించిన బేటీ బచావో – బేటీ పడావో పథకం, స్త్రీ శిశు సంక్షేమశాఖ పరిధిలోకి రాదు. విద్యామంత్రిత్వ శాఖ పరిధిలో ఈ పథకానికి రూ. 100కోట్లు కేటాయించారు.


**వివిధ మంత్రిత్వశాఖల పరిధుల్లో మహిళలకోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాలకు కేటాయించిన నిధులు**

మహిళా శిశు సంక్షేమ శాఖ కేటాయింపుల్లో మాత్రమే కాదు. గ్రామీణాభివృద్ధి శాఖలో మహిళా అభివృద్ధి, సంక్షేమ పథకాల కేటాయింపులు కూడా తరిగిపోతున్నాయి. గ్రామీణ గృహ నిర్మాణాల కేటాయింపుల్లో కోత విధించారు 2013-14 బడ్జెట్‌లో మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన నిర్భయ నిధికి రూ. 1000కోట్లు కేటాయించారు. ఆ తదుపరి సంవత్సరాలలో కూడా అదే కేటాయింపులు చేశారు. ఇపుడా నిధి, ప్రస్తుత కేటాయింపులతో కలిపి రూ. 3000 కోట్లకు చేరింది. అయితే, ఈ నిధులను ఏవిధంగా ఖర్చు చేయాలన్న విషయంలో నిర్దిష్ట ప్రణాళిక ఏదీ లేదు. ఈ విషయం ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే ఉంది. అయితే రైల్వే బడ్జెట్‌లో ఈ నిధిని రైళ్లలోని మహిళా బోగీలలో నిఘా కెమెరాల ఏర్పాటుకు ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థల్లో మహిళల భద్రతకోసం ఈ నిధి నుంచి రూ. 653 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ రెండు అంశాలు మినహా, మిగిలిన నిధులను ఏవిధంగా ఖర్చు చేస్తారన్న దానిపై స్పష్టత లేదు.

మహిళలకు జరిగే హింసకు సంబంధించిన విషయాన్ని చూస్తూ, ఐటీ ఆధారిత నిఘాపైనే బడ్జెట్ దృష్టిని నిలిపినట్లుంది. అలాగే కేటాయింపులు జరిగాయి. అయితే సీసీ టీవీలు, కెమెరాలు,ఎవరో చూస్తున్నారన్న భయం నేరాల సంఖ్యను తగ్గించలేకపోయిందని అంతర్జాతీయ పరిశోధనలలో తేలింది. అంతేకాకుండా ఇది మహిళల స్వేచ్ఛను హరించి వేస్తుందని అంతర్జాతీయ అధ్యయనాలలో తేలింది. మహిళలపై హింసను నిరోధించేందుకు ప్రభుత్వ సదుపాయాలను మెరుగుపరచడం ఒక్కటే సరైనమార్గం. అయితే, ఈ బడ్జెట్‌లో ఆ ప్రస్తావన లేదు.

**సంపూర్ణ పాక్షికం ... సగంలోనూ కోతలు**

మహిళలకోసం ఉద్దేశించిన ప్రత్యేక పథకాలతోపాటుగా, 30శాతం లేదా అంతకంటే ఎక్కువ కేటాయింపులు మహిళలకు కేటాయించిన పథకాలను కూడా (జీబీఎస్) నివేదించింది, అయితే, ఇలాంటి పథకాలలోనూ కోతలు తప్పలేదు. ఇలాంటి పథకాలు / కార్యక్రమాలు మొత్తం 13 ఉంటే, అదులో 5 పథకాలకు మాత్రమే కేటాయింపులు పెరిగాయి. ఇందులో ప్రధానంగా వ్యవసాయం, సహకార రంగాలలో చేసిన మార్పులు లింగ ఆధారిత అధ్యయన నివేదిక కేటాయింపులు ఎంతో ముఖ్యమైనవి. వ్యవసాయంలో మహిళల పాత్రను చివరకు గుర్తించినట్లయింది. ఈ బడ్జెట్‌లో ఇదొక అత్యంత ప్రాధాన్యతగల అంశం.




**మహిళా లబ్ధిదారుల కోసం 30శాతం అంతకంటే ఎక్కువ కేటాయింపులు జరిపిన మంత్రిత్వశాఖలు**

ఇవి మినహా కేటాయింపుల్లో సంతోషించదగినవి ఏమంతగా లేవు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం ఐసీడీఎస్‌కు కేటాయింపు తగ్గింపు కారణంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ కేటాయింపులకు కోత విధించడం అందరిని ఆశ్చర్యపరుస్తోంది. ఐసీడీఎస్ బడ్జెట్ ను ఏకంగా సగానికి సగం తగ్గించారు. రూ. 16వేల కోట్లనుంచి రూ. 8వేలకోట్లకు తగ్గించారు. ఇది నేరుగా గర్భిణీ స్త్రీల పోషక విలువలు, ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా ఈ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్యకర్తల గౌరవవేతనం పెరిగే అవకాశం లేకుండాపోయింది. ఇది అంగన్‌వాడీ కార్యకర్తల స్థితిగతులను మెరుగుపరుస్తాయని ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానానికి పూర్తి విరుద్ధం. తమిళనాడు, కేరళ లాంటి రాష్ట్రాలు అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం కంటే ఎక్కువ చెల్లిస్తున్నాయి. కానీ, ఇతర రాష్ట్రాల పరిస్థితి ఏమిటి? మహిళల దృక్కోణంలో నుంచి చూసినపుడు వైద్య ఆరోగ్య శాఖ కేటాయింపులు కూడా ఆందోళన కలిగించే విధంగానేఉన్నాయి. ఆరోగ్య శాఖ కేటాయింపుల్లో రూ. 1850 కోట్లు కోత విధించారు. గ్రామీణ ప్రాంతాల్లో 75శాతం మంది మహిళలు రక్తహీనత, తదితర అనారోగ్యాలతో బాధపడుతున్న నేపథ్యంలో ఆరోగ్యశాఖ కేటాయింపుల్లో కోత విధించడం ఆందోళన కలిగించే అంశం. చాలా వరకు మహిళలు అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్నారు. వీరికి సామాజిక భద్రత, పెన్షన్, ప్రమాద జీవితబీమా వంటి సదుపాయాలు ఉండవు. ఇందుకుగాను బడ్జెట్‌లో రూ. 1200కోట్లు కేటాయించారు. అయితే, ఈ మొత్తం కనీసం 3శాతం జనాభాకు కూడా సరిపోదు. ఈ పథకం ద్వారా చాలా కొద్దిమంది మహిళలు మాత్రమే ప్రయోజనం పొందగలరు. మరోవంక లబ్ధిదారుల కంట్రిబ్యూషన్ మరో ప్రతిబంధకంగా నిలుస్తోంది. అయితే, ఇతర పథకాల వివరాలు తెలిస్తేనే గానీ, ఆరోగ్యబీమా పథకం ప్రభావం మహిళలపై ఎలా ఉంటుందన్నది అంచనా వేయలేము. మహిళల దృక్కోణం నుంచి చూసినప్పుడు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రాధాన్యత గల పథకం. ఇందులో మహిళా లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నారు. ఈ పథకానికి కూడా కేటాయింపులు కుదిస్తారన్న భయాందోళనలు వ్యక్తమైనప్పటికీ, కేంద్ర బడ్జెట్‌లో ఈ పథకానికి కోత కేటాయింపులు లేకుండా రూ. 34వేల కోట్లు యథాతథంగా కొనసాగించారు. ఈ పథకాన్ని కొనసాగించడం వల్ల చాలా మంది పేద మహిళలకు నిజంగా ప్రయోజనం చేకూరుతున్నది. అలాగే, మహిళా ఉపాధి పెరుగుతుంది. మౌలిక సదుపాయాల రంగంలో కేటాయింపులు నిర్మాణ రంగానికి ఊతాన్ని ఇచ్చేలా ఉన్నాయి. దీని ద్వారా కూడా మహిళలకు ఉపాధి లభిస్తుంది. అయితే, భారీ నిర్మాణ రంగ పరిశ్రమల్లో మహిళల వాటా తక్కువగా ఉండడం వల్ల మహిళలకు అంతగా ప్రయోజనం చేకూర్చే అవకాశం లేదు.

**ముగింపు**

మహిళల అభివృద్ధి సంక్షేమ రంగాలకు కేంద్రం కేటాయింపులు తగ్గించిన నేపథ్యంలో మహిళాసాధికారిత, సమానత్వం, అభివృద్ధి సాధనలో రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత పెరిగింది. ఈ పరిస్థితుల్లో ప్రతి రాష్ట్రం మహిళలకు ప్రయోజనం చేకూర్చే విధంగా సేవలు చర్యలు తీసుకోని పక్షాన స్త్రీ, పురుష సమానత్వం ఎండమావిగానే మిగిలిపోతుంది. మహిళలు రాజకీయంగా ఇంకా కీలక భూమికను పోషించే పరిస్థితులు లేకపోవడం వల్ల మహిళల సమస్యలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకోలేకపోతున్నాయి. వివిధ రాష్ట్రాల మధ్య ఎంతో వ్యత్యాసం ఉన్నప్పటికి రాష్ట్రాల నుంచి ప్రగతిశీల మార్పులు వస్తాయని ఆశించలేము. ■

**ప్రత్యేక వ్యాసం**

# 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు: సమాఖ్య స్ఫూర్తికి నిదర్శనం

భారత ప్రభుత్వ చట్టం 1935 అమలులోకి వచ్చినప్పటి నుండీ కేంద్ర జాబితా, ఉమ్మడి జాబితాల వంటి అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పలు ఆర్థిక విషయాల్లో సమాఖ్య స్ఫూర్తిని నెలకొంది. ఈ సమాఖ్య స్ఫూర్తి పలు రాజ్యాంగ సవరణల ద్వారా మరింత సమగ్రతతో ముందుకు సాగింది. ఈ సవరణలు స్ఫూర్తిని సమగ్రంచేసే దిశలో ఉన్నాయి. ముఖ్యంగా ఆర్థిక అసమానతల తొలగింపుకోసం, అలాగే ప్రజలకు ఒకే స్థాయి విద్య, వైద్యం కల్పన, రాష్ట్రాలకు ఒకే స్థాయి పన్ను విధానం ఏర్పాటు జరిగింది. ప్రపంచంలోని అన్ని సమాఖ్యలలాగే ఇక్కడ కూడా వనరులు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగానే ఉంటాయి. కారణం ఆర్థిక స్థిరీకరణ, సమాన పంపిణీయే లక్ష్యంగా పనిచేయడం. కానీ భారత సమాఖ్యలో ఆర్థిక అసమానతలు రెండు విధాలుగా విస్తరించాయి. అందులో ప్రధానంగా వనరుల లభ్యతకు, ఖర్చుకు, ప్రభుత్వ బాధ్యతలకు మధ్య అంతరాలు పెరిగిపోతూనే ఉన్నది.

కేంద్ర ఆర్థిక సంఘం, ప్రణాళికా సంఘం మరియు కేంద్ర మంత్రిత్వ శాఖలు ఈ ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ప్రయత్నించడంతో పాటు ప్రాంతీయ అసమానతలు తొలగిపూ ప్రజల కోసం సేవల రంగాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ కొన్ని సమస్యలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. అందుకే ప్రతి ఆర్థిక సంఘం మాదిరిగానే 14 ఆర్థిక సంఘం కూడా ఆర్థిక సమాఖ్య విధానాన్ని పరస్పర సహకార పద్ధతిలో పోటీ తత్వంతో నిండిట్లుగా ఉండేవిధంగా సిఫార్సులు చేసేందుకు ప్రయత్నించింది.

గడిచిన కొద్ది సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాల్లో మార్పు వచ్చింది. చట్ట బద్దంగా ఆర్థిక సంఘం విడుదల చేసే నిధుల్లో కొంత మేర తగ్గుదల కనిపించింది. ప్రణాళికల ద్వారా కూడా నిధుల ప్రవాహంలో మార్పు వచ్చింది. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా వచ్చే నిధులను 2013 –14 నుంచి రాష్ట్రాల బడ్జెట్ లో పేర్కొంటున్నారు. దీని వల్ల తెలిసిన విషయం ఏమిటంటే కేంద్రం నుంచి రాష్ట్రాలకు వస్తున్న నిధులను సులభంగా గుర్తించవచ్చు. అయితే కేంద్ర ప్రయోజిత పథకాలపై రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ప్రధానంగా రాష్ట్రాలకు సంబంధించిన అంశాల్లో కూడా కేంద్రం తన పథకాల ద్వారా కల్పించుకోవడంపై అభ్యంతరాలున్నాయి. అయితే మరిన్ని సందర్భాల్లో ఆర్థిక సంఘం కొన్ని అంశాల్లో విధాన పరమైన లోపాలనూ, అతి నమ్మకం వల్ల అసమానతలను తగ్గించలేకపోతోంది.

**14 ఆర్థిక సంఘం సిఫార్సులు ప్రధాన బాధ్యత**

సామాజిక, ఆర్థిక అంశాల్లో వృద్ధి సాధించడం. 14 ఆర్థిక సంఘం ప్రధానంగా కేంద్ర, రాష్ట్రాల పన్నుల నిష్పత్తి పెంచాల్సిందిగా సిఫార్సు చేసింది. ఆర్థిక స్వావలంబన దిశగా చర్యలను సూచించింది. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రోత్సహించాలనీ, రాష్ట్రాలకు పెట్టే ఖర్చులో అసమానతలు పాటించవద్దని సూచనలు చేసింది. అలాగే పర్యావరణం పై తలెత్తే సవాళ్లను కూడా అధిగమించాలని సూచించింది. దాంతో పాటు వస్తుసేవల పన్ను (జీఎస్టీ) విధానం దాని పర్యవసనాలపై కూడా కొన్ని సిఫార్సులు చేసింది. ప్రజా ప్రయోజనాలు, ప్రభుత్వ రంగానికి సంబంధించిన సిఫార్సులను కూడా రాష్ట్రాల నుంచి రావాలని ఆర్థిక సంఘం కోరింది.

**కేంద్రం రాష్ట్రాల ఆర్థిక సంబంధాలు**

14వ ఆర్థిక సంఘం ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధాలపై సమీక్ష జరిపేందుకు నిర్ణయించింది. ఈ నిర్ణయం 13వ ఆర్థిక సంఘం సిఫార్సు మీదటే జరిగింది. ముఖ్యంగా

**ప్రవాకర్ సాహూ,** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్, న్యూఢిల్లీ. e-mail : pravakarfirst@gmail.com

రాష్ట్రాల మధ్య ఉన్న అసమగ్రమైన అభివృద్ధి, నిధుల పంపిణీపై సమీక్ష జరిపేందుకు ఆర్థిక సంఘం కృషి చేసింది. మరోవైపు కేంద్రప్రభుత్వం యొక్క పన్నుల ఆదాయం, జీడీపీ నిష్పత్తి 2007-08 సంవత్సరానికి గానూ 11.9 శాతం నుంచి 10.2 శాతానికి పడిపోయింది. 2012-13లో భారత ఆర్థిక వ్యవస్థ మందగమనం కేంద్ర ఎక్సైజ్ పన్నుల తగ్గింపుతో మరింత పడిపోయింది. అప్పటి ప్రపంచ ఆర్థిక సంక్షోభం కూడా దీనికి ఒక కారణం.

14 వ ఆర్థిక సంఘం ప్రధానంగా పన్నుఆదాయం మరియు జీడీపీల నిష్పత్తిని పెంచేందుకు నోట్స్ తయారు చేసింది. పన్ను ఆదాయం, జీడీపీ నిష్పత్తిని పన్నేతర ఆదాయం, రుణేతర పెట్టుబడులతో పాటు రుణాలు కూడా రాష్ట్రాల ఆదాయాల్ని తగ్గిస్తున్నాయి. మొత్తానికి కేంద్ర పన్నుల ఆదాయం తగ్గిపోతోంది. ముఖ్యంగా ఆర్థిక సంఘం పేర్కొన్న అంశాల్లో ప్రధానమైన అంశంగా గడిచిన దశాబ్దకాలంగా పన్ను మినహాయింపుల ద్వారా జీడీపీకి చేరుతున్న 5 శాతం మొత్తం రెవెన్యూ వాటాలో 50 శాతం వరకు నష్టపోతున్నాం. మరో వైపు మొత్తం వ్యయం 2013-14కు గాను జీడీపీలో 13.94 శాతం గానూ ఉంది. ఇది కూడా అసమానతకు దారి తీస్తోంది. ఇది పెట్టుబడి వ్యయానికి పూర్తిగా విరుద్ధం. మొత్తం వ్యయంలో పెట్టుబడి వ్యయం 2001-02లో 16.79 శాతం తగ్గితే, 2013-14 నాటికి 12 శాతం తగ్గింది.

**పట్టిక - 1**

| | 2004-05 | 2007-08 | 2009-10 | 2010-11 | 2011-12 | 2012-13 | 2013-14 (RE) |
|---|---|---|---|---|---|---|---|
| మొత్తం రెవెన్యూ (పన్ను మరియు పన్నేతర) | 7.0 | 7.3 | 7.0 | 7.1 | 7.3 | 7.6 | 7.8 |
| మొత్తం కేటాయింపులు (పన్నులు మరియు గ్రాంట్లు | 4.1 | 5.2 | 5.1 | 4.9 | 4.9 | 4.8 | 5.4 |
| రెవెన్యూ వ్యయం | 12.4 | 11.6 | 12.3 | 12.0 | 11.9 | 12.2 | 13.2 |
| పెట్టుబడి వ్యయం | 2.3 | 2.6 | 2.5 | 2.2 | 2.3 | 2.2 | 2.6 |
| మొత్తం వ్యయం | 14.7 | 14.2 | 14.9 | 14.1 | 14.3 | 14.4 | 15.8 |
| స్థూల ఆర్థిక లోటు/GDP | 3.3 | 1.4 | 3.0 | 2.1 | 1.9 | 1.9 | 2.5 |
| రెవెన్యూ లోటు /GDP | 1.2 | -0.9 | 0.6 | 0.0 | -0.3 | -0.2 | 0.0 |
| ప్రాథమిక లోటు /GDP | 0.6 | -0.6 | 1.2 | 0.5 | 0.4 | 0.4 | 1.0 |
| రెవెన్యూ లోటు / GFD | 36.8 | -62.4 | 19.2 | -1.9 | -14.1 | -10.4 | |

ఇక పట్టిక ఒకటిలో పేర్కొన్నట్టు రాష్ట్రాల ఆర్థిక లోటు (జీఎఫ్‌డీ) మరియు (రెవెన్యూ లోటు) 2004-05 నుంచి 2013-14 వరకూ తగ్గుతూ వచ్చింది. అదే విధంగా రాష్ట్రాలు మిగులు ఆదాయం కూడా పొందాయి. ఈ మార్పు ప్రధానంగా స్థానిక పన్నుల పెంపుదల వల్లే సాధ్యమయింది. 14వ ఆర్థిక సంఘం ప్రధానంగా రాష్ట్రాల ఆర్థిక స్థితి మెరుగు అయినట్లు సూచించింది. అయినప్పటికి అసమానతలు ఉన్నట్లు గుర్తించింది.

అదే విధంగా కేంద్ర రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను గుర్తించిన 14వ ఆర్థిక సంఘం 2015 నుంచి 2020 మధ్య మొత్తం ఆదాయ, వ్యయాలని అంచనా వేసింది. ఫైనాన్స్ కమిషన్ అంచనా ప్రకారం రాష్ట్రాల రెవెన్యూ మరియు జీడీపీ నిష్పత్తి 2015-16 నాటికి 8.58శాతం గా గుర్తించగా, 2019-20 నాటికి వ్యయం జీడీపీలో 11.12 శాతంగా మరియు 2.7 శాతం లోటును గుర్తించింది. అలాగే 14వ ఆర్థిక సంఘం ఈ 2.7 శాతం లోటును కూడా గ్రాంట్ల ద్వారా తగ్గించాలని నిర్ణయించింది. ఇక కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక సంఘం స్థూల ఆదాయం 2015-16 సంవత్సరానికి గానూ జీడీపీలో 12.25 శాతం నుంచి 12.92 శాతానికి పెరుగుదలను సూచించింది. ఇక 2017-18 నాటికి రాష్ట్రాల నుంచి వచ్చే ఆదాయం 8.23 శాతం నుంచి 2019-20 నాటికి 8.62 శాతం పెరుగుదల ఉండవచ్చని సూచించింది.

అలాగే 14వ ఆర్థిక సంఘం పరిశీలనలో కేంద్రం నుంచి రాష్ట్రాలకు నిధుల కేటాయింపుల పెరుగుదలను టేబిల్ రెండు సూచిస్తుంది. రాష్ట్రాలకు కేంద్ర ఆదాయ కేటాయింపు 8వ ఆర్థిక సంఘం 60 శాతం నుంచి 9 వ ఆర్థిక సంఘం నాటికి 69 శాతానికి పెరిగింది. ముఖ్యంగా పన్ను మినహాయింపులు గ్రాంట్ల ద్వారా ఈ కేటాయింపులు జరిగాయి. రెవెన్యూ లోటు ఉన్న రాష్ట్రాలకు విపత్తు నిర్వాహణ సంస్థలకు గ్రాంట్లు వెళ్లాయి. గత రెండు ఆర్థిక సంఘాలలో కేటాయింపులు మందగించాయి.

గత కొన్ని దశాబ్దాలుగా ఆర్థిక సంఘం నుంచి కాకుండా ప్రత్యేక పరిస్థితుల్లో కేటాయించిన నిధులు 2007-08లో 42.6 శాతం నుంచి 2010-11 నాటికి 49.3 శాతానికి పెరిగాయి. ముఖ్యంగా కేంద్ర ప్రాయోజిత పథకాలకు అలాగే రాష్ట్రాలకు కేటాయించిన పథకాల్లోనూ నిధుల కేటాయింపుల జరిగింది. గాడ్గిల్ - ముఖర్జీ ఫార్ములా ప్రకారం కేటాయింపులు జరిగాయి.

**టేబిల్ 2 : 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు** : 14 వ ఆర్థిక సంఘం సమావేశానికి కేంద్రం, రాష్ట్రాలు తమతమ వాదనలతో హాజరయ్యాయి. ప్రధానంగా రాష్ట్రాల డిమాండ్లు ఇలా ఉన్నాయి.

కేంద్రానికి లభించే పన్నుల ఆదాయంలో వాటాను పెంచి మరియు కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల్లో ఉన్న అసమానతలను తగ్గించాల్సిందిగా కోరింది. అలాగే కేంద్ర ఆదాయంలో పన్నుల వాటా, మరింత పెంచాలనేది రాష్ట్రాల ప్రధాన డిమాండ్‌గా నిలిచింది. దీంతో పాటు సెస్ చెల్లింపుల్లో వాటా, పన్నేతర ఆదాయం( టెలికాం, బొగ్గు బ్లాకుల వేలం)లో వాటాను రాష్ట్రాలకు తమ డిమాండ్లుగా 14 వ ఆర్థిక సంఘం ముందుంచాయి. పన్నుల్లో వాటా పెంపుతో పాటు, కేంద్ర ప్రాయోజిత పథకాల్లో జోక్యాన్ని తగ్గించాల్సిందిగా రాష్ట్రాలు కోరాయి. అలాగే ఇక్కడ ప్రధాన వాదన పన్నుల రాబడిలో రాష్ట్రాల వాటా పెంచాలనేది, గ్రాంట్లు ఇతర పథకాల కన్నా ఎక్కువగా పన్నుల్లో వాటాపైనే రాష్ట్రాలు తమ వాదన వినిపించాయి. ముఖ్యంగా కేంద్ర ప్రాయోజిత పథకాల్లో రాష్ట్రాలకు అందజేసే గ్రాంట్లను కలపడాన్ని మెజారిటీ రాష్ట్రాలు వ్యతిరేకించాయి. కేంద్ర ప్రాయోజిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని హరిస్తాయని అభిప్రాయపడ్డాయి.

పట్టిక - 2

| కమిషన్ | ఆర్థిక సంఘం కేటాయింపులు | | | ఇతర కేటాయింపులు | | | మొత్తం కేటాయింపులు |
|---|---|---|---|---|---|---|---|
| | కేంద్రం పన్నుల్లో వాటా | గ్రాంట్లు | మొత్తం ఆర్థిక సంఘం కేటాయింపులు | ప్రణాళికా గ్రాంట్లు | ప్రణాళికేతర గ్రాంట్లు | మొత్తం కేటాయింపులు (5+6) | |
| FC-VIII (1984-89) | 53.48 | 6.65 | 60.13 | 35.8 | 4.07 | 39.87 | 100 |
| FC-IX (1989-95) | 52.98 | 8.48 | 61.46 | 35.91 | 2.63 | 38.54 | 100 |
| FC-X (1995-2000) | 62.06 | 6.55 | 68.61 | 29.52 | 1.87 | 31.39 | 100 |
| FC-X1 (2000-2005) | 58.38 | 11.00 | 69.38 | 28.65 | 1.97 | 30.62 | 100 |
| FC-XII (2005-10) | 56.79 | 12.12 | 68.91 | 28.34 | 2.75 | 31.09 | 100 |
| FC-XIII (2010-15) | 57.94 | 9.51 | 67.44 | 31.14 | 1.42 | 32.56 | 100 |

14వ ఆర్థిక సంఘం ముఖ్యంగా రాష్ట్రాలు పొందే నిధులను ఇప్పటి వరకూ 50శాతంగా గుర్తించింది. కాగా గడిచిన కొద్ది సంవత్సరాలుగా ఈ వాటా 60శాతానికి పెరిగింది. అలాగే నిధులను ఎక్కువగా కేటాయించడం ద్వారా రాష్ట్రాలు స్వయంగా పథకాలు రూపొందించుకునే అవకాశం కలిగింది. 14 వ ఆర్థిక సంఘం ప్రత్యేక రాష్ట్ర హోదాను గుర్తించలేదు. అన్ని రాష్ట్రాలు పన్ను రాబడిలో వాటాల పెంపు ద్వారా రెవెన్యూ పెంపొందించుకోవాలని సూచన చేసింది.

ఇక ఆర్థిక స్థిరీకరణకు 14 వ ఆర్థిక సంఘం సూచనలు చేసింది. ప్రధానంగా 2016-17 నాటికి ఆర్థికలోటును 3శాతం తగ్గించాల్సిదిగా సూచన చేసింది. అలాగే రెవెన్యూ లోటును 2019-20 నాటికి సున్నా శాతానికి తేవాలని నిర్ణయించింది. ఆర్థిక సంఘం, ప్రణాళికా సంఘ ప్రధాన కేటాయింపుల్లో సమాఖ్య స్ఫూర్తిని గుర్తించింది. ఏడవ ఆర్థిక సంఘం నుంచే ఆదాయ పన్నులు, ఎక్సయిజ్ డ్యూటీల్లో రాష్ట్రాలకు వాటా గుర్తింపు లభించింది. ఇక ఈ ఆర్థిక సంఘం సిఫార్సుల్లో కూడా రాష్ట్రాల జనాభా రీత్యానే కేటాయింపులు జరిగాయి. అంతేకాదు గత ఆర్థిక సంఘాల కన్నా ఎక్కువ ఖచ్చితత్వంతోనూ మరింతగా రాష్ట్రాలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చేలా సిఫార్సులు జరిగాయి. దీంతో రాష్ట్రాలకు అభివృద్ధిలో ఎక్కువ భాగస్వామ్యం లభించినట్లయింది.

**14 వ ఆర్థిక సంఘం ప్రధానంగా చేసిన సిఫార్సులు ఇలా ఉన్నాయి**

1. రాష్ట్రాలను ఆర్థికంగా పరిపుష్టం చేసుకునే అవకాశం లభిచింది. పన్నుల ద్వారా కేంద్రం పొందే ఆదాయంలో రాష్ట్రాల వాటాను 42 శాతానికి పెంచింది. ఇది గత ఫైనాన్స్ కమిషన్ కేటాయింపు కన్నా 10శాతం అధికం.
2. సెస్ ఛార్జీలు ఇతర పన్నేతర ఆదాయంలో మాత్రం రాష్ట్రాలకు వాటా లభించలేదు. ఇది రాష్ట్రాల కోరికకు విరుద్ధం.
3. అన్ని రాష్ట్రాలకు సమానంగా పన్నుల్లో వాటా కేటాయింపులు జరిగాయి. ఇందులో ఏ రాష్ట్రాలకూ ప్రత్యేక కేటాయింపులు లేవు.
4. రాష్ట్రాలకు కేటాయింపులన్నీ జనాభా రీత్యా, రాష్ట్రాల ఆర్థిక స్థితిని పరిగణలోకి తీసుకునే జరిగాయి. ఇక 14 ఫైనాన్స్ కమిషన్ స్థానిక సంస్థలకు పెద్దపీట వేసింది. గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులను స్థానిక సంస్థలకు కేటాయించాల్సిందిగా సిఫార్సు చేసింది. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా కమిషన్ సిఫార్సులు చేసింది.
5. దేశవ్యాప్తంగా ఉన్న స్థానిక సంస్థల బలోపేతానికి రూ. 2,87,436 కోట్లను కేటాయించాల్సిందిగా సిఫార్సు చేసింది.
6. 2011 జనాభా లెక్కల ఆధారంగా 14వ ఆర్థికసంఘం సిఫార్సులు చేసింది.
7. గ్రాంట్లను 90-10 నుంచి 80-20 నిష్పత్తిలో పంచాయితీలకు, మున్సిపాలిటీలకు కేటాయించాల్సిందిగా కోరింది.
8. ఇక 14 ఆర్థిక సంఘం విపత్తు నివారణకు గత సంఘం సిఫార్సులనే ప్రతిపాదించినప్పటికీ, 'జాతీయ విపత్తు నివారణ బాధ్యత నిధి' ని ఏర్పాటు చేయాల్సిందిగా సిఫార్సు చేసింది. ఈ నిధిలో ప్రయివేటు సెక్టారును కూడా భాగస్వాముల్ని చేయాల్సిందిగా సిఫార్సు చేసింది.
9. అలాగే సమాఖ్య సహకార విధానం, జీఎస్టీ, ఆర్థిక స్థిరీకరణ ప్రణాళిక, ధరల స్థిరీకరణ, ప్రజోపయోగ కార్యక్రమాలు, పబ్లిక్ సెక్టార్‌పై దృష్టి సారించడం వంటి వాటిపై దృష్టి సారించింది. అలాగే రైల్ టారిఫ్ అథారిటీ ఏర్పాటుకు సిఫారసు చేసింది. 100శాతం విద్యుదీకరణ, త్రాగునీటి కల్పనకు కూడా నిధుల కేటాయింపునకు సిఫార్సులు చేసింది. అదే విధంగా రహదారుల నిర్మాణంలో రాష్ట్రాలకు సబ్సిడీల రూపంలో లబ్ధి చేకూర్చాలని సూచనలు చేసింది.

**ముగింపు :** 14 వ ఆర్థిక సంఘం సిఫార్సులు సరైన సమయంలో వచ్చాయి. మోడీ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం రాష్ట్రాలకు మరింత ఆర్థిక సౌర్వభామాధికారాన్ని ఇచ్చాయి. తద్వారా రాష్ట్రాలు మరింత స్వయంకృషితో వికసించే వీలు కలిగింది. పదవిలోకి రాగానే మోడీ సర్కారు ప్రణాళికా సంఘాన్ని తొలగించినప్పటికీ, పథకాల రూపకల్పనకు రాష్ట్రాలకే స్వయం నిర్ణయాధికారాన్ని వదిలివేసింది. ఇది ఆహ్వానించదగిన పరిణామం. ■

# ఆర్థిక సర్వే, కేంద్ర బడ్జెట్‌కు నడుమ

కొన్ని చిన్న చిన్న చర్యలే భారీ ఆర్థిక సంస్కరణలకు ఊతమని 2014-15 ఆర్థిక సర్వే ఊహించింది. మౌలిక రంగంలో ప్రస్తుత స్థితి ముఖ్యంగా నిర్మాణ రంగంలో భారీ ఉత్పాదకతకు, అందుబాటులో ఉన్న నైపుణ్యాలకు తగ్గట్టు ఉపాధి కల్పనకు అవకాశాలు కల్పిస్తుందని సర్వే గుర్తించింది. అందువల్ల ద్రవ్యలోటును సడలించి భారీ పెట్టుబడులకు, ముఖ్యంగా బ్యాలెన్స్ షీట్లతో సతమతమవుతున్న ప్రైవేటు సంస్థలకు చేయూత ఇవ్వడం సరైన ఆలోచన అన్నది సర్వే భావన. ఇప్పటికే జేఏఎం (జనధన్ యోజన, ఆధార్, మొబైల్ లింకేజి)ను పేదల కన్నీళ్లు తుడిచే సమర్థమైన కార్యాచరణగా ప్రస్తావిస్తున్నారు. ఈ సూచనలు ప్రభుత్వ తాత్వికతకు దగ్గరగా ఉన్నందున ఇటీవలి కేంద్ర బడ్జెట్ (2015-16)ఇవే అంశాలను ప్రతిబింబించడం ఆశ్చర్యం కలిగించదు.

ఎనిమిది శాతం వృద్ధి రేటు లక్ష్యం అన్నది సంతృప్తికరంగానే కనిపిస్తుంది. సవరించిన స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)ని అనుసరించి కేంద్ర గణాంకాల శాఖ పరిశ్రమలకు సంబంధించిన అంచనాలను తయారు చేసినట్టు కనబడుతుంది. అందువల్ల గత అంచనాల కంటే ఇది స్పష్టంగా మెరుగైనవే అని చెప్పవచ్చు. కానీ రుణాలు, మౌలిక రంగంలో పెట్టుబడుల నిష్పత్తిని పరిశీలిస్తే ఆర్థిక మందగమనం దృష్ట్యా గతంలో వృద్ధి రేటును ఆర్థిక సర్వే తక్కువగానే అంచనా వేసినట్టు అనిపిస్తుంది.

ఆర్థిక సర్వే సూచించిన నాటితో పోలిస్తే దేశ ఆర్థిక రంగ పరిస్థితులు ఇపుడు నిస్సందేహంగా మెరుగుపడ్డాయి. ఎందుకంటే పరిశ్రమల బ్యాలెన్‌షీట్ల సమస్యలు కానీ, బ్యాంకుల ఆర్థిక కార్యకలాపాలు కానీ ఆర్థిక సర్వే సూచించినంత గడ్డు పరిస్థితిని ఎదుర్కోవడం లేదు. ఇంకా చెప్పాలంటే జేఏఎం కార్యాచరణ ద్వారా ఆర్థిక రంగంలో నిస్పృహను తొలగించడానికి తోడు ఉత్పాదకతను పెంచే సామర్థ్యం కూడా ఇమిడి ఉంది. అయితే వృద్ధి లక్ష్యాలను అమలు పరిచే అంశాలేవనేది ఆర్థిక సర్వేలో కానీ, ఇటు బడ్జెట్‌లో కానీ ప్రస్తావించకపోవడం వృద్ధి రేటుపై సంశయాలకు కారణం.

ప్రైవేటు పెట్టుబడులు పెరగాలంటే ప్రభుత్వ పెట్టుబడులు గణనీయంగా పెంచాలన్నది ఆర్థిక సర్వే వాదన అయితే ఇది నిరాశపరిచేదే. ఎందుకంటే పెట్టుబడి వ్యయాన్ని రెండింతలు పెంచుతామన్న హామీకి వెనక్కి తగ్గిన ప్రభుత్వం బడ్జెట్‌లో పెట్టుబడి వ్యయాన్ని పెంచింది జీడీపీలో కేవలం 0.3 శాతం మాత్రమే. ఇలా ద్రవ్యలోటు 4.1 శాతానికి కట్టడి చేసుకోవడం వల్ల సాధించింది 2.5శాతం వృద్ధి మాత్రమే. ఉత్పాదక వ్యయానికి కోత పెట్టి లక్ష్యాలను నిర్దేశించుకోవడం మనకు ఆనవాయితీగా వస్తోంది. పాలనోద్దేశాలలో మార్పు రాకపోతే ఇప్పటికే జీడీపీలో ఒక శాతంగా నిలిచిపోయిన ప్రభుత్వ పెట్టుబడుల సామర్థ్యాన్ని పెంచడం సాధ్యం కాదు.

అలాగే మితిమీరిన ప్రభుత్వ వ్యయమూ హానికరమే. అందువల్ల ప్రభుత్వ వ్యయ విధానం మారాలి. ఈ దిశలో ఏ చిన్న ప్రయత్నమైనా జాతికి గొప్ప మేలు చేస్తుంది. కానీ పెట్టుబడుల విషయంలో ప్రస్తుతం ప్రభుత్వ విధానం బండి నడిస్తే చాలు అన్నట్టుగా ఉంది.


అయితే ప్రైవేటు పెట్టుబడులు పెరగడానికి అడ్డేమిటి? అన్న ప్రశ్న ఉదయిస్తుంది. దీనికి ఆర్థిక సర్వే చెబుతున్నదేమంటే ఇప్పటికే పరిశ్రమలు శిఖర స్థాయిలో పెట్టుబడులు పెట్టి ఉన్నందున వాటికి ఇంకా పెట్టుబడులు పెట్టే సామర్థ్యం కొరవడిందని. కానీ ఇది వాస్తవ దూరం. సీఎంఐఈ అందించిన గణాంకాలను బట్టి రూపొందించిన

---


**అశిమా గోయల్**, ప్రొఫెసర్, ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ రీసెర్చ్, (IGIDR). e-mail : ashima@igidr.rc.in

ఈ కింది పట్టికలను గమనిస్తే...ఈ విషయం తేటతెల్లమవుతుంది. పరిశ్రమల రంగం ఉధృతంగా పెట్టుబడులు సమకూర్చిన 2000 దశకం మధ్య కాలం నాటితో పోలిస్తే ఇప్పుడు దేశంలో ఉత్పత్తి రంగ పరిశ్రమల్లో ప్రముఖమైన 50 కంపెనీల (అమ్మకాల ఆధారంగా) రుణ నిష్పత్తిలో ఎటువంటి పెరుగుదల లేకపోవడం స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే 2013 మినహాయిస్తే మిగిలిన కాలంలో 50 ప్రముఖ మౌలిక రంగ కంపెనీల రుణాల నిష్పత్తుల్లోనూ ఎటువంటి పెరుగుదల లేదు. ఆయా కంపెనీల ఆస్తులు, రుణాల నిష్పత్తి అవి ఉధృతంగా పెట్టుబడులు సమకూర్చిన గడచిన దశాబ్దం మధ్య కాలంనాటితో పోలిస్తే పట్టిక కూడా ఎటువంటి పెరుగుదల చూపడం లేదు. ఇంకా చెప్పుకోవాలంటే 2000 దశకంలో అవి భారీగా నగదు నిల్వలను పోగేసుకున్నాయి.

**పట్టిక 1 : మౌలిక రంగ, ఉత్పత్తి రంగ పరిశ్రమల రుణాలు, ఈక్విటీ నిష్పత్తి**




**పట్టిక 2 : మౌలిక రంగ, ఉత్పత్తి రంగ పరిశ్రమల ఆస్తులు, రుణాల నిష్పత్తి పట్టిక**




బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో 500 ప్రముఖ కంపెనీల జాబితాను ఉదహరించి ఆర్థిక సర్వే మన కంపెనీల రుణాలు, ఈక్విటీ నిష్పత్తి అంతర్జాతీయ ప్రమాణాల కంటే ఎక్కువగానే ఉందని పేర్కొంది. కానీ ఇప్పటికీ బ్యాంకులే అతిపెద్ద రుణ, పెట్టుబడుల వితరణ సంస్థలుగా ఉన్న దేశంలో ఈ పోలిక సరికాదు. నిజానికి ఇప్పుడిప్పుడే కంపెనీలు రుణాలను తగ్గించుకోవడానికి స్టాక్ మార్కెట్ బూమ్‌పై ఆధారపడుతున్నాయి. దేశంలో క్రెడిట్ బూమ్ అనే బుడగ పేలడానికి సిద్ధంగా ఉందని చెప్పడానికి ఆర్థిక సర్వే జీడీపీలో స్థూల రుణాలు 35.5 శాతం (2000) నుంచి 51శాతం (2013)కు పెరగడాన్ని ఉదహరిస్తోంది. ఇదే సమయంలో చైనాలో 150 శాతం, అమెరికాలో 190 శాతానికి రుణాలు పెరగడాన్ని విస్మరించింది. అయితే మన దేశ ఆదాయ స్థాయిలను బట్టి ఇప్పటికీ బ్యాంకింగ్ సామర్థ్యం, మార్కెట్ల పరంగా భారత్‌కు మంచి అవకాశాలు ఉన్నాయని సర్వే భరోసా ఇచ్చింది. వృద్ధిలో పురోగమించిన తరువాత చైనా, జపాన్‌లతో పోలిస్తే భారత్‌లో రుణ వితరణ అంతగా పెరగలేదన్నది స్పష్టం.

చెల్లింపు మూల ధనం ఆధారంగా కొన్ని వేల కంపెనీలను శాంపిల్స్‌గా తీసుకునే ఆర్‌బీఐ విధానానికి బదులు ఎంసీఏ21 డేటాబేస్ 5 లక్షల కంపెనీలను నమూనాలుగా తీసుకుంది. అయినప్పటికీ ఈ గణాంకాలు పరిశ్రమల రంగ వృద్ధికి సంబంధించి వాస్తవాలను ప్రతిబింబించలేవు. ఎందుకంటే 2011-12లో సవరించిన జాతీయ గణాంకాల ప్రకారం 2004-05తో పోలిస్తే కంపెనీల పొదుపు, పెట్టుబడుల్లో భారీ పెరుగుదల గోచరిస్తోంది. ఉదాహరణకు 2012-13లో ప్రైవేటు కార్పొరేట్ రంగ స్థూల పొదుపు నిష్పత్తి స్థూల జాతీయ ఆదాయపొదుపులో 6.1 నుంచి 9.7శాతానికి పెరిగింది. అదేవిధంగా స్థూల కార్పొరేట్ పెట్టుబడుల నిష్పత్తి 9.2 శాతం నుంచి 13.5 శాతానికి పెరిగింది. ఇది కార్పొరేట్ రంగ పెట్టుబడుల సామర్థ్యం తగ్గలేదనడానికి ప్రబల నిదర్శనం.

నిజానికి నిలిచిపోయిన ప్రాజెక్టులు అసలైన సమస్యలకు కారణం. ఆర్థిక సర్వే మాత్రం దీనికి వేరే భాష్యం చెప్పింది. ప్రభుత్వ రెగ్యులేటరీ విధానాలు కాక డిమాండ్ పరంగా లాభదాయకం కాకపోవడమే కొత్త ప్రాజెక్టులు నిలిచిపోవడానికి కారణాలుగా చెబుతోంది. 2011లో సేవా రంగానికి సంబంధించి ఎన్నో ప్రాజెక్టులు నిలిచిపోయాయి. 2012 నాలుగో త్రైమాసిక కాలానికి 2014 మొదటి త్రైమాసిక కాలానికి నడుమ ఉత్పత్తి రంగ పరిశ్రమల్లో నిలిచిపోయిన ప్రాజెక్టుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2011లోనూ అలాగే 2013లో అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలను తట్టుకోవడానికి దేశీయంగా తీసుకున్న ఆర్థిక, ద్రవ్య క్రమశిక్షణ చర్యలు దీనికి కారణం. ఈ విలోమ ప్రగతి ప్రైవేటు పెట్టుబడులపై ప్రభావం చూపింది. ఇపుడు ఈ చర్యలను సడలించడం తిరిగి ప్రైవేటు పెట్టుబడులకు ఎంతో అనుకూలం.

ఆర్థిక సర్వే వ్యక్తం చేసిన మరో సందేహం ఆర్థిక వృద్ధిలో బ్యాంకింగ్ రంగ ప్రభావం. బ్యాంకులు, మార్కెట్‌ల అభివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధికి నిలకడగా తోడ్పడుతోందా? దేశంలో బ్యాంకింగ్ మొత్తం రుణ వితరణలో ప్రైవేటు రంగ బ్యాంకుల తోడ్పాటు 2007 నుంచి 20 శాతంగా నిలిచిపోయిందని, మరోవైపు ప్రభుత్వ రంగ బ్యాంకులే

మౌలిక రంగానికి ఇతోధికంగా తోడ్పాటు అందించాయని, నిలిచిపోయిన ప్రాజెక్టులకు ఆర్థిక సహకారం అందించడానికి చొరవ చూపాయని ఆర్థిక సర్వే నిర్ధారించింది. అయితే బ్యాంకింగ్ రంగంలో 70 శాతం మొండిబకాయిలకు (ఎన్‌పీఏ) కారణం భూ సేకరణలో తలెత్తుతున్న ఎడతెగని జాప్యమేనన్నది ఆర్థిక సర్వే అభిప్రాయం. అందువల్ల ప్రభుత్వం ఈ సమస్యలపై దృష్టి నిలపాల్సిన అవసరం ఉంది. బొగ్గు బ్లాకుల కేటాయింపులో పురోగతి కలిగితే నిలిచిపోయిన విద్యుత్ ప్రాజెక్టులకు తిరిగి ఊపిరి పోసి, విద్యుత్‌పై ఆధారపడిన ఇతర పరిశ్రమలు జవసత్వాలు పుంజుకుంటాయని సర్వే సూచించింది.

ప్రభుత్వ, ప్రైవేటు, విదేశీ వంటి మిశ్రమ యాజమాన్యంలో గల దేశీయ బ్యాంకింగ్ రంగంలోని వైవిధ్యమే దేశ ఆర్థిక రంగ పటిష్టతకు కారణంగా ఉంది. అందువల్ల ఒకే విధమైన ఆర్థిక వ్యూహాలు కష్టాలను కొనితెస్తాయి. ఇపుడు ప్రభుత్వ రంగ బ్యాంకుల కంటే ప్రైవేటు రంగ బ్యాంకులు మంచి పనితీరు కనబరచవచ్చు. కానీ ఆర్థిక మాంద్యం తరువాత పరిస్థితి తల్లకిందులుగా ఉంది. కాలంతో పాటు సాపేక్షంగా పోటీతత్వం మారింది. మొత్తంగా బ్యాంకింగ్ రంగాన్ని ఈ పోటీతత్వమే పటిష్టంగా ఉంచుతుంది.

విదేశీ బ్యాంకులతో పోలిస్తే భారతీయ బ్యాంకులన్నీ మంచి ఆర్థిక సౌష్టవంతో ఉన్నవే. దానికి కారణం రుణ వితరణలో విలువాధారిత, పెట్టుబడి సామర్థ్యం వంటి అంశాలపై విస్తృత స్థాయి అవగాహన ఉంది. అలాగే మూలధనం సృష్టించిన ఆస్తులు అదనపు బలం. ఇలా ఉండగా పెట్టుబడి వితరణపై అంతర్జాతీయ అనుభవాల పట్ల అప్రమత్తం చేస్తూ కొన్ని నిర్దిష్ట చర్యలకు ఆర్థిక సర్వే సూచనలు చేసింది. అంతర్గత రిస్కును పరిగణనలోకి తీసుకున్న బేసిల్ 3 విధానం అధిక పెట్టుబడి వితరణ(క్యాపిటల్ అడిక్వసీ)ను సూచిస్తుంది. ఆర్థికంగా కుప్పకూలక ముందు లేమన్ బ్రదర్స్ క్యాపిటల్ అడిక్వసీ (30శాతం) ఉండగా, బేర్ స్టర్న్ 33 శాతంగా ఉంది. దీంతో బేసిల్ 3 విధానం సవరించుకోక తప్పింది కాదు. ఆస్తి మొత్తంలో 3 శాతం ఈక్విటీకి సరిసమాన నిష్పత్తిలో పెట్టుబడి పరిమితిని నిర్దేశించింది. ఇది కూడా కాస్త ఔదార్యమనే చెప్పాలి. ఆర్‌బీఐ ఈ పరిమితిని 4.5 శాతంగా నిర్దేశించింది. ఇది 22:1 మేరకు పెట్టుబడి వితరణను అనుమతిస్తుంది. అయితే ప్రస్తుతం బ్యాంకులు అవలంబిస్తున్నది 10:1 మాత్రమే. అంతర్జాతీయ సరాసరి రేటు 25:1తో పోలిస్తే మన బ్యాంకులు కాస్త జాగ్రత్తగానే ఉన్నట్టు తెలుస్తుంది.

కొన్ని ప్రభుత్వ బ్యాంకులు వాణిజ్యపరంగా కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకుని ఉండవచ్చు. ఇతరత్రా పరిణామాలు కూడా బ్యాంకుల పనితీరుపై ప్రభావం చూపుతాయి. సమర్థవంతమైన బోర్డు, మెరుగైన పాలనావిధానం కలిగి ఉంటే బ్యాంకులు స్వతంత్రంగా సరైన నిర్ణయాలు తీసుకునే అవకాశం మంచి ఫలితాన్ని ఇస్తుంది. అయితే వ్యవస్థలో లోపాలను ఉపయోగించుకుని తాము లబ్ధిపొందుతూ పన్ను చెల్లింపుదారులపై భారం మోపే ప్రైవేటు వ్యక్తుల మోసపూరిత చర్యలను అదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రుణఎగవేతదారులకు అడ్డుకట్ట వేయడానికి డెట్ రికవరీ ట్రిబ్యునల్స్‌లో కేసుల పరిష్కారం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ రంగ బ్యాంకులే కాదు ఏ పెద్ద బ్యాంకు కూడా వ్యవస్థాగత లోపాల కారణంగా కుప్పకూలే పరిస్థితి తెచ్చుకోవాలని కోరుకోదు.

ప్రభుత్వ రంగ బ్యాంకులకు మూలధన సహకారం అందించడానికి బడ్జెట్‌లో పెద్ద ఎత్తున కేటాయింపులేమీ జరపలేదు. ఇప్పటికే ఇతరత్రా నియంత్రణలు బ్యాంకుల పెట్టుబడి వితరణను తగ్గించాయి. దీంతో బ్యాంకుల వద్ద పెద్ద ఎత్తున నిధులు నిరుపయోగంగా మూలుగుతున్నాయని, ఇంకా పరిమితులు విధించడం శ్రేయస్కరం కాదనే వాదన ఉంది. పరిస్థితులను బట్టి పెట్టుబడుల పరిమితిపై కీలక చర్యలు చేపడుతుండడం అంతర్జాతీయంగా బ్యాంకుల సౌష్టవాన్ని కాపాడుతుంది (గోయల్ 2014).

చివరగా ఆర్థిక సర్వే వ్యక్తం చేసినట్టు ఫైనాన్షియల్ రంగంపై మితిమీరిన నియంత్రణ అనేది నిజంకాదు. సంస్కరణలు ప్రారంభమైన ఇరవై ఏళ్ల తరువాత కూడా బ్యాంకుల చట్టబద్ధ ద్రవ్య నిష్పత్తి (ఎస్ఎల్ఆర్) 21.5 శాతంగా ఉండగా బ్యాంకులు స్వచ్ఛందంగా 25 శాతంగా ఎస్ఎల్ఆర్‌కు మించి ద్రవ్య నిష్పత్తిని పాటిస్తున్నాయి. ఇది ఆయా బ్యాంకుల వాణిజ్యపరమైన నిర్ణయం మాత్రమే. ప్రస్తుతం వడ్డీ రేట్లు అధికంగా ఉన్నాయి. ఇవి తగ్గుముఖం పడితే భారీ మూలధన లాభాలను చవి చూసే అవకాశాలు ఉన్నాయి.

అలాగే ఆర్థిక సర్వే వృద్ధి రేటును కూడా తక్కువ అంచనా వేసింది. జేఏఎం ట్రినిటీను కేవలం సంపద పునఃపంపిణీ విధానంగా మాత్రమే భావించింది. రుణాలకు మించి ఆర్థిక సేవలను విస్తరించడం వల్ల మాత్రమే పేదల అవసరాలను తీర్చడం వీలవుతుంది. తద్వారా ఉత్పాదకత పెరుగుతుంది. ఇప్పటికీ బ్యాంకింగ్ సేవలందని జనాభాకు బ్యాంకింగ్ సేవలను విస్తరించడం ద్వారా వారిని వృద్ధిలో భాగస్వాములను చేసే అవకాశాలు ఉన్నాయి.

జేఏఎం ట్రినిటీలో ఈ అంశాలన్నీ ఉన్నాయి. ముఖ్యంగా కష్టమర్ల అవకాశాలకు తగ్గట్టుగా సేవలు ఉద్దేశించింది. జనధన్‌లో షరతులతో కూడిన ఓవర్‌డ్రాఫ్ట్, బీమా, నేరుగా లబ్దిదారుకు నగదు చెల్లింపు, రూపే క్రెడిట్ కార్డు వంటి సౌకర్యాలు ఉన్నాయి. స్వల్ప లావాదేవీ వ్యయం, రుణాల చెల్లింపులో సాంకేతిక సహకారంతో ఈ అకౌంట్లు వాస్తవంగా రెవెన్యూను అందిస్తాయి. బ్యాంకుల నడుమ వైవిధ్యం, పోటీ, సులభమైన సేవలు ఈ రంగంలో కొత్త శకాన్ని తీసుకొస్తుంది. భౌతికమైన రూపంలో కాకుండా బ్యాంకులు మొబైల్ ఫోన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోకి చొచ్చుకుపోగలవు. మొబైల్ బ్యాంకింగ్ నమూనా ఇప్పటికే కొన్ని దేశాల్లో నిరుపమాన సేవలందిస్తుండగా, మనదేశంలో ఇంకా మందగమనంలోనే ఉంది. ఉదాహరణకు ఇండియా, పాకిస్తాన్ రెండు దేశాలూ 2008లోనే మొబైల్

బ్యాంకింగ్‌ను మొదలుపెట్టాయి. ఇరు దేశాల్లోనూ బ్యాంక్ లింక్డ్ మోడల్స్ కలిగి ఉన్నాయి. ఇది ఆఫ్రికన్ మోడల్‌కు భిన్నం. ఆయా దేశాల్లో ఈ సేవల విజయానికి మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ల (ఎంఎస్‌పీ) కారణం. దక్షిణాసియాలో మొబైల్‌లో ఎటువంటి ద్రవ్య విలువను స్టోర్ చేయడం కుదరదు. అకౌంట్ల భద్రత, స్థిరత్వం, డేటా రికార్డులకు సంబంధించి బ్యాంకులు బాధ్యత వహిస్తాయి. ప్రతి లావాదేవీ కస్టమర్ అకౌంట్ ద్వారా జరుగుతుంది.

అంతేకాకుండా ఇండియాలో కంటే పాకిస్తాన్‌లో మొబైల్ బ్యాంకింగ్ త్వరితగతిన విస్తరిస్తోంది. గోయల్ (2015ఎ)విశ్లేషణలో గరిష్ట ప్రాథమిక స్థాయి పరిమితులు, ఆదాయ వర్గీకరణలు, విస్తృత వాణిజ్య కార్యకలాపాలకు తగిన వాతావరణం, కస్టమర్ రిజిస్ట్రేషన్‌కు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయిపు వంటి సరళీకృత లావాదేవీలు ఈ వ్యత్యాసానికి కారణాలుగా గుర్తించారు. తద్వారా భద్రత, నిలకడపైనా ఎటువంటి రాజీ లేకుండా అన్ని వర్గాలకూ సేవలు అంది, కస్టమైజేషన్, మార్కెట్ విస్తరణకు సమ్మిళిత ఆవిష్కరణలకు, వినియోగానికి ఈ సాంకేతికత దోహదపడిరది. ఈ దిశగా కొత్తగా తీసుకుంటున్న చర్యలు బ్యాంకుల చొరవతో మొబైల్ బ్యాంకింగ్ కార్యకలాపాలు త్వరితగతిన విస్తరించడానికి దోహదపడి ఆర్థిక వృద్ధికి అనుకూలంగా విస్తృత సేవలు అందించడంలో సఫలీకృతం అవుతాయి.

ఇందుకోసం బ్యాంకులు, ఎంఎస్‌పీల నడుమ సరైన సహకారం ఉంటే రిటైల్ రంగంలో డిజిటల్ మనీ వినియోగం, ఈ కామర్స్‌కు కస్టమర్ల మొగ్గు, క్షేత్ర స్థాయి కమ్యూనికేషన్లు, చౌక స్మార్ట్‌ఫోన్ల (ఇండియాలో ఇప్పటికే అమ్మకాలు 650 మిలియన్లు దాటినట్టు అంచనా) వంటి సదుపాయాలు అందుబాటులోకి రావడానికి దోహదపడుతుంది. డిజిటల్ చెల్లింపుల విభాగంలో గూగుల్, ఆపిల్ వంటి నాన్ బ్యాంకింగ్ సంస్థలు ప్రవేశం నూతన ఆవిష్కరణలను, పోటీని తీసుకువస్తుంది.

14వ ఆర్థిక సంఘం సిఫారసులు కూడా ఆర్థిక వృద్ధికి దోహదపడే మరో సానుకూల పరిణామం. దీనికి కేంద్రం నుంచి ద్రవ్య సర్దుబాటుకు గల వెసులుబాటు స్వల్పమేనని ఆర్థిక సర్వే భావించగా, కేంద్రం మాత్రం ఆర్థిక సంఘం సూచనలను అంగీకరించడం మంచి పరిణామం. ఇప్పటివరకూ పై నుంచి కింది వరకూ ఎన్నో విచక్షణ లేని పథకాలు, మితిమీరిన కేంద్ర జోక్యానికి భిన్నంగా దేశవ్యాప్తంగా సరిసమానంగా పౌర సేవలు కల్పించాలన్న రాజ్యాంగ విహిత లక్ష్యానికి దగ్గరగా ఈ సిఫార్సులు ఉన్నాయి (గోయల్ 2015బి). ఇది రాష్ట్రాలకు పౌర సేవల కల్పనలో మరింత సాధికారత చేకూరుస్తుంది.

ఇందుకోసం లెక్కలేనన్ని షరతులు, సంప్రదింపుల వంటి పాత విధానాలకు స్వస్తి చెప్పి, మొత్తంగా ద్రవ్యలోటు తగ్గింపు ముఖ్యంగా రెవెన్యూలోటును తగ్గించి, స్థానిక సామర్థ్యాల పెంపు స్థానిక రెవెన్యూ పెంపుదల వంటి ప్రతిపాదనలను ఆర్థిక సంఘం చేసింది. ఇది వాస్తవంగా పౌర సేవల కల్పనకు దోహదపడడంతో పాటు ప్రజలకు జవాబుదారీగా నిలుస్తుంది. మరో విషయం ఏమిటంటే రాష్ట్ర స్థాయిలో సుపరిపాలనకు బీజం పడుతుంది. రాష్ట్రాల ఎన్నికల్లో పౌర సేవలకు, సుపరిపాలనకు ఓటర్ల నుంచి ప్రాధాన్యం లభించడం ఇటీవలి పరిణామం. ద్రవ్య స్థిరత్వానికి సంబంధించి ఇటీవల కాలంలో కేంద్రంతో పోలిస్తే రాష్ట్రాలే మంచి పనితీరు కనబరుస్తున్నాయి. అందువల్ల మొత్తంగా ద్రవ్య స్థిరత్వం, నిధుల వినిమయంలో క్రమశిక్షణ చోటు చేసుకుంటుంది.

పౌర సేవల్లో నాణ్యత లోపించడానికి ప్రధాన కారణం కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థలు, ప్రత్యేక సంస్థలు ఇలా లెక్కలేనన్ని విభాగాలు వేటికవే పనిచేయడం, వాటి మధ్య సమన్వయం లోపించడం జవాబుదారీ కొరవడడం (శ్రీరామన్ 2014). 14 వ ఆర్థిక సంఘం ఈ అయోమయానికి ఆస్కారం లేకుండా రాష్ట్రాలకు నిధుల వినిమయంలో మరింత స్వేచ్ఛనిచ్చింది. అంతేకాదు వాటిపై మరింత బాధ్యత మోపింది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, నీటి సరఫరా అంశాల్లో పూర్తి అధికారాలు దఖలుపడ్డాయి. అయితే ఆయా విభాగాల్లో సేవలు నాణ్యత లోపించడమే దేశంలో పౌష్టికాహార లోపం, శిశుమరణాలు వంటి దురవస్థలకు మూలం. రాష్ట్రాలు ఇపుడు ఈ సమస్యలను పరిష్కరించడానికి పూర్తి స్థాయిలో కృషి చేయాల్సి ఉంటుంది.

బడ్జెట్‌లో కొన్ని కేంద్ర ప్రాయోజిత పథకాలను యథాతథంగా కొనసాగించినప్పటికీ, ఇతరత్రా కొన్నింటికి కోత విధించారు. కేంద్ర పన్నుల్లో వాటా పెంచినందున అందుకు బదులుగా రాష్ట్రాలకు కేంద్ర సాయాన్ని 20 నుంచి 40 శాతం మేరకు తగ్గించారు. చాలా వరకూ ప్రజారోగ్యం, విద్యకు కేటాయింపులను రాష్ట్రాలకే వదిలివేశారు. అయితే "మేక్ ఇన్ ఇండియా" విజయవంతం కావాలంటే పేదల్లో నైపుణ్యాలను పెంచాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్రాలు ఇరువురిపైనా ఉంది. అంతర్రాష్ట్రాల మండలిని పరిపుష్టం చేసి ఆరోగ్యం, నీటి సరఫరా, విద్య, పర్యావరణం, పారిశుద్ధ్యం వంటి పౌర సేవల మెరుగుకు సంబంధించి ముఖ్యమైన అంశాల్లో పరస్పర సంప్రదింపులు, సహకారం, ఒత్తిడికి వేదికగా మార్చుకోవచ్చు. అలాగే కేంద్రం కూడా అవసరానికి మించి ఉన్న మంత్రిత్వశాఖలను వదిలించుకుని, లెక్కకుమించి అనుమతులు అవసరమైన చోట సలహా, సంప్రదింపుల విభాగాలుగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది.

నిజానికి లక్షిత కార్యక్రమాల అమలుకు సంస్థాగత పాలనా విధానాలను మార్చడం అత్యంత ముఖ్యం. ముఖ్యంగా ఈ సర్కారులో మొదటి ఏడాది లోపించింది అదే. ఆర్థిక సర్వే కానీ, బడ్జెట్ కానీ ఈ కీలక అంశాన్ని ప్రస్తావించలేదు. ఏపీఎంసీల ప్రధానలోపాలను ఎత్తి చూపడంలో ఆర్థిక సర్వే ఉపయోగకరమైన చర్చే జరిపింది. కానీ బడ్జెట్ ఈ లోపాలను పట్టించుకోలేదు. సరికదా మరో హానికర ప్రతిపాదన చేసింది. అది గ్రామీణ ప్రాంతాల్లో వేతనాలు పడిపోతున్నందున అక్కడ ప్రభుత్వ వ్యయం బాగా పెరగాలన్నది. కానీ ఈ విధానం గతంలో

***తరువాయి 30వ పేజీలో...***

# బడ్జెట్ పూర్వ కథాకమామీషు

ఏ దేశానికైనా ఆర్థిక నిర్వహణలో ప్రధానమైనవి ఆర్థిక విధానము, ద్రవ్య విధానమూనూ. ఇప్పుడు మనం ఈ రెండిటి గురించి వివరంగా తెలుసుకుందాము. ప్రభుత్వం యొక్క ఆదాయ వ్యయాలను ప్రత్యక్షంగా ప్రభావితం చేసేది ఆర్థిక విధానం. అదే విధంగా ద్రవ్య విధానమంటే ఆ దేశం యొక్క ద్రవ్య విలువను, చలామణీ లోనున్న ద్రవ్య పరిమాణాన్నీ ప్రభావితం చేస్తుంది. మన దేశం వంటి దేశంలో ఈ ఆర్థిక విధానం మొత్తం పై నుండి కిందకు మూడంచెల ప్రభుత్వ నిర్వహణను ఆవరించి వుంటుంది కనుక దానిని విస్తృతంగా చర్చించడము లేదా నిర్వచించడం అంత తేలిక కాదు. ఈ మూడు అంచెలలో కేంద్ర ప్రభుత్వ పాత్ర మామూలుగానే మిగతా రెండు అంచెలమీద అజమాయిషీతో ఉంటుంది. ఉదాహరణకు వ్యయంలో కేంద్రం వాటా ప్రభుత్వం 55-60 శాతం ఉంటే, మిగిలిన రెండు అంచెలు మిగిలిన దానిని పంచుకుంటాయి. అలాగే ఆదాయ రాబడిలో కేంద్రానికి 55 శాతం వాటా వస్తే మిగతాది మిగిలిన రెండంచెలకు చేరుతుంది.

ఐతే ఇటీవలి కాలంలో, కేంద్ర పన్ను ఆదాయంలో వాటా పెరగటం వల్ల గానీ, ఇతరత్రా కారణాల వల్ల గానీ, రాష్ట్రాల పాత్ర క్రమంగా పెరుగుతూ వచ్చింది. క్రమానుగతంగా ఆర్థిక సంఘాల సిఫారసుల వల్ల కూడా రాష్ట్రాల ప్రాధాన్యం పెరుగుతూ వచ్చింది. దీనికి తోడు, అనేక కార్యక్రమాలను, పథకాలను రాష్ట్రాలకు కేంద్రం బదలాయించింది. కనుకనే 14 వ ఆర్థిక సంఘం మునుపు ఎన్నడూ లేని విధంగా అధిక మొత్తాలను రాష్ట్రాలకు కేటాయించాలి. సిఫారసు చేసింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యత ఏమీ తగ్గలేదు. ఎందుకంటే ప్రధానమైన కేంద్ర వనరుల ద్వారా ఒనగూడే స్థూల ఆదాయాల నియంత్రణ ఇంకా కేంద్రం వద్దే ఉన్నది కనుక. అందువల్ల ఏ అంశానికి ఎంత ఖర్చు చేయాలనే విషయంలో కేంద్రానిదే ఇప్పటికీ తుది నిర్ణయం! అందువలననే ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సమర్పణ అంటే దేశం మొత్తానికీ ఎంతో ప్రాధాన్యమైన అంశం.

ముందు చర్చించుకున్న ద్రవ్య విధానాని కన్నా, లేదా ఇతర నిర్దేశిత కార్యక్రమ విధానాల కన్నా ఆర్థిక విధానానికి అధికంగా లక్ష్యాలు ఉంటాయి. ప్రభుత్వ ఆదాయాలు, వ్యయలకూ కూడా స్వల్ప కాలిక, దీర్ఘ కాలిక లక్ష్యాలు రెండూ ఉంటాయి. అదే విధంగా ఆర్థిక లక్ష్యాలు కూడా! స్వల్పకాలిక లక్ష్యాలలో ఆర్థిక కార్యకలాపాల స్థిరీకరణ, బయటినుండి వచ్చే ఆటంకాలు, కష్ట/నష్టాలనుండి ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవటం, సమానత్వ లక్ష్యాలను సాధించడానికి ఆదాయాల పునః పంపిణీ వంటివి ఉంటాయి. ఇక దీర్ఘకాలిక లక్ష్యాల విషయానికి వస్తే, పేదరిక నిర్మూలన, పేదవారికి నిర్దేశించిన కార్యక్రమాల సక్రమ అమలు వంటివి ఉంటాయి. ఈ లక్ష్యాలన్నింటినీ సక్రమంగా సాధించాలంటే, వనరుల లభ్యత, వాటిని సరైన దిశలో పెట్టుబడి పెట్టటం రెండూ ప్రధానమే!

కేంద్ర బడ్జెట్ కు ఉన్న సమున్నత ప్రాధాన్యత దృష్ట్యా దానిని మన దేశం వంటి ప్రజాస్వామిక దేశంలో పాలక రాజకీయ ప్రధాన పత్రంగా కూడా పేర్కొనడంలో ఏమీ తప్పులేదు. అంతిమంగా పార్లమెంట్ ఆమోదం పొందే ముందు ఈ బడ్జెట్ ప్రతిపాదనలను సుదీర్ఘంగా, సమగ్రంగా, అన్నీ వర్గాల వారితో కలిసి చర్చించాలి. ప్రభుత్వ ఆదాయ వ్యయాలను ఇది నిర్ణయిస్తుంది కనుక, పార్లమెంట్ ఆమోదం పొందటానికి దీనికి ఆర్థిక బిల్లు రూపం ఇస్తారు. కనుక ఇతర సాధారణ బిల్లుల ఆమోదం పొందటానికి అమలు చేసే విధానాన్నే దీనికీ అమలు చేస్తారు. మొత్తం మీద, కేంద్ర బడ్జెట్ అంటే ఒక సమగ్ర ఆర్థిక విధాన పత్రంగా చెప్పవచ్చు.

---

**ప్రొ. రవీంద్ర హెచ్ ధోలకియా,** ఐఐఎం, అహ్మదాబాద్. e-mail : rdholakia@iimahd.ernet.in

ఈ చర్చను బట్టి మనకు బడ్జెట్ అంటే ఏ స్థాయిలోనైనా భారతదేశం వంటి ప్రజాస్వామ్య సమాఖ్యవాద దేశంలో దీర్ఘ కాలిక అభివృద్ధి మార్గదర్శిగా చెప్పవచ్చు అని తెలుస్తున్నది. ఇంత బృహత్తరమైనది కనుకనే దీనిని సంవత్సరానికి ఒక్క సారికే పరిమితం చేశారు. తరచుగా ప్రభుత్వ రాబడి/ఖర్చులని ప్రభావితం చేసే నిర్ణయాలు సిద్ధాంత పరంగా చర్చిండడానికి బాగానే ఉంటాయి కానీ, ఆచరణలో దేశం మొత్తానికీ నష్టదాయకం. ఫలితంగా, ఆర్థిక విధానాల స్థిరీకరణ గురించి బడ్జెట్‌లో కొంతవరకే చర్చించ గలుగుతాము. పొదుపు, పెట్టుబడి, వృద్ధి, ధరల స్థిరీకరణ వంటి విషయాలలో కేంద్ర బడ్జెట్ ఒక వాహనంగా మాత్రమే పనిచేస్తుంది. మార్పు అనేది స్వల్పకాలిక మైతే దానికి బడ్జెట్ ప్రమేయం ప్రతికూలంగా పరిణమించవచ్చు. దీర్ఘ కాలిక అంశాలలో మాత్రమే బడ్జెట్ ప్రమేయం సముచితంగా ఉంటుంది.

మనదేశంలో బడ్జెట్ రూపకల్పన దాదాపు నాలుగు నెలల కృషి! ఆర్థిక మంత్రిత్వ శాఖనుండి ప్రతిపాదనలను ఆహ్వానిస్తూ వెళ్ళే లేఖతో ప్రయత్నం మొదలవుతుంది. దీనికి ప్రతిగా ఈ లేఖ అందుకున్న అన్నీ విభాగాలు తమ వార్షిక అవసరాలను సమగ్రంగా చర్చించి ఒక పత్రాన్ని రూపొందిస్తాయి. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను మాత్రం కొనసాగించడానికి ఏ మంత్రిత్వశాఖకు అదనపు కేటాయింపులు అవసరం ఉండదు. అవన్నీ ప్రణాళికేతర వ్యయం క్రిందకు వస్తాయి. ఆయా మంత్రిత్వ శాఖలు, విభాగాలు రూపొందించే అంచనాలలో ఏవైనా నూతన ప్రతిపాదనలు, లేదా, ప్రస్తుతం అమలులో ఉన్న వాటి విస్తరణ వంటి ప్రతిపాదనలు ఉంటే వాటిని చేస్తాయి. అలాంటి ప్రతిపాదనల ఆవశ్యకత, వాటి వల్ల వచ్చే అదనపు ఆర్థిక భారాన్నీ, సాధించే లక్ష్యాలనూ సమగ్రంగా ప్రతిపాదనలలో పొందుపరచాలి. ఇలాంటి ప్రతిపాదనలను అట్టడుగు స్థాయి నుండీ పరిశీలించి రూపొందించాలి. ఇది అక్షరాలా ఒక బృహత్తర యత్నమే! ఈ ప్రయత్నంలో కేంద్ర స్థాయి నుండి అట్టడుగు స్థాయి వరకూ ఎటువంటి సమాచార లోపాలూ ఉండరాదు. కేంద్ర విభాగాలు పైనుండి కిందకు అమలు విధానంలో పనిచేస్తాయని అందరూ భావించే విషయం. అయితే నిజానికి కిందనుంది పైకి అన్నీ స్థాయిలలోనూ కూడా సమాచార మార్పిడి స్వేచ్ఛగా జరుగుతుంది. గడువు లోపల లక్ష్యాలను సాధించడానికి ఇది ఎంతో అవసరము. ఆదాయాన్ని ఆర్జించే విభాగాలు అయితే, వాటి వ్యయ అంచనాలతో పాటు ఆదాయ అంచనాలను కూడా జత చేయాలి.

మొత్తం ప్రయత్నం ఎక్కువ సమయం తీసుకునేదే అయినప్పటికీ, వికేంద్రీకృత ఆర్థిక వ్యవస్థలలో ఇది అనివార్యము. వివిధ స్థాయిలలో ఈ ప్రయత్నంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఉంటుంది. ప్రస్తుతమైతే ఈ ప్రజా ప్రాతినిధ్యం స్థూలంగా కొన్ని వర్గాలు, గ్రూపుల స్థాయికే పరిమితమైంది. అంటే వ్యాపార/వాణిజ్య వర్గాలు, పారిశ్రామిక వేత్తలతో బడ్జెట్ ముందటి చర్చలు వంటివి అన్నమాట! ఒకసారి అట్టడుగు స్థాయి నుండి అన్నీ ప్రతిపాదనలనూ సేకరించి క్రోడీకరించి, వర్గీకరించిన తరువాత, అన్నీ ప్రతిపాదనలూ ఆర్థిక మంత్రిత్వ శాఖకు చేరతాయి. ఈ స్థాయిలో అంటే, వివిధ మంత్రిత్వ శాఖలకు కేటాయింపులు నిర్ధారించే తరుణంలో ఆదాయ/వ్యయ మార్గాలలో ఉన్న ఆటంకాలను ఆర్థిక మంత్రిత్వ శాఖ గమనిస్తుంది. అంతేకాదు, ఆర్థిక బాధ్యత బడ్జెట్ నిర్వహణ చట్టం (Fiscal Responsibility and Budget Management, FRBM Act) పరిమితులను/నిర్దేశాలను కూడా గమనించాలి. ఇక ఆదాయ వసూళ్ల విషయంలో, పన్ను/పన్నేతర వసూళ్ల అంచనాలు/యథార్థాల మధ్య గల అంతరాన్ని గమనించాలి. మొత్తం మీద ఈ లెక్కలన్నీ నిజ ఆదాయ వృద్ధికి సంబంధించిన రానున్న సంవత్సరానికి రెండు అంశాలు, స్థిరమైన ధరలలో స్థూల దేశీయోత్పత్తి, ద్రవ్యోల్బణం రేటులపై ఆధారపడి ఉంటాయి. ఇవన్నీ బడ్జెట్ రూపకల్పనకు ఆధారభూతాలు అవుతాయి. ఈ రెండు అంశాలను ఏ మాత్రం విస్మరించినా, బడ్జెట్‌లోని ఆదాయ వసూళ్లు, FRBM చట్ట లక్ష్యాలనుండి దూరమవుతారు, బడ్జెట్ రూపకల్పన నాణ్యత పడిపోతుంది. అందువల్లనే బడ్జెట్ మధ్యంతర పరిశీలనలు అతి తరుచుగా జరుగుతుంటాయి.

ఇక వ్యయం విషయానికి వస్తే, ప్రధాన ఆటంకం ముందుగా నిర్ణయమైన వ్యయాల విషయంలోనే ఉంటుంది. గత కొన్ని సంవత్సరాల నుండి సంచితమవుతున్న రుణాల చెల్లింపు, ప్రభుత్వ పెన్షన్లు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందికి చెల్లించే జీతభత్యాలు వంటివన్నీ ముందుగా నిర్ణయమైన చెల్లింపులలోకి వస్తాయి. దీనికి తోడు ఇటీవలి కాలంలో రాయితీలు వంటి ఎన్నో వాగ్దానాలతో ప్రభుత్వాలు అనేక చట్టాలను ( ఆహార భద్రత చట్టం, విద్యా హక్కు చట్టము మొదలైనవి) రూపొందిస్తున్నాయి. ఇలాంటి వ్యయాలతో పాటు, రక్షణ వ్యయాల వంటివి నిజానికి తప్పనిసరి కానప్పటికీ, రాజకీయ విధానాలు వంటి వాటి వల్ల అనివార్యమవుతున్నాయి. గడచిన 2013-14వ ఆర్థిక సంవత్సరంలో ఇలాంటి అంగీకరించిన వ్యయ భారం ఎలా వుందంటే, స్థూల దేశీయోత్పత్తిలో వడ్డీ చెల్లింపులు 3.3 శాతం, జీతాలు, పెన్షన్లకు 2.3 శాతం, ప్రధాన రాయితీలకోసం 2.2 శాతం, రక్షణ వ్యయానికి 1.1 శాతం చొప్పున రికార్డు అయ్యాయి. అన్నీ కలిపి మొత్తం స్థూల దేశీయోత్పత్తిలో 8.9 శాతం గా ఉన్నాయి. యాదృచ్ఛికంగా అదే సంవత్సరానికి మన దేశ మొత్తం ఆదాయాలు కూడా 8.9 శాతం గానే రికార్డు అయ్యాయి. అంటే మొత్తం ఆదాయాన్ని వ్యయాలు మింగేశాయన్నమాట!

FRBM చట్టం తరువాత రానున్న మూడు సంవత్సరాలకు కేంద్రం బడ్జెట్ అంచనాలను రూపొందించాల్సి వుంటుంది. గడచిన సంవత్సరాలలో పొందిన అనుభవంతో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సాధించాల్సిన ఆర్థిక లక్ష్యాలను నిర్ణయిస్తుంది. ఇలా రూపొందించిన పత్రాలన్నీ బడ్జెట్‌లో భాగమే. అంతేకాదు ఇవన్నీ ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంటాయి. మొత్తమ్మీద బడ్జెట్ రూపకల్పనలో ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సలహాదారు నేతృత్వంలో నిపుణులు స్వయంగా చేసే అధ్యయనాలతో పాటు, గత సంవత్సరం సాధించిన విజయాలు/లక్ష్యాలు, పనితనాన్ని నిశితంగా అంచనా వేస్తారు. ఈ అధ్యయనాన్ని స్వాట్ (SWOT-Strength, Weaknesses, Opportunities and Threats) అంటారు. ఫలితంగా భవిష్యత్తులో మరిన్ని విజయవంతమైన లక్ష్యాల సాధనకు మార్గం సుగమమవుతుంది. దీనితో ఏ విషయాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలో తెలుస్తుంది. ఇదే ఆర్థిక సర్వే పత్రం రూపంలో ప్రజల ముందుకు వస్తుంది. ఫలితంగా ప్రభుత్వం అవసరమైతే తన దీర్ఘ కాలిక విధానాలలో మార్పులు చేసుకుంటుంది. ఒకవేళ ఆర్థిక మంత్రి ఆర్థిక సర్వేలో చూపిన అంశాల నుండి తన దారి మళ్లించితే అలా ఎందుకు చేయవలసి వచ్చిందో తన బడ్జెట్ ప్రసంగంలో తగిన వివరణ ఇవ్వాలి.

మొత్తం మీద, ఆర్థిక విధానం దీర్ఘ కాలిక లక్ష్యాలను గమ్యంగా చేసుకోవాలనేది తప్పదు. మన దేశం వంటి ప్రజాస్వామిక సమాఖ్య వాద దేశంలో రిజర్వ్ బంక్ వంటి స్వతంత్ర సంస్థ ఉనికిలో ఉన్నప్పుడు, తరచుగా రాజకీయ ప్రాధాన్యాలు ఆర్థిక ప్రాధాన్యలను పక్కకు నెట్టివేస్తుంటాయి. ఈ ప్రమాదాన్ని తొలగించడానికే FRBM చట్టాన్ని అమలులోకి తెచ్చారు. అయితే, దీనిలోనూ లోపాలు లేకపోలేదు. స్థూల దేశీయోత్పత్తిలో ఆర్థిక లోటు మూడు శాతం దాటరాదన్న నిబంధన మాత్రమే ఖచ్చితమైన ఆర్థిక విధానాల రూపకల్పనకు చాలదు. మరో అత్యవసర సవరణ ఏమంటే, ద్రవ్య విధానంలో లాగానే, వివిధ రంగాలలోని ఆర్థిక నిపుణులతో కూడిన ఒక సంఘం ఆర్థిక విధాన రూప కల్పనకు కృషి చేయాలి. దీనివల్ల విధాన పారదర్శకత, సరైన ప్రాధాన్యలపై దృష్టి గరిష్ట కృషి సాధ్యమవుతాయి. చివరగా, పైన చెప్పినట్లుగా వివిధ స్థాయిలలో ప్రజల ప్రాతినిధ్యంతో బడ్జెట్ రూపకల్పన జరుగుతుంది. నిర్ణయాలు తీసుకోవడంలో వివిధ స్థాయిలలో ఉన్న అంశాలన్నింటినీ ఇది పరిగణనలోకి తీసుకున్నట్లవుతుంది. దేశాభివృద్ధి వేగాన్ని అందుకున్న ప్రస్తుత తరుణంలో స్థానిక ప్రభుత్వాలకు కూడా అభివృద్ధి పరంపరలో తగిన భాగస్వామ్యం కల్పించినట్లవుతుంది. ■

*27వ పేజీ తరువాయి...*

## ఆర్థిక సర్వే, కేంద్ర బడ్జెట్‌కు నడుమ

ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారితీసింది. ఉత్పాదకత పెంచడం వల్ల మాత్రమే గ్రామీణ ప్రాంతాల్లో నిజవేతనాలు పెరుగుతాయి. ఇందుకోసం ప్రభుత్వవ్యయాన్ని సంతులనం చేసే చర్యలు తీసుకోవడం మరింత ఉపయోగకరం. ఉదాహరణకు రైల్వే సేవల నాణ్యత, భద్రతను పెంపొందించడం, అందుకు సరికొత్త రూపాల్లో నిధులు సమకూర్చడం అవసరం. తద్వారా గ్రామీణులకు సాధారణ ప్రజానీకానికి మేలు జరుగుతుంది.

నిర్మాణ రంగంలో ప్రభుత్వం భారీగా వ్యయం చేయడం గతంలో గ్రామీణ ప్రాంతాల్లో నిజవేతనాలను భారీగా పెంచింది. ఈ ప్రభుత్వం కూడా ఇదే విషయంపై దృష్టి పెట్టాలని ఆర్థిక సర్వే కోరుతుంది. నిజానికి గృహ నిర్మాణాలపై మితిమీరిన ప్రాధాన్యం కనబరుస్తున్నారు. ఏదేమైనా స్మార్ట్ పట్టణాలంటే ఖాళీ ఫ్లాట్లు కాకూడదు కదా. అలాగే పాత పట్టణాలను మార్చడం అంత తేలిక కాదు. కొత్త పట్టణాలను ఇళ్లు నిర్మించడం ద్వారా ఒక్కసారిగా జనాభాతో నింపడం కూడా సాధ్యం కాదు. ఏదైనా అదాటున కాకుండా పరిమిత మోతాదులోనే పెంపుదల అనేది పనిచేస్తుంది.

ఇక పన్నుల విధానం విషయానికి వస్తే పారదర్శకత లోపం, వ్యతిరేక ప్రభావం వంటి చెడు ముద్రలను ప్రభుత్వం తొలగించుకోవాల్సి ఉంది. అయితే ఇది కార్పొరేట్లు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) మొత్తంగా పన్ను ఎగవేసే విధంగా ఔదార్యం ఉండకూడదు. జి-20, ఓఈసీడీ దేశాలు ఇపుడు మూల ధరల కోత, లాభాల మార్పిడి (బీఎస్‌పీఎస్)కి వ్యతిరేకంగా చర్యలు చేపడుతున్నాయి. భారత్ కూడా అందులో చేరడం ద్వారా లబ్ధిపొందవచ్చు. ద్వంద్వ పన్నులను అరికట్టడానికి ఉద్దేశించిన పన్ను ఒప్పందాలు పన్ను ఎగవేతకు ఉపయోగపడకూడదు. ఇది దేశీయ పరిశ్రమలకు హాని చేస్తుంది. అంతేకాకుండా పలు విధాలుగా జాతికి ఉపయోగపడే ప్రభుత్వ వ్యయంపైనా ప్రభావం చూపుతుంది.

ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లోనే వినియోగపన్ను అధికంగా ఉందని ఓఈసీడీ తాజా సర్వే పేర్కొంది. ప్రస్తుత బడ్జెట్ దీనిని మరింత పెంచింది. జీఎస్‌టీని అమలు చేయడం ద్వారా దీనిని తగ్గించే అవకాశం ఉంది. అయితే ఎప్పటిలాగే ఈసారి కూడా ఇది హామీకే పరిమితమైంది. గత ప్రభుత్వం విదేశీ పెట్టుబడులపై అధికంగా ఆధారపడడం, సమానత్వం పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారీగా ప్రభుత్వ వ్యయాన్ని కేంద్రీకరించడం, దేశీయంగా కీలక సంస్కరణలను విస్మరించడం వంటి తప్పిదాలకు పాల్పడిరది. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇదే విధానాల వలలో పడుతున్నట్టుగా కన్పిస్తోంది.

లక్షిత కార్యక్రమాలను భవిష్యత్తులో సమర్థంగా అమలు చేస్తారని ఆశించవచ్చు. అప్పుడే ఇటువంటి పోలికలు అసమంజసం అవుతాయి. ఆర్థిక సర్వేలోనూ, బడ్జెట్‌లోనూ పేర్కొన్న ఎన్నో ఆసక్తికర సంస్కరణలు వాస్తవంగా అమలుకు అవకాశం ఇచ్చి చూడదగ్గవి. ఆ అవకాశం లభిస్తే అప్పుడు నిజంగా బిగ్‌బ్యాంగ్ సాధ్యం. ■

# రైల్వే బడ్జెట్ ప్రగతిపథాన నూతన ఒరవడి

స్వాతంత్ర్యానంతరం ప్రయాణీకుల/సరుకు రవాణా ఛార్జీలు పెంచడం/ తగ్గించడం వంటి మొక్కుబడి చర్యలు కాక చాలా కొద్దిమంది రైల్వే మంత్రులు విభిన్నమైన బడ్జెట్లను ప్రతిపాదించారు. వారిలో ప్రస్తుత రైల్వే మంత్రి సురేశ్ ప్రభు ఖచ్చితంగా ఒకరు. గత ఫిబ్రవరి 26న రైల్వే మంత్రి ప్రతిపాదించిన బడ్జెట్ నిస్సందేహంగా ఇలాంటి ఒక సాహసవంతమైన ప్రయత్నం. నిజమైన అభివృద్ధి ఆవశ్యకాలకోసం నిజాయితీతో కూడిన ఒక ముందడుగు. వచ్చే ఐదేళ్ల కాలానికి రూ. 8.56 లక్షల కోట్ల పెట్టుబడితో కూడిన ప్రణాళిక, అదికూడా ప్రయాణీకుల ఛార్జీలలో ఎటువంటి పెంపు కూడా లేకుండా అత్యవసరాలను మినహాయించి మిగిలిన సరుకు రవాణాలో కేవలం పది శాతం వృద్ధితో 2015-16 వ సంవత్సరపు రైల్వే బడ్జెట్ ప్రతిపాదనలు సాహసం కాక మరేమిటి? ఈ పెరుగుదలవల్ల రూ. 1,21,423 కోట్ల రైల్వే బడ్జెట్‌లో మొత్తమ్మీద 4,000/- ల కోట్ల రూపాయల ఆదాయం ఒనగూడుతుందని అంచనా! అంటే కేవలం మూడు శాతం మాత్రమే!

భారత ఆర్థిక వ్యవస్థ అనే గుండెకాయకు రక్తాన్ని సరఫరా చేసే రక్త నాళాలు ఈ రైల్వేలు అని బడ్జెట్ ప్రవేశపెట్టేముందు రైల్వే మంత్రి సరిగ్గా చెప్పారు. అయితే దురదృష్టవశాత్తూ ప్రయాణీకులకు మాత్రం సౌకర్యాలు అర కొరగానే ఉన్నాయనే నిజాన్ని ఒప్పుకోక తప్పదు. ఈ విషయంలో ఇంకా చేయవలసింది ఎంతో ఉన్నది. అలాగని ఏమీ చేయలేదని కాదు, రైల్వేలో పరిశుభ్రతకు పెద్ద పీట వేయడం ద్వారా ప్రయాణికులకు సంతోషకర ప్రయాణ అనుభవాన్ని మిగల్చడానికి ప్రత్యేక విభాగాన్ని ప్రతిపాదించారు. "స్వచ్ఛ్ రైలు స్వచ్ఛ భారత అభియాన్" కింద రైల్వే స్టేషన్లను, రైళ్ళను పరిశుభ్రంగా ఉంచేలా చూస్తారు. 650 అదనపు రైల్వే స్టేషన్లలో కొత్తగా మరుగుదొడ్ల నిర్మాణం చేపడతారు. 24 గంటలూ అందుబాటులో ఉండే 138 హెల్ప్ లైన్ నంబరును ప్రతిపాదించారు. భద్రతాపరమైన ఫిర్యాదులు చేసేందుకు 182 టోల్‌ఫ్రీ నంబరును ప్రారంభించారు.

సబర్బన్ రైలు బోగీలలో మహిళల భద్రతకోసం నిఘా కెమెరాలను ప్రవేశపెట్టనున్నారు. తొలిదశలో ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన మెయిన్ లైన్ కోచ్‌లు, మహిళా బోగీలలో వీటిని అమరుస్తారు. ఎంపిక చేసిన శతాబ్ది రైళ్లలో వినోదాన్ని పంచే ప్రాజెక్టును ప్రారంభిస్తారు. సాధారణ తరగతి కోచ్‌లలో మొబైల్ ఫోన్ చార్జింగ్ సౌకర్యాన్ని కల్పిస్తారు. స్లీపర్ తరగతి బోగీలలో సెల్‌ఫోన్ చార్జింగ్ సౌకర్యాన్ని మరింతగా విస్తరిస్తారు.

ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్ ద్వారా టికెట్ బుక్‌చేసుకున్న సమయంలోనే భోజనాన్ని కూడా ఆర్డర్ చేసే సౌలభ్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రముఖ ఆహార విక్రయ సంస్థలను ఈ ప్రాజెక్టులో భాగస్వాములను చేయనున్నారు. రైళ్ళ రాకపోకల సమాచారంపై ప్రయాణీకులకు ఎప్పటికపుడు సంక్షిప్తసందేశాలను ఇచ్చే వ్యవస్థ అందుబాటులోనికి తీసుకురానున్నారు.

200కు పైగా స్టేషన్లను ఆదర్శ రైల్వే స్టేషన్ల పథకం జాబితాలోకి చేర్చారు. 'బి' కేటగిరీ స్టేషన్లలో వై - ఫై సౌకర్యాన్ని అందించనున్నారు. రైల్వే స్టేషన్లలో ప్రయాణీకులు స్వంతంగా లాకర్లను ఆపరేట్ చేసే సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తేనున్నారు. పలు రైళ్లలో సాధారణ తరగతి బోగీల సంఖ్యను పెంచుతారు. రైళ్లలో పై బెర్తుకు వెళ్ళేందుకు వీలుగా ప్రయాణీకులకు అనువైన నిచ్చెన రూపకల్పనకు చర్యలు చేపట్టారు. వయో వృద్ధులకు దిగువ బెర్తుల కోటాను మరింతగా పెంచేందుకు ప్రతిపాదించారు. వయో వృద్ధులు, గర్భిణిలు, వికలాంగులు దిగువ బెర్తులు, మధ్య బెర్తులు పొందేలా

**జి. శ్రీనివాసన్,** ఫ్రీలాన్స్ జర్నలిస్ట్. e-mail : geeyes34@gmail.com

చూడాలని టిటిఇలకు ఆదేశాలు జారీ చేశారు. రైల్వే స్టేషన్లలో లిఫ్టులు, ఎస్కలేటర్ల నిర్మాణం కోసం 120కోట్లను కేటాయించారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన బోగీలలో బ్రెయిలీ లిపి సౌకర్యం ఉంటుంది. దీని ద్వారా అంధులకు ప్రయోజనం చేకూరుతుంది. **రైల్వే ప్రయాణీకుల సౌకర్యాల కల్పనకు కేటాయింపులను 67శాతం పెంచారు.** ప్రధాన నగరాలలో 10శాటిలైట్ రైల్వే టెర్మినల్‌లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. తద్వారా నగరాలలో రద్దీని తగ్గించడం, శివారు ప్రాంత ప్రయాణీకులకు సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వీలవుతుంది.

అయితే ఖాతాదారుల సేవల్లోని లోపాన్ని ఎత్తిచూపడంలో రైల్వే మంత్రి ఏమాత్రం శసభిషలు చేయలేదు. రైల్వేలలో పెట్టుబడుల వల్ల ఒనగూడే ప్రయోజనాలను గూర్చి విస్తారంగా వివరిస్తూ రైల్వే మంత్రి, దీనివల్ల మొత్తం ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అంతేకాక, మరిన్ని ఉపాధి అవకాశాలు పెరగడం, పర్యావరణ పరిరక్షణ వంటి కనబడని లాభాలు కూడా ఉంటాయని అన్నారు. ఎక్కువ రద్దీ ఉన్న మార్గాలలో సామర్థ్యాన్ని పెంచడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రతిఫలం సాధించవచ్చని ఆయన సరిగ్గా చెప్పారు. కనుక గేజ్ మార్పిడి, సింగల్ లైన్లను డబుల్ లైన్లుగా మార్చడం, విద్యుదీకరణ వంటి అంశాలకు ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. మన దేశంలో మొత్తం రైల్వే ట్రాఫిక్ లో అధిక శాతం ఆరు మార్గాలలో ఉన్నట్లు గుర్తించారు. అవి నాలుగు మహానగరాలను కలిపే లైన్లు, వీటి మధ్య ఐమూలగా ఉండే లైన్లుగా గుర్తించారు. తీవ్రమైన ఒత్తిడి ఉన్న ఈ ఆరు మార్గాలలో మొదటగా సామర్థ్యాన్ని పెంచి రద్దీ తగ్గించే ప్రయత్నం చేస్తారు. ఇతర గుర్తించిన ప్రాధాన్యాలలో ప్రయాణీకుల సౌకర్యాలు, భద్రత, వ్యవస్థను ఆర్థికంగా పరిపుష్టం/స్వతంత్రం చేయడం మొదలైనవి ఉన్నాయి.

రైల్ బడ్జెట్ లోని మరో నూతన ప్రతిపాదన ఏమంటే, రానున్న ఆర్థిక సంవత్సరంలోపు మార్గాల విద్యుద్దీకరణకు అధిక ప్రాధాన్యం. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 462 రూట్ కిలోమీటర్ల విద్యుద్దీకరణ ప్రతిపాదనతో పాటు, 2015-16 సంవత్సరానికి మరో 6608 రూట్ కిలోమీటర్లకు మంజూరునిచ్చారు. ఇది క్రితం సంవత్సరం కన్నా అనూహ్యంగా 1330 శాతం అధికం. మనదేశంలో విద్యుత్ ఉత్పత్తి ప్రధానంగా బొగ్గు ద్వారానే జరుగుతున్నదనే నిజాన్ని గమనించి బొగ్గును మండించడం వల్ల వచ్చే కాలుష్య ఉద్గారాలను తగ్గించేందుకు తగిన ప్రాధ్యాన్యమిచ్చారు. రోడ్ రవాణా ద్వారా వచ్చే కాలుష్యల గురించి మనకు తెలిసిందే. అదే సమయంలో రైలు రవాణా ద్వారా తక్కువ ఇంధన వినియోగం ద్వారా ఎక్కువ పర్యావరణ రక్షణ అనేది ప్రాధాన్యంగా గుర్తించారు. అయితే తక్కువ ఇంధనం వినియోగం లక్ష్యమైతే, విద్యుదీకరణ లక్ష్యాలను, ప్రయాణీకుల సేవల లక్ష్యాలను ఎలా సాధించాలనేది ఇక్కడ ఒక సమస్య అవుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని ఈ బడ్జెట్ ప్రతిపాదించింది.

వినియోగదారులకు మన్నిక గల సౌకర్యాల ఏర్పాటు, ప్రయాణ భద్రత, సామర్థ్యాన్ని మరింత మెరుగు పరచడం (ప్రస్తుతం 21 మిలియన్ల మంది ప్రయాణీకుల రవాణా స్థానంలో రోజుకు 30 మిలియన్ల మంది రవాణా), రైల్ ట్రాక్ మార్గాలను ప్రస్తుతమున్న 1.14 లక్షల కిలోమీటర్ల నుండి 1.38 లక్షల కిలోమీటర్ల స్థాయికి అంటే 20 శాతం పెంచడం, సరుకు రవాణాను ప్రస్తుతమున్న ఒక బిలియన్ టన్నుల స్థాయి నుండి 1.5 బిలియన్ టన్నుల స్థాయికి పెంచడం వంటి నాలుగు ప్రధాన లక్ష్యాలను సాధించడం సరైన మద్దతు లభిస్తే పెద్ద కష్టం కాబోదు.

9 రైల్వే కారిడార్‌లలో ప్రస్తుతం ఉన్న రైలు వేగాన్ని గంటకు 110 కిలోమీటర్ల నుంచి 160 కిలోమీటర్లకు, 130 కిలోమీటర్ల నుంచి 200 కిలోమీటర్లకు పెంచేందుకు ప్రతిపాదించారు. దీనివల్ల ఢిల్లీ - కోల్‌కతా, ఢిల్లీ - ముంబాయ్ మార్గంలో రైలు ప్రయాణాన్ని ఒక రాత్రి సమయంలో పూర్తి చేయవచ్చు. సరుకు రవాణా రైళ్ల వేగాన్ని కూడా గణనీయంగా పెంచేందుకు ప్రతిపాదించారు. సరుకు లేకుండా వెళ్ళే రైళ్ళు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో సరుకు ఉన్న సమయంలో గంటలకు 75 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా ప్రతిపాదన చేశారు. దేశంలోని 3438 కాపలా లేని లెవల్ క్రాసింగులను తొలగించేందుకు 6581 కోట్ల రూపాయలను వెచ్చించనున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 2600 శాతం అధికం కావడం విశేషం. అయితే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌లను త్వరితగతంగా పూర్తిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలతోనూ, ప్రైవేటు సంస్థలతోనూ భాగస్వామ్యం ఒప్పందాలకు అధిక ప్రాధాన్యమిస్తారు. తాను స్వయంగా ఒక ఆడిటర్ కావడం వలన రైల్వే మంత్రి సురేశ్ ప్రభుకు లాభదాయకమైన ప్రాజెక్టులకు సహాయం అంటే ఏమిటో బాగా తెలుసు. ఖరీదైన రుణాలు, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ వంటి స్వంత ఏర్పాట్లు కాక, తక్కువ వడ్డీకి వచ్చే దీర్ఘకాలిక రుణాలపట్ల కూడా దృష్టి సారించారు. దీర్ఘ కాలిక భారీ పెట్టుబడిదారులను గుర్తించి ఒక గొడుగు కిందకు తెచ్చే ప్రయత్నాన్ని మెచ్చుకోవలసిందే.

మన ఆస్తులను అమ్ముకోవడం కన్నా, మరింత ఉపయుక్తంగా మార్చడానికి ప్రాధాన్యమిస్తానని ఒక భారతీయ రైల్వే మంత్రి అధికారికంగా మొదటిసారిగా వెల్లడించారు. దీనివల్ల రైల్వేల ప్రయివేటీకరణ వంటి వివాదాలకు చోటు ఉండదు. ఉత్పాదక సామర్థ్యం ద్వారా వెల్లడయ్యే పనితన లాభదాయకత (Operative Efficiency) 2013-14 లోని 91.8 శాతం నుండి 2014-15 ఆర్థిక సంవత్సరానికి 93.6 శాతానికి పెరిగింది. తరుగుదల రిజర్వ్ నిధికి కేటాయింపును రూ. 1,050 కోట్లనుండి రూ. 7,900 కోట్లకు పెంచడం బహుళ ప్రయోజనకారి. రైల్వే అభివృద్ధి నిధికి కేటాయింపును సవరించిన అంచనాలనుండి నాలుగు రెట్లు అనగా రూ. 5,750 కోట్ల స్థాయికి పెంచారు. అన్నిటికన్నా, ప్రణాళిక మొత్తాన్ని 2015-16 వ సంవత్సరపు స్థాయి కన్నా 50 శాతం పెంచడం ఒక పెద్ద ముందడుగు.

*తరువాయి 49వ పేజీలో...*

# దర్పణం

## మహిళా విజయం



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీవితంతో పోరాడి గెలిచిన ఒక మహిళ కల్పనా సరోజ్ గురించి తెలుసుకుందాం. కేవలం 12 సంవత్సరాల వయసులోనే వివాహం జరిగి, అత్తవారింట్లో ఎన్నో బాధలు పడింది. ఇక భరించలేక, ఆమె తండ్రి ఆమెను తిరిగి తన ఇంటికి తీసుకు వచ్చాడు. ఇరుగమ్మ, పొరుగమ్మల సూటి పోటీ మాటలు భరించలేక ఆమె తన కాళ్ళ మీద తాను నిలబడదామని చేసిన ప్రయత్నంలో విజయం సాధించి 50,000 ల రూపాయల రుణంతో ఒక 'బోటిక్' ను ప్రారంభించింది. రోజుకు 16 గంటలకు పైగా కష్టపడి మార్కెట్ లో నిలబడగలిగింది. త్వరలోనే ఆమె నిజాయితీని గమనించి రూ. 2.5 కోట్ల పెట్టుబడితో ఉన్న 'కమాని ట్యూబ్స్' అనే నష్టాలలో ఉన్న ఒక ఉత్పత్తి సంస్థను ఆమెకు కట్టబెట్టారు. తన నిజాయితీ, కష్టపడే తత్వం తో ఆమె ఆటంకాలను అధిగమించి, నేడు ఆ సంస్థను లాభాల బాట పట్టించింది. నేడు ఆ సంస్థ రోజుకు 112 మిలియన్ డాలర్ల వ్యాపారాన్ని చేస్తున్నది. తన వ్యాపార రంగం లో ఆమెకు 2013 వ సంవత్సరానికి గాను భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని కూడా ఇచ్చి సత్కరించింది.

## పద్మ పురస్కారాలు





మాజీ ఉప ప్రధాని, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు లాల్ కృష్ణ అద్వానీ, ప్రముఖ హిందీ సినిమా నటులు అమితాబ్ బచ్చన్, దిలీప్ కుమార్, పంజాబ్ ముఖ్య మంత్రి ప్రతాప్ సింగ్ బాదల్‌తో పాటు మొత్తం తొమ్మిది మందికి భారత ప్రభుత్వం ఈ సంవత్సరం (2015) పద్మ విభూషణ్ పురస్కారాలను ప్రకటించింది. భారతీయ ముఖ్య ఎన్నికల కమిషనర్ ఎన్. గోపాల స్వామి, మైక్రో సాఫ్ట్ సంస్థ అధినేత బిల్ గేట్స్, ఆయన భార్య మెలిండా గేట్స్, ప్రముఖ సుప్రీం కోర్టు లాయర్ హరీష్ సాల్వే, ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు శ్రీ సుభాష్ కశ్యప్ ల వంటి మొత్తం 20 మంది లబ్ద ప్రతిష్టులకు పద్మ భూషణ్ పురస్కారాలను ప్రకటించారు. ప్రముఖ సినిమా దర్శకుడు సంజయ్ లీలా బన్సాలి, ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన క్రీడా కారులు పి.వి. సింధు, మిథాలీ రాజ్‌లతో కలిపి మొత్తం 75 మందికి పద్మ శ్రీ అవార్డులను ప్రకటించారు. విజేతలందరూ వారి వారి రంగాలలో నిష్ణాతులు, జాతీయ/అంతర్జాతీయ స్థాయిలో అనేక విజయాలను సాధించిన వారు. వీరందరికీ గణతంత్ర దినోత్సవం నాడు పురస్కారాలను రాష్ట్రపతి అందచేశారు.

## స్థూల దేశీయోత్పత్తి




దేశీయ ఆర్థికాభివృద్ధి గణాంకాల అంచనాల కోసం ఆధార సంవత్సరాన్ని 2004-05 నుండి 2011-12 కు మార్చారు. ఇక పై ప్రభుత్వ సంబంధ ఏ గణాంకాలు, అంచనాలైనా 2011-12 ఆధార సంవత్సరంగా లెక్కించబడతాయి. అంటే 2011-12 సంవత్సరపు ధరలలో కొలుస్తారన్నమాట! దీనితో స్థూల దేశీయోత్పత్తి లో పెరుగుదల అంచనాలు గతంలోని 4.7శాతం నుండి 6.9శాతానికి సవరించబడ్డాయి. దీని నుంచి, 2014-15 వ సంవత్సరంలో మన ఆర్థిక వ్యవస్థ 7.4 శాతం చొప్పున వృద్ధి నమోదు చేసింది.

## సుప్రీం కోర్టు



ముస్లిం పర్సనల్‌లా ప్రకారం ఆ వర్గంలోని పురుషులు నాలుగు వివాహాలు చేసుకోవడానికి అనుమతి ఉన్నప్పటికీ, దీనిని బహు భార్యత్వం కోసం అనుమతిగా పరిగణించరాదని, ముస్లిములు కూడా ఒకే భార్య అనే భారత రాజ్యాంగ నిబంధనకు బద్ధులేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం దేశంలోని ప్రతి వ్యక్తికీ తమ వ్యక్తిగత మత నమ్మకలనూ, ఆచారాలనూ అనుసరించే హక్కు ఉన్నది. కానీ, ఇలాంటి హక్కులు రాజ్యాంగ విరుద్ధం కాకూడదని జస్టిస్ ఏ. కె. గోయల్, జస్టిస్ టి. ఎస్. ఠాకూర్ లతో కూడిన ధర్మాసనం తీర్పునిచ్చింది. బహు భార్యత్వం అనేది ఒక ప్రత్యేక మతానికి చెందిన తప్పనిసరి నిర్ణయం కాదనీ, దీనికి మత మంజూరు లేదనీ ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఖుర్షీద్ అహ్మద్ ఖాన్ (ఇరిగేషన్ సూపర్‌వైజర్) తన మతం అనుమతించింది కదా అని మొదటి భార్య ఇష్టానికి వ్యతిరేకంగా రెండవ వివాహం చేసుకున్నాడు. దీనిపై మొదటి భార్య ఫిర్యాదుతో ప్రభుత్వం అతనిని ఉద్యోగం నుండి తొలగించింది. ఈ నిర్ణయం పై అతను సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకున్నాడు. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు బెంచ్ పై విధంగా చెప్పింది.

## కానిస్టేబుల్‌కు వాహన పత్రాలు చూపక్కరలేదు

మనం అర్జెంట్ గా ఎక్కడికైనా వెళ్తున్నప్పుడు రోడ్డు మీద పోలీసు కానిస్టేబుల్ ఆపి డ్రైవింగ్ లైసెన్స్ అడిగితే చూపనక్కరలేదు. డ్రైవింగ్ కు సంబంధించిన పత్రాలను సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి మాత్రమే చూడాలి. జైపూర్ హైకోర్టు ఈ మేరకు ఒక తీర్పు నిచ్చింది.



## ఫేస్‌బుక్ వినియోగదారులకు శుభవార్త

ఫేస్‌బుక్‌లో కామెంట్ చేయడం ఇకపై మనదేశంలో నేరం కాదు. బెంగుళూరుకు చెందిన ఒక దంపతుల వ్యాజ్యానికి స్పందిస్తూ సుప్రీం కోర్టు ఫేస్ బుక్ లో ఫిర్యాదు చేయడం గానీ, లేదా ఏదైనా విషయంపై పోస్టింగ్ చేయడం గానీ ఇకపై అపరాధం కాదని వ్యాఖ్యానించింది. ఈ తీర్పువల్ల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం 2000ల లోని సెక్షన్ 66ఏ ఇప్పుడు ప్రశ్నార్థకమైంది. మాణిక్ తనేజ, సాక్షి అనే భార్య భర్తలు జూన్ 13, 2013న కారులో వెళ్తుంటే ప్రమాదవశాత్తూ ఒక వ్యక్తి గాయపడ్డాడు. దీనిపై పోలీసు స్టేషన్‌కు వెళ్ళిన దంపతులకు ఇన్‌స్పెక్టర్ నుండి దుర్భాషలు ఎదురైయ్యాయి. దీనితో ఆగ్రహించిన వారు పై అధికారులకు ఫిర్యాదు చేసి విషయాన్ని ఫేస్‌బుక్‌లో పెట్టారు. దీనితో ఆగ్రహించిన పోలీసు అధికారి కోర్టులో కేసు ఫైల్ చేశారు. రాష్ట్ర హైకోర్టు పోలీసులకు అనుకూలంగా తీర్పు ఇవ్వగా బాధితులు సుప్రీం కోర్ట్‌కు అప్పీల్‌కు వెళ్లారు. వారి ఫిర్యాదు పై స్పందించిన సుప్రీం కోర్ట్ ఫేస్ బుక్ ఆధారంగా కేస్ ఫైల్ చెయ్యడం పై పోలీసులపై ఆగ్రహించింది. అయితే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం 2000 సెక్షన్ 66ఏ ప్రకారం ఆన్ లైన్ సోషల్ మీడియాలో ఏదైనా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తే మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష వేయవచ్చనే నిబంధన ఉన్నది. ఈ నిబంధన ఇప్పుడు ప్రశ్నార్థకమైంది.




## అతిపెద్ద సౌరవిద్యుత్ కేంద్రం

ప్రపంచంలోని అతి పెద్ద సౌర విద్యుత్ కేంద్రం మధ్య ప్రదేశ్ లోని రేవా జిల్లాలో ఉన్నది. 7500 మెగా వాట్ ఉత్పత్తి సామర్థ్యం కల ఈ కేంద్రం వచ్చే స్వతంత్ర్య దినోత్సవం నాడు ప్రారంభించబడుతుంది. ఇంతవరకు అమెరికా లోని కాలిఫోర్నియాలో ఉన్న అతి పెద్ద సౌర విద్యుత్ కేంద్రం ఇక రెండవ స్థానానికి వెళ్తుంది.



## ఈ-బిజ్ పోర్టల్

కేంద్ర ప్రభుత్వం వాణిజ్య/పారిశ్రామిక అవసరాలన్నింటికీ ఏక గవక్షంగా ఈ-బిజ్ పోర్టల్ ను ప్రారంభించింది. నరేంద్ర మోడి ప్రభుత్వం నేషనల్ ఈ-గవర్నన్స్ ప్లాన్ క్రింది మొదలుపెట్టిన 27 మిషన్ మోడ్ ప్రాజెక్టులలో ఇది కూడా ఒకటి! ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ సంస్థ వారు నిర్వహించే ఈ పోర్టల్ దేశంలో నూతనంగా వ్యాపార/వాణిజ్య అవకాశాలను ప్రోత్సహించేందుకు, అనుకూల వాతావరణాన్ని ప్రోదిచెయ్యడానికి పనిచేస్తుంది.




## పట్టణ ప్రణాళిక రచనలో ప్రజలకు ఆహ్వానం

ప్రస్తుతం అమలులో ఉన్న పట్టణ అభివృద్ధి ప్రణాళికలలో ఒక నూతన ఒరవడిని ప్రారంభిస్తూ, ఎన్‌డిఏ ప్రభుత్వం రాష్ట్రాలనూ, పట్టణ స్థానిక ప్రభుత్వాలనూ స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రచించమని కోరింది. ప్రజలకు దీనిలో భగస్వామ్యం కల్పిస్తూ, వారికి నిర్ణయ అధికారం ఇవ్వాలని ఆదేశించింది. దీనికి తగిన మార్గదర్శక సూత్రాలు రూపొందాయి కానీ, వాటిని రాష్ట్రాలను సంప్రదించిన తర్వాత అనగా ఆరు నెలల తర్వాత బహిర్గతం చేస్తారు. స్మార్ట్ నగరాల నిర్మాణానికి, ముఖ్యంగా ముందుగా నిర్ణయించిన 500 ల గుర్తించిన స్మార్ట్ నగరాల ప్రణాళికలో భాగంగా నివాస, ఇతర ప్రాథమిక సౌకర్యాల కల్పన దిశగా ఈ ప్రణాళిక ఉంటుంది.



## మార్పు అంటే ఇది!

ఇన్నాళ్లూ మనం నదుల అనుసంధానం గురించి మాట్లాడుకుంటున్నాము కానీ, మధ్య ప్రదేశ్ ప్రభుత్వం దానిని ఆచరణలో చూపింది. నర్మదా, శిప్ర నదులు రెంటినీ అనుసంధానం చేసింది. దీనివల్ల వెంటనే ఒనగూడిన




**ప్రయోజనాలేమంటే:**

1. ఇంతవరకూ సాలుకు ఒక పంటతోనే సరిపెట్టుకుంటున్న రైతులు ఇప్పుడు మూడు పంటలు పండించగలుగుతున్నారు.
2. ఈ ప్రాంతం గతంలో తీవ్ర నీటి ఎద్దడితో బాధపడింది. తాగు నీటిని రైల్వే వేగన్ల ద్వారా తెప్పించేవారు. కానీ ఇప్పుడు సమృద్ధిగా తాగు నీరు లభ్యమవుతున్నది.
3. గతంలో 300 ల అడుగుల లోతున ఉండే భూ నీటి మట్టం నేడు 150 అడుగుల స్థాయికి పెరిగింది.

*యోజన సంపాదకవర్గం*



# విజ్ఞాన విపంచి

**ప్రాతూరి పోతయ్యశర్మ**

1. "బేటి బచావో బేటి పఢావో" కార్యక్రమం ప్రథమంగా ఎక్కడ ప్రారంభించారు?
(ఎ) పానిపట్, హర్యానా (బి) కేరళ
(సి) పంజాబ్ (డి) సిమ్లా
2. సౌదీ అరేబియా నూతన మహారాజుఎవరు?
(ఎ) కింగ్ అబ్దుల్లా
(బి) సల్మాన్ బిన్ అబ్దుల్అజీజ్
(సి) మొహమ్మద్‌బిన్ నయెఫ్
(డి) అబ్దెల్ ఫతాఅల్ సిసి
3. హెరిటేజ్ డెవలప్‌మెంట్ & ఆగ్‌మెంటేషన్ యోజన క్రింద మంజూరుచేసిన రూ. 500కోట్లు కేటాయించిన 12 నగరాలలో ఏవేవి ఉన్నాయి?
(ఎ) వారణాశి (బి) గయ, ద్వారక
(సి) అమరావతి & వరంగల్ (డి) పైవన్నీ
4. జనవరి 30, 2015 నాటి భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వ నిల్వలు 327.88 డాలర్లు బిలియన్లు కావటానికి కారణం ఏమిటి?
(ఎ) ఫారెన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు పెట్టుబడులు రావడమే (బి) బంగారంధరతగ్గడం
(సి) వెండి ధర పెరగడం (డి) ఇవేవీ కావు
5. ఎఫ్ఐఐలు భారతదేశంలో ఎంతెంత పెట్టుబడులు పెట్టారు? (యుఎస్ బిలియన్ డాలర్లలో)
(ఎ) 16.15 భారతదేశ కంపెనీల షేర్లలో (2014లో)
(బి) 30 టవర్నమెంట్ సెక్యూరిటీలలో
(సి) 32.5 కార్పోరేట్ బాండ్‌లలో (డి) పైవన్నీ
6. నూతన కేంద్ర హోం సెక్రటరీ ఎవరు?
(ఎ) ఎల్.సి.గోయెల్ (బి) అనిల్‌గోస్వామి
(సి) సుజాతాసింగ్ (డి) నిరుపమారావ్
7. 14వ ఆర్థిక సంఘం, కేంద్ర ప్రభుత్వ పన్నుల వసూళ్ళలో ఎంత శాతం రాష్ట్రాలకిమ్మని చెప్పింది? (1.4.2015 నుండి 31.03.2020 మధ్య కాలంలో)
(ఎ) 42% (బి) 30% (సి) 20% (డి) 26%
8. బొడోలాండ్ అటానమస్ కౌన్సిల్ ఎప్పుడు ఏర్పాటు చేశారు?
(ఎ) 2001 (బి) 1993
(సి) 1991 (డి) 2010
9. ఐసిసి క్రికెట్ వరల్డ్ కప్‌ని ఎప్పుడెప్పుడు భారతదేశం గెల్చుకుంది?
(ఎ) 1983 (కపిల్ దేవ్) & 2011 (ఎం.ఎస్.ధోని) (బి) 2014 (సి) 2013
(డి) 2006
10. మహానది కోల్‌ఫీల్డ్స్ ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
(ఎ) బీహార్ (బి) ఒడిషా
(సి) యుపి (డి) రాజస్థాన్
11. పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ (పిఎస్‌బి)లకు, కేంద్ర ప్రభుత్వం 2014 – 15 ఆర్థిక సంవత్సరంలో రూ. 6990 కోట్లు ఇవ్వటానికి ఎంచుకున్న బ్యాంకులేవి?
(ఎ) ఎస్‌బిఐ, పిఎన్‌బి, బ్యాంక్ ఆఫ్ బరోడా
(బి) కెనరాబ్యాంక్, సిండికేట్ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్ (సి) ఇండియన్ బ్యాంక్, దేనా బ్యాంక్, ఆంధ్రాబ్యాంక్ (డి) పైవన్నీ
(ఈనిధులు కేపిటల్ ఇన్‌ఫ్యూషన్ కోసం )
12. ఈ క్రింది వాటిల్లో ఏదికరెక్ట్?
(ఎ) RIM : రష్యా, ఇండియా , చైనా
(బి) APEC : ఏషియా పసిఫిక్ ఎకనామిక్ కోపరేషన్ (సి) SCU : షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ (డి) పైవన్నీ
13. ఎర్రనది ఏ దేశంలో ఉంది?
(ఎ) న్యూజిలాండ్ (బి) ఆస్ట్రేలియా
(సి) జపాన్ (డి) చైనా
14. 2014లో భారతదేశం ఎన్ని టన్నుల బంగారం వినియోగించారు?
(ఎ) 866 (బి) 886
(సి) 690 (డి) 800
15. ఆర్‌బిఐ అంచనాల ప్రకారం భారతదేశ జిడిపి వృద్ధిరేటు 2014–15లో ఎంత?
(ఎ) 5.5% (బి) 6.5%
(సి) 4% (డి) 4.5%
16. సీషెల్స్ దీవి రాజధాని ఏది?
(ఎ) కొలంబొ (బి) మాహే
(సి) మాలే (డి) కౌలాలంపూర్
17. ఈ క్రింది వాటిల్లో ఏది జూనోటిక్ తరహాకి చెందింది?
(ఎ) SARS (బి) స్వైన్ ఫ్లూ
(సి) MERS & ఎబోలా వైరస్(డి) పైవన్నీ
18. 2014 జ్ఞానపీఠ్ బహుమతి ఎవరికిచ్చారు?
(ఎ) బాల్ చంద్ర నెమాడే (బి) వి.ఎస్. ఖండేకర్
(సి) వి.వి. షిర్వాడ్కర్ అకాకుసుమగ్‌రాజ్
(డి) గోవింద్ కరాండికర్ అకావిందాకరాండికర్
19. మణిపూర్ నృత్యంలో రకాలేవి?
(ఎ) కర్తాళ్ ఛల్లాంగ్ (బి) తాంగ్‌టా (యుద్ధ విద్యలాంటిది) (సి) రాసలీల (సాంప్రదాయ బద్ధమైనది) & సంకీర్తన్ (డి) పైవన్నీ
20. సర్ డేవిడ్ అటెన్ బరోపేరుతో ఉన్నవి ఏవి?
(ఎ) గ్రాస్‌హాపర్స్, (షింప్స్, సాలీళ్ళు)
(బి) పులులు (సి) సింహాలు (డి) తోడేళ్ళు
21. సర్ డేవిడియా అనే తొలి ప్లాంట్‌జీనస్ మొక్కలు ప్రధానంగా ఎక్కడ ఉన్నాయి?
(ఎ) సెంట్రల్ ఆఫ్రికా (బి) ఆస్ట్రేలియా
(సి) సింగపూర్ (డి) చైనా
22. భారతదేశంలో వేటిలో సభ్యత్వం పొందే అవకాశం ఉంది?
(ఎ) షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ (SCO ) & ఏషియా పసిఫిక్ ఎకనామిక్ కోపరేషన్ (APEC)
(బి) ఆఫ్రికన్ యూనియన్
(సి) యూరోపియన్ యూనియన్ (డి) ఇవేవి కావు
23. దశాశ్వమేధ & షీతల అనే గంగానది ఘాట్‌లు ఎక్కడున్నాయి?
(ఎ) పాట్నా (బి) కాశీ
(సి) గయా (డి) అలహాబాద్
24. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) : సివిల్ లయబిలిటి ఫర్ న్యూక్లియర్ డామేజ్ యాక్ట్, 2010
(బి) : వియన్నా కన్వెన్షన్ ఆన్ సప్లిమెంటరీ కాంపెన్‌సేషన్, 1963 (సి) ఇండియన్ సివిల్ న్యూక్లియర్ పవర్ సెక్టార్ వ్యాపార విలువ : 40 బిలియన్ డాలర్లు (డి) పైవన్నీ
25. రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ చేపట్టిన 100మిలియన్ డాలర్ల ప్రాజెక్ట్, 100 రిసైలియంట్‌సిటిస్'లో భారతదేశపు ఏ నగరాలున్నాయి?
(ఎ) బెంగలూరు (బి) చెన్నయ్
(సి) సూరత్ (డి) పైమూడు
26. 'కీలుంగ్‌నది' ఎక్కడుంది?
(ఎ) న్యూతైపేనగరం, తైవాన్ (బి) జపాన్
(సి) ఇండోనేషియా (డి) మలేషియా
27. శ్రీలంక స్వతంత్ర దినం ఎప్పుడు?
(ఎ) ఫిబ్రవరి 4 (బి) ఫిబ్రవరి 13
(సి) ఫిబ్రవరి 28 (డి) జనవరి 31
28. ఇటీవల ఆర్‌బిఐ దేన్ని 22శాతం నుండి 21.5శాతానికి తగ్గించింది (7.2.2015) నుండి?
(ఎ) బ్యాంక్ రేట్ (బి) రిపోరేట్ (సి) రివర్స్ రెపోరేట్ (డి) స్టాట్యూటరీ లిక్విడిటీ రేషియో
29. 2004లో ప్రారంభించిన లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీం ప్రకారం ప్రస్తుతం, ఒక వ్యక్తి విదేశాలకు ఎంత ధనం పంపించవచ్చును?
(ఎ) 2,50,000డాలర్లు (బి) 2,00,000డాలర్లు
(సి) 20,000 డాలర్లు (డి) 78,000డాలర్లు

30. ఆర్‌బిఐ అంచనాల ప్రకారం 2014-15లో భారతదేశ గత జిడిపి వృద్ధిరేటు ఎంత?
(ఎ)6.5శాతం (బి) 5.5శాతం
(సి) 4శాతం (డి) 4.5శాతం

31. ఐవిఎఫ్ పద్ధతి ద్వారా 3 పేరెంట్ బేబీస్ ఏదేశంలో అనుమతించ నున్నారు?
(ఎ) ఫ్రాన్స్ (బి) బ్రిటన్
(సి) నార్వే (డి) స్వీడన్

32. దోషం ఉన్న మైటోఖాండ్రియా (ఎండిఎన్ఎ) ద్వారా సంక్రమించే వ్యాధులు ఏవి ?
(ఎ) తగ్గిన కంటిచూపు (బి) చక్కెరవ్యాధి
(సి) కండరాల వేస్టింగ్ (డి) పైవన్నీ

33. జిడిపి స్టాటిస్టిక్స్ కోసం క్రొత్తగా తీసుకున్న బేస్ ఇయర్ (సంవత్సరం) ఏది?
(ఎ) 2011-12 (బి) 2004-05
(సి) 2006-2007 (డి) 2008-2009

34. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) అజయ్ ఎస్ శ్రీరాం : ప్రెసిడెంట్, సిఐఐ
(బి) జ్యోత్స్న సూరి : ప్రెసిడెంట్, ఎఫ్ఐసిసిఐ
(సి) రాణాకపూర్ : ప్రెసిడెంట్, అసోఛెం
(డి) పైవన్నీ

35. సెర్గిపె - అలగోస్ బేసిన్‌లో (బ్రెజిల్ దగ్గరుంది) ఇటీవల ఏమి కనుగొన్నారు?
(ఎ) క్రూడాయిల్ (బి) సున్నం
(సి) ఇనుము (డి) బొగ్గు

36. సివిల్ లయబిలిటి ఫర్ న్యూక్లియర్ డామేజెస్ యాక్ట్ (సిఎల్ఎన్‌డి) 2010 ప్రకారం, ఇండియన్ ఇన్స్యూరెన్స్ పూల్ (నిధి)లో ఎంత ఉంచాలి (కోట్ల రూపాయలలో)?
(ఎ) 1500 (లేక 245 మిలియన్ డాలర్లు)
(బి) 2000 (సి) 3000 (డి) 3500

37. ఏ రాష్ట్రం పంచాయితీరాజ్ ఎలక్షన్లలో పోటీ చేసే వారికి, కనీస విద్యార్హతలు ఉండాలనే నిబంధన ఉంది?
(ఎ) రాజస్థాన్ (బి) పంజాబ్
(సి) యుపి (డి) బీహార్

38. ఢిల్లీ సస్టెనబుల్ డెవలప్‌మెంట్ సమ్మిట్ (DSDS) ని ఎవరు నిర్వహించారు? వివరాలేమిటి?
(ఎ) ది ఎనర్జీ & రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్
(బి) ఆర్నాల్డ్ ష్వార్జ్ నెగ్గర్ దీనిలో పాల్గొన్నాడు
(సి) గుజరాత్‌ని ఇండియా కాలిఫోర్నియా అన్నాడు (పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నందుకు)
(డి) పైవన్నీ

39. ESCAP ప్రకారం భారతదేశ అభివృద్ధి 2004 నుండి 2011 మధ్యకాలంలో 8శాతం ఉండటం వల్ల బీదరికం 41.6శాతం నుండి ఎంతకు తగ్గిపోయింది?
(ఎ) 32.7 శాతం (బి) 20శాతం
(సి) 25శాతం (డి) 24శాతం

40. 35వ జాతీయ క్రీడల బొమ్మ (మాస్కట్) ఏది
(ఎ) అమ్ము (హార్న్‌బిల్‌పక్షి) (బి) అప్పు
(సి) షికారి (డి) డుంబూ

41. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) FTAAP : ఫ్రీ ట్రేడ్ ఏరియా ఆఫ్ ది ఆసియా పసిఫిక్ (బి) TPP : ట్రాన్స్ పసిఫిక్ పార్ట్‌నర్‌షిప్ (సి) MFN : మోస్ట్ ఫేవర్డ్ నేషన్ (డి) పైవన్నీ

42. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ తొలి సమావేశం ఎప్పుడు నిర్వహించారు?
(ఎ) 8-2-2015 (బి) 1-01-2015
(సి) 31-1-15 (డి) 1-11-2014

43. నీతి ఆయోగ్, చీఫ్ మినిస్టర్లతో 3 సబ్ గ్రూప్‌లను నియమించదల్చింది. అవి ఏవి?
(ఎ) 66 సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీంలు ఉండాలా?
(బి) రాష్ట్రాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రొమోట్ చేయటానికి (సి) స్వచ్ఛభారత్ విజయంకోసం సంస్థాపర మెకానిజం ప్రతిపాదనలకోసం (డి) పైవన్నీ

44. హిమాలయన్ దర్శన్ ప్రోగ్రాంలో వేటిని చూపిస్తారు?
(ఎ) నందాదేవి, త్రిషూల్ రేంజ్
(బి) కేదార్ లోయ, వాలీ ఆఫ్ ఫ్లవర్స్
(సి) గంగోత్రి మరియు యమునోత్రి ప్రాంతాలు
(డి) పైవన్నీ

45. ఆలిస్ ఇన్ వండర్‌లాండ్ పుస్తక రచయిత కారోల్ అసలు పేరు ఏది?
(ఎ) ఛార్లెస్ లట్‌విడ్జ్ డాడ్జ్‌సన్
(బి) లియోనారోడావిన్సీ
(సి) ఛార్లెస్ డార్విన్ (డి) గెలీలియో

46. ఇండియన్ రోలర్ అనే పేరు ఏ పక్షికి ఉంది?
(ఎ) కోకిల (బి) పాలపిట్ట
(సి) చిలుక (డి) పిచ్చుక

47. సెంట్రల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (సిఎస్‌ఓ) లెక్కల ప్రకారం 2014-15లో భారత దేశ వృద్ధి రేటు ఎంత?
(ఎ) 7.4శాతం (బి) 6.9 శాతం
(సి) 8శాతం (డి) 9శాతం

48. జననీ శిశు సురక్ష కార్యక్రమం (JSSK) & జననీ సురక్ష యోజన ఎందుకోసం ?
(ఎ) తల్లి & బిడ్డ ఆరోగ్యం
(బి) వృద్ధుల ఆరోగ్యం
(సి) పాడి పంటలు (డి) వృద్ధాప్య పెన్షన్లు

49. నేషనల్ డి వార్మింగ్ డే (కడుపులో నులి పురుగులు నివారించేరోజు) ఎప్పుడు?
(ఎ) ఫిబ్రవరి 10 (బి) డిసెంబర్ 10
(సి) మే 11 (డి) జులై 11

50. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) NCR : నేషనల్ కాపిటల్ రీజియన్ (బి) RAI : రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సి) CAGR : కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్ (డి) పైవన్నీ

51. 57వ యాన్యువల్ గ్రామీ అవార్డ్ గెల్చుకున్న దెవరు?
(ఎ) రికికేజ్ (విండ్స్ ఆఫ్ సంసార) (బెంగళూరు)
(బి) నీలావాస్వాని (సి) శాంస్మిత్, బెక్, బియాన్స్ నౌల్స్ (డి) పై అందరూ

52. చిత్రావతి నది ఏ జిల్లాలో ప్రవహిస్తుంది?
(ఎ) శ్రీకాకుళం (బి) అనంతపూర్
(సి) విజయనగరం (డి) కరీంనగర్

53. కానిస్టర్ నుండి ఫైరింగ్ చేసిన అగ్ని-5 (ICBM) ఎంత దూరం ప్రయాణించింది (కి.మి.లలో)
(ఎ) 5000 పైగా (బి) 3000
(సి) 2000 (డి) 4000

54. అగ్ని - V వివరాలేమిటి?
(ఎ) ఇది ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ మిస్సెల్ (ఐసిబిఎం) (బి) సాధారణంగా 5000 కి.మీ. ప్రయాణించగలదు
(సి) 50 టన్నుల బరువు, 17 మీటర్ల పొడవు, 3 స్టేజీల (దశల) క్షిపణి) (డి) పైవన్నీ

55. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) MSR : మారిటైంసిల్క్‌రోడ్ (బి) BCIM : బంగ్లాదేశ్ - చైనా - ఇండియా - మయన్‌మార్ ఎకనామిక్ కారిడార్ (సి) MOOCs : మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్ (డి) పైవన్నీ

56. మంకీ ఫీవర్ (క్యాసనూర్ ఫారెస్ట్ డిసీజ్ - KFD) ఎక్కడి వారికి వచ్చింది?
(ఎ) కాల్ పెట్ట, కేరళ & షియోగ, కర్నాటక
(బి) బళ్ళారి (సి) హుబ్లి (డి) తమిళనాడు

57. 2015 ఢిల్లీ అసెంబ్లీ ఎలక్షన్లో ఆమ్ ఆద్మీ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయి?
(ఎ) 67 (బి) 3 (సి) 28 (డి) 32

58. షివారం వైల్డ్ లైఫ్ (మొసళ్ళ) శాంక్చూరి (సంరక్షణ కేంద్రం) ఎక్కడ ఉంది?
(ఎ) ఆదిలాబాద్ జిల్లా (గోదావరి నది)
(బి) నాగార్జున సాగర్
(సి) శ్రీశైలం (డి) జూరాల

59. ఛార్లస్టన్ - ఇఎఫ్‌జి జాన్ మేనార్డ్ కీన్స్ ప్రైజ్ ఎవరికి ఇచ్చారు?
(ఎ) జీన్ టైరోల్ (బి) ప్రొఫెసర్ అమర్త్యసేన్
(సి) పాట్రిక్ మోడియానో (డి) ఓ.కేఫే

60. 1937 వరకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉండేది?
(ఎ) కోల్‌కత (బి) లక్నో
(సి) వారణాశి (డి) పాట్నా

61. 1833లో కరెన్సీ బిల్డింగ్ కోల్‌కత్తాలో ప్రారంభించిన బ్యాంక్ ఏది?
(ఎ) ఆగ్రా బ్యాంక్ (బి) అలహాబాద్ బ్యాంక్
(సి) యుకో బ్యాంక్
(డి) పంజాబ్ నేషనల్ బ్యాంక్

62. 2019లో ప్రారంభం కానున్న, ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ టెలిస్కోప్ ఎక్కడ నిర్మిస్తున్నారు?
(ఎ) మాయ్, హవాయ్ (బి) ఫ్రాన్స్
(సి) స్వీడన్ (డి) స్విట్జర్లాండ్

63. పాప్‌కార్న్ తయారు కావటానికి ఏదికారణం?
(ఎ) మొక్కజొన్న గింజల్లో ఉండే తేమ, మొక్కజొన్న గింజ 180 సెంటీగ్రేడ్స్ కన్నా ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద, వేడెక్కినపుడు గింజలోని తేమ, ఆవిరై వ్యాపిస్తుంది. ఒక్కసారి బయటికి వచ్చేస్తుంది. పాప్‌కార్న్ పువ్వులావిచ్చుకుంటుంది (బి) ఉడకబెట్టడం (సి) జనపనార సంచీలో ఉంచటం (డి) ఇవేవికావు

64. డిజిటల్ ఇండియా ఇనీషియేటివ్‌లో, దానికి అనుబంధంగా చేపట్టిన పనులేవి?
(ఎ) కాల్ సెంటర్స్ / బిపిఓలో చిన్న చిన్న పట్టణాలలో ఏర్పాటు చేయడం (బి) రాబోయే

మూడు సంవత్సరాల్లో, 2,50,000 గ్రామపంచాయితీలను ఆప్టికల్ ఫైబర్‌తో కలపడం (సి) ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారి గ్రామాలలోని అతి బీదవారికొక్కడ ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించడం (డి) పైవన్నీ

65. 'మేక్ ఇన్ ఇండియా"ప్రోగ్రాం క్రింద ఇంతవరకు ఎన్ని కోట్ల రూపాయల విలువగల ప్రపోజల్స్ వచ్చాయి?
(ఎ) 21,000 (బి) 6,000
(సి) 10,000 (డి) 18,000

66. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిఐటి) సూచిక క్రొత్త బేస్ సంవత్సరం ఏది అనుకుంటున్నారు?
(ఎ) 2012 (బి) 2004
(సి) 2005 (డి) 2008

67. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్ని కోట్ల రూపాయల ఫండ్ సేకరించదల్చింది?
(ఎ) 10,000 (బి) 15,000
(సి) 5,000 (డి) 6,000

68. హెచ్.ఎం.ఎస్. హెర్మ్స్ అనే పేరున్న విమాన వాహన నౌకను ఏ పేరుతో ఇండియన్ నేవీలో పిలుస్తున్నారు?
(ఎ) INS హంస (బి) INS విరాట్
(సి) INS ఢిల్లీ (డి) INS కోల్‌కత

69. ఆస్ట్రేలియా ఓపెన్ మహిళా సింగిల్స్ విజేత (2015) ఎవరు?
(ఎ) సెరెనా విలియమ్స్ (బి) మరియా షెరపోవా
(సి) వీనస్ విలియమ్స్ (డి) మార్టిన హింగిస్

70. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఎక్కడుంది?
(ఎ) కాన్పూర్ (బి) అహ్మదాబాద్
(సి) బరోడా (డి) పూనే

71. సెన్సార్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికెట్ కొత్త చైర్మన్ ఎవరు?
(ఎ) లీలాశాంసన్ (బి) పహ్లాజ్ నిహలాని
(సి) జయబచ్చన్ (డి) రేఖా

72. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన క్రింద జనవరి 17, 2015నాటికి ఎన్నికోట్ల బ్యాంకు అకౌంట్లు ఓపెన్ చేశారు?
(ఎ) 11.50 (బి) 5.50
(సి) 8.50 (డి) 6.50

73. భారతీయ మామిడి పండ్ల నిషేధాన్ని యూరోపియన్ ఎత్తివేసింది. భారతీయ మామిడి పండ్లు ఏఏ దేశాలు దిగుమతి చేసుకుంటాయి?
(ఎ) ఇంగ్లాండ్ (బి) నెదర్లాండ్స్ (సి) జర్మనీ & బెల్జియం (డి) పైవన్నీ (ఈ పండ్ల వాణిజ్య విలువ 7మిలియన్ల యుఎస్ డాలర్లు)

74. భారతదేశంలోగత 9 నెలలకాలంలో సోలార్ ఎనర్జీ స్థాపిత సామర్థ్యం ఎంత (యూనిట్‌లలో)?
(ఎ) 3 (బి) 5 (సి) 6 (డి) 7

75. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) విండ్ (గాలి) ఎనర్జీ : 22,465 MW
(బి) స్మాల్ హైడ్రోపవర్ : 3,991 MW
(సి) చెరకు పిప్పి ద్వారా విద్యుత్ : 2,800MW & బయోమాస్ ఎనర్జీ : 1,365MW
(డి) పైవన్నీ (భారతదేశ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాలు)

76. 2015 ఆస్ట్రేలియా ఓపెన్ పురుషుల సింగిల్స్ విజేత నోహక్ డిజకోవిక్ ఇప్పటి వరకు ఎన్నిసార్లు గెలిచారు?
(ఎ) 5 (బి) 2 (సి) 3 (డి) 4

77. భారతదేశంలో పులుల స్థితి, 2014 రిపోర్ట్ ప్రకారం,భారతదేశంలో ఎన్నిపులులు ఉన్నాయి?
(ఎ) 2226 (బి) 1706
(సి) 1540 (డి) 776

78. వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్ ప్రకారం ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) భారతదేశంలో బీదవారిలో 40శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు పైకి వెళ్ళారు
(బి) 9శాతం ప్రజలు మధ్యతరగతిలోకి వచ్చారు
(సి) పట్టణీకరణ వలన సాంఘిక అసమానతలు తగ్గిపోతున్నాయి (డి) పైవన్నీ (భారతదేశానికి సంబంధించినవి 2004–05కి 2009–10 మధ్యకాలంలో)

79. జాన్ కింగ్ (బ్రిటన్) ఎప్పుడు మాగ్నా కార్టా మీద సంతకం చేశాడు?
(ఎ) 15–6–1215 (రన్నీ మీడే దగ్గర సంతకం చేశాడు) (బి) 1939 (సి) 1945 (డి) 1919

80. భారత రాజ్యాంగం ఎన్నవ సవరణ ద్వారా ప్రియాంబుల్ లో సోషలిస్ట్, సెక్యులర్ పదాలు చేర్చారు?
(ఎ) 42వ సవరణ (1976)
(బి) 1948 (సి) 1978 (డి) 1981

81. నూతన ఫారెన్ సెక్రటరీ ఎవరు?
(ఎ) ఎస్. జై శంకర్ (బి) సుజాత సింగ్
(సి) ఎ.పి. వెంకటేశ్వరన్ (డి) జగత్ మెహతా

82. 2015 ఆస్ట్రేలియా ఓపెన్‌లో మిక్స్‌డ్ డబుల్స్ విజేతలు ఎవరు?
(ఎ) లియాండర్ ఫేస్ & మార్టినా హింగిస్
(బి) సానియా మీర్జా & లియాండర్ ఫేస్
(సి) రోహన్ బొప్పన్న & సానియామీర్జా
(డి) వీరెవరూ కాదు

83. కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) లో 10శాతం షేర్లు అమ్మితే, కేంద్ర ప్రభుత్వానికి ఎంత సొమ్ము వచ్చింది? (కోట్ల రూపాయల్లో)
(ఎ) 22,557.63 (బి) 11,360.11
(సి) 5,000 (డి) 603.11

84. యుఎస్‌ఎలో సెనేట్‌లో కీస్టోన్ ఎక్సెల్ పైప్‌లైన్ బిల్ దేన్ని తెలియచేస్తుంది?
(ఎ) 1900 కిమీ పొడవుగల పైప్‌లూన్
(బి) రోజుకి 830,000 బారెళ్ళ ఆయిల్ సరఫరా చేస్తుంది (సి) కెనడాలోని ఆల్బర్టా నుండి నెబ్రాస్కా వరకు ఈ పైప్‌లైన్ ఉంటుంది (డి) పైవన్నీ

85. న్యూ చైనా మయన్‌మార్ ఆయిల్ పైప్‌లైన్ వివరాలేమిటి?
(ఎ) మేడే ఐలాండ్ దీవి నుండి మయన్‌మార్, అక్కడ నుండి చైనా వరకు ఉంటుంది (బి) పైప్‌లైన్ పొడవు 2402 కి.మీ. (సి) కన్‌మింగ్, ఛాంగ్‌క్వింగ్ ఓడరేవులకు పనికొస్తుంది (డి) పైవన్నీ

86. బేస్ ఇయర్‌ని 2011–12కి మార్చటం వలన, భారతదేశ జిడిపి వృద్ధిరేటు 2013–14లో ఎంతకి పెరిగింది? (సిఎస్ఓ లెక్కల ప్రకారం)
(ఎ) 6.9శాతం (బి) 5.1శాతం
(సి) 4.5శాతం (డి) 3.6శాతం

87. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 35 జాతీయ క్రీడల్లో 10,000 పోటీ చేస్తారు. 36 యూనిట్లలో, 31 డిసిప్లిన్స్‌లో, 29 చోట్ల నిర్వహిస్తారు (బి) రాజేందర్ సింగ్ : జావాలిన్‌లో గోల్డ్ పతకం (సి) మహితా మోహన్ : 3 బంగారు పతకాలు సాధించింది (సైక్లింగ్) (డి) పైవన్నీ

88. 63వ మిస్ యూనివర్స్ పోటీల్లో గెలిచిందెవరు?
(ఎ) గాబ్రియిలా ఇస్లర్ (బి) పౌలినా వేగా (కొలంబియా నుండి)
(సి) నియాసాంఛెజ్ (డి) దయానా హర్‌ఖుషా

89. అలెక్సిస్ త్సిప్రాస్ ఏ దేశ ప్రధానమంత్రి?
(ఎ) గ్రీస్ (బి) ఈజిప్ట్
(సి) అల్జీరియా (డి) లిబియా

90. ఇటీవల అశోకచక్ర ఎవరికిచ్చారు?
(ఎ) ముకుంద వరదరాజన్ & నీరజ్ కుమార్ సింగ్ (బి) దినేశ్వర్ శర్మ
(సి) ఫర్వాన్ అఖ్తర్ (డి) అనూప్ మిశ్రా

91. 66వ రిపబ్లిక్ రోజున ఆర్మీకంటింజెంట్‌కి నాయకత్వంవహించిన మహిళాఆఫీసర్ ఎవరు?
(ఎ) దివ్య అజిత్ (బి) సంధ్య చౌహాన్
(సి) స్నేహా షెఖావత్ (డి) ఊర్వశి జరోరా

## జవాబులు (మార్చి 2015)

| | | | |
|---|---|---|---|
| 1 – ఎ | 24 – డి | 47 – ఎ | 70 – బి |
| 2 – బి | 25 – డి | 48 – ఎ | 71 – బి |
| 3 – డి | 26 – ఎ | 49 – ఎ | 72 – ఎ |
| 4 – ఎ | 27 – ఎ | 50 – డి | 73 – డి |
| 5 – డి | 28 – డి | 51 – డి | 74 – ఎ |
| 6 – ఎ | 29 – ఎ | 52 – బి | 75 – డి |
| 7 – ఎ | 30 – బి | 53 – ఎ | 76 – ఎ |
| 8 – బి | 31 – బి | 54 – డి | 77 – ఎ |
| 9 – ఎ | 32 – డి | 55 – డి | 78 – డి |
| 10 – బి | 33 – ఎ | 56 – ఎ | 79 – ఎ |
| 11 – డి | 34 – డి | 57 – ఎ | 80 – ఎ |
| 12 – డి | 35 – ఎ | 58 – ఎ | 81 – ఎ |
| 13 – బి | 36 – ఎ | 59 – బి | 82 – ఎ |
| 14 – బి | 37 – ఎ | 60 – ఎ | 83 – ఎ |
| 15 – ఎ | 38 – డి | 61 – ఎ | 84 – డి |
| 16 – బి | 39 – ఎ | 62 – ఎ | 85 – డి |
| 17 – డి | 40 – ఎ | 63 – ఎ | 86 – ఎ |
| 18 – ఎ | 41 – డి | 64 – డి | 87 – డి |
| 19 – డి | 42 – ఎ | 65 – ఎ | 88 – బి |
| 20 – ఎ | 43 – డి | 66 – ఎ | 89 – డి |
| 21 – ఎ | 44 – డి | 67 – బి | 90 – ఎ |
| 22 – ఎ | 45 – ఎ | 68 – బి | 91 – ఎ |
| 23 – బి | 46 – బి | 69 – ఎ | |

# STEWARDSHIP IN ENERGY AND ENVIRONMENTAL SUSTAINABILITY




### SCCL - An Engine of Economic Growth

Synonymous for coal in the Deccan, Singareni symbolizes the face of modern mining in the country. It all started when some pilgrims bound to the temple town of Bhadrachalam unexpectedly witnessed a burning stone at Singareni village in Khammam District in Andhra Pradesh. That was in 1870, and it led to the discovery of huge coal deposits in the Godavari valley by Dr. William King, the enterprising Geologist. The rest is history, the history of man's quest to exploit mineral wealth to enrich his life. Sequel to this discovery, Coal Mining operations began at Yellandu in 1889 by the Hyderabad Deccan Company and gradually began to acquire operational breadth & depth under the renamed Singareni Collieries Company Limited. Singareni Colliers Company Ltd., popularly known as SCCL, today accounts for nearly 9% country's total coal production with 7% of nation's coal reserves. SCCL supplies coal to more than 2500 medium and small industries including cement, paper, textiles, tobacco, ceramic, pharmaceutical and brick units, apart from major power plants in Andhra Pradesh, Karnataka and Maharashtra.

### Our Technology-OpenCast

Surface Miner | Dragline | Shovel&Dumper | Inpitcrusher-Conveyor-Spreader | Highwall

### Operation Profile

16Mines | Coal:39.92 milliontonnes;OB:170million cubicmetres | StrippingRatio: upto1:6 | Gradientsoperated:upto 180 | Depthsoperated:170m | Depths Planned:400m

### Our Technology-Underground

Conventional Mining | Side Discharge Loader | LoadHaulDumper |

Road Header | Longwall | Blasting Gallery | ContinuousMiner

### Operation Profile

32 Mines | Coal: 10.55 million tones | Depths operated:400m | DepthsPlanned:650m

The Sole coal producer in South India and a key partner in the country's economic and industrial progress, Singareni Collieries Company Ltd. (SCCL) is more than committed to caring for the environment.

Company's mission statement aptly reflects the emphasis given to protection of environment and ecology. Company has established benchmark practices and internationally accepted soil conservation, Overburden bio-engineering measures in its Open Cast mines. Mine plans include development of Siltation ponds, timely backfilling and regeneration of original species on the back filled areas etc.Company has raised plantations in 5600Ha.

- Monitoring of air/water/noise/ambient pollution at each mine on a regular basis. Establishment of 18 effluent treatment plants (Oil and Grease traps) at mines/stores/workshops
- Constructed 7 Sewerage Treatment Plants
- Introduced LPG to its staff for cooking in lieu of the supply of 20,000 tonnes of coal per month
- Rehabilitation of mine sites/over dumps with a due emphasis on biological engineering. This has been done through protective and mechanical engineering works like gabions, cribs, rockfill dams, toe walls, garland canals, siltation ponds and contour stretches along with plantation of sapling of local suitable species



- Adoption of environment friendly technologies like Input Crusher, Conveyors for reducing consumption of diesel and oil. Replacement of timber supports in mines with steel supports resulting in a 20% reduction in usage of wood and protection of natural resources

**THE SINGARENI COLLIERIES COMPANY LIMITED**
(A Government Company)
Registered Office: Kothagudem Collieries - 507 101.

One Family. One Vision.. One Mission... - The Spirit of Singareni

# ఆశలకు ఎర్ర జెండా, ఆచరణకు పచ్చజెండా : రైల్వే బడ్జెట్

ఆశల పల్లకీలో ఊరేగడానికి, ఊహల ఉయ్యాలలో ఊగడానికి అలవాటుపడ్డాం. ఈ బలహీనతను గమనించిన మన ప్రతినిధులు కూడా ఇవే జోలపాటలు పాడుతూ ఉంటే హాయిగా కలలుగంటూ నిద్రపోతూవచ్చాం. తెల్లవారి కళ్ళుతెరిచిచూచి అవేవీ కనిపించక నిరాశచెందే సమయంలో మన నాయకులు మరో పల్లవి, మరో పాట ఎత్తుకునేవారు. మరోరోజు, మరో ఏడాది, మరో దశాబ్దం...ఇప్పుడు మనం ఏ పరిస్థితికి చేరుకున్నామంటే .... "జోలపాట వినందే మా బాబు నిద్రపోడు" అనే స్థితికి. దీనికి సాక్ష్యం-ఫిబ్రవరి 26, 2015న పార్లమెంట్‌లో రైల్వే బడ్జెట్ సమర్పించినప్పుడు దేశవ్యాప్తంగా వినిపించిన, కనిపించిన నిట్టూర్పులు, నిరాశలు, ఆక్రోశాలు, ఆవేదనలు!

కారణం-కొత్త రైళ్ళు ప్రకటించలేదు, కొత్త ప్రాజెక్టుల హామీలేవీ లేవు. ఉన్న రైళ్ల పొడిగింపూ లేదు, ఫ్రీక్వెన్సీ పెంచనూ లేదు. అన్నిటికీ మించి రైల్వేమంత్రిగా ఉన్నవాళ్ళు వాళ్ళ సొంత రాష్ట్రాలకు ఊడ్చిపెట్టిన ఆనవాయితీకూడా ప్రదర్శించలేదు. నిద్రలేచింది మొదలు, ప్రభుత్వరంగాన్ని ఆడిపోసుకుంటూ, చీటికీమాటికీ ప్రైవేటురంగాన్ని కీర్తించే వారి తృప్తికోసం కనీసం ఆ ప్రైవేటీకరణ ప్రస్తావనకూడా లేదు. అందుకే ఎన్నడూ లేనంత నిరాశ, నిస్పృహ !

జనాకర్షణ జోలికి పోకుండా, వాస్తవిక దృక్పథంతో ఆచరణాత్మకమైన ప్రతిపాదనలతో కేంద్ర రైల్వేమంత్రి శ్రీ సురేశ్ ప్రభు 2015-16 సంవత్సరానికి ప్రవేశపెట్టిన తొలి రైల్వే బడ్జెట్ ప్రతిపాదన ఇది. ఆర్థికంగా గాడి తప్పిన రైల్వేను తిరిగి పట్టాలపైకి ఎక్కించే ప్రయత్నం చేస్తూ "భారతీయ రైల్వేకు పునర్జన్మ ఇవ్వడానికి పూనుకున్నా" అని మంత్రి ప్రకటించారు.

**బడ్జెట్‌లో ప్రధానాంశాలు**

- ప్రణాళికావ్యయం 2014-15లో రు.61,500 కోట్లుండగా 2015-16లో రికార్డుస్థాయిలో రు.1.1 లక్షలకోట్లకు పెంచారు.
- రాబోయే 5ఏళ్లలో రు.8.5 లక్షల కోట్ల పెట్టుబడుల లక్ష్యం
- 120 రోజులకు ముందే టికెట్ రిజర్వేషన్ చేసుకోవచ్చు.
- రైళ్ళ వేగం పెంపు-అంటే ప్రయాణ కాలాన్ని కనీసం 20శాతం కుదించేలా చర్యలు
- సబర్బన్ రైళ్లలోనూ ఎసి కోచ్‌ల ఏర్పాటు
- ఆదర్శ్ స్టేషన్ పథకం కిందకి మరో 200 స్టేషన్లు
- 2016 నాటికి పూర్తిస్థాయి రైల్వే విశ్వవిద్యాలయం ఏర్పాటు
- నాలుగు విశ్వవిద్యాలయాల్లో రైల్వే పరిశోధనా కేంద్రాల ఏర్పాటు
- 650 స్టేషన్లలో కొత్త మరుగుదొడ్లు, విమానాల తరహాలో వాక్యూమ్ టాయిలెట్ల ఏర్పాటు వచ్చే రెండేళ్ళలో దాదాపు 2వేలకు పైగా స్టేషన్లలో కేంద్రీకృతంగా నిర్వహించే రైల్వే డిస్‌ప్లే నెట్‌వర్క్ ఏర్పాటు
- ఈ ఏడాది 800 కిలోమీటర్ల గేజ్ మార్పిడి
- రాబోయే 5 ఏళ్ళలో ట్రాక్ సామర్థ్యాన్ని పది శాతం అంటే.... 1.38 లక్షల కిలోమీటర్లకు పెంచడమే లక్ష్యం
- రైళ్ళలో టికెట్లను చెక్ చేయడానికి టీటీఇలకు డిజిటల్ మిషీన్లు.
- సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచడానికి ట్రాన్స్‌పోర్టు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు
- రైల్ కమ్ రోడ్ టికెట్లు మరిన్ని స్టేషన్లకు విస్తరణ
- రైళ్ళలో, రైలు స్టేషన్‌లలో తక్కువధరకే మంచినీటి విక్రయం

**దిశా నిర్దేశం**

**ప్రాధాన్యతలు**: ♦ పరిశుభ్రత ♦ రైళ్లలో దుప్పట్లు ♦హెల్ప్ లైన్లు ♦ టికెటింగ్ ♦ కేటరింగ్ ♦ సాంకేతిక పరిజ్ఞానం ♦ నిఘా ♦ వినోదం ♦ రైల్లే స్టేషన్లలో వసతులు ♦ రైళ్ళ సామర్థ్యం (కోచ్‌ల సంఖ్య) పెంపు ♦ సుఖమయ ప్రయాణం

**లక్ష్యాలు** : ♦ రైళ్ళను సురక్షితమైన, విశ్వసనీయమైన వాహనాలుగా భావించే విధంగా చర్యలు ♦ విస్తరణ-ప్రస్తుతం ఏటా 2.1కోట్లమంది ప్రయాణీకులన్నారు. దీనిని 3 కోట్లకు పెంచాలి. ట్రాక్ పొడవు ఇప్పుడు 1.14లక్షల కిలోమీటర్లుంది. దీనిని 1.38లక్షల కిలోమీటర్లకు

---

**ములుగు రాజేశ్వరరావు,** సీనియర్ జర్నలిస్ట్

పెంచడం. ♦ సరుకు రవాణా ఇప్పుడు 100కోట్ల టన్నులుంది. దీనిని 150 కోట్లకు పెంచడం ♦ నిర్వహణా సామర్థ్యం పెంచడం ద్వారా, ప్రాజక్ట్ ఎంపికలో ప్రాధాన్యతల ద్వారా, ఖర్చుపై నియంత్రణ ద్వారా, పారదర్శకతతో ఆదాయం పెంచుకోవడం ద్వారా స్వయం సమృద్ధి సాధన ♦ పరిశుభ్రత, సేవల్లో నాణ్యత, సౌకర్యం, సమయపాలన, వేగం వంటి ద్వారా ప్రయాణీకులకు సంతృప్తికర ప్రయాణ అనుభూతి కలిగించడం

**మార్గాలు :** ♦ టెండర్లను ఆమోదించడానికి తన అధికారాలను రైల్వే మంత్రి జనరల్ మేనేజర్లకు బదిలీ చేయడం ద్వారా అధికారుల్లో జవాబు దారీతనం పెంచారు. అలాగే రోజువారీ కార్యకలాపాలన్నింటిలోనూ పారదర్శకత తీసుకురావడం ♦పనితీరు, సామర్థ్యం పెంచడానికి ముందు సమీక్ష, ప్రక్షాళన ♦విజన్ – 2030 ప్రణాళిక సిద్ధం చేయడం

**నిధులు :** ♦ 2015–16 సంవత్సరంలో రైల్వే అభివృద్ధి, ఆధునికీకరణకు లక్షకోట్ల రూపాయల వ్యయం–నిరుటితో పోలిస్తే ఇది 52శాతం ఎక్కువ ♦ రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగం, విదేశీ సంస్థలు, ప్రభుత్వరంగ సంస్థల సహాయ సహకారాలతో రైల్వేల అభివృద్ధి, సామర్థ్యం పెంపు. వచ్చే 5 ఏళ్ళలో 8.5 లక్షలకోట్లపెట్టుబడులు పెట్టడానికి నిధులు, రుణాల సమీకరణ ♦ స్వచ్ఛందసంస్థలు, కార్పొరేట్ సహకారాన్ని ఆశించడం ♦ ఎంపీ లాడ్స్ ఖర్చు చేయాలని పార్లమెంట్ సభ్యులను కోరడం.

**రైల్వే మంత్రిగారేమన్నారంటే......**

భారతీయ రైల్వేలకు అంతర్జాతీయ ప్రమాణాలు కల్పిస్తామనీ, అయితే అదే సమయంలో రైల్వేలను ప్రైవేటీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేస్తున్నానని రైల్వే శాఖ మంత్రి సురేశ్ ప్రభు చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధికి అప్పులు చేయడం మన ముందున్న మార్గం. **అయితే అప్పు చేయడమంటే ప్రైవేటీకరణ అని భ్రమపడవద్దని కూడా ఆయన తెలిపారు.** పన్ను చెల్లింపుదారుల డబ్బుతో రైల్వేల అభివృద్ధికి ఖర్చు చేయడం వంటి చర్యలకు స్వస్తి పలుకుతానని ఆయన చెప్పారు. 60–70 వేల కోట్లమేర రుణాలు తీసుకునే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.

"రైల్వే బడ్జెట్ అనేది ఒక విధాన పత్రంలా ఉండాలి. అది మార్గనిర్దేశనం చేయాలి. ఇప్పటిదాకా ఏం జరిగింది, ఇప్పుడేం జరుగుతోంది, ఇక ముందు ఏం జరగబోతోంది అనే విషయాలను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరముంది. అందుకే శ్వేతపత్రం విడుదల చేస్తాం. **రైల్వే నెట్‌వర్క్ లోని సమస్యలను సమీక్షించిన తరువాత కొత్త రైళ్ళను ప్రకటించే అంశం పరిశీలిస్తాం" అని ఆయన వివరించారు.**

**బడ్జెట్‌లో దక్షిణ మధ్య రైల్వే**

దేశంలోని మొత్తం 9 జోన్లకు విడివిడిగా జరిపిన కేటాయింపుల్లో దక్షిణ మధ్య రైల్వేకు రు.2768 కోట్లతో 6వ స్థానం దక్కిందనీ ఇది నిరుటి కంటే రు.528కోట్లు అదనంగా వచ్చిందని జనరల్ మేనేజర్ శ్రీ ప్రదీప్‌కుమార్ శ్రీ వాత్సవ చెప్పారు. పెండింగ్ ప్రాజెక్టలను పూర్తి చేయడానికి రు.1587కోట్లు కేటాయించారనీ, దీనితో చాలా మటుకు వంతెనలు పూర్తయ్యే అవకాశం ఉందని ఆయన చెప్పారు. నాలుగు ప్లాట్‌ఫారమ్‌లకంటే ఎక్కువగా ఉండే సికింద్రాబాద్ వంటి స్టేషన్లలో బహుళ అంతస్తులు నిర్మించి పై అంతస్థులను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తారని ఆయన వివరించారు. తెలుగు రాష్ట్రాల పార్లమెంటు సభ్యుల ప్రతిపాదనలన్నీ కేంద్రానికి పంపామని ఆయన చెప్పారు. **గత బడ్జెట్‌లో ప్రకటించిన రైళ్లన్నీ మార్చి 31లోపు ప్రారంభిస్తామని తెలిపారు.** దక్షిణ మధ్య రైల్వేకు ఒక బులెటిన్ రైలు వచ్చే అవకాశముందని అన్నారు. నార్తరన్ రైల్వేకు అత్యధికంగా రు.24,699కోట్లు దక్కాయి.

**ఆంధ్రప్రదేశ్‌లో పెండింగ్ ప్రాజెక్టులు**

విశాఖ పట్టణం కేంద్రంగా కొత్త రైల్వే జోన్ ఏర్పాటు చేయాలన్న చిరకాల డిమాండ్, విభజనానంతరం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దీనిని చేర్చినా బడ్జెట్‌లో దీని ప్రస్తావనే లేకపోవడం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నిరాశ కలిగించింది. అంతేకాదు, కొత్త లైన్లకు, సర్వేలకు, లైన్ నిర్మాణాలకు కేటాయింపులు కూడా ఆరకొరాగానే జరగడం మరింత బాధాకరమని రాష్ట్ర రాజకీయ పార్టీలు, నాయకులు వ్యాఖ్యానించారు. విశాఖ జోన్ విషయాన్ని ప్రస్తావిస్తూ, అసలలాంటి ప్రతిపాదన ఏదీ తమ వద్ద లేదనీ, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని జాతీయ ప్రాజెక్టులను ప్రాధన్యతా క్రమంలో చేపడుతున్నామని రైల్వే బోర్డు ఛైర్మన్ శ్రీ ఎ.కె.మిట్టల్ మంత్రి సమక్షంలో స్పష్టం చేశారు.

**తెలంగాణాలో మిగిలి ఉన్న ప్రాజెక్టులు**


కాజీపేట ప్రత్యేక డివిజన్ డిమాండ్ కానీ, పెండింగ్ ప్రాజెక్టలకు సంతృప్తికరమైన కేటాయింపులు కానీ లేకపోవడంతో కొత్త రాష్ట్రమయిన తెలంగాణా ప్రజలు కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు. వీటి కంటే ముఖ్యంగా తెలంగాణా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానీ, సికింద్రాబాద్‌ను ప్రపంచస్థాయి స్టేషన్‌గా తీర్చిదిద్దుతామన్న హామీ ప్రస్తావన కానీ ఎక్కడా కనిపించలేదు. కరీంనగర్–పెద్దపల్లి – నిజామాబాద్ మార్గం పూర్తికి కేంద్రం నిధులు కేటాయించడంపై మాత్రం అధికార పార్టీ పార్లమెంట్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

**మన రైల్వేల ఘనత**

♦ అమెరికా, రష్యా, చైనా తర్వాత ప్రపంచంలో నాలుగో అతి పెద్ద నెట్‌వర్క్ ♦ జోన్లు–17, ఉద్యోగులు–14 లక్షలు ♦ మొత్తం రైలు మార్గం పొడవు–65,808 కి.మీ ♦ మొత్తం రైల్వే స్టేషన్లు–7,500 ♦ రోజూ నడిచే రైళ్ళు–19,000(ప్రయాణీకులవి–12వేలు, మిగిలినవి గూడ్సులు) ♦ రోజూ చేరవేసే ప్రయాణీకుల సంఖ్య – 2.30 కోట్లు ♦ రోజూ చేరవేసే సరుకు – 2.90 మిలియన్ల టన్నులు ♦ మొత్తం వార్షిక రాబడి – 1,63,450 కోట్లు. ఇదీ స్థూలంగా నేటి మన రైల్వేల ముఖచిత్రపటం. ■

# భారతదేశంలో ఆర్థిక - పన్నుల వ్యవస్థ కేంద్ర బడ్జెట్ : 2015-16

ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ తన బడ్జెట్ ప్రసంగంలో విద్య, ఆరోగ్యం, గృహనిర్మాణం మరియు తదితర ప్రాథమిక సౌకర్యాలను ప్రజలకు అందించడం ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమని అన్నారు. నిరుద్యోగ సమస్య, మందగమనంతో సాగుతున్న అభివృద్ధి వంటి సమస్యలను పరిష్కరించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పర్చడానికి" పన్ను వసూళ్లు ప్రభుత్వానికి సహాయకంగా ఉంటాయని ఆర్థికమంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ లక్ష్యాలను సాధించడానికి "సుస్థిర సుంక విధానాన్ని మరియు సరళమైన పన్ను వసూలు యంత్రాంగాన్ని" ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆర్థికమంత్రి ప్రతిపాదించారు. పన్ను వసూలు యంత్రాంగానికి అతి ముఖ్యమైన సవాలంతా "నల్లధనం తయారవుతున్న వ్యవస్థ కట్టడికి పోరాటం చేయడం" అని కూడా ఆయన





17,77,477 ... నాగా ఉన్న ... దిన అంచనా ... తీయ ఆర్థిక ... లో జీడీపీలో అత్యధికంగా 15.9 శాతం ఉన్న బడ్జెట్ భారీ వ్యయస్థాయి నిరంతరంగా క్షీణిస్తూ వస్తోంది.

**పట్టిక:1 భారత్‌లో కేంద్రబడ్జెట్ వ్యయ పరిమాణం**

**ఆధారం :** కేంద్ర బడ్జెట్ 2015-16

కేంద్ర, రాష్ట్రాల సంయుక్త బడ్జెట్ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకున్నా భారతదేశంలోని మొత్తం ప్రభుత్వ వ్యయం దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణంతో పోలిస్తే అది కేవలం 27.0 శాతంగా ఉంది. ఇది అభివృద్ధి చెందిన, బాగా అభివృద్ధి చెందుతున్న దేశాల వ్యయం కన్నా చాలా తక్కువగా (భారత ప్రభుత్వ ఆర్థిక గణాంకాలు 2013-14) ఉంది. ఇక ప్రపంచంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రిక్ దేశాలు (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా, మెక్సికో, ఇండోనేషియా) చేసే ప్రభుత్వ సగటు వ్యయం కన్నా మనది అతి తక్కువగా ఉందని తేలింది.

**పట్టిక 2: బ్రిక్‌సామ్ దేశాల్లో జీడీపీ నిష్పత్తి పోలికతో ప్రభుత్వ బడ్జెట్ వ్యయాలు** (BRICKSAM)





**ఆధారం :** అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ ఆర్థిక దృక్పథ సమాచార సంగ్రహం, ఏప్రిల్, 2014

**(నోట్ :** ఆర్థికేతర ఆస్తుల స్థూల మూల్యాంకనం మరియు మొత్తం ఖర్చుతో సంయుక్తమైన వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడమైంది. ఇక క్రమానుగత వృద్ధి ఆధారంగానే కాకుండా ఆర్థికేతర ఆస్తుల విక్రయాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం ద్వారా మొత్తం వ్యయాన్ని లెక్కవేయాలనే కేంద్ర ప్రభుత్వ ఆర్థిక గణాంక పట్టిక, 1986ని విభేదించడం జరిగింది).


***రోహిత్ జ్యోతిష్,*** సెంటర్ ఫర్ బడ్జెట్ అండ్ గవర్నెన్స్ అకౌంటబులిటీ సభ్యులు, ప్రభుత్వ ఆర్థిక విధానాలను విశ్లేషకులు.
e-mail : rohith@cbgaindia.org

భారతదేశంలో అతి తక్కువ ప్రభుత్వ వ్యయానికి అల్పాదాయం ప్రత్యేకించి పరిమితంగా వసూలు అయ్యే పన్నులే కారణంగా భావించాలి. అధిక పన్ను వసూళ్లు ఉన్నప్పుడు, ప్రభుత్వ బడ్జెట్ పరిమాణం కూడా పెరిగి, తత్ఫలితంగా రుణాలు తీసుకోకుండా అధికంగా వ్యయం చేయడం సాధ్యం అవుతుంది. ఈ అతి తక్కువ ద్రవ్య స్థాయి రానున్న కొన్నేళ్ల కాలంలో వృద్ధి చెందుతుందని ఆశించడానికి కూడా వీల్లేదు .

**పట్టిక 3: పన్ను-జీడీపీ నిష్పత్తి (స్థూల కేంద్ర పన్ను ఆదాయం)**





**ఆధారం :** మైక్రో ఎకనామిక్ ఫ్రేమ్ వర్క్ స్టేట్‌మెంట్, కేంద్ర బడ్జెట్ 2015-16

**నోట్:** 2015-16 ఆర్థిక సంవత్సరానికిగాను స్థూల కేంద్ర పన్ను ఆదాయం (బడ్జెట్ అంచనాలు) రూ. 14,49,740.6 ఉండగా ఇందు లోంచి రూ. 5,23,958.24కోట్లు రాష్ట్రాలకు కేటాయించనున్నారు.

ఇక బ్రిక్‌సామ్ దేశాలతో పోలిస్తే ద్రవ్య విధాన స్థాయిలో అనేక పరిమితులు ఉన్న కారణం చేత అతి తక్కువ పన్ను-జీడీపీ నిష్పత్తి ఉన్న దేశంగా భారతదేశం నిలుస్తుంది.

**పట్టిక 4: బ్రిక్‌సామ్ దేశాల మధ్య పన్ను-జీడీపీ నిష్పత్తి**




**మూలం :** అంతర్జాతీయ ద్రవ్యనిధి వివిధ సంవత్సరాలుగా ప్రచురించిన ప్రభుత్వ ఆర్థిక గణాంకాల వార్షిక నివేదిక, చైనా వార్షిక గణాంక నివేదిక 2003, చైనా జాతీయ గణాంక సంస్థ ప్రచురణ, ఓఈసీడీచే 2014లో ప్రచురించిన లాటిన్ అమెరికాలోని రెవెన్యూ గణాంకాలు, భారత ఆర్థిక మంత్రిత్వశాఖ 2013-14 ఆర్థిక సంవత్సరంలో ప్రచురించిన భారత ప్రభుత్వ ఆర్థిక గణాంకాలు.

**నోట్స్:** (1) మెక్సికో, బ్రెజిల్ గణాంకాలు వరసగా 2000 మరియు 2011 సంవత్సరానికి చెందినవి. (2) భారత గణాంకాలు 2001-02 మరియు 2013-14 (బీఈ) (3) చైనా గణాంకాలు 2002 నాటివి కాగా (4) ఇండోనేషియా ప్రభుత్వ సాధారణ గణాంకాలు ఆధారంగా ఆ దేశ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లావాదేవీలు.

**సుస్థిర పన్ను విధాన పద్దు రెవెన్యూ నష్టాలకు కారణమవుతుందా?**

"మనది అత్యున్నత కార్పొరేట్ పన్ను రాజ్యంగా చెప్పుకున్నా, మనకు రావాల్సిన సుంకాలు కేవలం అధికాధిక మినహాయింపుల కారణంగా రావడం లేద"ని కేంద్ర ఆర్థిక మంత్రి చెబుతూ, "ఈ మినహాయింపుల రాజ్యం కారణంగా శాసనవ్యవస్థలపై ఒత్తిళ్లు పెరగడం, లాలూచీలతో రావాల్సిన ఆదాయం తగ్గిపోతోంద"న్నారు.


"కేంద్రపన్నుల వ్యవస్థలో కోల్పోతున్న ఆదాయ నివేదిక"ని "కేంద్రపన్నుల వ్యవస్థ కింద పన్ను ప్రోత్సాహాల ప్రభావంపై ఆదాయ నివేదిక"గా రూపాంతరం చెందడంతో పన్ను ప్రోత్సాహాల మొత్తం ప్రభావం 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ. 5,49,984.1 కోట్లుగా ఉండగా అదే 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ. 5,89,285.2 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు. పరిపూర్తి చేసిన పన్ను మినహాయింపుల లక్ష్యానికి వైరుధ్యంగా మినహాయింపు మొత్తానికి సంబంధించి సమతుల్య అంచనాతో వివిధ పరిశ్రమలకిచ్చిన ప్రోత్సాహాలతో కోల్పోయిన ఆదాయాన్ని రంగాల వారీగా ఇచ్చిన పన్ను మినహాయింపులపై ఒక శ్వేత పత్రాన్ని సమర్పించాల్సిన అవసరముంది. దశలవారీగా కార్పొరేట్ పన్నును తగ్గించాలని, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి మినహాయింపులను విడతలవారీ ఉపసంహరించాలని ఆర్థిక మంత్రి ప్రకటించారు.

అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో కార్పొరేట్ పన్ను ముప్పై శాతం కన్నా తక్కువగా ఉండడం వాస్తవమైనా, ఇది ఆందోళనకరమైన పరిణామంగా ఆర్థిక పరిశోధకులు భావిస్తున్నారు. ఐఎమ్ఎఫ్ కీన్ అండ్ సిమోన్ (2004)లో పన్నుల పోటీతత్వంపై చెప్పిన విధంగా కార్పొరేట్ పన్ను ఆదాయంలో విలోమ పరిణామం అభివృద్ధి చెందిన దేశాల్లో కన్నా అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే ఎక్కువని స్పష్టం అవుతోంది.

**పట్టిక5: వివిధ అభివృద్ధి దేశాల మధ్య కార్పొరేట్ పన్ను రేటు వ్యత్యాసాలు.**

1 కీన్ అండ్ సిమోన్ (2004),అంతర్జాతీయ పన్ను వివరాలు, ప్రత్యేక అనుబంధం

**పట్టిక 5: వివిధ అభివృద్ధి దేశాలమధ్య కార్పొరేట్ పన్నురేటు వ్యత్యాసాలు**



**ఆధారం :** కేపిఎమ్‌జి డేటాబేస్ (28, ఫిబ్రవరి, 2014 ప్రకారం)


"ద్రవ్య స్థాయి తగ్గిపోవడమే కాకుండా, కుచించుకొని పోయింద"ని ఆర్థికమంత్రి ఆందోళన వ్యక్తం చేసినా, వనరులను పోగు చేయడం కన్నా ద్రవ్య క్రమశిక్షణను సాధించడంపైనే దృష్టి పెట్టడం జరిగింది. ద్రవ్య లోటు లక్ష్యాలను పరిపూర్తి చేయడానికి వ్యయ భారాన్ని తగ్గించుకోవాలనే 2014-15 ఆర్థిక సర్వే సైతం పిలుపిచ్చింది.

ఎలాంటి ఆటంకాలు లేని పన్ను వసూలు వాతావరణాన్ని ప్రోత్సహించే మరో ప్రయత్నంగా "సాధారణ ఎగవేత వ్యతిరేక నిబంధన (జీఏఏఆర్)ను మరో రెండు సంవత్సరాలకు పొడగించారు. తెలివిగా పన్ను ఎగవేత ఏర్పాట్లను, పన్ను పోటు తగ్గించుకోవడానికి పన్ను రహిత వ్యవస్థలను దుర్వినియోగం చేయడం, పన్ను ఒప్పందాలను అతిక్రమించడం వంటి వాటిని ఈ నిబంధన క్రమబద్ధీకరిస్తుంది. అయినప్పటికీ, సమకాలీన బ్రిక్ దేశాల కన్నా భారత్ వెనబడి ఉండగా, బ్రెజిల్ 2001లోనే జీఏఏఆర్‌ని ప్రవేశపెట్టగా, 2006లో దక్షిణాఫ్రికా, 2008లో చైనా అనుసరించాయి. ఆదాయ పునాదులను కరిగించి, లాభాలను తరలించే (బీఈపీఎస్) చర్య ద్వారా జీ20 దేశాలు, ఓఈసీడీ నేతృత్వంలో బహుళజాతి సంస్థల పన్ను ఎగవేత సమస్యను పరిష్కరించడానికి ప్రస్తుతం అంతర్జాతీయ ఉన్న ప్రయత్నాల సరళికి అనుగుణంగానే జీఏఏఆర్‌ను ప్రవేశపెట్టారు. 2015 ఆర్థిక బిల్లు సూచించిన విధంగా తక్షణమే జీఏఏఆర్‌ను అమలు చేయడంలోని అన్ని అడ్డంకులను అధిగమించడానికి భారతదేశం ఉపక్రమించాలి.

**పన్ను నిర్మాణ తిరోగమనం వైపుగా..!**

పురోగామి పన్ను నిర్మాణంలో వ్యక్తులు, వ్యవస్థలు వారి సామర్థ్యం మేరకు పన్ను చెల్లించే విధంగా ఉంటుంది. అదే భారతదేశంలో, పన్ను ఆదాయం కింద వసూలు చేసే ప్రతి వంద రూపాయాల్లో రూ. 30 ప్రత్యక్ష పన్నుల రూపంలో మిగిలినది పరోక్ష పన్నుల రూపంలో ఉంటోంది. అంటే అత్యధిక పన్నులను సరుకులు, సేవల రూపంలో వసూలు చేస్తుండగా మిగిలింది ఆదాయ, లాభార్జన, పెట్టుబడుల సంపాదన, ఆస్థి, సరుకులు, సేవలు తదితరాల రూపంలో (పట్టిక 6) ఉంటోంది.


**పట్టిక 6 : భారతదేశ స్థూల (కేంద్ర, మరియు రాష్ట్రాల) పన్ను-జీడీపీ నిష్పత్తిలో ప్రత్యక్ష, పరోక్ష పన్నుల వాట**




**ఆధారం :** భారత ప్రభుత్వ ఆర్థిక గణాంకాలు 2013-14

బ్రిక్‌సామ్ దేశాల మధ్య (పట్టిక7) భారతీయ పన్ను నిర్మాణాన్ని పోలిస్తే, ప్రత్యక్ష పన్ను ఆదాయాన్ని బలిపెట్టి గణనీయంగా పోగుబడుతున్న పరోక్ష పన్ను ఆదాయం వాటాను గుర్తిస్తే, గత పది సంవత్సరాలు లేదా గత రెండు బడ్జెట్ల కాలంలో మొత్తం పన్ను ఆదాయంలో ప్రత్యక్ష పన్ను వాటాను భారత్ పెంచుకోవడాన్ని గుర్తించవచ్చు. తిరోగామి పన్ను నిర్మాణం పేదలపై సమాజంలోని బడుగు, బలహీన వర్గాలపై పెను భారాన్ని మోపుతుంది.

**పట్టిక 7: మొత్తం పన్ను ఆదాయంలో ప్రత్యక్ష పన్ను శాతం**




**ఆధారం :** ఐఎమ్ఎఫ్ వివిధ సంవత్సరాలుగా ప్రచురించిన ప్రభుత్వ ఆర్థిక గణాంక వార్షిక నివేదిక, చైనా జాతీయ గణాంక సంస్థ ప్రచురించిన చైనా గణాంకా వార్షిక నివేదిక 2003, ఓఈసీడీ ప్రచురించిన లాటిన్ అమెరికాలోని రెవెన్యూ గణాంకాలు, భారత ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రచురించిన భారత ప్రభుత్వ ఆర్థిక గణాంకాలు, 2013-14.

**నోట్స్:** (1) మెక్సికో, బ్రెజిల్ గణాంకాలు వరసగా 2000, 2011 సంవత్సరాల్లో, (2) 2001-02 మరియు 2013-14 (బీఈ) వరసగా భారత్ గణాంకాలు కాగా, (3) 2002లో చైనా గణాంకాలు, (4) 2012 గణాంకాలు ఇండోనేసియా, రష్యా, దక్షిణాఫ్రికా దేశాలకి చెందినవైతే, 2011 సంవత్సరంలో చైనా గణాంకాలు.

ఆరోగ్య బీమా వంటి వాటికి ఇచ్చిన పన్ను మినహాయింపుల రూపంలో ప్రధానమైన పన్ను ప్రతిపాదనలు ఉండగా ఇవి వ్యక్తులకు రూ. 4,44,200 కోట్ల మేరా లబ్ధి చేకూరుతుంటే వీటిలో అనేక పరోక్ష పన్ను ప్రతిపాదనలు కూడా ఆర్థిక మంత్రి చేస్తూ "గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్" (జీఎస్‌టీ) ద్వారా "సరుకులు, సేవల ధరలపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడానికి, సారూప్య భారతీయ మార్కెట్‌ని అభివృద్ధితో మన ఆర్థిక వ్యవస్థ సరికొత్త జవజీవాలను సమకూర్చవచ్చ"ని అన్నారు. జీఎస్‌టీ రాజ్యం వైపుగా ప్రయాణం చేయడానికి సేవా పన్నును 12 నుంచి 14 శాతానికి పెంచుతూ అందులో విద్యా సెస్, సెకండరీ, హైయర్ ఎడుకేషన్ సెస్‌ని నిబిడీకృతం చేసే తేదీని ఇంకా ప్రకటించనప్పటికీ పెట్రోలు, డీజల్ వంటి అనేకమైన సరుకులపై ఎక్సైజ్ సుంకాన్ని లాభ నష్టాలతో నిమిత్తం లేని స్థితికి అతీతంగా పునరుద్ధరిస్తారు. ప్రత్యక్ష పన్ను ప్రతిపాదనల కారణంగా రూ. 8,315 కోట్ల రెవెన్యూ కోల్పోతుంటే సుమారు రూ. 23,383 కోట్ల వృద్ధిని పరోక్ష పన్నుల్లో సాధించడానికి ప్రతిపాదించారు. అన్ని పన్ను ప్రతిపాదనల స్థూల ప్రభావంతో రూ. 15,068 కోట్ల రెవెన్యూ ఆదాయం సమకూరుతుందని ఆశిస్తున్నారు. ఇప్పటికే ఉన్న తిరోగామి పన్ను నిర్మాణాన్ని ఇది మరింత తీవ్రతరం చేయనుంది.

**నల్లధనం:** నల్లధనాన్ని అరికట్టడానికి మూడు ప్రధానమైన ప్రకటనలు చేశారు. (1) విదేశాలో ఆస్తుల రూపంలో ఉన్న నల్లధనం ఎగవేత కేసులను నేరపూరితమైనవిగా పరిగణిస్తూ 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, మూడు వందల శాతం పెనాల్టీతో పాటు ఇతర శిక్షలు వేయడానికి ఉద్దేశించిన నల్లధన చట్టాన్ని తీసుకొని రావడం. (2)

విదేశీ ఆస్తుల రూపంలో ఆదాయాన్ని దాచిపెట్టడం, ఆదాయపన్ను ఎగవేతను మనీ లాండరింగ్ చట్టం, 2002 కింద నేరపూరితంగా పరిగణించడం (3) బినామీ లావాదేవీల నిరోధక బిల్లును తీసుకొని రావడం ద్వారా దేశీయంగా నల్లధనాన్ని నియంత్రించడం.

విదేశీ బ్యాంకు ఖాతాల్లో ఉన్న నల్లధనం నిల్వలపై దృష్టి కేంద్రీకరించినా, ప్రత్యేకించి నల్లధనంపై సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ని చక్కటి చర్యగా స్వాతిస్తూనే, భారతదేశంలో నల్లధనం తయారయ్యే రంగాలను గుర్తించడంలో సమగ్రమైన రోడ్ మ్యాప్ లోపించిందని గుర్తించి ఈ దిశగా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నల్లధనం వృద్ధిని అరికట్టడానికి బడ్జెట్‌లో ప్రతిపాదించిన చర్యలు సరైన దిశగా ఉన్నాయని చెప్పాలి.

నల్లధనానికి సంబంధించిన ఉన్న చట్టాలు, రాబోయే బిల్లులు పరిపాలనా యంత్రాంగాన్ని పరిపుష్టి చేసే దిశగా కృషి చేయాలి. 2012లో ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు నల్లధనంపై సమర్పించిన శ్వేతపత్రంపై సీబీడీటీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్, సెంట్రల్ బోర్డు ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ తదితర సంస్థల్లో సిబ్బంది లేమిని ప్రధానంగా ప్రస్తావించడం జరిగింది. దాదాపు 30,000 మంది సిబ్బంది అవసరాన్ని గుర్తించింది. ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ 2014) నివేదిక ప్రకారం ఆసియా, పసిఫిక్ ప్రాంతాల్లో పన్ను వసూలు యంత్రాంగం ప్రత్యేకించి భారత్‌లో జనాభాకు అనుగుణమైన నిష్పత్తిలో రెవెన్యూ వ్యవస్థల్లో తక్కువ వనరులు, సిబ్బంది ఉన్నారు. రెట్టింపు పన్ను ఎగవేత ఒప్పందాలను సమగ్రంగా పరిశీలించడం ద్వారా పన్ను ఒప్పందాలను దుర్వినియోగం ద్వారా కలిగే రెవెన్యూ నష్టాన్ని అధిగమించడానికి చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం, సంతకాలు చేసిన పన్ను ఒప్పందాల ప్రయోజనాలు, వాటి విలువ, సవివరమైన లావాదేవీలకు సంబంధించిన సమాచారం అందుబాటులో లేదు.

విదేశీ పన్ను ఎగవేతకి సంబంధించి పున:సమీక్ష జరుపుతూ, దానిపై తదుపరి చర్యలు తీసుకోడానికి ఉన్న ఆటంకాలను అధిగమించాలి. ఈ అంశాలపై జీ20 దేశాధినేతలు చర్చించడం ఆహ్వానించదగ్గ పరిణామమే! దీన్ని భారత్ ఆసరాగా తీసుకొని ఆవిర్భవిస్తున్న ఆర్థిక వ్యవస్థల్లో దూసుకొని పోవడానికి దేశీయ సంస్కరణలను పునాది చేసుకోవాలి.

1. సెబి లేదా ఆర్బీఐతో కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలు సలహా, సూచనలు స్వీకరిస్తూ కంపెనీల యాజమాన్య లబ్ధిదారులు, ఇతర చట్టపరమైన వారసుల కేంద్రీకృత జాబితాను ట్రస్టులు, ఫౌండేషన్లతో సహా రూపొందించాలి.
2. అంతర్జాతీయంగా భారతదేశ సమాచార మార్పిడి ప్రమాణాలు మెరుగ్గా ఉంటూ, గర్వించదగ్గ స్థాయిలో ఉన్నాయి. జీ 20 దేశాలు కూడా స్వయంచాలిత సమాచార మార్పిడి కేంద్రాలను అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేస్తుండడంతో ఏయే దేశాలతో స్వయంచాలిత సమాచార మార్పిడికీ సరిహద్దులు నిర్ణయించుకోవాల్సిన అవసరముంది. శక్తివంతమైన దేశాలు తమ వద్ద ఉన్న సమాచారాన్ని స్వయంచాలితంగా మార్పిడికి అంగీకరించకపోతే అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇబ్బందికరంగా మారుతుంది. దీనికి అదనంగా సమాచారాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకొనే పరిస్థితి లేనప్పుడు అప్పటికప్పుడు సమాచారాన్ని పంపించలేని అల్పాదాయ దేశాలకు అనుగుణంగా నిబంధనలను సవరించాలి.
3. వారి వారి వార్షిక ఆడిటెట్ నివేదికల్లో అన్ని జూరీడిక్షన్లలో చెల్లించిన పన్నులు, వచ్చిన లాభాలు, విక్రయ నివేదికలను కంపెనీలు సమర్పించాల్సి వచ్చినప్పుడు, విదేశాల్లో ధనాన్ని దాచిపెట్టం సాధ్యం కాదు. జీ 20 దేశాలు ఈ దిశగా ప్రతి దేశం నుంచి నివేదికలు కోరినా, జీ20/ఓఈసీడీ యాక్షన్ 13 ప్రకారం వ్యవహరించడానికి భారతదేశం బహిరంగంగా తన అంగీకారాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. ఈ సమాచారాన్ని బహిరంగ పరిస్తే పేద దేశాల్లోని పన్ను వసూలూ యంత్రాంగాలకు తరలిపోతున్న, తరలి వస్తున్న నల్లధనం గురించిన గణాంకాలు అందుబాటులో ఉంటాయి.

**ప్రత్యక్ష పన్ను/పరోక్ష పన్ను గణాంకాల లభ్యత :** 2001-02 నుంచి కస్టమ్స్ డ్యూటీస్, ఎక్సైజ్ డ్యూటీస్, సెంట్రల్ వాల్యూ యాడెడ్ టాక్స్, సర్వీస్ ట్యాక్స్ వంటి పరోక్ష పన్నుల ద్వారా వసూలు అవుతున్న పన్ను ఆదాయానికి సంబంధించిన సమాచారాన్ని కేంద్ర బడ్జెట్ పత్రాల రూపంలో అందించడం నిలిచిపోయింది. వివిధ వస్తువులు, సేవలపై వేసే పరోక్ష పన్ను వివరాలు తెలిస్తే సమాజంలోని వివిధ వర్గాల కొనుగోలు, క్రయ, విక్రయ విశ్లేషణ సాధ్యం అవుతుంది. వివిధ వర్గాలపై పరోక్ష పన్నుల ప్రభావం తెలుస్తుంది. ఉదాహరణకు సాధారణ ప్రజలు వినియోగించే వస్తువులు, సేవలపై వేసిన పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం, ఖరీదైన వస్తువులు, సేవల ద్వారా సమకూరిన ఆదాయాన్ని విశ్లేషించడం సాధ్యం అవుతుంది. తద్వారా ప్రభావవంతమైన విధానాల రూపకల్పనకు మార్గం సుగమమం అవుతుంది. 2000 సంవత్సరం నుంచి భారతదేశం కూడా అఖిల భారత ఆదాయ పన్ను గణాంకాల (ఏఐఐటీఎస్) ద్వారా ఆదాయ పన్ను చెల్లించే వివిధ వర్గాల వివరాలను అందించడం ఆపేసింది.

థామస్ పికెటి వాదన ప్రకారం "వివరాలతో కూడా ఆదాయపన్ను గణాంకాలను భారతీయ ఆదాయ పన్ను యంత్రాంగం ఇవ్వడం ఆపేసింది. 1922 నుంచి 2000 సంవత్సరం వరకు అఖిల భారత ఆదాయ పన్ను గణాంక సమాచారం అందుబాటులో ఉండేది. ఈ విషయంలో లోపించిన పారదర్శత కారణంగా వినియోగం, ఆదాయంపై అతున్నత నివేదికలు, విశ్లేషణలు లోపభూయిష్టంగా ఉంటూ ఏ దేశంలోనైనా ఆదాయపు పన్ను గణాంకాలు ఉపయుక్తంగా ఉంటాయని గుర్తెరగాలి.

బెంగుళూరులోని ఐఐఎమ్‌లో పనిచేసే ప్రొఫెసర్ ఆర్ వైద్యనాథన్ 2013లో అందించిన సలహ ఏంటంటే, నియమిత వ్యవధిలోనూ, వార్షికంగానూ ఆదాయ పన్ను విభాగం నివేదికలను విడుదల చేయాలి. అదే విధంగా ప్రత్యక్ష పన్నుల స్వభావాన్ని వెల్లడించాలి. అలాంటి వివరాల ఆధారంగా ఎలాంటి సాంఘిక వర్గాలు ఎలాంటి సరుకు, సేవలను వినియోగించుకుంటున్నారో తెలియడంతో రెవెన్యూ అధికృతమవడానికి దోహదపడుతుంది. ■

**విశేష వ్యాసం**

# జాతీయ నైపుణ్యాభివృద్ధి పథకం : ఓ ముందడుగు

భారత్ జనాభాలో 54 శాతం 25 ఏళ్లలోపు యువతకు నెలవైన యువ భారతం. యువరక్తం ఉరకలెత్తే దేశాల్లో ప్రపంచంలోనే మనది అగ్రస్థానం. మన యువత అటు విద్యావంతులు, ఇటు 21వ శతాబ్దపు ఉద్యోగాలన్నిటికీ అర్హులుగా రూపొందాలి. మేక్ ఇన్ ఇండియా నినాదంతో నైపుణ్య భారతం సన్నిహితంగా సమన్వయంతో సాగడం ఎంత అవసరమో ప్రధాన మంత్రి వివరించారు. కానీ, మన సమర్థ కార్మికశక్తిలో 5 శాతానికన్నా తక్కువ సంఖ్యలో మాత్రమే ఉద్యోగానికి అనువైన, ఉపాధి అర్హతగల శిక్షణ పొందుతున్నారు. – *బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ (28 ఫిబ్రవరి 2015)*

'మేక్ ఇన్ ఇండియా'తో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితేనే 'నైపుణ్య భారతం' కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆర్థిక శాఖమంత్రి అరుణ్ జైట్లీ తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. గ్రామీణ రంగం కోసం ఆయనొక పథకాన్ని కూడా ప్రకటించారు. ఈ సందర్భంగా 'దేశ గ్రామీణ జనాభా నేటికీ 70 శాతంగా ఉంది. ఈ జనశక్తి వరాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే గ్రామీణ యువతకు ఉద్యోగార్హతను మెరుగుపరచటం ఎంతో కీలకం. దీన్ని గమనంలో ఉంచుకునే 'దీనదయాళ్ ఉపాధ్యాయ్ గ్రామీణ కౌశల్ యోజన'ను ప్రారంభించారు. ఈ పథకం కోసం 1,500 కోట్ల రూపాయలు ప్రత్యేకించారు. ఈ నిధుల నుంచి లబ్ధిదారులైన విద్యార్థులకు ఇచ్చే ఆర్థిక సహాయం డిజిటల్ వోచర్ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది' అని ఆయన ప్రకటించారు.

జాతి పురోగతికి నైపుణ్యాభివృద్ధి ముడిపడటం ఎంతో ప్రధానమని భారత ప్రభుత్వం భావిస్తున్నదని ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని బట్టి స్పష్టమవుతోంది. మరోవైపు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'డిజిటల్ ఇండియా, స్మార్ట్‌సిటీ, క్లీన్ ఇండియా, క్లీన్ గంగ' కార్యక్రమాలకూ నైపుణ్యంగల కార్మికులు లక్షల సంఖ్యలో అవసరం. యువతను ఉద్యోగాలకు తగినవిధంగా తీర్చిదిద్దడంలో నైపుణ్య శిక్షణ సంస్థలు అన్నివేళలా సఫలం కాలేకపోతున్నాయన్న వాస్తవాన్ని బడ్జెట్ ప్రసంగంలో ఆయన వక్కాణించారు. అందుకే అలాంటి సంస్థలు పరిశ్రమ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం 'మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ రీఫైనాన్స్ ఏజెన్సీ–ముద్ర) బ్యాంకును 20వేల కోట్ల రూపాయల మూలనిధితో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. అంతేకాకుండా రుణహామీకి మూలనిధి కింద 3వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఓ ప్రగతిశీల ముందడుగు. రుణ వితరణ కోసం 'ప్రధానమంత్రి ముద్ర యోజన'ద్వారా సూక్ష్మ ఆర్థిక సహాయ సంస్థలకు ముద్ర బ్యాంకు నిధులను అందజేస్తుంది. జాతీయ స్థూల ఉత్పత్తిలో 3 శాతం ద్రవ్య స్థిరీకరణ లక్ష్యాన్ని సాధించడమన్నది నిపుణులైన వ్యక్తులకు మరింతగా ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు లభించినప్పుడే సాధ్యం. అంతేకాకుండా ఆవిష్కరణ, వ్యవస్థాపనను మెరుగుపరచుకోవాలంటే గ్రామీణ యువతకు సవ్యమైన విపణి అందుబాటు కూడా అంతే ముఖ్యం.

ఈ బడ్జెట్‌లో నైపుణ్యాభివృద్ధిని, విద్యను వేర్వేరు అంశాలుగా ప్రభుత్వం చూడటం లేదు. దేశంలోని ప్రతి బిడ్డకూ మాధ్యమికోన్నత పాఠశాలలను ఐదు కిలోమీటర్లలోపు అందుబాటులో ఉంచాలని సంకల్పించింది. ఇందుకోసం 80వేలకుపైగా మాధ్యమిక పాఠశాలల స్థాయిని పెంచనున్నట్లు ప్రకటించింది. దీంతోపాటు మరో 75వేల జూనియర్/మిడిల్ విద్యా సంస్థలనూ మాధ్యమిక స్థాయికి పెంచాలని నిర్ణయించింది. అంతిమంగా విద్య మొత్తం ఉపాధికి అవసరమైన

**స్వదేశ్ సింగ్,** ఫ్రీలాన్సర్, e-mail:swadesh171@gmail.com

నైపుణ్యం గరిపేదిగా రూపొందాలని ప్రభుత్వ కృతనిశ్చయం. ఇందుకోసం ఆర్థిక మంత్రి ఏ మేరకు నిధులు కేటాయించారన్నది కాకుండా ఉపాధికి దారితీసే విద్య, నైపుణ్యాభివృద్ధి ఎంత ముఖ్యమో గుర్తించారన్నది గమనించాల్సిన అంశం. ఇక చేయాల్సిందల్లా ఈ ఆశయాన్ని సాధించడమే. దీనికోసం అనుసరించాల్సిన భిన్న మార్గాన్ని కూడా ఆయన వివరించారు. 'జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ-ఎన్ఎస్‌డీసీ చైర్మన్ దిలీప్ షెనాయ్ ఒక పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇలా చెప్పారు 'నైపుణ్యాభివృద్ధిలో నాలుగు రకాల కార్యకలాపాలకు ఆర్థిక మద్దతు అవసరం. మొదటిది... నైపుణ్య శిక్షణకు తగిన ఆర్థిక వనరులు లేని విభాగాల కోసం గ్రాంట్ల రూపంలో నిధుల ఆధారిత పథకాలను ప్రవేశపెట్టి, కొనసాగించడం. రెండోది... నైపుణ్య శిక్షణలో భాగమైన అవగాహన, ధ్రువీకరణ, మూల్యాంకనం అంశాలకు పదును పెట్టడం, ఆదరణ కల్పించడం. మూడోది... నైపుణ్యాభివృద్ధికి సుస్థిర నమూనాలను సృష్టించడం, ప్రాథమికంగా మద్దతివ్వడం. నాలుగోది... శిక్షణార్థులకు నైపుణ్య రుణ వితరణ కోసం ఒక నిధిని ఏర్పాటు చేయడం.

### దేశంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమ పునర్నిర్మాణం

దేశంలో అమలవుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం కోసం ఎంత పెట్టుబడి పెడుతున్నామన్న అంశంకన్నా ఆ సొమ్మును ఎంత ప్రభావవంతంగా వినియోగిస్తున్నామన్నది ముఖ్యమని అనుభవం మనకు పాఠం నేర్పింది. దీన్ని గ్రహించిన ప్రభుత్వం స్వాగతించదగిన చర్యలు చేపట్టింది. ఈ దిశగా సాగే కృషిని సమన్వయం చేయడం కోసం 'నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపన మంత్రిత్వ శాఖ'ను ఏర్పాటు చేసింది. నైపుణ్య శిక్షణకు అనువైన ఒక ప్రణాళికను రూపొందించే బాధ్యతను ఈ శాఖకు అప్పగించినట్లు మంత్రివర్గ సచివాలయం తన ప్రకటనలో పేర్కొంది. శిక్షణ పొందిన కార్మికశక్తి అవసరం-అందుబాటు మధ్య వ్యత్యాసాన్ని తగ్గించాలన్నది దీని లక్ష్యం. దీంతోపాటు సాంకేతిక శిక్షణ, వృత్తివిద్యా శిక్షణ నవ్య నైపుణ్యాభివృద్ధి, ప్రస్తుత శిక్షణ కార్యక్రమాల మూల్యాంకనం, వాటి ధ్రువీకరణ (సర్టిఫికేషన్) తదితర బాధ్యతలను కూడా ఈ శాఖ నిర్వర్తించాల్సి ఉంటుంది. ఇప్పటిదాకా 20 మంత్రిత్వ శాఖల పరిధిలో నడుస్తున్న 60 శిక్షణ కార్యక్రమాలను నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖకు అప్పగిస్తారు. అలాగే జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్, ఏజెన్సీ (NSDC, NSDA)లు ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్నాయి. ఇక పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ITI), ఇతర వృత్తివిద్యా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే ఉపాధి-శిక్షణ సంచాలక విభాగం కార్మికశాఖ పరిధిలో ఉన్నాయి. ఇవి రెండూ కూడా ఇకపైనైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ కిందకు వస్తాయి. అదేవిధంగా మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహించే సాంకేతిక విద్యా విభాగం, జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం (MMSME), ఆజీవిక కార్యక్రమం కూడా నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖలో భాగమవుతాయి. ఈ మార్పుచేర్పుల వల్ల ఒకే పని పలుచోట్ల జరిగే పరిస్థితి తప్పటమేగాక, పర్యవేక్షణతోపాటు కార్యక్రమాల ప్రగతిపై మూల్యాంకనం సులభమవుతుంది.

### దేశంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం - ప్రస్తుత పరిస్థితులు

దేశవ్యాప్తంగా 8.2 కోట్ల మందికి శిక్షణ ఇచ్చే సామర్థ్యంతో 27 రాష్ట్రాలు, ఐదు కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోగల 356 జిల్లాల్లో జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ-ఎన్ఎస్‌డీసీ 159 శిక్షణ సంస్థలు భాగస్వాములుగా 1,408 కేంద్రాలను ఏర్పాటు చేసింది. అలాగే 556 జిల్లాల్లో గ్రామీణాభివృద్ధి శాఖ 577 గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలను నడుపుతోంది. జౌళి మంత్రిత్వ శాఖ సమగ్ర నైపుణ్యాభివృద్ధి పథకాల కింద వివిధ ప్రాతినిధ్య సంస్థలద్వారా దేశవ్యాప్తంగా శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తోంది. సూక్ష్మ, చిన్న-మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (MMSME) ప్రస్తుతం 18 సాంకేతిక పరిజ్ఞాన కేంద్రాలను నిర్వహిస్తుండగా మరో 15 కొత్త కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ఇవన్నీ కాకుండా జాతీయ వృత్తి విద్యామండలికి అనుబంధంగా దేశం మొత్తంమీద 2,284 ప్రభుత్వ' 9,680 ప్రైవేటు పారిశ్రామిక శిక్షణ సంస్థ (ITI) లు కూడా నడుస్తున్నాయి.

భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లలో ప్రధానమైనది నైపుణ్య లోపం కాదు... కార్మికశక్తికి తగిన శిక్షణనిచ్చి, ధ్రువీకరించగల యంత్రాంగం లేకపోవడమే. నిపుణ మానవ వనరుల సృష్టికి అంతర్జాతీయ ఆమోదం పొందగల శిక్షణ, ధ్రువీకరణ వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఇందుకోసం నిర్దిష్ట పాఠ్యాంశ ప్రణాళిక ఉండాలి. శిక్షణ, ధ్రువీకరణతోపాటు శిక్షణార్థులకు ఉపాధి కల్పనపై కచ్చితమైన భరోసా ఇవ్వగలగడం చాలా ముఖ్యం. దేశంలోని కార్మికశక్తిలో నిపుణుల శాతం బ్రిటన్‌లో 70 శాతం, జర్మనీలో 75 శాతం, జపాన్‌లో 80 శాతం, దక్షిణ కొరియాలో 96 శాతం కాగా, భారత్‌లో కేవలం 2 శాతమే. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా శిక్షణ కేంద్రాలు, సముదాయాల ఏర్పాటుకు మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా నైపుణ్యాభివృద్ధి-వ్యవస్థాపన శాఖ మంత్రి రాజీవ్ ప్రతాప్ రూడీ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అంతరాలు, సదుపాయాలు, నిధుల లభ్యత వంటి అంశాలపై అంచనాల ఆధారంగా ఈ మార్గదర్శకాలను సిద్ధం చేస్తామని ఆయన చెప్పారు.

### మేధస్సు - నైపుణ్యం

దేశంలో విజ్ఞానం, మేధస్సుకు ఎంతో గుర్తింపు, ప్రశంసలు లభిస్తాయి. కానీ, నైపుణ్యానికి అంతగా ప్రాధాన్యం లభించడం లేదు. జాతిపిత మహాత్మగాంధీ శతాబ్దం కిందటే చెప్పినట్లు భారత విద్యా వ్యవస్థను పాఠ్యాంశాల బట్టీ విధానం నుంచి విముక్తం చేయాల్సిన అవసరం ఉంది. ఎవరి వంశ వృత్తిని వారు అనుసరిస్తూ, స్వయంగా సంపాదించుకోవాలని ఆనాడు ఆయన ప్రజలకు బోధించారు. ఈ విధానంలో ప్రతి ఒక్కరూ తమదైన నైపుణ్యం సంపాదించుకోవడం

తప్పనిసరి కాబట్టే ఇది అనుసరణీయమని ఆయన చెప్పారు. మాధ్యమిక పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అధికారిక శిక్షణ కార్యక్రమాల అమలుద్వారా ప్రపంచంలో అగ్రశ్రేణి వస్తూత్పత్తి దిగ్గజంగా చైనా దూసుకెళుతోంది. భారతదేశంలో పరిస్థితి దీనికి పూర్తిగా విరుద్ధం. విద్యార్థులలో అధికశాతం మూడోస్థాయి ఉన్నత విద్యవరకూ వెళ్లని కారణంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో పేలవ నిర్వహణ, అధికశాతం పాతకాలపు పరిజ్ఞానంతో నడిచే ఐటీఐల వంటి శిక్షణ కేంద్రాల్లో వృత్తి విద్య శిక్షణ కార్యక్రమాలే దిక్కవుతున్నాయి. కార్ల తయారీ సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతూ కార్బురేటర్ల పరిజ్ఞానం 1990 దశకం నాటికే దశలవారీగా మాయమైపోయినా, ఐటీఐలలో బోధించే మెకానిక్ కోర్సులో ఇప్పటికీ ఇదో విస్తృత పాఠ్యాంశం కావటం ఇందుకో ఉదాహరణ.

**ప్రమాణం - పరిమాణం**

నిపుణులైన కార్మికుల సంఖ్యపైనే కాకుండా నైపుణ్య శిక్షణ కార్యక్రమాల నాణ్యత ప్రమాణాలపైనా విధాన రూపకర్తలు దృష్టి సారించాల్సి ఉంది. ఐటీఐలలో సాంకేతిక పరిజ్ఞానం, పాఠ్యాంశాల ప్రమాణాలు పెంచడంతోపాటు ప్రైవేటు రంగం భాగస్వామ్యంతో ఆచరణాత్మక అనుభవ సముపార్జన (Apprenticeship)కు కార్యాచరణ రూపొందించాలి. నిజం చెప్పాలంటే నైపుణ్యం ఉన్నపుడే భారత యువతకు ఉపాధి అర్హత ఉంటుంది. భారత వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య-ఫిక్కి (FICCI) కోసం ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థ 2012 సెప్టెంబర్‌లో రూపొందించిన నివేదిక ప్రకారం... భారత కార్మికశక్తిలో 20 శాతానికి మాత్రమే ఏదో ఒకరకమైన నైపుణ్య శిక్షణ లభిస్తోంది. కార్మికశక్తికి కొత్తగా జమ అవుతున్నవారిలో 80 శాతానికి శిక్షణ పొందే అవకాశమే లభించడం లేదు. ఇక శిక్షణ పొందినట్లు ధ్రువీకరణ పత్రాలున్నా అనేకమందికి ఉద్యోగార్హత ఉండటం లేదు. భారత దేశంలో 2012నాటికి ఉద్యోగాల భర్తీ 48 శాతం మేర కష్టసాధ్యం కాగా, అంతర్జాతీయంగా ఈ ప్రమాణం 34 శాతం మాత్రమే. శిక్షణ పొందినవారిలో గణనీయ సంఖ్య మేరకు ఉద్యోగాన్వేషణలో విఫలమవుతున్నారు. తక్కువ వేతనం, పేలవ పని పరిస్థితులు, నివాసాలకు సమీపాన అవకాశం లభించకపోవడం, లభించే ఉద్యోగాలకు తగు సామాజిక హోదా లేకపోవడం వంటి అనేకానేక కారణాలవల్ల మరికొందరు పోటీనుంచి వైదొలగుతున్నారు.

**సరికొత్త నైపుణ్యాభివృద్ధి విధానం**

సరికొత్త నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం రూపకల్పనపై కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం నైపుణ్య కార్మిక శక్తిలో 30 కోట్లదాకా అంతరం ఉంది. దీన్ని పూడ్చే దిశగా 2020నాటికల్లా ప్రతి నలుగురు భారతీయులలో ఒకరిని నిపుణులుగా తయారుచేయాలన్నది కొత్త విధాన లక్ష్యంగా నిర్దేశించుకుంది. స్థూల జాతీయోత్పత్తిలో 8 శాతం వార్షిక వృద్ధిని భారత్ నిర్దేశించుకుంది. దీన్ని 2022దాకా కొనసాగించగలిగితే వేగంగా వృద్ధిచెందే చిల్లర వర్తకం, ఆటో, నిర్మాణ, ఐటీ వంటి 10 రంగాలకు 24.5 కోట్ల మంది (ప్రస్తుతం పనిచేస్తున్న వారు సహా) నిపుణులు అవసరమని అంచనా. స్థూల జాతీయోత్పత్తిలో ఉత్పాదక రంగం వాటాను 25 శాతానికి పెంచుతూ మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించడమే ఆర్థిక వృద్ధికి కీలక చోదకం అవుతుంది. టీమ్‌లీజ్ సంస్థకు చెందిన మనీష్ సభర్వాల్ ఒక ఇంటర్వ్యూలో ఇలా చెప్పారు... "దాదాపు అసాధ్యమైన ధర, నాణ్యత, పరిమాణాల సమన్వయ సాధనలో విజయవంతం కావాలంటే కేంద్ర-రాష్ట్రాలు, ఆర్థికం-కార్యనిర్వహణ, రెండు మానవ వనరుల మంత్రిత్వ శాఖలు-మిగిలిన శాఖల మధ్యగల నిరోధకాలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.'' ఈ నిరోధకాలకు చట్ట, కార్యనిర్వాహక వ్యవస్థలపరమైన పరిష్కారాలను అన్వేషించకపోతే దేశ జనశక్తి సానుకూలత అంశం ఒత్తిడిలో పడుతుందని సభర్వాల్ అభిప్రాయ పడుతున్నారు. అయితే, కొత్త నైపుణ్యాభివృద్ధి విధానం అమలులోకి వచ్చాక నైపుణ్యాభివృద్ధిలో సమస్యలకు కార్యనిర్వాహక వ్యవస్థాపరమైన పరిష్కారాన్వేషణ సాధ్యమేనని ఆశించవచ్చు.

ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా పథకాన్ని స్ఫూర్తిదాయకంగా అమలు చేస్తే మౌలిక సదుపాయాలు, ఉత్పాదక, ఆరోగ్య సంరక్షణ వంటి కీలక రంగాల్లో అంతరాలను భర్తీ చేయవచ్చు. జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం-2015ను ఫలవంతం చేయాలంటే ముందుగా పరిష్కరించాల్సిన కొన్ని ప్రధాన సమస్యలను అసోచామ్ ఎత్తిచూపింది. అవేమిటంటే... సంస్థాగత నిర్మాణ సంస్కరణ- ప్రస్తుత విధానంలో బహుళరంగాలు, పథకాలకు సంక్లిష్ట నిర్మాణాలు విస్తరించి ఉన్నాయి. శిక్షణ పొందిన సిబ్బంది కొరత- జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం-2009 కింద 31 లక్షల మంది సిబ్బందికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు. అయితే, కొత్తగా ప్రవేశించే 1.2 కోట్ల మందితో పోల్చి చూసినప్పుడు జాతీయ నైపుణ్యాభివృద్ధి అవసరాల్లో భారీ అంతరం ఏర్పడిందని తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ప్రైవేటు రంగం మద్దతుతో పనిలేకుండా నైపుణ్యాభివృద్ధి శిక్షణకు మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే తక్షణ చర్యలు చేపట్టాలని అసోచామ్ సిఫారసు చేస్తోంది. పొంతనలేని వృత్తివిద్యా శిక్షణ- తాత్కాలిక కార్మికులకు వృత్తి విద్యాశిక్షణ గరపడంపై ప్రస్తుత నైపుణ్యాభివృద్ధి విధానం దృష్టి సారించకపోవడం నిపుణులైన కార్మికుల కొరతకు దారితీస్తోంది. కార్మికశక్తిలో 90 శాతం తాత్కాలిక కార్మికులే కావడం వల్ల మరింత క్రమబద్ధ విధానంలో వృత్తివిద్యా శిక్షణ ఇప్పించడం ప్రభుత్వానికి తప్పనిసరి. అలా చేసినప్పుడు మాత్రమే నైపుణ్యంలేని, నిపుణులైన కార్మికుల మధ్య మెరుగైన నిష్పత్తిని సాధించగలం. అయితే, తాజాగా అమలులోకి రానున్న విధానం విజయవంతం కాగలదని అసోచామ్ విశ్వసిస్తోంది. అంతేగాక దేశంలో నైపుణ్యంగల కార్మికశక్తి గణనీయంగా పెరగడంతోపాటు ఉద్యోగుల ఉత్పాదకత పెంపొందుతుందని గట్టిగా నమ్ముతోంది. తద్వారా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి మరింత బలం చేకూరుతుందని పేర్కొంటోంది.

**నైపుణ్యాభివృద్ధి... విద్య - పరిశ్రమ**

విశ్వవ్యాప్తంగా విద్య, వృత్తివిద్యా శిక్షణలో ఉత్తమ విధానాలు ఆచరణలో ఉన్న నేపథ్యంలో భారత్‌లోనూ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, విద్యా విభాగాల్లో సంస్కరణలను ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదు. ప్రపంచంలో అనేక దేశాలు విద్య, నైపుణ్యభివృద్ధి మూలాలను గుర్తించాయి. పరిశ్రమ అవసరాలు, ఆర్థికాభివృద్ధి ధోరణులకు అనుగుణంగా నిబంధనలను మార్చుకుంటూ ముందుకు సాగుతున్నాయి. నైపుణ్యాభివృద్ధి కొరత సమస్యను కొరియా 1970లలోనే అర్థం చేసుకుంది. ఆ మేరకు ఉపాధి నైపుణ్య కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా భారీ పరిశ్రమలలోనే అంతర్గత శిక్షణను తప్పనిసరి చేసింది. ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఉద్యోగులకు యాజమాన్యాలు శిక్షణ ఇచ్చాయి. ఇక జర్మనీలో పాఠశాల, పని ఆధారిత జ్ఞానార్జనను అనుసంధానిస్తూ వృత్తి విద్య శిక్షణ పొందే ద్వంద్వ విధానాన్ని ప్రవేశపెట్టారు. దీనికింద శిక్షణార్థులు ఒకటిరెండు రోజులు వృత్తి విద్యా పాఠశాలలోనూ, మూడు నుంచి నాలుగు రోజులు యాజమాన్యం ఆధ్వర్యంలోనూ శిక్షణ పొందేలా విధానాన్ని రూపొందించారు. శిక్షణార్థుల సైద్ధాంతిక, ఆచరణాత్మక విజ్ఞాన ప్రగతిని తుది విశ్లేషణద్వారా మూల్యాంకనం చేస్తారు. ఆ విధంగా విద్య, శిక్షణ బాధ్యతలున్న యాజమాన్యాలు, వృత్తివిద్యా పాఠశాలల నెలవుగా జర్మనీ ప్రసిద్ధికెక్కింది.

**శిక్షణ - శిక్షకులు**

ఏటా 1.2 కోట్ల మంది కార్మికశక్తిలో కొత్తగా చేరుతుంటారన్నది అంచనా కాగా, దీనివల్ల అన్నివిధాలా సమర్థతలున్న అతిపెద్ద నైపుణ్య నిధి రూపొందాల్సి ఉంది. అంటే వ్యవసాయ రంగ వృద్ధి 4-5 శాతం దాటదని మనం అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే దేశ ఆర్థిక వృద్ధిలో ద్వితీయ, తృతీయ స్థానాల్లోని రంగాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఇందుకోసం వాటికి తగు అర్హతలున్న నైపుణ్య కార్మికశక్తి అవసరమవుతుంది. మేక్ ఇన్ ఇండియా స్వప్నాన్ని వాస్తవం చేసుకోవాలనుకుంటున్న ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధిని వచ్చే దశాబ్దంపాటు జాతీయ ప్రాధాన్యంగా స్వీకరించిన నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధి, విద్యా, పారిశ్రామిక వ్యవస్థలను ప్రభుత్వం మమేకం చేస్తేనే సంస్కరణల పయనం ప్రారంభమవుతుంది. ఈ దిశగా శిక్షకులు, శిక్షణలో నాణ్యత, శిక్షణ ప్రక్రియ ప్రామాణీకరణ, సమర్థ మూల్యాంకనాలపై శ్రద్ధ వహించాలి. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం కోసం నిర్దేశిత అర్హతల ప్రాతిపదికన శిక్షకుల నియామకంలో నేర్పుగా వ్యవహరించాలి. ప్రస్తుత విధానాలను వర్తమాన ధోరణులకు అనుగుణమైన ప్రాథమిక బోధన నైపుణ్యాలుగా పరిగణించాలి. వేగంగా మారుతున్న పరిశ్రమల అవసరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని బట్టి శిక్షణ పాఠ్యాంశం కూర్పుపై శ్రద్ధ పెట్టాలి. ప్రతిభావంతులైన శిక్షకుల కొరత ఉన్నందువల్ల శిక్షణ మార్కెట్‌లో వారికి గిరాకీ అధికంగా ఉండటంతో నిపుణులైన శిక్షకులను నియమించుకోవడం కష్టతరమన్న భావన ఉంది. జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం-2009 కింద కార్మికశక్తి సామర్థ్యం, పరిశ్రమల ఉత్పాదకతలను మెరుగుపరిచే దిశగా 2022 నాటికి దేశంలో 50 కోట్ల మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. దీని ప్రకారమైతే ఏటా 4 కోట్ల మందికి శిక్షణ ఇవ్వాల్సి ఉంది. కానీ, గడచిన మూడేళ్లుగా ఏటా కోటిమందికి మించి దేశంలో శిక్షణ కల్పించలేకపోయారు. అవగాహన లోపం, నిపుణులైన శిక్షకుల కొరత, విద్యార్థుల సంఖ్య పెరగకపోవడం వంటివే లక్ష్యసాధనలో వైఫల్యానికి కారణాలుగా పేర్కొన్నారు.

**భాగస్వామ్యం**

వ్యాపార సంస్థలు నైపుణ్యాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సి ఉంది. విద్యార్థులకు అంతర్గత శిక్షణ కోసం అవి వెచ్చించే నిధులపరంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద లబ్ధికి అర్హత కల్పించాలి. అదే సమయంలో ఉద్యోగంలోనే శిక్షణ విధానం వ్యాపార సంస్థ ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావం కూడా చూపుతుందన్న అంశాన్ని తోసిపుచ్చలేం. భారత పరిశ్రమల సమాఖ్య-సీఐఐ అణగారిన వర్గాల యువతకు శిక్షణ కల్పించడంలో చొరవ తీసుకుంటోంది. మాజీ సైనికోద్యోగుల వంటి వర్గాల సామర్థ్యాన్ని కూడా వినియోగించుకునేలా వారిని భాగస్వాములను చేయడంపైనా నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ యోచించవచ్చు. ఈ దిశగా రక్షణశాఖతో భాగం పంచుకోవాలని నిర్ణయించడం సానుకూలాంశమే. విశ్రాంత సైనికాధికారులతో శిక్షకుల బృందాన్ని రూపొందించుకుని ఉద్యోగ, వ్యాపారావకాశాలపై యువతకు శిక్షణనిచ్చేందుకు నియోగించవచ్చు. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి రాజీవ్ ప్రతాప్ రూడీ చెప్పిన మాటలను గమనించాలి. "మన సైనిక బలగం సంఖ్య 15 లక్షలు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద సాయుధ బలంగల దేశం మనది. ఈ సాయుధ బలగాల్లో 10 నుంచి 20 ఏళ్ల సేవల తర్వాత ఏటా 50 వేల మంది జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్, దానికి దిగువ హోదాల్లో ఉద్యోగ విరమణ చేస్తుంటారు. ఈ మాజీ సైనికోద్యోగులంతా శిక్షకులుగా మారేందుకు శిక్షణ పొందవచ్చు. వారిద్వారా దేశ యువతకు వివిధ ఉద్యోగార్హతలు పొందే శిక్షణ ఇవ్వవచ్చు. ఔత్సాహిక వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దవచ్చు." మొత్తంమీద పాఠశాల నుంచి విశ్వవిద్యాలయ స్థాయిదాకాగల ప్రస్తుత విద్యా వ్యవస్థను వర్తమాన, ప్రగతిశీల భారత పరిశ్రమల రంగంతో అనుసంధానించడం అవసరం. అలాగే ఈ సంస్థలు ఇచ్చే అర్హత ధ్రువీకరణకు విశ్వవ్యాప్త యాజమాన్యాలు, విశ్వవిద్యాలయాలు గుర్తింపు ఇచ్చే వీలుండాలి. తద్వారా భారత విద్యార్థులకు ప్రపంచమంతటా విస్తృత అవకాశాలు అందుబాటులోకి వస్తాయి.

**ఉపసంహారం**

అర్థవంతమైన విద్యా విధానం, నిరంతర నైపుణ్యాభివృద్ధి వ్యవస్థ, కార్మికశక్తికి మార్గదర్శనం చేయగల వ్యాపార సంస్థల చురుకైన భాగస్వామ్యం... ఈ మూడింటినీ మెరుగైన భారత ఆర్థిక వ్యవస్థకు

మూల స్తంభాలుగా చెప్పవచ్చు. ఇవి సాకారమైతే నిరుద్యోగం, పేదరికం, నిరక్షరాస్యత, సాంకేతిక పరిజ్ఞాన లేమి, విశ్వవిపణిలో పోటీపడగల స్థాయిలేని ఉత్పత్తులు/సేవలు వంటి వర్తమాన శాపగ్రస్థ పరిస్థితులు పూర్తిగా తొలగిపోతాయనడంలో సందేహం లేదు. అయితే, జాతీయ నైపుణ్య ధ్రువీకరణ చట్రం అమలులో కేంద్ర మంత్రిత్వ శాఖ జాగరూకత వహించాల్సి ఉంది. ముఖ్యంగా ఈ లక్ష్యం కోసం రాష్ట్రాలకు కేటాయించే నిధులు పక్కదారి పట్టకుండా, అత్యంత ప్రాథమిక స్థాయిలోనూ అవినీతిపరుల జేబుల్లోకి వెళ్లకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలి. వేర్వేరు మంత్రిత్వ శాఖలు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను తమతమ పరిధిలోని రంగాల్లో అమలు చేస్తాయి' అయితే, ఇకమీదట చక్కటి సమన్వయం, పదునైన పర్యవేక్షణలే విజయానికి ఏకైక కీలక మార్గం. మహిళల చురుకైన భాగస్వామ్యాన్నీ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది. మహిళల భాగస్వామ్యం 70 శాతం స్థాయికి చేరితే ఆర్థిక వృద్ధి రేటు 4.2 శాతానికి పెరుగుతుందని ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం విడుదల చేసిన ఒక నివేదిక స్పష్టం చేయడం ఈ సందర్భంగా గమనార్హం.

దేశంలో ఏర్పాటయ్యే నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు సమర్థ కార్మికశక్తి ఆవిర్భావ కేంద్రాలుగా విలసిల్లాలి తప్ప ప్రభుత్వం నుంచి భారీగా నిధులను నొల్లుకునే అవినీతికి నిలయాలుగా మారకుండా కఠినంగా వ్యవహరించాలి. ఇప్పటిదాకా ఇలాంటి కార్యకలాపాల్లో పర్యవేక్షకులు ఇస్తున్న గణాంకాలు, నివేదికలు ఎంత తప్పుదోవ పట్టించేలా ఉంటున్నాయో మనం చూస్తూనే ఉన్నాం. అందువల్ల సమర్థ, పారదర్శక యంత్రాంగాన్ని రూపొందించాల్సి ఉంది. నైపుణ్య శిక్షణ కేంద్రాలు, శిక్షకులు, శిక్షణార్థులు, శిక్షణ శిబిరాలు, శిక్షణానంతరం అప్పగించిన పనులు... వగైరా వివరాలన్నిటినీ ఈ యంత్రాంగంద్వారా సులభంగా అందుబాటులో ఉంచాలి. శాశ్వత ఉపాధి అవకాశాలు... భారత కార్మికశక్తి ఉపాధి అర్హత, వ్యాపార సంస్థలకు నిరంతరం నైపుణ్య కార్మికశక్తి సరఫరాయే అత్యంత ప్రధాన లక్ష్యాలు కావాలి. 'నిరంతర నైపుణ్యాభివృద్ధి' ఒక్కటే ఇందుకు తారకమంత్రం. పాఠశాలలు/విశ్వవిద్యాలయ స్థాయి విద్య కావచ్చు.. దేశంలోని ఎన్ఎస్‌డీసీ, ఎన్ఎస్‌డీఏ, ఎన్ఎస్‌డీఎఫ్, ఎన్ఎస్‌క్యూఎఫ్, ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు లేదా బహుముఖ పారిశ్రామిక సంస్థలు వగైరాలన్నీ ఒకేచోట అందుబాటులోకి రావాలి. ప్రతి భారత పౌరుడికీ నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, తగిన ప్రదేశంలో ఉపాధి లభ్యతలే సదరు సంస్థలు, వ్యవస్థలన్నిటికీ ఏకైక లక్ష్యం కావాలి. ఈ దిశగా భారత ప్రధాని జాతికి ఇస్తున్న పిలుపు ఇదే...

*"భారత దేశాన్ని ప్రపంచ నైపుణ్య రాజధానిగా తీర్చిదిద్దటానికి ప్రతినబూనుదాం రండి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ"*

*32వ పేజీ తరువాయి...*

## రైల్వే బడ్జెట్ ప్రగతి పథాన నూతన ఒరవడి

ప్రయాణీకుల/సరుకు చార్జీలను తగ్గించడం వలన ఆదాయ మార్గాలలో రూ. 917 కోట్ల లోటు పడింది. మొత్తం రవాణా వసూళ్లు రూ. 1,83,578 కోట్ల స్థాయిలో ఉంటాయని అంచనా! దాదాపు 96,182 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 77 ప్రాజెక్టులను చేపట్టనున్నారు. వీటిలో 9400 కిలోమీటర్ల మేర రైలుమార్గాన్ని రెండు వరుసలు, మూడు వరుసలు, నాలుగు వరుసలుగా మార్చడం, విద్యుద్దీకరించడం తదితర లక్ష్యాలు ఉన్నాయి.

మొత్తం మీద రైల్వేల నిర్వహణకు కేంద్ర ఆర్థిక మద్దతు లేకపోతే మనలేని స్థాయి నుండి కొంత స్వతంత్రం కోసం రైల్వే మంత్రి చేసిన ప్రయత్నం మెచ్చదగినది. రూ. 17,136 కోట్ల స్థాయిలో సంస్థాగత పెట్టుబడులు వస్తాయని అంచనా! మొత్తం అందుబాటులోనున్న వనరులను కొద్ది కొద్దిగా అన్నీ అవసరాలకూ కేటాయించే బదులుగా, కొన్ని ప్రధాన/ఆవశ్యక ప్రాజెక్టులకు ఎక్కువ మొత్తాలను కేటాయించి వాటిని త్వరితగతంగా పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికి అనుగుణంగా 2015-16 వ సంవత్సరపు ప్రణాళిక కేటాయింపు అయిన లక్ష కోట్ల రూపాయలలో, 40వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వ కేటాయింపులనుండి, రూ. 1645 కోట్లను డీజిల్ సెస్ నుండి, మరో రూ. 17,793 కోట్లను స్వంత వనరులనుండి మళ్లించి, దీనికి మరో 40వేల కోట్లు బయటినుండి తెచ్చిన రుణాలతో కలిపి సిద్ధం చేశారు. గత సంవత్సరం బయటి నుండి తెచ్చిన రుణాలు రూ. 13 వేల కోట్ల రూపాయలు ఉన్నాయి. దీనిని తిరిగి చెల్లించడానికి, కొన్ని మార్గాలను గుర్తించారు. దీనికోసమే బయటి భాగస్వామ్యాలకోసం తలుపులు తెరిచారు. దీని మొత్తం విలువ రూ. 17 వేల కోట్లు ఉంటుందని అంచనా వేసి, మరో రూ. 17 వేల కోట్లను ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రుణంగాను, ప్రైవేటు భాగస్వామ్యంతో మరో రూ. 6వేల కోట్లను కూర్చాలని ప్రయత్నం చేశారు. **2015-16 ప్రతిపాదిత బడ్జెట్‌ను మొత్తం 1,00,011 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిపాదించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే 52శాతం అధికం కావడం విశేషం.** ఈ నిధులలో 41.6 శాతం వనరులు కేంద్ర ప్రభుత్వ సహకారంతో లభిస్తాయి. 17.8 శాతం నిధులు అంతర్గత వనరుల ద్వారా సమీకరించుకుంటారు. అయితే మొత్తం మీద ఈ సంవత్సరం రైల్వే బడ్జెట్ కూర్పు అక్షరాల ఒక అసిధారావ్రతమే! విమర్శకులు బయటినుండి రుణాలను తేవడం హానికరం అని చెప్పవచ్చు కానీ, ఆచరణ యోగ్యమైన ప్రణాళికలతో ఈ మంత్రిత్వ శాఖ ఖచ్చితంగా తన లక్ష్యాల సాధనలో విజయవంతం అవుతుందని చెప్పవచ్చు. వచ్చే ఐదు సంవత్సరాలలో అతి వేగంగా నడిచే రైళ్లు, అత్యాధునికమైన బోగీలు, స్మార్ట్ స్టేషన్లు, నైపుణ్యం గల సిబ్బంది మొదలైన శక్తి- యుక్తులతో భవిష్యత్ సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగలదు.

# మహిళా భద్రత : ఒక పరిశీలన

ఒక విద్యార్థినిపై అత్యాచార సంఘటనతో దేశం జాగృతమై 'నిర్భయ' చట్టంగా మొలకెత్తి కామాంధుల పాలిట శాసనమైంది. భారతీయ ప్రజలు ఒక సునామీగా తరలి పోరాటం చేసి మహిళలకు రక్షణగా ఏర్పర్చుకున్న 'నిర్భయ' చట్టం వెలిశాక ఇంకా మహిళలపై నేరాలు ఎక్కువ జరిగాయని తాజా గణాంకాలు ప్రజలను నిబ్బరపరుస్తున్నాయి.

మహిళా చట్టాల్లో మార్పులు వచ్చిన కామాంధుల ఆగడాలు ఏమాత్రం ఆగటం లేదు. ఎక్కడో ఒక చోట రోజుకు ఎందరో అబలలు లైంగిక దాడికి బలవుతున్నారు. నిర్భయ ఘటన తర్వాత వెలుగులోకి వచ్చిన కొన్ని ఘటనలు చాక్లెట్ల ఆశ చూపి బీహార్‌లో ఐదేళ్ళ చిన్నారి గుడియాపై 25 ఏళ్ళ కామాంధుడు లైంగిక దాడికి తెగబడ్డాడు. ఇక వాణిజ్య రాజధాని ముంబైలో న్యూస్ కవరేజీలో భాగంగా శక్తిమిల్స్‌కు వెళ్ళిన మహిళా ఫోటో జర్నలిస్టుపై జరిగిన అఘాయిత్యం ఆధ్యాత్మిక గురువు ఆసారం బాపు కేసు. మొన్న వెలుగులోకి వచ్చిన 'తహల్కా' జర్నలిస్టు ఉదంతం ఇటీవల హైదరాబాద్‌లోని ఎల్‌బినగర్‌లో కూలీ పనివాళ్ళను ఆటోలో తీసుకెళ్ళి అత్యాచారం చేసిన ఘటనలు ఇలా ఒకటా, రెండా లెక్కకు మించిన దారుణాలు అనునిత్యం చూస్తూనే వున్నాం. దీనికి ముగింపు ఏ విధంగా వుంటుందనే విషయాన్ని ఆలోచిస్తేనే భయం వేస్తుంది.

భారతదేశంలో 15 నుండి 19 సం॥రాల లోపు ఆడ పిల్లలలో 77 శాతం తమ భర్త లేదా భాగస్వామి వల్ల లైంగిక హింసకు గురవుతున్నారని యుఎన్ఐసిఇఎఫ్ ప్రకారం ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. వారిలో సగం వారి తల్లిదండ్రుల వల్ల శారీరక హింసకు గురవుతున్నారని పేర్కొంది 15-19 సం॥రాల లోపు ఆడపిల్లలలో 34 శాతం లైంగిక, శారీరక, మానసిక హింసలకు లోనవుతున్నారు దక్షిణాసియా దేశాల్లో ప్రతి 5 మందిలో ఒకరు హింసకు గురవుతున్నారు. అందులో ఎక్కువగా భారతదేశంలోనే జరుగుతుంది.

ప్రతినిత్యం సగటున దేశ వ్యాప్తంగా 92 మంది మహిళలు అత్యాచారానికి గురవుతున్నారని జాతీయ నేర నమోదు సంస్థ (ఎన్సీఆర్బీ) తెల్పింది. గత సంవత్సరం 1636 కేసులతో దేశ రాజధాని ఢిల్లీ, నగరాలలో మొదటి స్థానంలో నిల్చింది. 2012లో దేశ వ్యాప్తంగా 24,923 అత్యాచార కేసులు నమోదయ్యాయి. 2013లో వాటి సంఖ్య 33,707కి పెరిగింది. ఇందులో 15,556 మంది బాధితులు 18-30 సం॥రాల లోపు కావడం, గత సంవత్సరం ఢిల్లీలో జరిగిన అత్యారార ఘటనలు ఈ సం॥లో రెట్టింపయ్యాయంటే మహిళలకు రక్షణ ఏ విధంగా వున్నదో, పోలీసులు, చట్టాల పట్ల నింధుతులకు భయం ఏ మేరలో వున్నదో తెలుస్తుంది.

ప్రతినిత్యం ఢిల్లీలో సగటున నలుగురు అత్యాచారానికి గురవుతున్నారు. 2013లో ఢిల్లీలో 1636, ముంబాయిలో 391, జైపూర్‌లో 192, పుణేలో 171 కేసులు నమోదయ్యాయి. మధ్యప్రదేశ్‌లో 4,335, రాజస్థాన్‌లో 3,285, మహరాష్ట్రలో 3,063, ఉత్తరప్రదేశ్‌లో 3,050 కేసులు నమోదు కాగా, మొత్తం 13,304 కేసుల్లో అత్యధికం మైనర్లు కావడం విశేషం. అలాగే 94 శాతం కేసుల్లో బాధితులు తెలిసిన వారి నుండే కావడం దురదృష్టం.

నేడు ప్రసార సాధనాలలో మహిళలపై జరిగే ఆరాచకాలకు సంబంధించిన వార్తాలు లేకుండా వుంటాయంటే నమ్మశక్యం కాదు.

**జాతీయ నేర రికార్డుల బ్యూరో సమాచారం ప్రకారం**

| సంవత్సరం | మొత్తం కేసుల సంఖ్య | బాలల ప్రమేయం | అత్యాచారానికి పాల్పడిన బాలలు |
|---|---|---|---|
| 2012 | 24923 | 1316 | 1305 |
| 2013 | 33707 | 2074 | 2054 |

**సైదులు పోలం** *రిసెర్చ్ స్కాలర్, సోషియాలజీ విభాగం, కాకతీయ యూనివర్సిటీ, వరంగల్*
**డా॥ కె. ఐలయ్య** *అసిస్టెంట్ ప్రొఫెసర్, సోషియాలజీ విభాగం, కాకతీయ యూనివర్సిటీ, వరంగల్*

దేశంలో జరిగే అత్యాచార కేసులలో అధిక శాతం నిందుతులు బాలలు కావడం యావత్ దేశాన్ని భయపెట్టే విషయం. 2012లో మొత్తం అత్యాచార కేసుల సంఖ్య 24,923 వుంటే అందులో 1,316 నేరాల్లో బాలల పాత్ర వుంటే అందులో 1,305 కేసుల అత్యాచారానికి సంబంధించినవే. అదే విధంగా 2013లో మొత్తం 33,707 కేసులుంటే అందులో 2074 నేరాల్లో బాల లపాత్ర వుంటే అందులో 2054 కేసులు అత్యాచారానికి సంబంధించినవే కావడం విశేషం అని జాతీయ నేర రికార్డుల బ్యూరో సమాచారం.

మహిళా సంరక్షణకు దేశంలో ఎన్ని చట్టాలున్నా కూడా రోజు రోజుకి నేరాల సంఖ్య పెరుగుతుందే కానీ తగ్గడం లేదు. నేరాలు ఇలాగే కొనసాగితే కొన్ని సంవత్సరాల తర్వాత భారతమాతా ఆడ బిడ్డలను కనాలంటనే భయపడుతుందేమోనన్న అనుమానం కలుగకమానదు.

ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేకస్థానం ఉన్నది. కుటుంబ సంప్రదాయాలు, స్త్రీల పట్ల గౌరవం, అలవాట్లలలో మనకి మనమే సాటిగా వుండే మనకు పాశ్చాత్యీకరణకు అలవాటు పడి దేశ పరువును తీసే పనిలో పడ్డామోనని అన్పించక మానదు.

మాదక ద్రవ్యాలు తీసుకున్న తర్వాత అత్యధిక నేరాలు జరుగుతున్నాయని వివిధ సర్వేలు చెబుతున్నాయి. అందుకే కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు జోక్యం చేసుకోని మత్తు పానీయాలను రూపుమాపాల్సిన అవసరం ఎంతైనా వున్నది. కేసులు నమోదయిన గణాంకాలే ఈ విధంగా వుంటే, మారుమూల గ్రామాల సంగతేంటి? ఆలోచిస్తేనే భయం కలుగ మానదు. అందుకే అత్యాచారానికి పాల్పిడిన వ్యక్తిని బహిరంగ ప్రదేశాలలో శిక్షించి, అలాంటి తప్పు చేస్తే ఇలాంటి శిక్ష పడుతుందని ఇతరులలో భయం పెంపొందేలా వుండే చట్టాలను తీసుకరావల్సిన అవసరంఉన్నది. మహిళ సంరక్షణకై కొనసాగుతున్న చట్టాలను, శిక్షలను ప్రతి మనిషికి తెలిసేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్య పరచాలి.

**ముగింపు:**

దేశంలో అత్యారాచాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా వున్నది. ఎన్ని కొత్త చట్టాలు వచ్చిన మహిళలకు రక్షణ కరువైందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రభుత్వాలు మహిళా సంఘాలతో మేదావులతో కలిసి చర్చించి ఆలోచించి అత్యాచారాలను లైంగిక దాడులను రూపుమాపడానికి సరైన నిర్ణయాలు తీసుకొని వాటిని కఠినంగా అమలుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అత్యాచారాలు, లైంగిక దాడులను రూపుమాపి, మహిళలకు భద్రత కల్పించి భారతదేశ ప్రతిష్టతను కాపాడవలసిన అవసరం, బాధ్యత భరతమాత ముద్దుబిడ్డలందరిపై వున్నది. ■

# మాతృ స్వామ్యం.



భారతదేశం మొత్తం మీద నేడు మాతృస్వామ్యం ఆచరణలో ఉన్న ప్రాంతం కేవలం మేఘాలయ రాష్ట్రం మాత్రమే! అందునా దాదాపు ఒక మిలియన్ మంది ఉన్న 'ఖాసీ' తెగ మాత్రమే! ఆ తెగలో ఆస్తి మీద వారసత్వ హక్కు కేవలం మహిళలకు మాత్రమే ఉంటుంది. వివాహం అయిన తర్వాత పురుషులు భార్య ఇంటికి కాపురానికి వెళ్తారు. పుట్టిన పిల్లలకు అమ్మ ఇంటి పేరే వర్తిస్తుంది. ఆఫ్ కోర్సు, నేడు పురుషుల హక్కుల పోరాటం కూడా క్రమంగా ఊపు అందుకుంటోంది అనుకోండి! పురుషులు జీవితాన్ని చాలా తేలికగా తీసుకుని మాదక ద్రవ్యాలు, తాగుడుకు బానిసలవుతుంటారు. కుటుంబంలోను, సమాజంలోను పురుషుల పాత్ర పెద్ద ఉత్పాదకంగా ఉండదు కనుక, వారిని కేవలం పిల్లలు పుట్టించే సాధనంగా మాత్రమే చూస్తారు. అతని అభిప్రాయాలను ఎవరూ పట్టించుకోరు. వేల సంవత్సరాల చరిత్ర గలిగిన ఈ మాతృ స్వామ్యానికి మన రాజ్యాంగ రక్షణ కూడా ఉన్నది. కుటుంబాలను నిలబెట్టేది కేవలం ఆడపిల్లే కనుక, ఏ కుటుంబంలోనైనా ఆడపిల్ల పుడితే మొత్తం గ్రామం లో ఉత్సవం జరుపుతారు. ఏ కుటుంబానికైనా కనీసం ఒక్క ఆడపిల్లయినా లేకపోతే వారిని పరమ దురదృష్టవంతులుగా పరిగణిస్తారు. మగ పిల్లవాడు పుట్టకపోతే అమ్మదే నేరంగా పరిగణించే మన 'నాగరిక' సమాజానికి ఈ విషయం వింతగానే ఉండవచ్చు గాక, కానీ ఇది నేటికీ పచ్చి నిజం/యథార్థం. ఖాసీ తెగ వారి సంప్రదాయం ప్రకారం కుటుంబంలోని కడగొట్టు అమ్మాయి మొత్తం కుటుంబ ఆస్తికి వారసురాలవుతుంది. విచిత్రమేమంటే, ఆ సమాజంలో ఒక్కరు కూడా ఈ వైచిత్ర్యాన్ని గూర్చి ప్రశ్నించరు. ఆ తెగలో ప్రస్తుతం స్త్రీ పురుష నిష్పత్తి ప్రతి 1000 మంది పురుషులకు 1,035 మంది మహిళలుగా ఉంది. పురుషుల హక్కులు అక్కడ ఎప్పుడూ చర్చనీయాంశం కాలేదు. మొత్తం మీద చూస్తుంటే, నేటి సమాజంలో మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు/అకృత్యాలు చూస్తుంటే, ఈ విధానాన్ని మొత్తం దేశానికి అమలుచేస్తే బాగుండును అనిపిస్తోంది కదూ!

*యోజన సంపాదకవర్గం*

# సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా తొలి సంపూర్ణ తెలంగాణ బడ్జెట్

**గుజ్జుల ధనలక్ష్మి,** ఫ్రీలాన్సర్

**భా**రతీయ రాజకీయ చిత్రపటంపై 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ బడ్జెట్ 2015-16 సమాజంలోని అన్ని రంగాలకు, అన్ని వర్గాలకు ఎంతో కొంత న్యాయం చేసే విధంగా ఉన్నది. సాగునీటి రంగానికి, వ్యవసాయానికి పెద్ద పీట వేసిన తెలంగాణ ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన వాటర్‌గ్రిడ్, మిషన్ కాకతీయలతో పాటు రోడ్లు, వైద్యానికి భారీగా నిధులు కేటాయించారు. రాష్ట్ర తొలి 2014-15 బడ్జెట్‌లోనే లక్షకోట్ల రూపాయల మార్కు దాటించిన విత్తమంత్రి ఈసారి మరో అడుగు ముందుకేసి ఏకంగా రూ.15 వేల కోట్లు అదనంగా జోడించారు. ప్రణాళికా వ్యయం గత బడ్జెట్ కన్నా మరో నాలుగు వేలు పెరిగి రూ.52,383 కోట్లకు చేరింది. ఈసారి ప్రణాళికా వ్యయం భారీగా పెరిగి రూ.63,306 కోట్లకు చేరింది. ద్రవ్యలోటును 3.49 శాతంగా లెక్కకట్టిన ఆర్థికమంత్రి రూ.531 కోట్లను మిగులుగా చూపించారు. 2014-15లో రాష్ట్రం జీడీపీలో 5.3 శాతం వృద్ధి రేటు సాధించిందని అంచనా వేశారు. వరసగా రెండోసారీ మిగులు బడ్జెట్‌ను ప్రతిపాదించిన ఆర్థికమంత్రి తెలంగాణాను ధనిక రాష్ట్రంగా నిలబెట్టారు. ఇదే సందర్భంలో పన్నుల రాబడుల్లో అనుకున్న విధంగానే ఉన్నా వ్యాట్ కారణంగా కొంత లోటు ఏర్పడిందన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరగడం కోసం మౌలిక వసతుల కల్పన ప్రాధాన్యతను విత్తమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రహదారులను అభివృద్ధి చేస్తే రాష్ట్రంలో పలు ప్రాంతాల మధ్య అనుసంధానత వృద్ధి చెంది అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలోని రోడ్లను పునరుద్ధరించడం, నవీకరణ చేయడంతో పాటు మండల కేంద్రాలను డబల్ రోడ్లతో అనుసంధానించడానికి ప్రత్యేక కేటాయింపులు జరిపారు. కంకరరోడ్లను డాంబర్ రోడ్లుగా ఆధునీకరించడానికి ఉద్యుక్తమయ్యారు. 2015-16 బడ్జెట్‌లో రహదారుల అభివృద్ధికి ప్రణాళికేతర వ్యయం కింద రహదారులు మరియు భవనాల శాఖకి రూ.4980 కోట్లను, పంచాయతీరాజ్ విభాగానికి రూ.2321 కోట్లు ప్రతిపాదించారు.

**వ్యవసాయానికి సాయం!**

తెలంగాణా బడ్జెట్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.8,432 కోట్లు కేటాయించిన విత్తమంత్రి అందులో వ్యవసాయ రుణమాఫీకి రూ.4250 కోట్లు కేటాయించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విడివడ్డ తరువాత... తెలంగాణాలో బాగా వెనుకబడ్డ వ్యవసాయ అభివృద్ధిపై శాసనకర్తలు దృష్టి సారించగా వారికి ప్రాథమికంగా అవగతమైన అంశాన్ని ఆర్థికమంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో విస్పష్టంగా పేర్కొన్నారు. తెలంగాణలో జల వనరుల కొరత తీవ్రంగా ఉండడంతో ఈ ప్రాంతంలో వ్యవసాయం అంత తేలికైంది కాదని గుర్తించిన ఆర్థికమంత్రి తద్వారా ఆదాయం కూడా తగినంత లేదని పేర్కొన్నారు. దీంతో వ్యవసాయ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం అంత తేలికైంది కాదని తేలింది. వర్షపాతంలో అనిశ్చితి, భూగర్భజలాల తరుగుదల, నీటి పారుదల సౌకర్యాల లేమి, ప్రతికూల వాతావరణ పరిస్థితులు తెలంగాణాలోని పదిజిల్లాల్లో వ్యవసాయ అభివృద్ధికి ప్రాథమిక ఆటంకాలుగా గుర్తించారు. తెలంగాణాలో కూడ వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి ప్రభుత్వ తీసుకున్న చర్యలను, వాటి బడ్జెట్ కేటాయింపులను తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత సాగునీటికి ఇస్తుందని, నీటి వనరులను సహేతుకంగా వినియోగించుకోవడానికీ బిందు సేద్యానికీ ప్రాధాన్యతను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు విత్తమంత్రి ప్రకటించారు. అందుకోసమే మిషన్ కాకతీయను ప్రారంభిస్తూ, దీంతో పాటు ఇతర సాగునీటి పారుదల ప్రాజెక్టులకు రూ.8,500 కోట్లు కేటాయించారు. తెలంగాణ రాష్ట్రం గుండా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి

జలాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు, ఆయా నదుల్లోని జలాలను మెట్ట ప్రాంతాలకు తరలించడానికి ఎత్తిపోతల పథకాలను అమలు చేయనున్నారు. ఇందు కోసం ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని, నక్కలగండి ప్రాజెక్టులను వేగవంతం చేయడానికి అవసరమైన నిధుల కేటాయింపు ఈ బడ్జెట్‌లోనే జరిగింది. పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సరఫరాతో పాటు రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పది లక్షల ఎకరాల వరకు సాగునీరు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

తక్షణ ఆయకట్టు ఇచ్చే ప్రాజెక్టులతోపాటు ఇతర ప్రాజెక్టులకు కూడా ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల్లో కేటాయింపులను మొత్తం కలుపుకుంటే, సాగునీటి రంగానికి 11,733.93 కోట్లను కేటాయించారు. భారీ, మధ్యతరహా ప్రాజెక్టులకు రూ.9,052 కోట్లు, చిన్న నీటి పారుదల ప్రాజెక్టులకు రూ.2,232 కోట్లు కేటాయించారు. రానున్న సంవత్సరాల్లో తెలంగాణా వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టుల కింద దాదాపు 10 లక్షల ఎకరాల ఆయకట్టును సాగులోకి తీసుకొని రావాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అన్ని ప్రాజెక్టులకు సమానంగా నిధులు మంజూరు చేయడమే కాకుండా... ప్రస్తుతం ఆయా ప్రాజెక్టుల కింద అమలవుతున్న పనుల దశలను బట్టి నిధుల కేటాయింపు జరిపారు. పాలమూరు ఎత్తిపోతల పథకానికి వందకోట్లు కేటాయింపులు జరగ్గా, జూరాల-పాకాల ప్రాజెక్టుకు నామమాత్రంగానే నిధులు ఇచ్చారు. ఏఎంఆర్‌పీ ప్రాజెక్టు కింద శ్రీశైలం ఎడమ గట్టు కాలవ నిర్మాణానికి ఇదివరకే కేటాయించిన రూ.325 కోట్లకు అదనంగా మరో ఆరువందల కోట్లను కేటాయించారు. నల్లగొండజిల్లా ప్రజల దాహార్తిని తీర్చడానికి నక్కలగండి ఎత్తిపోతల పథకం గురించి ప్రస్తావించిన విత్తమంత్రి ఆ ప్రాజెక్టుకి నిధులు ఇవ్వకపోవడం గమనార్హం. అయితే మహబూబ్‌నగర్‌జిల్లాలోని అనేక నీటి ప్రాజెక్టులకు బాగానే నిధుల కేటాయింపులు జరిగాయి. ముందు నుంచి కరువు జిల్లాగా పేరొందిన మహబూబ్‌నగర్‌జిల్లాను అభివృద్ధి చేసే లక్ష్యంగా కల్వకుర్తి, భీమా, నెట్టెంపూడి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు రూ.942 కోట్ల నిధుల కేటాయింపు జరిగింది. ఒక్క మహబూబ్‌నగర్‌జిల్లాలోనే ప్రాజెక్టులన్నీ పూర్తి అయితే దాదాపు 70 టీఎంసీల సాగుజలాలు వినియోగంలోకి వస్తాయి. అయితే గత ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు మాత్రం మొండిచేయే మిగిలింది. 2014-14 ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రాజెక్టుకి రూ.1620 కోట్లు కేటాయిస్తే, అది ఈ ఆర్థికసంవత్సరానికి రూ.1515 కోట్లకు పరిమితం అయింది. ఈ ప్రాజెక్టు కింద తడ్కపల్లి, పాములపర్తి రిజర్వాయర్లకు మాత్రం ప్రాధాన్యత పెరిగింది. ఈ రెండు ప్రాజెక్టులలో ఐదు టీఎంసీలే ఉండగా దాన్ని 51 టీఎంసీలకు పెంచడానికి ప్రభుత్వం సిద్ధమైంది.

**ఆర్థిక సర్వే వర్సెస్ ఆదాయ వ్యయాలు**

2015-16 బడ్జెట్ ప్రణాళికేతర వ్యయాన్ని 63,306 కోట్లుగా చూపించిన విత్తమంత్రి ప్రణాళికేతర వ్యయానికి రూ.52,383 కోట్లు కేటాయించారు. రాష్ట్ర విభజనకు ముందు అంటే 2013-14 ఆర్థిక సంవత్సరంలో 4.8 శాతంగా ఉన్న జీడీపీ 2014-15 ఆర్థిక సంవత్సరంలో అది 5.3 శాతానికి ఎగబాకింది. ఇక రాష్ట్ర స్థూలోత్పత్తి నాలుగు లక్షలకోట్ల రూపాయలకు చేరిందని తెలంగాణ ఆర్థిక సర్వే లెక్కించింది. తెలంగాణ ధనిక రాష్ట్రంగానే కాకుండా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి స్థిరంగా ఉంటుందని విధానకర్తలు భావించారు. అందుకే విద్య, ఆరోగ్యం గట్టి పునాదులతో ఉంటాయని భావించిన విత్తమంత్రి ఆ రెండు రంగాలకు తాజా ఆర్థిక బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. విద్యారంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేసి ఉద్యోగావకాశాలను మెరుగు పరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించిన ఆర్థికమంత్రి తెలంగాణ సంస్కృతి, చరిత్ర, భాష, యాస ప్రతిబింబించే విధంగా పాఠ్యప్రణాళికలు సమూలంగా మారుస్తూ కేజీ టు పీజీ పథకాన్ని అమల్లోకి తెస్తామని ప్రకటించారు. పశుసంపద, అడవులు, మత్స్యరంగం విభాగాల్లో మెరుగైన ఎదుగుదల నమోదు అయింది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన మహిళలకు మూడు ఎకరాలు భూమి ఉచితంగా ఇవ్వాలనీ, దీంతో వారికి ఆర్థిక సాధికారత సాధ్యమవుతుందన్న ప్రభుత్వ సదుద్దేశాన్ని ఆర్థిక సర్వే ఆహ్వానించింది. అయితే దీనికి తగట్లుగా నిధులు కేటాయించకపోవడం ఒక లోటుగా పరిగణిస్తున్నారు. రానున్న ఆర్థిక బడ్జెట్‌లోనైనా దళితులకు మూడెకరాల భూమి కేటాయింపుకు అవసరమైన నిధులను కేటాయిస్తారని ఆశిద్దాం. ఆహార భద్రతకు భారీగానే నిధులు కేటాయించిన విత్తమంత్రి మనిషికి ఆరు కేజీలను రూపాయి చొప్పున ఇవ్వడాన్ని ఆర్థిక సర్వే సమర్థించగా ఆ పథకం అమలుకు అవసరమైన నిధుల కేటాయింపు తగినంతగానే ఉందని భావించాలి. దీంతో పాటు రూ.3.50 లక్షలకే బడుగు, బలహీన వర్గాలకు గృహ నిర్మాణ పథకం మంచిదే అని ఆర్థిక సర్వే సైతం ప్రకటించినా... అమలులో దానికి కూడా తగినంత నిధులు కేటాయించి ఉండాల్సింది.

రాష్ట్రంలో మరీ ప్రత్యేకించి జిల్లాల్లో అందునా ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల విద్యను అర్ధాంతరంగా విరమిస్తున్న విద్యార్థుల సంఖ్య ఆందోళన కలిగించే స్థాయిలో ఉండడంతో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం... విద్యా వ్యాప్తికి, చైతన్య తెలంగాణ ఆవిర్భావానికి కేజీ నుంచి పీజీ పథకాన్ని ప్రటించిన విత్తమంత్రి లక్ష్యసాధన కోసం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో కృషి చేయాల్సింది ఎంతో ఉంది. ప్రతి వందమందిలో 38 మంది పిల్లలు స్కూలు మానేస్తున్నారు. ఇలా పాఠశాల విద్యను మధ్యలో మానివేస్తున్న వారిలో బాలుర శాతం 38.85 ఉండగా, బాలికల శాతం 36.41 శాతంగా ఉంది. ఇందులో బాలికల శాతం తక్కువగా ఉండడం కొంత ఉపశమనాన్ని ఇచ్చే అంశంగా భావించాలి. గత బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.10,956.36 కోట్లు కేటాయించగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ రంగానికి నిధుల కేటాయింపు11,216.10 కోట్లకు పెంచారు. అయితే గత బడ్జెట్‌ను ఈ ఆర్థిక సంవత్సర బడ్జెట్‌తో పోలిస్తే విద్యా రంగానికి కేటాయింపు స్వల్పంగా తగ్గింది. గత బడ్జెట్‌లో విద్యారంగానికి 10.88 శాతం

నిధులు కేటాయిస్తే, ఈసారి అది 9.7 శాతానికి పడిపోయింది. శాతాల్లో తేడా ఉన్నా.. పెరిగిన 260 కోట్ల రూపాయలు తప్పకుండా కేజీ టు పీజీ పథకాన్ని దశల వారీగా అమలు చేయడానికి ఉపకరిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే కేజీ టు పీజీ అమలుకు మొత్తం రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలి. ఆ మొత్తంలో నిధుల కేటాయింపు జరిగితేనే ఆ పథకాన్ని సమగ్రంగా అమలు చేయడం సాధ్యమవుతుందని ఆర్థిక సర్వే సైతం అభిప్రాయపడింది. అయితే ఇప్పటి వరకు రెండు బడ్జెట్లలో సగటన పదిశాతం నిధులు మాత్రమే విద్యారంగానికి కేటాయించారు. కానీ, కేజీ టు పీజీ పథకాన్ని 2016 నుంచి అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టినందున... ప్రస్తుత బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన 9.7 శాతం నిధులు సరిపడా ఉన్నట్లుగానే భావించాలి. కానీ, భవిష్యత్‌లో మాత్రం విద్యారంగానికి భారీగా నిధుల కేటాయింపు ద్వారా తెలంగాణ జిల్లాల్లోని మారుమూల కుగ్రామాల్లోని నిరుపేదలకు సైతం విద్య అందుబాటులోకి రావడం సాధ్యమవుతుంది.

సంక్షేమరంగానికి విద్య కన్నా అధికంగా నిధులు కేటాయించడంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమ్యాలపై ఒక అవగాహన కలుగుతోంది. వికలాంగులు, వృద్ధులు, మహిళలు, ఆర్థికంగా చితికిపోయిన వృత్తిపనివారి సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యతాంశాల్లో ప్రముఖంగా ఉన్నట్లు స్పష్టం అవుతోంది. అయితే ఆర్థిక సర్వేలో తేలిన దాని ప్రకారం ఆసరా పథకం అమలుకు నాలుగు వేల కోట్లు భారంగానే గుర్తించారు. ఆసరా కింద రాష్ట్రంలోని వితంతువులు, వృద్ధులు, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులు, బీడీ కార్మికులకు ఆసరా పథకం కింద పింఛన్ల రూపంలో వెయ్యి నుంచి పదిహేను వందల వరకు నెలవారీ భృతి ఇవ్వనున్నారు. అయితే ఈ పథకాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనూ అమలు చేశారు. అయితే రాష్ట్ర విభజన తరువాత విడివడి ఏర్పడిన తెలంగాణాలో ఈ భృతి మొత్తం స్థాయిని అమాంతంగా పెంచివేయడంతో ప్రభుత్వ ఖజానాపై పెనుభారం పడనుంది. దీన్నే ఆర్థిక సర్వేలో ప్రముఖంగా ప్రస్తావించారు. గత సంవత్సరం ఆసరా కింద రూ. 835.63 కేటాయించగా, 2015-16 ఆర్థిక సంవత్సరంలో దాన్ని రూ. 3,920.52 కోట్లకు పెంచారు. గత ఏడాది పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వ వ్యయంతో పోలిస్తే ఈసారి ఇది 478 శాతం అధికంగా ఉండడాన్ని ఆర్థిక సర్వే గమనించింది. ఆర్థిక సర్వేలో ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం అయినా... తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సకల జనుల సంక్షేమానికి పెద్ద పీట వేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ. 12,740 కోట్లు కేటాయించారు. ఇందులో ప్రణాళికా వ్యయంలోనే రూ. 11,450 కోట్లు వ్యయం చేయనుండగా మిగిలిన స్వల్ప మొత్తాన్ని ప్రణాళికేతర వ్యయంలో వెచ్చించనున్నారు. దీంతో సాధారణంగా ద్రవ్యలోటు ప్రభావం ప్రముఖంగా పడే ప్రణాళికేతర వ్యయం నుంచి కాకుండా ప్రణాళిక వ్యయంలోంచే సంక్షేమానికి సింహభాగంలో నిధులు వ్యయం చేయనుండడంతో ఈ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. ఇక ఇందులో షెడ్యూల్ కులాల సంక్షేమానికి ప్రణాళికా వ్యయంలోనే రూ. 5,546 కోట్లు వ్యయం చేయనున్నారు. సంక్షేమానికి కేటాయించిన మొత్తం నిధుల్లో సగ భాగం షెడ్యూల్ కులాలకే వ్యయం చేయనున్నారు. ఇందులో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి రూ. 646.52 కోట్లు, షెడ్యూల్ కులాల సంక్షేమ వసతి గృహాల నిర్వహణకి రూ. 121.62 కోట్లు, ఆర్థిక మద్దతు పథకాలకు రూ. 1,005 కోట్లు, షెడ్యూల్ కులాల నివాస గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరాకి రూ. 65 కోట్లు, కళ్యాణలక్ష్మి పథకం అమలుకి రూ. 157 కోట్లు వ్యయం చేయనున్నారు. ఇందులోనే బలహీన వర్గాల గృహ నిర్మాణాల కోసం ఇందిరమ్మ పథకానికి 21 కోట్లు కేటాయింపు జరిగింది. బీసీలు, ఎస్సీల సంక్షేమానికి కూడా అధిక మొత్తంలోనే నిధుల కేటాయింపు జరిగింది. బీసీ సబ్‌ప్లాన్ అమలుకి మొత్తంగా రూ. 1,925 కోట్లు కేటాయించగా అందులో స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి రూ. 252 కోట్లు, బీసీ అధ్యయన కేంద్రాలకు, డైట్ ఛార్జీలకు వరసగా రూ. 20 కోట్లు, 100కోట్లు కేటాయించారు. ఇక షెడ్యూల్ తెగల సంక్షేమానికి ప్రణాళికా వ్యయంలోనే రూ. 2,878 కోట్లు కేటాయించగా, స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి రూ. 239.20 కోట్లు వ్యయం చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల కింద రూ. 162 కోట్లు, గిరిజన విద్యాసంస్థలకు రూ. 138.92 కోట్లు, వారి ఆర్థికాభివృద్ధికి 38 కోట్లు, గిరిజన విద్యార్థుల అదనపు సౌకర్యాలకు రూ. 200 కోట్లు, కళ్యాణలక్ష్మి పథకం అమలుకు రూ. 80 కోట్లు కేటాయించారు. ఇదే సంక్షేమం పద్దుకింద మహిళా సంక్షేమానికి రూ. 1,481 కోట్లను కేటాయించారు. దీంట్లో ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాల కోసం రూ. 107 కోట్లు వ్యయం చేయనున్నారు. పాఠశాల విద్యార్థుల పౌష్టికాహార పథకానికి రూ. 704 కోట్లు వ్యయం చేయనున్నారు.

**2018 నాటికి విద్యుత్ మిగులు రాష్ట్రంగా తెలంగాణ!**

విద్యుత్‌రంగంలో 2018 నాటికి తెలంగాణాని మిగులు రాష్ట్రంగా తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం 2015-16 బడ్జెట్‌లో ప్రస్ఫుటం అవుతోంది. తక్షణ విద్యుత్ కొరతను అధిగమించడానికి ఛత్తీస్‌ఘఢ్‌తో వెయ్యిమెగావాట్ల విద్యుత్ సరఫరా కోసం ఒప్పందం కుదుర్చుకుంది. రానున్న కాలంలోనే విద్యుత్ కోతలు లేని పరిస్థితిని రాష్ట్ర వ్యాప్తంగా తీసుకొని రావడానికి ఉన్న అన్ని అనువైన దారులను రాష్ట్ర ప్రభుత్వ అన్వేషిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 4320 మెగావాట్లుగా ఉండగా 2018 నాటికి విద్యుత్ మిగులు రాష్ట్రంగా తెలంగాణా ఆవిర్భవించాలంటే 23,675 మెగావాట్ల సామర్థ్యాన్ని సంతరించు కోవాల్సి ఉంటుంది. తెలంగాణా జెన్‌కో ద్వారా ఆరువేల మెగావాట్లు, సింగరేణి కాలరీస్ ద్వారా రెండు వేల మెగావాట్లు, ఎన్‌టీపీసీ ద్వారా మరో 4000 మెగావాట్లు అదనపు విద్యుత్ ఉత్పత్తికి ఈ బడ్జెట్‌లోనే ప్రణాళిక సహిత బాటలు వేశారు. కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించిన పదినెలల కాలానికే మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ విద్యుత్ రంగంలోనూ మిగులు రాష్ట్రంగా ఎదగడానికి ఏకమొత్తంగా బడ్జెట్‌లో ఈ రంగానికి రూ7,400 కోట్లు కేటాయింపు జరిగింది. రాష్ట్రంలో 19.53 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు రోజుకి ఏడు గంటల పాటు ఉచిత విద్యుత్ ఇవ్వాల్సి

ఉంటుంది. దీని కోసం సంప్రదాయ విద్యుత్‌తో పాటు సౌర విద్యుత్‌ను ప్రోత్సహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. 500 మెగావాట్లు సామర్థ్యం ఉన్న సౌర విద్యుత్ ప్లాంట్ల కోసం ఇప్పటికే బిడ్లను ఆహ్వానించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం మరింత సమర్థవంతమైన సంప్రదాయేతర ఇంధన వనరుల స్థాపన కోసం కేంద్రం ఇస్తున్న సబ్సిడీకి అదనంగా మరో 20 శాతం సబ్సిడీని అదనంగా ఇవ్వనుంది.

**ప్రభుత్వానికి ఉద్యోగులే ఆయుధం!**

లక్ష పదిహేను వేల కోట్ల భారీ బడ్జెట్‌ను సాకారం చేయడానికి ప్రధానమైన మానవ వనరు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన కేసీఆర్ మంత్రి వర్గం వారికి అన్ని విధాల పెద్ద పీట వేసింది. పన్నుల వసూలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆదాయ వనరుల వృద్ధి ఇత్యాది అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల క్రియాశీల పాత్రను ప్రభుత్వ ఆశిస్తోంది. వారి నుంచి మెరుగైన పనితీరును ఆశించడం ద్వారా బడ్జెట్ లక్ష్యాలను కేవలం పేపర్ మీదనే కాకుండా ఆచరణాత్మకంగా సాకారం చేసుకోవడం సాధ్యమని భావిస్తోంది. అందుకే ఉద్యోగుల సంక్షేమానికి రూ. 22,889 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఉద్యోగుల వేతనాన్ని చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 43శాతం పెంచారు.

2015-16 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనా ప్రకారం రెవెన్యూ రాబడి రూ. 94,131 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు. ఈ మొత్తంలో కేంద్రం రాష్ట్రంలో వసూలు చేసే పన్నుల్లో వచ్చే వాటా రూ. 12,823 కోట్లు కాగా, ఇతరేతర గ్రాంట్ల రూపంలో మరో రూ. 12,400 వస్తాయని లెక్కవేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పదమూడు జిల్లాల్లో స్వీయ పన్ను వసూళ్ల రాబడి 2015-16 ఆర్థిక సంవత్సరంలో రూ. 46,494 ఉంటుందని భావిస్తున్నారు. ఇందులో అమ్మకం పన్ను వాటా రూ. 35,463 కోట్లు, ఆబ్కారీ వాటా రూ. 3,916 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల వాటా రూ. 3,700 కోట్లుగా ఉంది. ఇక పన్నుల రూపంలో కాకుండా ఇతరేర రాష్ట్ర ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 22,413 కోట్లుగా లెక్కవేస్తున్నారు. మరో రూ. 13,500 కోట్లు భూముల క్రమబద్ధీకరణ ద్వారా వస్తుందని లెక్కవేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన మానవ వనరు ఉద్యోగులే. ప్రభుత్వ లక్ష్యసాధనకు వారే ఆయుధం. నిబద్ధతతో, ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ యంత్రాంగం పారదర్శకతతో పరిపాలన సాగిస్తే బడ్జెట్ లక్ష్యాలను సాధించడం సుసాధ్యమైన విషయంగానే కాకుండా, సరికొత్త రికార్డులు నెలకొల్పే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణం చేస్తుందని భావించవచ్చు. సాగునీరు, వ్యవసాయం, మౌలిక వసతుల కల్పన, పారిశ్రామిక రంగం, విద్యుత్ రంగంలో మిగులు సాధించడం వంటి కీలక రంగాల్లో సాధించే దీర్ఘకాలిక ప్రగతి తెలంగాణాను దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా నిలబెడితే... తాత్కాలికంగా లక్షిత వృద్ధి సాధించే వరకు... బడుగు, బలహీన వర్గాల ఆర్థిక స్వావలంభన చేకూరే వరకు వారికి అండదండగా ఉండే ఆసరా వంటి పథకాలకు పెద్ద పీట వేయడం ద్వారా విత్తమంత్రి ప్రవేశపెట్టిన 2015-16 సాధారణ బడ్జెట్‌లోని మానవీయ కోణం, దూరదృష్టి సాక్షాత్కరమవుతున్నది. ■

# మీకు తెలుసా ?

## సర్ఫేసి చట్టం



సర్ఫేసి యాక్ట్ అంటే సెక్యూరిటీ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్. నివాసానికి, వ్యాపారానికి రుణగ్రస్తులు తీసుకున్న రుణాలను చెల్లించకపోతే ఈ యాక్ట్‌ద్వారా బ్యాంకులకు వారి స్థిరాస్తులను వేలం వేసే అధికారం సంక్రమిస్తుంది. దీని ద్వారా బ్యాంకుల అనార్జిత ఆస్తులు (ఎన్‌పిఏ)లను పునర్వ్యవస్థీకరణ ద్వారా తగ్గించే వీలుకలుగుతుంది. రుణగ్రస్తుడు ఆరు నెలల వరకూ వాయిదాలు చెల్లించకపోతే బ్యాంకులు 60 రోజులు నోటీసును జారీ చేస్తాయి. ఈ కాలంలో రుణగ్రస్తుడు వాయిదాలను చెల్లించకపోతే అట్టి ఆస్తులను ఎన్‌పిఏగా వెల్లడిస్తూ రుణ వసూలుకు వేలం ప్రక్రియ నిర్వహిస్తాయి. మార్కెట్ విలువ ప్రకారం వేలానికి ఒక రిజర్వ్ విలువ నిర్ణయిస్తారు. వేలంలో బ్యాంకులకు రుణం కంటే ఎక్కువ మొత్తం వసూలైతే రుణగ్రస్తుడికే తిరిగి చెల్లిస్తారు. వేలానికి 30 రోజుల ముందుగానే స్థానిక మరియు ఆంగ్ల పత్రికల్లో వేలం ప్రకటన విడుదల చేస్తారు. వేలందారులు నియమిత డిపాజిట్‌ను తమ బిడ్‌తోపాటు జతచేసి షీల్డ్ కవర్‌లో బ్యాంక్‌కు అందజేయాలి. విజేత కాలేకపోయిన వారికి డిపాజిట్ సొమ్ములు తిరిగి చెల్లిస్తారు. షీల్డ్ కవర్లను వేలంపాట దినాన వేలందారుల సమక్షంలో తెరుస్తారు. పాట గెలుచుకున్న వేలంపాటదారు 20 శాతం బిడ్ సొమ్ము చెల్లించాలి. ఈ ప్రక్రియలో మార్కెట్ ధర కంటే 20 నుంచి 30 శాతం తక్కువకే ఆస్తులు లభ్యమవుతాయి. ఆస్తుల టైటిల్ విషయంలో బ్యాంకులతో లావాదేవీ కావడంతో చాలా పారదర్శకంగా ఉంటుంది. అయితే వివాదాలున్న ఆస్తులు కొనుగోలు చేయడంతో వాటి వివాదాలు కూడా కొనుగోలుదారు భరించాల్సి ఉంటుంది. ఈ సర్ఫేసి యాక్ట్‌లో రిజిస్ట్రేషన్, ఆస్తుల కుదింపులాంటి నియమ,నిబంధనలు రిజర్వ్ బ్యాంకు నిబంధనలకు లోబడి ఉంటాయి. దీనికై ది సెక్యూరిటైజేషన్ కంపెనీస్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీస్ (రిజర్వ్ బ్యాంక్) నియమ నిబంధనలు, 2003 రూపొందించారు. ఇటీవలే కేంద్రబడ్జెట్ 2015-16లో రూ. 500 కోట్లకు పైబడిన బ్యాంకింగేతర ఫైనాన్స్ కంపెనీలన్నీ "వాణిజ్య సంస్థలు(ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూట్స్)"గా ఈ సర్ఫేసి యాక్ట్‌లో నిర్వచించారు.

*యోజన సంపాదకవర్గం*

# నూతన స్వప్నాలు, సరికొత్త సవాళ్లు- ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2015-16

నేను కలలుగంటున్న ఆదర్శ సమాజం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల మీద ఆధారపడి ఉంటుంది. ఆ ఆదర్శ సమాజం గతిశీలకంగా ఉండాలి, సమాజంలో ఒక భాగంగా సంభవిస్తున్న పరివర్తన తక్కిన అన్ని విభాగాలకూ వర్తించాలి" అనే అంబేద్కర్ ప్రవచనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు.

"సూర్యకాంతిలో సదా తలెత్తుకు నడు, నీడల జాడల్ని వెనక పడనివ్వు" అన్న మహాకవి వాల్ట్ విట్మన్ వాక్యాలతో ముగించారు. కవి వాక్యాలను పేర్కొనడానికి ముందు మహాత్మగాంధీ మాటలను కూడా విత్తమంత్రి గుర్తు చేసుకున్నారు. "నిజమైన సైనికుడు విజయమెట్లా సిద్ధిస్తుందా అని వాదిస్తూ కూర్చోడు. తాను నిర్వహించవలసిన పాత్రను సవినయంగా నిర్వహిస్తే ఏదో ఒక విధంగా యుద్ధంలో విజయం సాధ్యపడితీరుతుందనే అతడు నమ్ముతాడు. మనలో ప్రతి ఒక్కరం ఈ స్ఫూర్తితోనే పనిచేయాలి. భవిష్యత్ ఎలా ఉంటుందో తెలుసుకోవడం మనవల్ల కాకపోవచ్చు. కానీ మనలో ప్రతి ఒక్కరం మనం పాత్ర సక్రమంగా పోషించడం మాత్రం మన చేతుల్లో ఉన్నదే". ఉమ్మడి రాష్ట్రం నుంచి విడివడి సరికొత్త రాజధాని నిర్మాణంతో ప్రగతిశీల దారుల్లో ప్రయాణం చేయాల్సిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లక్ష్యాలను, గమ్యాలను రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్, జాతిపితి మహాత్మాగాంధీ, మహాకవి వాల్ట్‌విట్సన్ మాటల్లో ఆర్థికమంత్రి చెప్పకనే చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2015-16కు గాను రూ. 1,13,049 కోట్లు రాష్ట్ర బడ్జెట్‌గా ప్రతిపాదించింది. ఈ బడ్జెట్‌లో ప్రణాళికా వ్యయం రూ. 34,412 కోట్లుగా, ప్రణాళికేతర వ్యయం రూ. 78,637 కోట్లుగా ప్రతిపాదించారు. అలాగే రెవెన్యూ లోటు రూ. 7300 కోట్లు, ఆర్థిక లోటు రూ. 17,584 కోట్లుగా తేలింది. గిరిజన, సాంఘిక, మైనార్టీ సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఆర్థిక శాఖ మంత్రి అన్ని కీలకమైన మంత్రిత్వ శాఖలనూ తమ కేటాయింపులలో ప్రస్తావించారు. రాజధాని నిర్మాణానికి రూ. 3,168 కోట్లు, పోలవరం నిర్మాణంకోసం రూ. 1267 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళికేతర ఆదాయం మిగులు ఉండగా, విభజన తరువాత ప్రణాళికేతర వ్యయంలో లోటు ఏర్పడింది. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా రాష్ట్రానికి వచ్చే కేటాయింపులు, 2015-16వ కేంద్ర బడ్జెట్‌లో వచ్చే నిధులతో కలుపుకొన్నా రెవిన్యూ లోటు తప్పడం లేదు. పన్నుల ద్వారా ఇతరత్రా వనరుల ద్వారా వచ్చే ఆదాయం జీతభత్యాలకు, పెన్షన్లకు, ఇతర ఖర్చులకు సైతం ఎక్కడికక్కడే సరిపోనున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆశించిన మేర కేటాయింపులు లేనందున గత ఏడాది బడ్జెట్ కంటే ఎక్కువ అంచనాలతో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇది వాస్తవికమైనా, ఆచరణాత్మకమైన బడ్జెట్‌గా విత్తమంత్రి అభివర్ణించారు. గత ఏడాది రూ. 1,11,823 కోట్ల బడ్జెట్ కాగా ఈ ఏడాది రూ. 1,13,048 బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, ఇది 1.1 శాతం మేర పెరుగుదలను సూచిస్తోంది. గత ఏడాది ప్రణాళిక బడ్జెట్ రూ. 26,672 కోట్లు, ఈ ఏడాది రూ. 34,142 కోట్లు అనగా 29.02 శాతం పెరుగుదల నమోదు చేసుకుంది.

ప్రణాళికేతర వ్యయాన్నిరూ. 85,151 కోట్ల నుంచి రూ. 78,626కు, ప్రణాళికేతర రెవిన్యూవ్యయాన్ని రూ. 78,976 నుంచి రూ. 73,223 కోట్లకు తగ్గించారు. తమిళనాడు ప్రభుత్వం తరహాలో ఎక్సైజ్ విధానం ద్వారా ఆదాయం పెంపుదలపై ఈసారి ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ రూపకర్తలు దృష్టిసారించారు. రాష్ట్రంలోని దారిద్ర్యాన్ని నిర్మూలించి, ఆర్థిక, సామాజిక అసమానతలను పోగొట్టేందుకు విజన్- 2029ను బడ్జెట్‌లో ప్రతిపాదించారు. 2050 నాటికి పెట్టుబడులకు ప్రపంచంలోనే ఏకైక అనువైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తయారు చేయాలని లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ప్రగతిప్రేరక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించేందుకు వీలుగా ఏడు మిషన్లు, ఐదు ప్రచార ఉద్యమాలను, ఐదు గ్రిడ్లను ప్రారంభించ బోతున్నట్లు 2015-16 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్ ప్రసంగంలో విత్తమంత్రి ప్రకటించారు. రైతుల సమగ్రాభివృద్ధికి రైతు సాధికార సంస్థను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో వివిధ రాష్ట్రాలతో పోటీపడేట్లు చేసేందుకు

**గుజ్జుల స్వాతి,** ఫ్రీలాన్సర్

ఆర్థికాభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయనున్నారు. కళ, పర్యాటక, సాంస్కృతిక రంగాలకు పెద్ద పీట వేశారు. కూచిపూడి నాట్య కళా ప్రాభవాన్ని దశదిశలా వ్యాప్తి చేయడానికి వీలుగా ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నట్టు కూడా ఈ బడ్జెట్‌లోనే పేర్కొన్నారు. కృష్ణా జిల్లా కూచిపూడి గ్రామంలో కూచిపూడి నాట్యా రామం పేర ఒక నూతన అకాడమీని ప్రారంభిస్తున్నట్టు ఆర్థికమంత్రి తమ బడ్జెట్ ప్రతిపాదనలలో వెల్లడించారు.

వీటితోపాటు మరో మూడు అకాడమీలను పునరుద్ధరించడానికి కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కంకణం పేర్కొన్నారు. సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీలను పునరుద్ధరించాలని ప్రయత్నం చేయనున్నారు. కాకినాడలో టాగూర్ పేర ఒక సాంస్కృతిక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయబోతున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు నూతనంగా శిల్పారామాలను మంజూరు చేశారు. జిల్లాలలో పర్యాటక, సాంస్కృతిక ఉత్సవాలను కూడా నిర్వహించడానికి వార్షిక ప్రణాళిలో నిధులు, విధులు సిద్ధం చేశారు.

**ఏయే రంగాలకు ఎంతెంత నిధుల కేటాయింపు!**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ రూ. 1,13,048 కోట్లు కాగా అందులో ప్రణాళికేతర వ్యయం రూ. 78,626 కోట్లు, ప్రణాళికా వ్యయం రూ. 34,412 కోట్లుగా విభజించారు. అందులో రెవెన్యూ లోటు రూ. 7,300 కోట్లుగా ఉంటుందని తేల్చారు. ఇక ఆర్థిక లోటు రూ. 17,584 కోట్లుగానూ ఉండబోతుందని విత్తమంత్రి గణాంక సహితంగా తేల్చారు. అభివృద్ధిలో 2001లో 10వ స్థానం నుంచి 2008లో 15వ స్థానానికి దిగాజారినట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న రెవెన్యూ లోటు భవిష్యత్‌లో మరింత పడబోతుందని, అయినా ప్రజలపై ఎలాంటి భారం మోపని విధంగా పరిపాలన చేయడానికి సంకల్పించినట్లు విత్తమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలు, బడుగు, బలహీన వర్గాలు, వృద్దులు, వికలాంగులు, మహిళా సంక్షేమానికి మాత్రం పెద్ద పీట వేశారు. సాంఘిక సంక్షేమానికి రూ. 2,123 కోట్లు, గిరిజన సంక్షేమానికి రూ. 993 కోట్లు, వెనుకబడిన తరగతులకు రూ. 3,231 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి రూ. 379 కోట్లు, స్త్రీ శిశు సంక్షేమానికి రూ. 1080 కోట్లు, వికలాంగులకు రూ. 45 కోట్లు, పోలీసు సంక్షేమానికి రూ. 40 కోట్లు, బడుగు జీవుల కోసం గృహ నిర్మాణ రంగానికి రూ. 897 కోట్లు, వెనుకబడిన చేనేత రంగానికి రూ. 46 కోట్లు కేటాయింపులు జరిపారు. కష్టాలు, బరువు, బాధ్యతలు ఎన్ని ఉన్నా... ప్రజల సంక్షేమమే తొలి ప్రాధాన్యతగా నిధులు కేటాయింపు జరిగినట్లుగా తెలుస్తోంది.

రవాణా రంగానికి రూ. 122 కోట్లు, విపత్తుల నివారణకు రూ. 488 కోట్లు, అటవీ శాఖకు రూ. 284 కోట్లు, తాగునీటికి రూ. 5,258 కోట్లు, వైద్య ఆరోగ్య రంగానికి రూ. 5728 కోట్లు, విద్యా రంగానికి రూ. 14,962 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ. 8,212 కోట్లు, ఇంటర్ ఉన్నత విద్యకు రూ. 3,049 కోట్లు, గ్రామీణ నీటి సరఫరాకు రూ. 881 కోట్లు, విద్యుత్ శాఖకు రూ. 4,062 కోట్లు, మౌలిక సదుపాయాలకు రూ. 195 కోట్లు, పర్యాటక రంగానికి రూ. 339 కోట్లు, నైపుణ్యాల అభివృద్ధికి రూ. 360 కోట్లు, గనులు, భూగర్భ శాఖకు రూ. 27 కోట్లు, కార్మిక శాఖకు రూ. 281 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు రూ. 3296 కోట్లు, ఐటీ శాఖ అభివృద్ధికి రూ. 370 కోట్లు, పరిశ్రమల అభివృద్ధికి రూ. 637 కోట్లు, రోడ్లు, భవనాల కోసం రూ. 2690 కోట్లు , ఇంధన శాఖకు రూ. 4360 కోట్లు, హోం శాఖకు రూ. 4062 కోట్లు, దేవాదాయ శాఖకు రూ. 200 కోట్లు, కొత్త రాజధానికి రూ. 3,168 కోట్లు, రెవెన్యూ శాఖకు రూ. 1,429 కోట్లు, సాగునీటి రంగానికి రూ. 5,258 కోట్లు, ఎస్సీల అభివృద్ధికి రూ. 5,878 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఇక కొత్త ఆయకట్టు కోసం నిర్మాణంలో 92 పథకాలు ప్రారంభించడానికి విత్తమంత్రి ప్రతిపాదనలు సమర్పించారు.

షెడ్యూల్ కులాల సాధికారత కోసం, గిరిజన స్కూల్స్‌లో మెరుగైన ఫలితాల సాధన కోసం సంక్షేమ వసతి గృహాలను గురుకుల పాఠశాలలుగా మార్చనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి ఎన్టీఆర్ విద్యోన్నతి పథకాన్ని ప్రారంభిచనున్నారు. కాపుల సంక్షేమం కోసం రూ. 100 కోట్లు, బ్రాహ్మణుల సంక్షేమం కోసం రూ. 35 కోట్లు, గర్భిణీ, బాలింతల కోసం అన్న హస్తం ప్రారంభిస్తూ ఈ పథకానికి రూ. 104 కోట్లు, అప్కోకు పావలా వడ్డీ పథకం కింద రూ. 3.08 కోట్లు కేటాయింపులు జరిపారు. 2015-16సం.లో 2.7 లక్షల కొత్త ఇళ్ళు నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

**పెరుగుతున్న ద్రవ్యలోటు... ఆదాయానికి నిచ్చెన!**

సరికొత్త రాజధాని నిర్మాణంతో దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి చేయాలంటే త్యాగాలూ అవసరమవుతాయి. ప్రభుత్వంపైనా, ప్రజలపైనా భారం పడక తప్పదు. భవిష్యత్ కోసం పదమూడు జిల్లాల ఆంధ్రప్రదేశ్ సరికొత్త అడుగులు వేయాల్సి ఉంటుంది. ఇదే విషయాన్ని విత్తమంత్రి గణాంకాలు, ప్రతిపాదనల రూపంలో చెప్పారు. ఇప్పుడు ఉన్న పన్ను వసూళ్లకు తోడు అదనంగా మరో ఏడువేల కోట్లరూపాయల ఆదాయాన్ని సమకూర్చు కోవడానికి అన్ని విభాగాల్లో యూజర్ చార్జీలను వడ్డించాలని విత్తమంత్రి సంకల్పించారు. ఎందుకంటే 2015-16 ఆర్థిక సంవత్సరంలో రూ. 7,300 కోట్ల రెవెన్యూ లోటు ఉండడంతో దాన్ని పూడ్చుకోవడానికి ఆర్థికపరమైన చర్యలు అవసరమని భావించారు. భారీగా ప్రణాళికా వ్యయం కూడా తగ్గిపోయింది. వ్యాట్ ద్వారా రూ. 4 వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. ద్రవ్యలోటు రూ. 17,584 కోట్లుగా అంచనా వేశారు. చేసిన అప్పులను ఆస్తుల కల్పనకు కాకుండా రెవెన్యూ వ్యయానికే వెచ్చించనున్నారు. ప్రణాళిక, ప్రణాళికేతర మొత్తం రెవెన్యూ వ్యయం ఏకంగా రూ. 97,224 కోట్లుగా పేర్కొన్నారు. రానున్న ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్‌లో ప్రణాళికా వ్యయం కన్నా ప్రణాళికేతర వ్యయాన్ని భారీగా పెంచారు. ప్రణాళికా వ్యయాన్ని రూ. 34,412 కోట్లకే పరిమితం చేయడం వల్ల ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికల కేటాయింపుల పరిమాణం తగ్గిపోయింది. ప్రస్తుత బడ్జెట్‌లో యూజర్ చార్జీల ద్వారా రూ. 500 కోట్లు ఆదాయం అంచనా వేశారు. వ్యాట్ రూపంలోనే అదనంగా రూ. 4 వేల కోట్లకు పైగా రాబడి వస్తుందని అంచనా వేశారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల ద్వారా అదనంగా రూ. వెయ్యి కోట్ల ఆదాయం ఆశిస్తున్నారు.

పన్నుల రూపంలో కాకుండా ఇతరత్రా ప్రభుత్వానికి సమకూరే

ఆదాయం రూ.5,341 కోట్లు ఉండవచ్చని అంచనా వేశారు. ఇందులో గనుల రంగం ద్వారా రూ.1,359 కోట్లు, ఎర్ర చందనం విక్రయం, ఇతర అటవీ ఉత్పత్తుల ద్వారా రూ.1,072 కోట్లు వస్తాయని ప్రభుత్వం పేర్కొంది. రూ.17,500 కోట్ల మేర అప్పులు చేయనున్నట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించగా... ఆస్తుల కల్పనకు మాత్రం కేవలం రూ.9,818 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వివరించింది. ఈ ఆస్తుల కల్పన వ్యయంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కన్నా వచ్చే ఆర్థిక సంవత్సరం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ఆస్తుల కల్పన వ్యయంలో కేటాయింపులను భారీగా తగ్గించేశారు. కేంద్ర, రాష్ట్ర పన్నుల ద్వారా రూ.67,061 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర పన్నుల ద్వారా రూ.55,313 కోట్ల రాబడి వచ్చింది.

ఆర్థిక రంగం విశ్లేషకులు తాజా ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌పై స్థూలంగా వ్యాఖ్యానిస్తూ.. ఇంత భారీ లోటును పూడ్చుకోవాలంటే అది కేంద్రప్రభుత్వం నుంచి అందే సహాయం కానీ లేదంటే ప్రజలపై కొత్తగా పన్నుల వడ్డింపు ద్వారా కానీ సాధ్యం అవుతుందని వ్యాఖ్యానించారు. అయితే దీనికి భిన్నంగా ఏపీ విత్తమంత్రి ఇటు ప్రజలపై భారం మోపకుండా, అచ్చంగా కేంద్రప్రభుత్వ సహాయ, సహకారాలపైనే ఆధారపడకుండా స్వయం చోదిత నిధుల వేటకు ఉపక్రమించారు. దీనికి కోసం ప్రస్తుతం ఉన్న వనరులను మరింత ప్రభావవంతంగా ఉపయోగించుకోవడానికి సంకల్పించారు. తమిళనాడు తరహాలో మద్యం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా నిర్వహిస్తే వేల కోట్ల రాబడి వస్తుందని అంచనా వేస్తోంది. దీని కోసం ఎక్సైజ్ విధానాన్ని సమూలంగా మార్చాలని విత్తమంత్రి సూచించారు. దీనికి తోడు పారిశ్రామిక వృద్ధి ద్వారా 9 నుంచి 20 శాతం వృద్ధి సాధించవచ్చని అంచనా వేస్తున్నారు. ఆహార తయారీ పరిశ్రమ, మారిటైమ్ బోర్డు, ఓడరేవుల నిర్మాణం, జాతీయ రహదారులను అభివృద్ధి చేయడం, ఏకగవాక్ష విధానంలో పరిశ్రమలకు 21 రోజుల్లోనే అనుమతులు ఇవ్వడం వంటి చర్యల ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవచ్చని ప్రతిపాదిస్తోంది. రాష్ట్రంలో మొత్తంగా 44 ప్రభుత్వ రంగ సంస్థలున్నాయి. వీటి వార్షిక స్థూలోత్పత్తి రూ.79,700.21 కోట్లుగా ఉంది. అక్రమ మైనింగ్, అక్రమ ఇసుక తరలింపు వంటి ప్రకృతి వనరులను ప్రయివేటు వ్యక్తులు దుర్వినియోగం చేయకుండా చర్యలు తీసుకుంటే ఆదాయం ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతుందని పేర్కొంది. శేషాచలం అడవుల్లో లభించే అరుదైన ఎర్రచందనాన్ని కాపాడుకుంటూ.. అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించడం ద్వారా కూడా రాష్ట్ర ఖజానాకి పడ్డలోటునుకొంతపూడ్చడం సాధ్యమవుతుందని విత్తమంత్రి ఆశాభావం.

**విద్యుత్తే ఆధారం!** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికున్న అపార వనరుల్లో విద్యుత్ లభ్యత కూడా ఒకటి. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 16.717.33 మెగావాట్లుగా ఉంటే అవశేష ఆంధ్రప్రదేశ్‌లో అది 10,628.22 మెగావాట్లుగా ఉంది. పవన విద్యుత్, సౌర విద్యుత్, జల విద్యుత్, థర్మల్‌పవర్ జనరేషన్‌తో కొత్తగా పరిశ్రమలు స్థాపించేవారికి ఎలాంటి అవరోధాలు లేని పవర్ సప్లై ఏపీకి అదనపు సౌకర్యంగా ఉండడంతో ఈ ప్రాంతంలో పరిశ్రమల వృద్ధి ఇబ్బడి ముబ్బడిగా ఉంటుందని భావిస్తున్నారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ వ్యవస్థలు, సంస్థలు, రాష్ట్రాలతో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాల వల్ల కూడా నిరాటంకమైన విద్యుత్ లభ్యత ఉంటుందని తేలింది. ప్రాకృతిక వనరులు, మానవ వనరులను జమిలిగా వాడుకుంటూ పురోగమిస్తే... ఆదాయలోటును సమీపంగా కాకున్నా.. సుదీర్ఘ కాలంలో అధిగమించడమే కాకుండా దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవిస్తుందని ఆర్థికమంత్రి అభిలాషించారు.

**విద్యారంగానికి ప్రాధాన్యత!** : విద్యారంగానికి బడ్జెట్‌లో 13.25 శాతాన్ని కేటాయించారు. 2014-15 ఆర్థిక సంవత్సరంలో విద్యా రంగానికి చేసిన కేటాయింపుల కన్నా 2 శాతం నిధులు ఎక్కువే కేటాయించారు. అంటే రూ.3,288 కోట్లు కేటాయించడం జరిగింది. అయితే సంప్రదాయ విశ్వ విద్యాలయాలు, సాంకేతిక విశ్వవిద్యాలయాలకు నిధులు కొద్దిపాటి మొత్తంలో తగ్గాయి. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు రూ.2,645 కోట్లు ప్రతిపాదించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి అనుగుణంగా వ్యాట్ ఆదాయం వచ్చినట్లు సవరించిన అంచనాల్లో పేర్కొన్నారు. ఎక్సైజ్ ద్వారా నిర్దేశించుకున్న లక్ష్యం కన్నా రూ.200 కోట్ల రూపాయలు, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ల ద్వారా లక్ష్యం కన్నా ఏకంగా రూ.440 కోట్లు, రవాణా రంగం ద్వారా రూ.435 కోట్లు అదనంగా వచ్చినట్లు సవరించిన అంచనాల్లో పేర్కొన్నారు.

**అన్ని వర్గాలకు ప్రాధాన్యత!** : అర్చకులకు జీతాలు ఇవ్వాలని గతంలో చేసిన ప్రకటనకు కట్టుబడిన ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో వారికి నెలకు అయిదు వేల వేతనాన్ని ప్రకటించింది. దీని కోసం దేవాదయశాఖలోని మిగులు నిధుల నుంచి రూ.100 కోట్లు కేటాయించింది. దీంతో పాటు బ్రాహ్మణ కార్పొరేషన్‌కి ప్రభుత్వ పచ్చజెండా ఊపింది. దీని కోసం 2015-16 సాధారణ బడ్జెట్‌లో రూ.35 కోట్ల కేటాయించగా, ఆలయాలలో ధూపదీపనైవేద్య నిర్వహణకు ఒక్కొక్క గుడికి నెలకు రెండు వేల అయిదు వందల రూపాయలు ఇవ్వనుంది. ఇక ఈసారి వస్తున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు ఏకంగా రెండు వందల కోట్లు కేటాయింపులు జరిపింది. కాపుల సంక్షేమానికి తొలిసారి భారీగా రూ.100 కోట్ల నిధులను కేటాయించిన విత్తమంత్రి మైనార్టీల సంక్షేమానికి రూ.379 కోట్లు కేటాయించారు. వీరికి దుకాన్, మకాన్ కింద గరిష్టంగా యాభై శాతం అంటే ఒక లక్ష రూపాయల వరకు సబ్సిడీ ప్రకటించారు. షాదీఖానా, రోష్నీ పథకాలను ప్రకటించారు. ఇక కుల వృత్తులను ప్రోత్సహించడానికి సహకార సమాఖ్యల ఏర్పాటు తలపెట్టిన ఆర్థికమంత్రి ఆదరణ పథకం కింద చేతివృత్తుల వారికి ఉపకరణాలు అందివ్వనున్నారు. సమర్థవంతమైన, సమగ్రమైన బీసీ ఉప ప్రణాళిక రూప కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు.

**గ్రీన్ ఎకనమిక్స్** : మహాకవి బెర్నార్డ్ అన్న మాటలను ఆర్థికమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. అతి హేయమైన, అతి దుర్మార్గమైనది పేదరికమని, దాన్ని నిర్మూలించడమే పాలకుల లక్ష్యం కావాలన్న మహనీయుని ఉద్బోధను సాకారం చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని విత్తమంత్రి ఉద్ఘాటన ఎంత మేరకు సాకారం అవుతోందో కాలగమనంలో తేలనుండగా... రాష్ట్ర బడ్జెట్ ప్రతులను విత్తమంత్రి జూట్ బ్యాగ్‌లో తీసుకొని రావడం వెనుక ఓ ప్రబోధం ఉంది. పర్యావరణకు హాని కలిగించని గ్రీన్ ఎకనమిక్స్‌కి రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తున్నది. ■

# గనులు, పర్యావరణ వికేంద్రీకరణలో స్థూల ఆర్థిక విధాన పునరుద్ధరణ : బడ్జెట్ 2015-16 దృక్కోణం

కేంద్ర బడ్జెట్ 2015-16 నేపథ్యం సంక్లిష్టకరమైనది. ఒకటి గడచిన 30 సంవత్సరాలలో సంపూర్ణ ప్రజాతీర్పు (మెజారిటీ) కలిగిన ప్రభుత్వం ప్రవేశపెట్టినది రెండు ఈ బడ్జెట్ 14వ ఆర్థిక సంఘానికి ప్రతిరూపం. మూడు పర్యావరణ వికేంద్రీకకరణకై స్పష్టమైన ప్రయత్నాలు చేయబడ్డాయి. అంతేగాక మొదటిసారిగా పర్యావరణానికి (అడవుల అభివృద్ధి)కి పెద్దపీట వేయడం జరిగింది. ఈ వ్యాసంలో 14వ ఆర్థిక సంఘం, మైనింగ్ పర్యావరణానికి ఇచ్చిన ప్రాధాన్యతలను 2015-16 బడ్జెట్ ప్రాతిపదికగా విశ్లేషించబడం జరుగుతుంది.



### 1. మైనింగ్‌సెక్టార్ (గనుల విభాగం)లో పునరుజ్జీవనం

కేంద్ర ఆర్థికమంత్రి తమ ప్రసంగంలో, బొగ్గు గనుల వేలం అనేది మోదీ ప్రభుత్వం, తొమ్మిది నెలల్లో సాధించిన మూడు ప్రధాన అంశాలలో ఒకటి అని పేర్కొన్నారు. ఈ గనుల లీజు వలన వచ్చే ప్రతిఫలం ఇంతవరకు ఆయా రాష్ట్రాలకే చెందేదని, ఇకపై పారదర్శక వేలం వలన బొగ్గు నిల్వలున్న రాష్ట్రాలు కొన్ని లక్షలకోట్లు రూపాయలు లబ్దిపొందుతాయన్నారు. భారతమైనింగ్‌లో లీజు విధానం ఒకింత క్లిష్టమైనది. ఎందుకంటే లీజు రేట్లు సవరించడం మైనింగ్ సెక్టార్‌లోని పోటీ తత్వం మీద ప్రభావం చూపెడుతుంది.

ఖనిజాల ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. అయితే స్థూలజాతీయోత్పత్తిలో మాత్రం గనుల రంగం పాత్ర క్రమంగా తగ్గుతూ వస్తుంది. (1992-93 సంవత్సరంలో 3.4శాతం ఉండగా 2013-14 సంవత్సరంలో 1.9శాతానికి పడిపోయింది) ప్రపంచంలో అత్యధికంగా బొగ్గు నిల్వలున్న తొలి ఐదు దేశాలలో మన దేశం ఒకటి. అయినప్పటికీ బొగ్గును దిగుమతి చేసుకోవడంలో ప్రపంచంలోని అన్ని దేశాలకంటే మనమే ముందు ఉన్నాం. 2015 సంవత్సరంలోని బొగ్గు విధానానికి ఇదే ప్రధాన కారణంకావచ్చు. స్థూల ఆర్థిక వ్యవస్థపై మైనింగ్ విధానం ప్రభావం అనే అంశం అరుదుగా పరిశోధించబడుతుంది. మైనింగ్ సంస్థలు, వాటి మధ్య పోటీ విధానాలు వంటి అంశాలపై నిరంతర పరిశోధన జరగడం లేదు. చక్రవర్తి (2014) లాంటి వారు మాత్రం కొన్ని పరిశోధన పత్రాలు వెలువరించారు. వాటి ప్రకారం ఇప్పుడున్న మైనింగ్

**లేఖా చక్రవర్తి,** అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్.ఐ.పి.ఎఫ్.పి., న్యూఢిల్లీ. Email: lekhachakraborty@gmail.com
**సాహిల్ రావ్‌గోత్రా,** రీసెర్చ్ అసోసియేట్, ఎన్.ఐ.పి.ఎఫ్.పి.,న్యూఢిల్లీ.

విధానం ,మైనింగ్ సంస్థల మధ్య పోటీపై దుష్ప్రభావం చూపెడుతుంది. మైనింగ్ సంస్థల సంస్థాగత లోపాలే అనారోగ్యపోటీకి కారణాలన్న అపోహను ఆ పరిశోధన పత్రాలు తొలగించాయి. దేశ ఆర్థిక విధానం – పన్నులు, లీజు విధానం వంటివి – మైనింగ్ సెఆక్టర్‌లో పోటీని ప్రభావితం చేస్తాయని నిరూపించాయి. ఆయా సంస్థల పోటీతత్వం దివాలాతీస్తే, దాని ఫలితంగా దేశ రెవిన్యూ వృద్ధి దెబ్బతింటుంది.

**1. ఎం.ఎం.డి.ఆర్. ఆర్డినెన్స్ 2015**

దేశంలో స్థబ్దంగా ఉంటున్న మైనింగ్ సెక్టార్ ప్రగతిపథంలో పయనించడానికి తోడ్పడడానికి వీలుగా గనులు ఖనిజాల (అభివృద్ధి క్రమబద్ధీకరణ) సవరణ ఆర్డినెన్స్ 2015 (ఎంఎండిఆర్) తేబడిందని 2015–16 ఆర్థిక సర్వే పేర్కొంది. గనుల వేలం, కేటాయింపులలోని పారదర్శకత మూలంగా రాష్ట్రాలకు ఇతోధిక ఆదాయం చూకూరుతుంది. (భారత ప్రభుత్వ ఆర్థిక సర్వే పేజి –9, బాక్సు 1.2 చూడండి)

జిల్లా స్థాయిలో జిల్లా మినలర్ ఫౌండేషన్‌ను ఏర్పరచాలని ఎంఎండిఆర్ ఆర్డినెన్స్ 2015 సూచిస్తుంది. ఈ డిఎంఎఫ్ ఆయా జిల్లాల్లోని మైనింగ్ సంస్థలు నిధులు సమకూరుస్తారు. ఈ మొత్తం కేంద్రానికి చెల్లించే లీజు మొత్తంలో మూడో వంతు ఉండాలి. జాతీయ స్థాయిలో 'నేషల్‌మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్టు (ఎన్ఎంఇటి) ఏర్పాటు చేయాలని దీనికి లీజు / లెవీ లో 2శాతం బదలాయించాలని కూడా సూచించింది. ఫళితంగా వేలం పద్ధతిని లీజు కేటాయింపులు, ఆరోగ్యకరమైన పోటీ ఏర్పడతాయి.

**2. బొగ్గు సెస్సును బొగ్గు పన్నుగా మార్చడం**


కార్బన్ పన్ను అనేది, ఆయా ఇంధనాలు (ప్రధానంగా బొగ్గు, చమురు సహజవాయువు) మండేటపుడు వెలువడే కార్బన్ డయాక్సైడ్ పైవిధించే పన్ను అవి 2015–16 ఆర్థిక సర్వే పేర్కొంది. బొగ్గుకు టన్నుకింత అనీ, చమురుకు అయితే బ్యారెల్‌కి ఫలానా మొత్తం అనీ, గ్యాస్‌కయితే మిలియన్ ఘనపు అడుగులకు ఇంత అనీ ఈ పన్నును వర్తింపచేయాలి. ఇది ఆయా ఇంధనాలు విడుదల చేసే బొగ్గు వ్యర్థాలకు బదలాయించాలి. పర్యావరణానికి హానికలిగించే ఈ వ్యర్థాలను తొలగించడానికి ఈ మొత్తం వినియోగించాలి.

భారతదేశంలో కార్బన్ టాక్స్‌ను 2010–11లలో ప్రవేశపెట్టారు. ఇది దిగుమతి చేసుకున్న బొగ్గు, దేశీయంగా ఉత్పత్తి అయ్యే బొగ్గు, లిగ్నైటు, వగైరాలపై విధించబడి, పర్యావరణ పరిరక్షణకు వినియోగించాలి. కాలుష్యకారకులే నివారించడానికి బాధ్యులు అని విధానం ఇక్కడ వర్తిస్తుంది.

టేబుల్ : ఎనర్జీసెస్సు ద్వారా పన్ను రూపంలో ఆదాయం :

| Year | Rate (Rs. per metric tonne) | Revenue (Rs. crores) |
|---|---|---|
| 2010-11 | 50 | 1066.46 |
| 2011-12 | 50 | 2579.55 |
| 2012-13 | 50 | 3053.19 |
| 2013-14 | 50 | 3471.98 |
| 2014-15 | 100 | 6217.63 |
| 2015-16 | 200 | 13118.04 |

**కార్బన్ ట్యాక్స్**




**3. బొగ్గు, ముడి ఇనుముల దిగుమతి విధానం**

మనదేశంలో బొగ్గు నిల్వలు పుష్కలంగా (ప్రపంచంలో మూడో స్థానం) ఉన్నప్పటికీ దేశీయ అవసరాలకు దిగుమతుల మీద ఆధారపడవలసి వస్తోంది. ప్రపంచంలో అత్యధికంగా బొగ్గును దిగుమతి చేసుకుంటున్నది మనమే అన్నది హాస్యాస్పదమైన వాస్తవం. 2014–15 బడ్జెట్‌లో కోకింగ్ కోల్, మెటర్జికల్ కోల్‌లపై కష్టమ్స్ సుంకాన్ని సున్నా నుంచి 2.5శాతానికి పెంచారు. 2015–16లో (మెటర్జికల్ బొగ్గుమీద) దీనిని 2.5శాతం నుంచి ఐదు శాతానికి పెంచారు. దేశీయంగా, విద్యుత్తు తదితర బొగ్గు సంబంధిత పరిశ్రమల ఉత్పత్తుల ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. దేశీయంగా అందుబాటులో ఉన్న బొగ్గు సరిపడకపోవడంఓ 35 మిలియన్ టన్నుల కోకింగ్ కోల్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఇదే కస్టమ్స్ సుంకం ఆసియా దేశాల నుంచి దిగుమతి చేసుకునే సదరు ఉత్పత్తులపై ఉండదు.

**భారతదేశంలోని మైనింగ్ రాయల్టీ (పారితోషికం) ప్రపంచంలోనే అత్యధికం :**

భారతదేశంలో మైనింగ్ లీజు విధానం అస్థిరం. ఇక్కడి

రాయల్టీ పారితోషికపు రేటు ప్రపంచంలోనే అత్యధికం. దీనిని పునఃపరిశీలించవలసిన అవసరం ఉంది. ప్రస్తుతం విధించబడుతున్న రేట్లు తార్కికంగా లేవు. ప్రతి మూడు సంవత్సరాలకూ ఇవి పెరుగుతూ ఉంటాయి. ప్రణాళికా సంఘం (హోదాకమిటి) సిఫార్సుల ప్రకారం వీటిని, పారదర్శకంగా ఉంచుతూ, పశ్చిమ ఆస్ట్రేలియా వంటి దేశాలతో పోటీగా ఉండేటట్లు సవరించాలి. కాని ఆ దిశగా ఏ చర్యలూ ఇంతవరకూ లేవు.

కఠినతరమైన లీజు పారితోషిక విధానం, భూమి, పర్యావరణాలను మౌలిక వనరుల రంగాలను ప్రభావింపచేస్తుంది. మైనింగ్ విధానాన్ని సంస్కరించే ఎంఎంహెచ్‌డిఆర్ ఆర్డినెన్స్ 2015, ఆర్థిక ప్రగతికి దోహదపడుతుంది.

**లోహసంబంధిత గనుల విధానం**

2012 సంవత్సరం నుంచి లోహ సంబంధిత గనుల పారితోషిక విధానంలో మార్పు వస్తూంది. 2012 కంటే ముందు టన్నుల ప్రకారం పారితోషికం ఉండేది. ఇటీవల అది 15శాతానికి పెంచారు.

**లోహేతర రాయల్టీ (పారితోషికం)**

ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న మొత్తంపై పన్ను లేదా లీజు లేదా పారితోషికం ఉంటుంది. ఈ విధానం మినరల్ కన్సర్వేషన్ & డెవలప్‌మెంట్ రూల్స్ 1988కు లోబడి ఉంటుంది. లేదా అండన్ మెటల్ ఎక్ఛేంజి రేట్లకు సరిపోలి ఉంటుంది.

జింక్‌కు ఎల్ఎంఇలో 6.6శాతం, పికి 5శాతం ఉంది. 2009 ఆగస్టు 13 నుంచి భారత ప్రభుత్వం, ముడిలోహానికి , లోహానికి వేర్వేరు రేట్లును ప్రవేశపెట్టింది. మిగిలిన పద్ధతి యాథాతథంగా ఉంటుంది.

ప్రపంచవ్యాప్తంగా ఈ గనుల లీజు పారితోషికం మోయలేని భారంగా మారుతోంది. అందుకే మొత్తం ఉత్పత్తి మీద కాకుండా నికర లేదా గాఢలోహపు మొత్తంపై దీనిని వసూలు చేయడాన్ని పలు దేశాలు ఆచరిస్తున్నాయి. మన ప్రభుత్వం కూడా ఈ లెవీని (నాన్ ఫెర్రస్, నాన్ అటమిక్ ఖనిజాలపై) నికర ఉత్పత్తిపై విధించడం ప్రారంభించింది. అయితే ముడిఖనిజం మీద పారితోషియం అలాగే ఉంది. ఫలితంగా ద్వంద్వ లీజు విధానం అమలులోకి వచ్చింది.

**ఆర్థిక సంఘం పన్నువిధానంలో అటవీ సంరక్షణ**

సుస్థిరమైన ఆర్థిక ప్రగతికి పర్యావరణ సమతుల్యత వాతావరణ మార్పుల మధ్య తీవ్రత తగ్గింపు వంటివి అవసరం అని ఆర్థిక సంఘం నొక్కి చెప్పింది. 3వ ఆర్థిక సంఘం కూడా ఇదేవిషయాన్ని స్పష్టం చేసినప్పటికీ ప్రత్యేక దిశానిర్దేశాలు చేయలేదు. ఆయా రాష్ట్రాలలో అటవీ సంరక్షణకు రూ. 5వేల కోట్లు కేటాయించింది.

మన దేశంలో మొదటిసారిగా ఆర్థిక విధానంలో పర్యావరణం అంతర్భాగంగా ప్రాతినిథ్యం వహించింది. 14వ ఆర్థిక సంఘం తన ప్రాధాన్యతలను ఈ క్రమంలో పేర్కొంది. (1) జనాభా (1971) ప్రాధాన్యత 17.5శాతం (2) జనాభా (2011) ప్రాధాన్యత 10శాతం (3) ప్రదేశం ప్రాధాన్యత 15శాతం (4) ఆర్థిక సామర్థ్య ప్రాధాన్యత : 50శాతం. (5) అటవీ విస్తరణ ప్రాధాన్యత 7.5శాతం "గాఢ సాంద్రత" మధ్య తరగతి సాంద్రత అనే రెండు విధాల అడవులను 14వ ఆర్థిక సంఘం తొలిసారిగా పేర్కొంది. ఇది పర్యావరణ వికేంద్రీకరణకు రాచబాటగా చెప్పవచ్చు.

**ముగింపు**

14వ ఆర్థిక సంఘ సిఫార్సులు 2015-16 కేంద్రబడ్జెట్‌కు చాయమాత్రం. ఇందులో భాగంగా 42శాతం పన్నుల వాటాను కేంద్రం ఆయా రాష్ట్రాలకు కేటాయిస్తుంది. దీనిలో అటవీ సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చింది. అయితే గనుల లీజు విధాన కఠినతరంగా ఉంది. ఇది ప్రపంచంలో ఏ దేశంలోకంటే ఎక్కువ. మైనింగ్ సెక్టార్ ప్రాతినిథ్యం మన దేశంలో అతి స్వల్పం, క్రమంగా అది తగ్గుతూ వస్తుంది. దీర్ఘకాలంలో అది ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. భారతదేశం ప్రపంచంలో అత్యధికంగా బొగ్గునిల్వలున్న దేశం అయినప్పటికీ ప్రపంచంలో బొగ్గు దిగుమతి చేసుకొనే దేశాలలో మనం అగ్రస్థానంలో ఉన్నాం. ప్రకృతి వనరుల్ని వేలం వేసుకోవాలా అనేది ఇంకా చర్చనీయాంశమే. మైనింగ్ పారితోషికం పన్ను విధానం పునస్సమీక్షించుకోవాల్సి ఉంది. ■


**యోజన**

ఏప్రిల్ 2015 సంచిక **"తయారీరంగం"** అనే అంశంతో వెలువడుతుంది.

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక అందకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040-23310162 పై నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాల కోసం yojana_subscribe@yahoo.in, yojana.telugu@nic.in కి మెయిల్ చేయగలరు.

*- సీనియర్ ఎడిటర్*

# చమురు ధరల నిర్ణాయక అంశాలు

చమురు ధరల్లో తాజా వ్యత్యాసాలు 1970 దశకం చివరి, 1980 దశకం తొలినాళ్ల నాటి చారిత్రాత్మక పురోగతిని గుర్తు చేస్తోంది. 2000 సంవత్సరం నుంచి 2010 సంవత్సరం మధ్య కాలంలో పాశ్చాత్య దేశాల్లో చమురు ఉత్పత్తి విపరీతంగా పెరిగిపోవడంతో ధరలు కూడా అదే స్థాయిలో పెరిగాయి. ఇక చవక ధరల నేపథ్యంలో అనేక వనరులు, రంగాల సాంకేతిక సవాళ్లు లేదా వాణిజ్యపరంగా లాభసాటిగా కాకుండా పోయాయి. 1970 దశాబ్దం చివరనాళ్ల నుంచి ఉత్తర సముద్రం, అలస్కా నుంచి తయారైన చమురు మార్కెట్లలోకి బలీయమైన శక్తిగా ప్రవేశించడంతో అంతర్జాతీయంగా ఉన్న డిమాండ్‌ను పరిపూర్తి చేయడం సాధ్యమైంది. దీంతో చమురు ఉత్పాదన పెరిగిపోయింది. దీంతో అప్పటి వరకు నిరంతరంగా పెరుగుతున్న చమురు ధరల ప్రస్థానాన్ని తిరగరాయడం జరిగింది. దీంతో మార్కెట్లో ఏర్పడ్డ ప్రతిష్ఠంభన మిలీనియం చివరి నాటి వరకు కొనసాగింది.

1973లో చమురు ధరలు పెరిగినప్పుడు, మార్కెట్‌ను క్రమబద్ధీకరించడంలో ఆర్గనైజేషన్ ఆఫ్ ది పెట్రోలియం ఎక్స్‌పోర్ట్ కంట్రీస్ (ఒపెక్) క్రియాశీలక పాత్ర పోషించింది. అప్పట్లో ఒపెక్ అదనంగా మిలియన్ల కొద్దీ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉండడంతో.. మార్కెట్లో అవసరం ఏర్పడిన ప్రతిసారి డిమాండ్, సప్లైకి అనుగుణంగా చమురును సరఫరా చేస్తూ పరిస్థితిని సమతులంగా ఉంచేది. అదే 1973లో చమురు ధరలు పెరగడంతో 1980 దశకం తొలినాళ్లకి ఎక్కువో తక్కువగానో ఒపెక్ అదనపు చమురు ఉత్పత్తి సామర్థ్యానికి సమానంగా మొత్తం అంతర్జాతీయ అదనపు చమురు ఉత్పత్తి సామర్థ్యం ఉండేది. ఈ దశలో ఒపెక్ బయట ఉన్న చమురు ఉత్పత్తిదారులైన అమెరికా, కెనడా, రష్యా వంటి దేశాలు ధరలతో సంబంధం లేకుండా తమ వద్ద ఉన్న నిల్వలను మార్కెట్‌లోకి విడుదల చేశాయి.

అయితే అప్పట్లో సమ్మతించిన ఒపెక్ కోటాను అతిక్రమించి చమురు ఉత్పత్తిని పెంచడంలో అమెరికా మిత్రదేశాల ఉద్దేశాలపై ఇప్పటికీ చర్చ కొనసాగుతూనే ఉంది. కోల్డ్ వార్‌లో భాగంగా వాషింగ్టన్ తన మిత్ర దేశాలపై పూర్తిగా ఆర్థిక ప్రయోజనాల కోసమా లేక రాజకీయ వ్యూహాల కోసం అలా వ్యవహరించిందా అన్నది ఇంకా చర్చనీయాంశంగానే ఉంది. అప్పట్లో అంటే 1970 నాళ్లనాటి పరిస్థితులు, సంఘటనల కారణంగా చమురు మార్కెట్ విధి విధానాలకు ఒక నిర్మాణాత్మక రూపం ఇవ్వడంలో సౌదీ అరేబియా పోషించాల్సి వచ్చినపాత్ర ఎలా ఉన్నా... నాటి పరిస్థితులు నేడు వర్తించవా?

అధికాధిక అదనపు చమురు ఉత్పత్తి సౌదీ అరేబియా హస్తాల్లో ఉండగా 1970 చివరి నాటికి చమురు ఎగుమతులు గణనీయంగా తగ్గిపోయాయి. అలా ఆ దేశం ఎగుమతులను తగ్గించడంలో ఉన్న ఒకే ఒక లక్ష్యం అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలను స్థిరంగా ఉంచడమనే వాదన ఉంది. చమురు మార్కెట్‌ను నియంత్రించడానికి అవలంభించాల్సిన విధానాలపై ఒపెక్‌కి, సౌదీ అరేబియాకి మధ్య విభేదాలు ఉన్నాయి. చమురు ఉత్పత్తిని నియంత్రించడం ద్వారా, చమురు కోటాను పెంచడమో తగ్గించడం ద్వారా ధరలపై పట్టు సాధించవచ్చని ఒపెక్ వాదించేది. ఈ దృక్పథాన్ని సౌదీ అరేబియా వ్యతిరేకించేది. చమురు పంపిణీ స్థాయిని నియంత్రించకుండా ఒక ధర వద్ద స్థిరపడాలనేది. మరో మాటలో చెప్పాలంటే, అంతర్జాతీయ

**డా. హిరణ్మయి రాయ్,** యూనివర్సిటీ ఆఫ్ పెట్రోలియం & ఎనర్జీస్టడీస్, డెహరాడూన్
**ప్రొ. అనీల్ కుమార్,** విభాగాధిపతి, పవర్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగం,యూనివర్సిటీ ఆఫ్ పెట్రోలియం & ఎనర్జీస్టడీస్, డెహరాడూన్
**విజయ్ షెకావత్,** ఆస్ట్రేలియన్ హై కమిషన్, న్యూఢిల్లీ

మార్కెట్‌లో ఉన్న ధరలకు అనుగుణంగానే చమురు సరఫరాకి సిద్ధపడేది, దానికి వీలుగానే ధరల ఆధారంగా తన ఉత్పత్తిని నియంత్రించేది. తత్ఫలితంగా 1970 చివరినాళ్లలో 10 మిలియన్ బారెళ్ల ఆయిల్ ఉత్పత్తి 1985 వచ్చేనాటికి కేవలం 3 మిలియన్ బారెళ్ల కన్నా తక్కువకి పడిపోయింది.

ఈ నేపథ్యంలో చమురు ధరల తగ్గుదలలో కొన్ని పరిమితులు ఉంటాయని, తదనుగుణంగా ఉత్పత్తి తగ్గిపోతుందని, విలువైన చమురు క్షేత్రాలు వినియోగ ప్రపంచానికి దూరం అవుతాయని స్పష్టం అవుతోంది. ఇలాంటిది జరిగినప్పుడు, ధరాఘాతం మార్పుకు లోనై చమురు మార్కెట్‌పై ఉన్న ఒత్తిడి తగ్గుతుంది. ఈ కారణంగానే కొంతమంది నిపుణులు ఏమని భావిస్తారంటే, సౌదీ అరేబియా చమురు ధరలను తనకు అనుగుణమైన స్థాయిల్లో ఉంచాలని కోరుకుందని, దీంతో సరఫరా పరిమితమైనా తన మార్కెట్‌కి ఎలా విఘాతం ఏర్పడకుండా, పాశ్చాత్య విద్యుత్ కంపెనీలకు హెచ్చరిక జారీ చేసింది.

ఇక ఇవాళ ఉన్న పరిస్థితి పూర్తిగా విభిన్నమైంది. ఇప్పుడు సౌదీ అరేబియా ఇక ఎంతమాత్రమూ అదనపు ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి లేదు. పైగా అదనపు చమురు ఎగుమతులతో మార్కెట్‌ని ముంచెత్తజాలదు. నిజం చెప్పాలంటే, అనేకమంది నిపుణులు భావిస్తున్నట్లు, సౌదీ అరేబియా దగ్గరగానో లేదా దాదాపుగానో తన అత్యధిక చమురు ఉత్పత్తి స్థాయి చేరుకోవడం 1990 తరువాతి రోజుల్లో అత్యంత ప్రభావంతమైన పరిణామంగా గుర్తించాలి. సరిగ్గా ఇదే సమయంలో ఒపెక్ కూడా ఒకప్పుడు ఉన్న చమురు ఉత్పత్తి బేరసారాల శక్తిని కేవలం తన సభ్య దేశాల కోటాల వివాదాల కారణంగా కొన్ని సంవత్సరాల వ్యవధిలోనే కోల్పోయింది. దీనర్థం ఏంటంటే.. చమురు సరఫరా విషయంలో జోక్యం చేసుకొనే ఒపెక్ సామర్థ్యం తగ్గిపోయిందని తేలిపోయింది. తన సభ్య దేశాల మధ్య కోటాల విషయంలో ఏకాభిప్రాయాన్నో, షరతులు విధించడాన్నో, ఆమోదం పొందడమో దుస్సాధ్యమని ఒపెక్‌కి కూడా తెలిసిపోయింది.

1980 దశకం మధ్యనాళ్ల నుంచి వాస్తవ చమురు ధరల చోదక శక్తికి ఆటంకాన్ని సృష్టించిన స్థూల ఆర్థిక మార్పులే కాకుండా, 2000 తొలి నాళ్లలోని ఆర్థిక ప్రకంపనాలు కూడా గణనీయంగా దోహదపడ్డా, అవి రెండు వేల దశకం మధ్య నుంచి మరింతగా పెరిగిపోయాయి. 2004-2010 మధ్యకాలంలో 65 శాతం వాస్తవ చమురు ధర వృద్ధిలో దాదాపు 44 శాతం క్షీణించడం ద్వారా ఏర్పడ్డ ఆర్థిక సంక్షోభం ఎంత ప్రభావాన్ని చూపించినా, స్థూల ఆర్థిక పర్వంలోని మూడో చమురు సంక్షోభం, స్థూల ద్రవ్య సంక్షోభం 2007-2008లో చమురు ధరలో మార్పుకు కారణమైంది. వాస్తవ చమురు ధరకు.. డిమాండ్ కారణంగా మనం మద్దతిచ్చినా, ఈ వ్యాసంలో చెప్పబడిన ఆర్థిక సంక్షోభాల కన్నా మరింత ఎక్కువ వాటిని అవి కలగచేసిన ప్రభావాలను గుర్తిస్తాం.

2003 నుంచి చమురు ధరల కారణంగా పాశ్చాత్యా ఉత్పత్తిలో అధిక వృద్ధి సాధ్యం కాగా, అవి కూడా ఎక్కువగా సంప్రదాయేతర రంగాల్లో అంటే షేల్ అయిల్, గ్యాస్, తార్ ఇసుక, ఇతర రకాలైన భారీ చమురు వంటివి ఇటీవల కాలంలో అసలు అవి వాణిజ్య పరంగా లాభసాటి అయినవిగా గుర్తించడం అసాధ్యమైనవి. ఈ సరికొత్త వనరులు అందుబాటులోకి రావడంతో, పైగా అధికంగా ఉంటున్న చమురు ధరలకు విరుగుడుగా భూగర్భంలోని శిలాజాల మధ్య ఇరుక్కుపోయిన భారీ చమురు వెలికితీతకు సాంకేతిక పరిజ్ఞానం కూడా వృద్ధి చెందడంతో అమెరికాలో చమురు ఉత్పత్తిలో సరికొత్త ధోరణి మొదలైంది. 1970 నాళ్ల నుంచి అమెరికా ఆయిల్ ఉత్పత్తి తగ్గిపోతూ వస్తోంది. 2008 సంవత్సరం నాటికి రోజుకి కేవలం 5 మిలియన్ బారెళ్లకి చేరుకుంది. అదే ఇప్పుడు రోజుకి 8.5 మిలియన్ బారెళ్లుగా ఉంది. ఊహాగానాలు ఎలా ఉన్నాయంటే అమెరికా త్వరలోనే రోజుకి 9.5 మిలియన్ బారెళ్ల ఉత్పత్తిని 2016 నాటికి సాధిస్తుందని తెలుస్తోంది. ఇందులో అత్యధిక అధిక చమురు ఉత్పత్తి లేదా శక్తి ఉత్పాదన అన్నది సంప్రదాయేతర ఇంధనం ద్వారానే సాధ్యం కానుంది.

ఇది అమెరికా దిగుబడిని పెంచుతోంది. మార్కెట్‌లో ఇరాకీ చమురు ఉత్పత్తికి ప్రత్యామ్నాయంగా అంగోలా వంటి ఆఫ్రికా ఉత్పత్తి శక్తుల్లో నూతన చమురు ఉత్పత్తి శక్తులుగా అంతర్జాతీయ మార్కెట్లో ఆవిర్భవిస్తున్నాయి. దీనికి తోడు రష్యా ఉత్పాదన సామర్థ్యం కూడా గతంలోని సోవియట్ రష్యా చివరి నాళ్లలో సాధించిన స్థాయికి చేరుకోవడంతో ప్రస్తుత చమురు ధరల్లో ప్రతిష్టంభనకు కారణమవుతోంది.

చమురు ధరలపై విశ్లేషకులు ప్రతిపాదించిన రాజకీయ ఉద్దేశ్యాలు ఏవీ కూడా వాటి ఉత్థానపత్థానాలోని సంక్లిష్ట సమాహారాలను, తెరుచుకున్న సింహద్వారాలను గుర్తించపోవడంతో దుష్ఫలితాలు తలెత్తే ప్రమాదం ఉంది. ఎప్పుడూ కూడా ధరల ద్వారం తెరుచుకొని ఉండడంతో చమురు మార్కెట్ నిర్మాణంలో మార్పులు ఎగుడు దిగుడులకు లోనైన ప్రతిసారీ నాటకీయంగా చోటు చేసుకుంటాయి.

భార చమురును వెలికితీయడంతోనే ఈ మార్పులకు అమిత ప్రాధాన్యత ఏర్పడింది. సౌదీ అరేబియాలో ఒక బారెల్ చమురు వెలికితీతకు అయ్యే వ్యయం మూడు అమెరికన్ డాలర్ల కన్నా మించదు. అదే భూపొరల్లో శిలల మధ్య ఇరుకున్న చమురు వెలికితీత లేదా తార్ ఇసుకను ద్రవీకరించే వ్యయం అధికాధికంగా ఉండడంతో పాటు ఈ క్రమంలో వనరులు, విద్యుత్ వినియోగం అమితంగా ఉంటోంది. ఈ కారణంతోనే, మార్కెట్‌లో చమురులు క్రమానుగతంగా తగ్గుముఖం పట్టడంతో అధిక సంఖ్యలో విద్యుత్ కంపెనీలో సంక్షోభంలో పడ్డాయి. ఈ కంపెనీలు మార్కెట్‌లో రుణాల ఆధారంగా ఒక బారెల్‌కి వంద అమెరికన్ డాలర్లను వ్యయం చేయడమే దీనికి కారణం.

విద్యుత్ మదింపు సంస్థ అయిన మెకెకిన్సీ అండ్ కంపెనీ ప్రకారం, అమెరికాలోని అత్యధిక షేల్ చమురు ఉత్పత్తిదారులకు లాభం రావాలంటే ఒక బారెల్ చమురు ఉత్పాదనకు కనీసంగా 75 అమెరికన్ డాలర్ల మద్దతు ధర ఉండాలి. చమురు రంగంలోని విశ్లేషకులు చెబుతున్నదాని ప్రకారం అలాంటి పెట్టుబడులు నష్టదాయకంగా మారి, 85 డాలర్ల మార్క్‌కి చేరగానే స్వల్ప ఉత్పాదనతో షేల్ చమురు క్షేత్రాలు మూత పడుతున్నాయి. దీని తొలి ప్రభావం అమెరికా కన్నా కెనడియన్ భారీ చమురు సంక్షోభాన్ని సృష్టించింది. అయితే కెనడియన్ సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తిపై కేవలం అధిక ఉత్పాదన వ్యయం కాకుండా ఉత్పత్తి వ్యయం పెరిగిపోయింది. అదే అరేబియన్ గల్ఫ్ నుంచి చమురు రవాణా బారెల్‌కి 3 డాలర్లు మించకపోతే, పశ్చిమ కెనడా నుంచి ఆయిల్ రవాణకు బారెల్‌కి అయ్యే వ్యయం 12 నుంచి 15 డాలర్ల మధ్యగా ఉంటోంది.

దీనికి కారణంగా ఎగుమతి జరిగే ప్రాంతాలకు, సముద్ర తీరాలకు దూరంగా ఖండాంతర భాగంలో ఉత్పత్తి జరగడమే అని చెప్పుకోవచ్చు. అదే కాకుండా తార్ నుంచి ఆస్ఫాల్ట్ నుంచి వెలికి తీసే అతి భారమైన, సాంద్రమైన చమురును అమెరికా తూర్పు తీరం లేదా మెక్సికన్ తీరాలకు వేలాది మైళ్లు పైప్‌లైన్ల గుండా సరఫరా చేయడానికి అధికస్థాయిలో పంపింగ్ పవర్ అవసరమవుతుంది. చివరగా, ఈ చమురును దాని తక్కువ నాణ్యత దృష్ట్యా తగ్గింపు ధరలకు విక్రయించడంతో మార్కెట్లు బలహీనపడి, చమురు ఉత్పత్తులు అధికంగా దిగుమతి అయినప్పుడు ధరా పతనాన్ని చవి చూడాల్సి వస్తుంది.

1980ల్లో, తన ఉత్పాదక సామర్థ్యంతో అణివేస్తానని సౌదీ అరేబియా తన మార్కెట్ శత్రువులకు హెచ్చరించేది. మార్కెట్‌లో చమురు ధరలు పతనమైనా తనకున్న చమురు వెలికితీత సామర్థ్యం కారణంగా ధరలు సగానికి సగం తగ్గినా సౌదీ అరేబియా తన ఆయిల్ ఉత్పత్తిని రెట్టింపు చేయగలిగేది. నేటి చమురు మార్కెట్‌కి, చమురు ఉత్పత్తిదారులకు సౌదీ అందిస్తున్న సందేశం ఏంటంటే ప్రపంచంలోనే తన అయిల్ అత్యంత చౌక అయిందనీ, తన ఆయిల్ సామ్రాజ్యం క్షీణ ధరలకు ఏ మాత్రమూ చలించదనీ ప్రకటిస్తుంది. అందువలన, సౌదీ అరేబియా తన చమురును అయిల్ మార్కెట్ల ఉత్థానపత్థానాలతో నిమిత్తం లేకుండా తొలుతే విక్రయించగలుగుతోంది.

2003–08, 2010–2011 మధ్య కాలంలో ముడి చమురు ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో ఆయిల్ ధరలను నిర్దిష్ట స్థాయిలో నిర్ణయించడంపై తీవ్రమైన చర్చ జరిగింది. 2003–08, 2010–2011 మధ్య కాలంలో ముడి చమురు ధరలు అమాంతంగా పెరిగిపోవడంపై బహుళ జనాభిప్రాయం ఎలా ఉందంటే, ఆర్థిక ప్రాథమిక సూత్రాలతో దాన్ని నిర్వచించజాలమని అనేవారు. దానికి బదులుగా, చమురు ఫ్యూచర్ మార్కెట్లు, దాని ట్రేడర్ల కారణంగా ఆయిల్ ధరలను క్రమబద్ధీకరించడం కష్టమైందని భావించేవారు. ఈ నిర్వచనం కారణంగా చమురు ఫ్యూచర్ మార్కెట్లను క్రమబద్ధీకరించాలని రాజకీయ నాయకుల నుంచి ఒత్తిడి పెరిగింది.

సైద్ధాంతికంగా చూస్తే, ఫ్యూచర్ మార్కెట్లలోని ధరలు ఎక్కడైతే నిజమైన చమురు కొని, అమ్ముతారో అలాంటి వాస్తవ మార్కెట్లలో పెరగడానికి దోహదపడుతున్నట్లు భావించాలి. కొన్ని అధ్యాయనాలు (కాఫ్‌మన్ అండ్ ఉల్‌మన్, 2009) సూచిస్తున్న ప్రకారం (లేదా ఇస్తున్న సూచనలు లేదా అందిస్తున్న సాక్ష్యం ప్రకారం) వాస్తవ మార్కెట్లు, ఫ్యూచర్ మార్కెట్ల మధ్య సంబంధాల్లో వస్తున్న మార్పులు, కొన్ని సంవత్సరాలుగా చేసిన పరిశీలనల్లో, సుదీర్ఘ కాలంగా అధిక స్థాయిలో ధరలు ప్రాథమిక మార్కెట్లలో కొనసాగితే ఫ్యూచర్ మార్కెట్లు మరింత పెరుగుదలకు దోహదపడతాయని తేలింది. త్రిల్జీ, డి ఎకాల్సియి, మరియు బెన్సివెంగా, (2010) నిర్ధారించింది ఏంటంటే, ఫ్యూచర్ మార్కెట్ కారణంగా చమురు ధరల్లో విపరీతమైన వ్యత్యాసాలు ఉన్నట్లు వినియోగదారులు భావించారు. దీనికి తోడు డాలర్ లేదా యూరో మార్పిడిలోని హెచ్చుతగ్గులు కూడా కారణమవుతున్నాయి. పైగా, స్టీవెన్స్ సెషన్స్ (2008) మరియు ఆచార్య ఎట్ అల్ (2009) అందించిన సాక్ష్యం ప్రకారం ముడి చమురు ఇన్వెంటరీ హోల్డింగ్స్, ఫ్యూచర్ ధరలు ఒక సానుకూల అనుంధానానికి లోనై ఆ విధంగా వాస్తవిక మార్కెట్‌ను ప్రభావితం చేస్తారని స్పష్టమైంది. బ్యూక్‌సాహిన్ ఎట్ అల్. (2010) చెప్పినదాని ప్రకారం 'సమీప, సుదీర్ఘ వ్యవధుల్లో ఫ్యూచర్ కాంట్రాక్ట్స్ బలీయంగా తయారై ఆర్థిక మార్కెట్ల భాగస్వాములు, రక్షిత నిధుల కార్యకలాపాలు పెరిగిపోవడానికి కారణమవుతున్నట్లు ప్రాథమిక సమాచారం స్పష్టం చేస్తోంది.

ఏది ఏమైనా, అనేక అధ్యయనాలు చెబుతున్నదాని ప్రకారం స్పెకులేషన్ అన్నది చమురు ధరలు పెరగడానికి కారణం కాదని, అల్క్విస్ట్ అండ్ జెర్వాస్ (2010) వివరిస్తూ, చమురు ధరల్లో వ్యత్యాసాలకి అంతర్జాతీయంగా ఆర్థిక కార్యకలాపాలు వృద్ధి చెందడంతో సరఫరా లేని కారణంగా పెరిగిన డిమాండేనని చెబుతున్నారు. లుట్జ్ కిలియన్, బసాం ఫటూవా మరియు లావన్ మహదేవ (2012) వంటి ఆర్థిక నిపుణుల నివేదికల్లో పేర్కొన్న విధంగా ఫ్యూచర్, వాస్తవిక ధరలు 'సాధారణ ఆర్థిక మూల సూత్రాల'నే ప్రతిఫలిస్తున్నాయి. ఇక్కడ ఒక బలమైన ఆధారం ఉందని, దాంతోనే వాస్తవిక, ఫ్యూచర్ ధరల సహ వ్యత్యాసాల్లో కదలికలు సాధారణ ఆర్థిక మూల సూత్రాలకు లోబడుతున్నాయో తప్ప చమురు ఫ్యూచర్ మార్కెట్ల ఆర్థికీకరణ కారణం కాదని చెబుతున్నారు. 2005లో వాస్తవిక చమురు ధరల్లో పెరుగుదల మాత్రమే చోటు చేసుకోలేదు. దాంతో బాటే ఆవిర్భవిస్తున్న ఆసియా మార్కెట్ల కారణంగా పెరిగిన అనూహ్యమైన బలమైన డిమాండ్ కూడా ఈ ఆర్థిక మూలసూత్రాలకు కారణమైంది.

చమురు ధరలను నిర్ణయించడంలో అతి ముఖ్యమైంది ఏదంటే, డిమాండ్, సప్లై, ఫ్యూచర్ ధరలు, మారకరేట్లు మరియు స్పెకులేషన్లు వంటివి విడివిడిగా కారణం కాకుండా ఒకదానితో ఒకటి ముడిపడి కొనసాగుతుంటాయి.

*తరువాయి 70వ పేజీలో...*

# కేంద్ర బడ్జెట్ : పరిశుభ్ర భారత్ స్వప్నం

నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం నొక్కి చెప్పే అంశాలలో ముఖ్యమైనది. పరిసరాల పరిశుభ్రత మెరుగైన వ్యక్తిగత పరిశుభ్రత, వ్యక్తిగతంగా చూసినా, దేశవ్యాప్తంగానూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత అత్యంత దయనీయమైన స్థితిలో భారతదేశంలో ఉన్నాయని వేరే చెప్పనక్కరలేదు. భారతదేశంలో అత్యధికులు బహిరంగ మల విసర్జనకు పాల్పడుతున్నారు. ఇది ఎంతో సిగ్గుపడవలసిన విషయం ఎంతో బాధాకరం కూడా. దేశప్రజల ఆరోగ్యం పరిశుభ్రత పరిసరాలు, వ్యక్తిగత – మీదనే ఆధారపడి ఉంటుంది. ప్రధాని నరేంద్రమోడీ సారధ్యంలోని నూతన సర్కారు పరిశుభ్రతపై ప్రచారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. జాతీయ స్థాయిలో జరిగే చర్చలలో ఈ అంశం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతేకాక ఇతర జాతీయ అంశాలలో ఇది కూడా ఒక భాగమైంది. ప్రధాని స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో పరిశుభ్రతలేమి ప్రముఖంగా చోటుచేసుకుంది. గత అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛ భారత్ మిషన్ పేరుతో పరిశుభ్రతా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఆ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతను ప్రోత్సహించి భారతదేశంలో బహిరంగ మలవిసర్జన లేకుండా చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం.

**స్వచ్ఛ్‌భారత్ లక్ష్యాలు**

స్వచ్ఛ్‌భారత్ మిషన్ ఏదో ఒక కొత్త కార్యక్రమమేమి కాదు. గతంలో అమలైన నిర్మల్ భారత్ అభియాన్‌ను పునర్‌వ్యవస్థకరీంచి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. స్వచ్ఛభారత్ మిషన్‌ను తిరిగి రెండు విభాగాలుగా చేశారు. అవి స్వచ్ఛ్ భారత్ మిషన్ (గ్రామీణ), స్వచ్ఛ భారత్ మిషన్ (పట్టణ) విభాగాలు. ఈ కార్యక్రమాల ప్రతిపాదిత లక్ష్యాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. గ్రామీణ ప్రాంతాలలో అన్ని ఇళ్లకూ వ్యక్తిగత టాయిలెట్లు సదుపాయం ఉండేటట్లు చూడడం. అంతేగాక క్లస్టర్, కమ్యూనిటీ టాయిలెట్లు ఏర్పాటు చేయడం.
2. పాఠశాలలకు, అంగన్ వాడీలకు టాయిలెట్ల సౌకర్యం కల్పించడం, గ్రామ పంచాయితీలలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాలు చేపట్టడం.
3. అధిక డిమాండ్ ఏర్పడే దిశగా చర్యలు చేపట్టుట. భాగస్వామ్య ఏజన్సీలు, సంబంధిత వ్యక్తులు,సంస్థలు చేపట్టే చర్యలలో సారూప్యత ఉండే దిశగా చర్యలు తీసుకొనుట.
4. డెలివరీ మెకానిజమ్‌ని పటిష్ఠం చేసి అమలు జరిగే దిశగా చర్యలు.
5. గ్రామ పంచాయితీ, వ్యక్తిగత ఇళ్ల స్థాయిలలో టాయిలెట్లు నిర్మాణం, వినియోగంపై సక్రమమైన పర్యవేక్షణ.

ఈ ప్రతిపాదిత లక్ష్యాలు చేరుకోవాలంటే తగినంత నిధులు కేటాయింపు అవసరం. ఈ స్థాయిలో అమలయ్యే కార్యక్రమానికి సకాలంలో నిధుల విడుదల అవసరం.

స్వచ్ఛ్‌భారత్ మిషన్‌కు నాలుగు విధాలైన నిధుల వనరులను ప్రభుత్వం గుర్తించింది. (1) బడ్జెట్ కేటాయింపులు (2) స్వచ్ఛ్‌భారత్ కోష్‌కు చెల్లింపులు (3) కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద బాధ్యత వహించుట (4) వివిధ ఆదాయ మార్గాల ద్వారా నిధుల తోడ్పాటు

**యూనియన్ బడ్జెట్ – 2015 :** ఈ కార్యక్రమం ప్రారంభించిన తర్వాత ప్రవేశపెట్టిన మెదటి బడ్జెట్ కేంద్ర బడ్జెట్ – 2015. కేంద్రబడ్జెట్ ఈ కార్యక్రమానికి ప్రథమ ఆదాయ వనరుకావడంతో బడ్జెట్‌లో ఈ కార్యక్రమానికి కేటాయింపులు ఏ విధంగా చేశారో విశ్లేషించడం ప్రాముఖ్యత సంతరించుకుంది. ఆశ్చర్యకరంగా బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు గాని నిధులు సమకూర్చే మార్గాలు కాని తెలుపలేదు. అయితే ప్రధానంగా అన్నిరకాల సేవలపైన 2శాతం స్వచ్ఛ్ భారత్ సెస్‌ను విధించారు. ఈ విధింపు అవసరమైనపుడు మాత్రమే ఉంటుంది. ఇంతేకాకుండా, స్వచ్ఛభారత్‌కు కార్పొరేట్ రంగేతర చెల్లింపులపై 100శాతం పన్ను మినహాయింపును ప్రకటించారు. స్వచ్ఛభారత్‌కు చెల్లించే విరాళాలు స్వచ్ఛ్ భారత్ మిషన్ కోష్‌కు చెందుతాయి. ఇదేకాక, బడ్జెట్ నిధులు సమకూర్చడమేకాక స్వచ్ఛభారత్ మిషన్ లక్ష్యాలను స్పష్టంగా మనముందు ఆవిష్కరించింది.

---

**పత్రికా సమాచార కార్యాలయం, భారత ప్రభుత్వం, హైదరాబాద్**

ఈ మిషన్‌లో భాగంగా ఇప్పటి వరకు 50లక్షల టాయిలెట్స్ మాత్రమే నిర్మించింది. బహిరంగ విసర్జనను పూర్తిగా నిర్మూలించుటకు ఆరుకోట్ల టాయిలెట్స్ అవసరం.

**అనుకూల ప్రతికూలాంశాలు**

పరిశుభ్ర భారత్‌లో అంతర్లీనంగా ఉండే అంశం ఆరోగ్యం. ఆర్థికమంత్రి ప్రసంగం కూడా దీనిని ప్రముఖంగా ఉటంకించింది. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంతో ముడిపడి ఉంది. ఆరోగ్యం, అందరూ బాగుండటం అనే అంశాలు వ్యాధులు సోకకుండా నిరోధించే క్రమంలో ప్రముఖ పాత్ర వహిస్తాయి. నీళ్ల విరేచనాలు (డయేరియా) వంటి వ్యాధులు వ్యాప్తి ముఖ్యంగా అపరిశుభ్రపరిసరాలు కారణంగా జరుగుతుంది. పరిసరాల పరిశుభ్రత బాలల ఆరోగ్యం, బాలల మనుగడపై ప్రభావం చూపుతాయి. భారతదేశంలో అంతగా ఎదుగుదలలేని బాలల సంఖ్య ప్రపంచంలో అధికం. ఎదుగుదల లోపానికి కారణం పౌష్టికాహార లోపం కన్నా పరిసరాల అపరిశుభ్రతే ప్రముఖంగా పేర్కొంటున్నారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు సహకారంతో జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, సక్రమమైన మురుగుపారుదల వసతుల లేమి కారణంగా భారతదేశం ఏటా రూ. 240 బిలియన్ నష్టపోతోంది. ఈకారణంగా మురుగుపారుదల పై దృష్టిసారించకుండా ఎటువంటి ప్రజారోగ్య పథకాన్ని చేపట్టడం వీలుకావడం లేదు. అయితే ప్రస్తుత బడ్జెట్‌లో మురుగుపారుదలకు, ప్రజారోగ్యానికి సంబంధించి ఎటువంటి ప్రయత్నాలు పేర్కొనలేదు. భారతదేశంలో ప్రజారోగ్యానికి జరిపే కేటాయింపులో ప్రపంచంలోనే అత్యల్పం. బడ్జెట్ ఈ దిశగా సంపూర్ణమైన చర్యలు చేపడితే బాగుండేది.

ఏ పథకానికే బడ్జెట్‌లో కేటాయింపులు జరపడం అవసరం. అయితే ఏ కార్యక్రమమైన విజయవంతం కావాలంటే కేటాయించిన నిధులను అర్థవంతంగా ఖర్చు చేయాలి. స్వచ్ఛభారత్ కోశ్ ఏర్పాటు, తత్సంబంధ పన్ను మినహాయింపులు నిధుల సమీకరణలో ముఖ్యపాత్ర వహిస్తాయి. అయితే సక్రమమైన పర్యవేక్షణ, క్షేత్రస్థాయిలో కార్యక్రమం అమలు దాతల విశ్వాసాన్ని ఇనుమడింపచేస్తాయి. పరిశుభ్రత పేరిట అదనపు సెస్ విధింపు, సమస్యాత్మకంగా మారే ప్రమాదం ఉంది. ఇది సానుకూలాంశంగా పరిగణించేవీలున్నప్పటికీ, విధించిన సెస్ స్వభావం, పరిధి స్వచ్ఛభారత్ మిషన్‌ను పలు విధాలుగా నిర్వచించే అవకాశం ఉంది. సెస్ రూపంలో సామాన్యుడికి విధించే అదనపు ప్రత్యక్ష భారం ప్రజలను నిరుత్సాహానికి గురిచేసే ప్రమాదం ఉంది. పరిశుభ్ర భారత్ స్వప్నం సమిష్టి బాధ్యతగా కాకుండా సమిష్టి భారంగా పరిణమించి స్వచ్ఛభారత్ మిషన్ ఉద్దేశ్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది.

పరిశుభ్రభారత్ సాధనకు సమీకృత విధానం

ఈ స్థాయిలో నిర్వహించే కార్యక్రమానికి ప్రజల భాగస్వామ్యం ప్రముఖ పాత్రవహిస్తుంది. అధికారుల చర్యలు, మమూలుగా జరిగే నిధుల కేటాయింపు వల్ల పెద్ద ప్రభావం ఏమీ ఉండబోదు. బడ్జెట్‌కేటాయింపులకు సంబంధించి బడ్జెట్‌లో స్పష్టంగా పేర్కొనవలసి ఉంది. అంతే కాక, ముందు ముందు ఆర్థిక అవసరాలను పసిగట్టి కేటాయింపులు జరపాలి.

స్వచ్ఛ భారత్ లక్ష్యాలను అమలుజరిపే సంబంధిత మంత్రిత్వశాఖ నిర్ణయం మేరకు నిర్వచించిబడినప్పటికీ, సమీకృత విధానం ఈ కార్యక్రమం అమలులో ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదాహరణకు ఇందిరా ఆవాస్ యోజన గ్రామీణ గృహనిర్మాణ పథకం – అమలులో స్వచ్ఛభారత్ మిషన్ క్రింద టాయిలెట్ నిర్మించుకునే వీలుంది. ఇదేవిధంగా, రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ పథకం అమలులో భాగంగా పరిసరాల పరిశుభ్రతను ఒక అంశంగా ఏర్పాటు చేసుకోవచ్చును. తద్వారా నిధులు, మౌలిక వసతులు వనరుల కల్పనను సాధించవచ్చు. అదేవిధంగా విద్యాహక్కు చట్టం అమలులో పాఠశాల పరిశుభ్రత అంశంపై ప్రత్యేకదృష్టి సారించవచ్చును. సమీకృత విధానాలు వేరైనా వాటి అంతిమ లక్ష్యం ఒక్కటే. ఈ సమీకృత విధానం అమలు ద్వారా వ్యక్తికి, సమాజానికి ప్రయోజనం కలుగుతుంది. తద్వారా పరిశుభ్రత లోపం ఒక తీవ్ర సమస్యగా పరిగణించబడి ఈ దిశగా వారి ప్రయత్నాలు క్రమబద్ధీకరించబడి ప్రయోజనం సిద్ధించే వీలుంటుంది. వివిధ కార్యక్రమాల క్రింద జరిపిన బడ్జెట్ కేటాయింపుల వలన దాదాపు ఇదే ప్రయోజనం సిద్ధిస్తుంది.

**సమాజం & పరిశుభ్రత :** పరిశుభ్ర భారత్‌ను ఆవిష్కరించాలంటే, సామాజిక వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా పైపై ప్రయత్నాల వలన సమస్యకు పరిష్కారం లభించదు. హిందూ సమాజవ్యవస్థలో, కులప్రతిపాదికపై ఏర్పడిన వివిధ అంచెలలో పరిశుభ్రత లోతుగా వేళ్లూనుకుంది. ఈ సమాజాంలో చెత్తను ఎత్తివేసే పనిని ఒక ప్రత్యేక కులానికి చెందిన వ్యక్తులకు మాత్రం పరిమితమైంది. అట్టడుగు కులాలకు చెందినవారు పారిశుభ్రకార్మికులుగా చెత్తను ఊడ్చే కార్మికులుగా, టాయిలెట్లు శుభ్రపరిచే పనిలో నియమితులవ్వగా, కేవలం అగ్రవర్ణాలకు చెందిన వారు అన్న ఒక్క కారణ ంచేత ఆ వర్ణాల ప్రజలను ఈ కార్యక్రమం నుంచి మినహాయింపు పొందారు. పరిశుభ్ర భారత్ స్వపన్నం సాకారం అవ్వడానికి కేవలం ఒక వర్గానికి చెందిన ప్రజలు మాత్రమే పారిశుభ్రత అమలులో పాలుపంచుకోవడం ఈ కార్యక్రమానికి పెద్ద అవరోధంగా నిలిచింది. అదేవిధంగా సాంస్కృతిక సాంప్రదాయపరమైన అలవాట్లు కూడా ఈకార్యక్రమం అమలుకు అవరోధాలుగా ఏర్పడే వీలుంది. కేవలం ఇంట్లో టాయ్‌లెట్ లేనందువలననే బహిరంగ మల విసర్జనకు ప్రజలు పాల్పడటం లేదు. ఇది సాంప్రదాయంలో భాగంగానే పరిగణిస్తున్నారు. మనం నివసించే ప్రాంతాలకు సమీపంలో మల విసర్జన జరపడం కంటే ఆరుబయట కాలకృత్యాలు తీర్చుకోవడం మేలని ప్రజలు భావించడమే బహిరంగ మలవిసర్జనకు కారణం. ఈ సమస్యను పరిష్కరించాలంటే కేవలం టాయిలెట్ నిర్మిస్తే సరిపోదు. సాంస్కృతిక భయాలు, సామాజిక అంతరాలను అధిగమించి ప్రజలు సంపూర్ణంగా ఈకార్యక్రమంలో భాగస్వామ్యం వహిస్తేనే ఈ సమస్య పరిష్కారం లభిస్తుంది.

**ముగింపు :** నిజమే భారతదేశం పరిసరాల పారిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతకు సత్వర పరిష్కారం దిశగా అడుగులు వేస్తోంది. నిజానికి ఈ సమస్యలకు పరిష్కారం ఎప్పుడో కనుగొనవలసి ఉంది. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం అందరిని కలుపుకొని పోయి, సమీకృత విధానాన్ని అవలంభించాలి. బడ్జెట్ కేటాయింపులను కూడా సృజనాత్మకతతో వినియోగించాలి. అదేసమయంలో, టాయిలెట్లు నిర్మించినంత మాత్రాన సమస్య పరిష్కాం అయిందని భావించరాదు. సమస్యతో ప్రత్యక్షంగా ముడిపడనటువంటి ఇతర ప్రధానాంశాలపై కూడా దృష్టి సారించాలి. సమస్య పరిష్కరించడం ఒక్క ప్రభుత్వం బాధ్యతే కాదు. భాగస్వాములు ముందుకు వచ్చి వివిధ స్థాయిలలో వివిధ రకాలుగా పాలుపంచుకుంటే పరిశుభ్ర భారత్ స్వప్నం సాకారమవుతుంది. ■

# రాష్ట్రాల దయాదాక్షిణ్యాలపైనే వ్యవసాయం

లోక్‌సభలో 2015-16 సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టడానికి కేంద్ర ఆర్థికమంత్రి ఉద్యుక్తులైనప్పుడు.. సహజంగానే ఆ క్షణంలో కేంద్ర బడ్జెట్‌పై వ్యక్తులకే కాకుండా సంస్థలకు, వ్యవస్థలకూ, నిపుణులకు, ఆర్థికవేత్తలకు బోలెడు అంచనాలుంటాయి. భారతీయ ఆర్థిక వ్యవస్థలో నూతన అధ్యాయం లిఖించడానికి కేంద్ర ప్రభుత్వానికి బడ్జెట్ ఓ చక్కటి అవకాశంగా చెప్పబడింది. ప్రత్యేకించి, 2014-15 ఆర్థిక సర్వే వృద్ధి రేటును 8.5 శాతంగానూ, అది రెండంకెలు చేరుతుందని అంచనా వేసిన నేపథ్యంలో, వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో పెద్దపీట వేస్తారని అందరూ ఆశించారు. అయితే అప్పటికే 1.1 శాతంగా ఉన్న వ్యవసాయ వృద్ధిరేటు (ఆర్థికసర్వే 2014-15) దేశ ఆర్థిక వృద్ధిరేటును రెండంకెలకు చేర్చే కలను సాకారం చేయడానికి దోహదపడుతుందని ఆశిస్తే... దానికి అసలు కనీస ప్రాధాన్యత కూడా ఇవ్వకపోవడం గమనార్హం. ఇక బడ్జెట్ ప్రతిపాదనలు వెల్లడి అయ్యాకా.. ఏయే రంగాలకు ఎంతెంత కేటాయింపులు జరిగాయో తెలిసాకా, గ్రామీణ భారతాన్ని సుంపన్నం చేసే వ్యవసాయ రంగానికి ఇచ్చిన అతి తక్కువ ప్రాధాన్యత తేటతెల్లమైంది.

2015-16 సంవత్సరానిగాను వ్యవసాయ రంగానికి కేంద్ర ఆర్థికమంత్రి సాధారణ బడ్జెట్‌లో 2014-15 బడ్జెట్ సవరణల అంచనాలపై 14.3 శాతం కేటాయించారు. ఇక బడ్జెట్ అంచనా స్థాయి నుంచి చూసినా వ్యవసాయ రంగానికి కేటాయించింది 10.4 శాతం తక్కువే అని చెప్పాలి. 2014-15 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి కేటాయించింది రూ.31,322 కాగా, అదే 2015-16 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.28,050 కోట్లే కేటాయించారు. ఇక ఇందులోనూ అధికాధిక భాగం అంతనూ కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ వార్షిక వ్యయంగా ఆ శాఖ ప్రాధాన్య అంశమైన రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకే వెచ్చించేవారు. అయితే ఈసారి మాత్రం ఆర్‌కేవీవై కార్యక్రమానికి కేవలం అర్ధ కేటాయింపు అంటే 2014-15 ఆర్థిక సంవత్సరంలో చేసిన వ్యయ అంచనా రూ.8,444 కోట్లలో దాదాపు సగం అంటే రూ.4,500 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇక తృణ ధాన్యాలు, చమురు గింజలు, గోధుమలు, బియ్యం వంటి ధాన్యోత్పత్తిని ఇబ్బడి ముబ్బడిగా పెంచడానికి ఉద్దేశించిన  జాతీయ ఆహార భద్రతా పథకానికి 2014-15 ఆర్థిక సంవత్సరంలో జరిపిన కేటాయింపుల్లో రూ.530 కోట్లు 2015-16 బడ్జెట్‌లో కోత పెట్టారు. 2014-15కి ముందు కేటాయింపుల కన్నా ఆ ఏడాది రూ.630 కోట్లు తక్కువేనని గుర్తించాలి.

రెండంకెల వృద్ధి రేటును సాధించే కలను సాకారం చేసుకోవాలని ప్రకటించిన ఆర్థికమంత్రి వ్యవసాయానికి సాయాన్నిఎందుకు తగ్గిస్తున్నట్లో తన సొంతమాటాల్లోనే విందాం: “ఈ కీలక రంగంలో రాష్ట్రాలు తమ వంతు కేటాయింపులు జరపాలని కోరుతున్నాను”. నిజానికి, 14 ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రాలకు రూ.1,76,000 కోట్లు కేటాయించిన తరువాత.. ఆర్థికమంత్రి పలు వేదికలపై పదే పదే చెప్పిన అంశం ఏంటంటే.. ఇక తన వద్ద ఆర్థిక వనరులు నిండుకున్నాయని స్పష్టం చేశారు. అంతా స్పష్టంగానే ఉంది. ఇందులో ఆందోళన చెందాల్సిన అంశం అంతనూ.. వ్యవసాయ రంగానికి రాష్ట్రాలు ఎలా, ఎంత కేటాయించాలో అన్నదానిపై స్పష్టత లేదు. రాష్ట్రాల వ్యవసాయ కేటాయింపులను పరిగణనలోకి తీసుకుంటే.. కేంద్ర ఆర్థికమంత్రి సదుద్దేశంతో నిర్దేశించిన అత్యున్నత లక్ష్యాలకు అనుగుణంగా ఆయా రాష్ట్రాలు వ్యవసాయ రంగానికి వ్యయం చేసే నిధుల విషయంలో స్పష్టమైన కార్యనిర్వాక ఆదేశాలు లోపించినట్లు తెలుస్తుంది. ఉదాహరణకు, బడ్జెట్‌లో గ్రామీణ రుణపరపతి లక్ష్యాలను గణనీయస్థాయిలో పెంచారు, అయితే సాగునీరు, కేంద్ర పథకాలైన రాష్ట్రీయ కృషి యోజన, జాతీయ ఆహార భద్రతా పథకం వంటివాటికి కేంద్ర ప్రభుత్వ వాటాను దాదాపు రూ.5,500 కోట్లు తగ్గించారు. ఈ కొరతను రాష్ట్రాలు తమకు పెంచిన కేంద్ర పన్నుల నుంచి వ్యయం చేయాల్సి ఉంటుంది.

రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ వాటా సూత్రాలను నిర్వచించలేదు. అందువలన, ఆర్‌కేవీవై, ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎమ్ వంటి అతి పెద్ద పథకాల ద్వారా 2004-05, 2013-14 మధ్య కాలంలో వ్యవసాయ రంగంలో

**భువన్ భాస్కర్,** సీనియర్ పాత్రికేయుడు. e-mail.bhaskarbhuwan@gmail.com

సాధించిన 3.5 శాతం వృద్ధికి విఘాతం ఏర్పడే ప్రమాదం ఉంది. వ్యవసాయ రంగాన్ని పునరుజ్జీవింప చేయాలనే ప్రభుత్వ ప్రణాళికకు ఇది అతి పెద్ద ముప్పు కానుంది. తప్పనిసరిగా నిధుల కేటాయింపులను తగ్గించాల్సి వచ్చిందని ఊరకే ప్రభుత్వం చెప్పినంత మాత్రాన వ్యవసాయ రంగం ఈతిబాధలు ఈడేరవు. 11వ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ రంగం (2007-08 నుంచి 2011-12) 4.1 శాతం అభివృద్ధి చెందింది. అయితే గత మూడు సంవత్సరాలుగా ఒకటి నుంచి రెండు శాతం మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఇప్పుడు కూడా ప్రభుత్వం 8 శాతం వృద్ధిని సాధించినా, వ్యవసాయ రంగం వృద్ధి చెందదు. ఈ దేశం ఎన్నటికీ తన సామాజిక రంగ లక్ష్యాలను చేరుకోలేదు. ఇది పట్టణ, గ్రామీణ భారతం మధ్య అతి భయంకరమైన అంతరాన్ని సృష్టిస్తుంది. ఎందుకంటే దేశంలో 65 శాతం జనాభా ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోనే పోగుబడి ఉన్నారు.

ఇప్పుడు గ్రామీణ రుణపరపతి రంగాన్ని పరిశీలిస్తే, ఈ రంగానికి బడ్జెట్‌లో భారీ స్థాయిలో రూ. 8.5 ట్రిలియన్లు కేటాయించారు. ఈ మొత్తం గత ఏడాది కన్నా రూ. 50వేల కోట్లు ఎక్కువగా ఉంది. "కష్టపడి పనిచేసే మన రైతులను ఆదుకోవడానికి వ్యవసాయ రుణాల ప్రాధాన్యత గుర్తిస్తూ, అందుకనే నేను రూ. 8.5 లక్షల కోట్లు రుణాలను 2015-16 సంవత్సరానికి కేటాయించాను. బ్యాంకులు ఈ లక్ష్యాన్ని తేలిగ్గా అధిగమిస్తాయని విశ్వసిస్తున్నాన"ని పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెడుతున్న సమయంలో ఆర్థికమంత్రి పేర్కొన్నారు. అయితే ఇక్కడ క్షేత్రస్థాయిలో ఆచరణే కీలక పాత్ర పోషిస్తుంది. ఒక ఇంటర్వ్యూలో ఆహార విధాన నిపుణుడు దేవిందర్ శర్మ పేర్కొన్న విధంగా చూస్తే, నాలుగు శాతం వడ్డీతో రూ. 8.5 లక్షల కోట్ల వ్యవసాయ రుణ నిధిలో 94 శాతం వాస్తవంలో వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక రంగానికే వెళుతుంది. అయితే ఆర్థికమంత్రి ఈ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని, సన్నకారు, చిన్నకారు రైతుల ప్రయోజనాలను కాపాడడానికి ఒక లక్ష కోటి రూపాయలను జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్, నాబార్డ్‌కి కేటాయించారు. నాబార్డ్ కింద అమలయ్యే వివిధ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కార్యకలాపాల కేంద్రంగా ఓ పాతిక వేల కోట్ల రూపాయలను గ్రామీణ మౌలిక సౌకర్యాల కల్పన, అభివృద్ధి నిధి(ఆర్ఐడీఎఫ్)కి కేటాయించారు.. మరో రూ. 15 వేల కోట్లను దీర్ఘకాలిక గ్రామీణ పరపతి నిధికి, రూ. 45 వేల కోట్లను స్వల్ప కాలిక సహకార గ్రామీణ పరపతి పునర్ ఆర్థిక సహాయ నిధికి, రూ. 15వేల కోట్లను స్వల్ప కాలిక వ్యవధికిగానూ ఆర్ఆర్‌బీ పునర్ ఆర్థిక సహాయక నిధి కేటాయించారు.

ఆర్ఐడీఎఫ్‌కి చేసిన ఈ కేటాయింపుతో వ్యవసాయ రంగానికి సన్నకారు, మధ్యతరహా రైతుల కేంద్రంగా ఎలాంటి ఆటంకాలు లేని వ్యవసాయ రుణ మంజూరు సాధ్యపడుతుంది. ఆర్ఐడీఎఫ్ కింద కేటాయించిన రూ. 25వేల కోట్లతో గ్రామీణ అనుసంధానం ప్రధానంగా లాభపడుతుంది. ఇక 31, మార్చి, 2014లో నాబార్డ్ మంజూరు చేసిన కుములేటివ్ ఆర్ఐడీఎఫ్ రుణంలో 43 శాతం రోడ్లు, వంతెనల నిర్మాణానికి వినియోగిస్తారు. మరో 43 శాతం వ్యవసాయ, దాని ఆధారిత రంగాలకు 14 శాతం, సామాజిక రంగాలకు వ్యయం చేస్తారు. ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి), తమిళనాడు, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలు ఈ ఆర్ఐడీఎఫ్ కింది లబ్ధి పొందుతాయి. ఇండియా రేటింగ్స్ మరియు రిసెర్చ్ (ఫిట్చ్ గ్రూప్, భారతీయ రుణ రేటింగ్ సంస్థ) అధ్యయనంలో దీర్ఘకాలిక గ్రామీణ రుణ నిధికి రూ. 15వేల కోట్లను 2015-16 ఆర్థిక సంవత్సరంలో జరిపిన కేటాయింపు (అదే 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ. 5వేల కోట్లు) తో వ్యవసాయ ఆధారిత, అనుబంధ పరిశ్రమలు, వ్యవసాయ మౌలిక సౌకర్యాల కల్పనలో నిమగ్నమైన కంపెనీలు, గోదాముల నిర్మాణంలోని వాణిజ్య సంస్థల అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడింది. సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు తక్కువ వడ్డీ రేటుకే నాబార్డ్ నుంచి నిధులు తీసుకొని ఈ కార్యకలాపాలకు రుణాలు ఇవ్వడంతో అదనపు వనరుల కల్పన సాధ్యమవుతుంది. ఇది వ్యసాయ ఉత్పాదనను, ఉత్పత్తిని దీర్ఘకాలంలో అభివృద్ధి చేస్తుంది.

దీంతోపాటు 2015-16 ఆర్థిక సంవత్సరంలో నాబార్డ్ పెట్టుబడి పునాదిని పరిపుష్టి చేయడానికి ప్రభుత్వం మరో రూ. 300 కోట్లు కేటాయించడానికి ప్రతిపాదించింది. నాబార్డ్ చైర్మన్ హర్ష కుమార్ బన్వాల పేర్కొన్న విధంగా ఈ చర్యలు భారతీయ వ్యవసాయ సమస్యల పరిష్కారానికి దోహదపడతాయి. 'అనేక సంవత్సరాలుగా, వ్యవసాయ జీడీపీలో నిధుల లభ్యత 17 శాతం నుంచి 14 శాతానికి పడిపోయింది. ఇలాంటి చర్యలు జీడీపీ వృద్ధిలో వ్యవసాయ వాటాను పెంచుతాయి. ఇదో పెద్ద ముందడుగుగా భావించాలి. ఎలాంటి అనూహ్య ఘటనల నుంచైనా వ్యసాయాన్ని ఈ చర్యలు పరిరక్షిస్తాయ'ని భన్వాలా అన్నారు.

అయితే గ్రామీణ యువతకు ఉపాధి సృష్టి కోసం కేటాయించిన రూ. 1500 కోట్లు సరిపోక పోవచ్చని అనిపిస్తోంది. ఇక ప్రస్తుత ప్రభుత్వం మదిలోంచి వచ్చిన మరో ప్రాజెక్టు భూసార ఆరోగ్య కార్డు ఇది ఎరువుల అసమతుల్యత వినియోగాన్ని నిరోధిస్తూ ఉత్పాదనను పెంచుతుంది. గత ఏడాది ఈ రంగానికి రూ. 156 కోట్లు కేటాయిస్తే, ఈసారి దాన్ని రూ. 200 కోట్లకు పెంచడం జరిగింది. ఈ కార్యక్రమం కింద మూడేళ్ల కాల వ్యవధిలో 145 మిలియన్ల రైతులకు భూసార ఆరోగ్య కార్డులను మంజూరు చేస్తారు. "ఒక లక్ష్య ప్రాతిపదికన దేశంలోని ప్రతి రైతుకూ భూసార ఆరోగ్య కార్డులను మంజూరు చేస్తాం. ఈ ఒక్క ప్రయోజనాన్ని సాధించడానికి రూ. 100 కోట్లు కేటాయించాలని ప్రతిపాదిస్తున్నాను. దీనికి అదనంగా మరో రూ. 56 కోట్ల నిధితో దేశవ్యాప్తంగా 100 మొబైల్ భూసార పరీక్ష ప్రయోగశాలను ఏర్పాటు చేస్తామ"ని తన తొలి బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. దీనిపై ప్రభుత్వం సమర్పించిన ఆచరణాత్మక నివేదికలో "ఈ పథకం "భూసార ఆరోగ్య పత్రం" త్వరలోనే అమల్లోకి వస్తుంది. 12 రాష్ట్రాలకు 47 మొబైల్ భూసార పరీక్ష ప్రయోగశాలల ఏర్పాటుకు నిధులను విడుదల చేశామని పేర్కొంది. దీనర్థం ఏమిటంటే ఇలాంటి కార్డులను ఇప్పటికీ రైతులకు మంజూరు చేయలేదని తేటతెల్లం అవుతోంది.

"బడ్జెట్‌లో పేర్కొన్న దానికన్నా పరిశోధన, పెట్టుబడులు వంటి వాటి విషయంలో వ్యవసాయరంగానికి మరింత మద్దతు అవసరముంది. ప్రణాళికా వ్యయంలో ప్రాముఖ్యమైన హెచ్చింపు పెద్దగా లేదు. కేవలం రాష్ట్రాలకు పెంచిన కేటాయింపులే ఊరట కలిగిస్తున్నాయి (ఆర్థిక సంఘం సిఫారసు మేరకు కేంద్ర పన్నుల్లో 32 శాతం నుంచి 42 శాతానికి వాటా పెంచడం). వ్యవసాయ కార్యక్రమాల నిర్వహణను రాష్ట్రాలు తీసుకోవాలి. అయితే వారా పని చేస్తారా అన్నది నాకు అనుమానమే, ఎందుకంటే వారికి రావాల్సిన బకాయిలు భారీ మొత్తంలో ఉండడంతో, కనీసంగా జీతాలు ఇచ్చే పరిస్థితిలో లేర"ని ఢిల్లీని భారతీయ పరిశోధన, అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల మండలిలో వ్యవసాయ విభాగంలో ఇన్ఫోసిస్ చైర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అశోక్ గులాటీ అన్నారు.

సబ్సిడీ రంగంపై దృష్టి సారిస్తే, 2015-16 ఆర్థిక సంవత్సరానిగాను రూ.2,43,810.98 కోట్లను కేటాయించగా, అది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మదింపు రూ.2,66,691.84 కోట్ల కన్నా తక్కువగానే ఉంది. అయితే ఈ తగ్గింపు పూర్తిగా పెట్రోలియం సబ్సిడీగా ఉండగా, అది అంతర్జాతీయంగా తగ్గిన చమురు ధరల కారణంగా రూ.30వేల భారం తగ్గింది. దీంతోపాటు, కొన్ని వ్యవసాయ ఇన్‌పుట్స్‌పై సబ్సిడీ తగ్గడానికి సల్ఫ్యూరిక్ యాసిడ్‌పై ఉన్న కస్టమ్ సుంకం 7.5 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం కూడా మరో ముఖ్యమైన విషయంగా ఉంది. ఆహారము, ఎరువులపై సబ్సిడీని స్వల్పంగా పెంచడం జరిగింది. కాంప్లెక్స్ ఎరువులపై సబ్సిడీని తొమ్మిది శాతం పెంచగా, గత ఏడాదితో పోలిస్తే ఎరువుల సబ్సిడీ మూడు శాతం పెరిగింది. ఈ విషయంలోనే వ్యవసాయ ఆర్థిక నిపుణులు ఒకింత ఆందోళనకు గురవుతూ, సబ్సిడీని ఏదో రూపంలో క్రమబద్ధీకరించాలని అభిప్రాయపడుతున్నారు. అయితే సబ్సిడీలకు మూల కారణాన్ని మాత్రం ఆర్థిక మంత్రి పదే పదే చెబుతూ వస్తున్న, భారతీయ రైతాంగం ఎదుర్కొంటున్న కష్టాల కారణంగా కనిపెట్టలేక పోతున్నారు. అత్యధిక వ్యవసాయయోగ్యమైన భూమికి ప్రధాన కారణం వర్షపాతం కావడంతో పాటు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడం వంటి మరో రెండు అంశాలూ దేశవ్యాపితంగా ఉన్న వ్యవసాయ దారులకు కష్టాలకు కారణమవుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రైతుల ఆదాయాన్ని పెంచడానికి ప్రభుత్వం కంకణం కట్టుకుంటూ నిత్యావసర వస్తువుల ధరల వలయాన్ని మార్చడంపైనే తన ఆశలు పెట్టుకుంది. మెరుగైన వ్యవసాయ ఆధాయాన్ని రైతులు ఆర్జించడానికి దోహదపడే జాతీయ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని ఆర్థికమంత్రి పదేపదే చెబుతూ వస్తున్నారు.

"రైతుల ఆదాయం పెంచడానికి జాతీయ వ్యవసాయ మార్కెట్ సృష్టిండం తప్పనిసరిగా మారింది. దీంతో అనుకోని ధరల ఉత్థానపతనాల నుంచి రైతుకి లబ్ధి చేకూరుతుంది. దీనిపై ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలు, నీతి అయోగ్యతో కలిసి ఏకీకృత జాతీయ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు కృషి చేయాలని భావిస్తున్నాన"ని ఆర్థికమంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి ఇది అతి కీలకమైన విధాన నిర్ణయంగా ఉంటూ దాని ప్రభావం వ్యసాయ మార్కెట్, వాణిజ్యంపై విస్తారంగా ఉంటుంది. దీంతోబాటు, ధరల స్థిరీకీరణ, బేరసారాల సామర్థ్యం పెరిగి రైతులకు ఉపయోగకారిగా ఉంటుంది. ఏదేమైనా, అసలు అంశం ఆర్థికమంత్రి ప్రకటనలో ఇమడి ఉంది. కేంద్రప్రభుత్వ రాష్ట్రాలతో కలిసి పనిచేస్తూ, వివిధ అంశాల మధ్య సానుకూలత సాధించడానికి చొరవ తీసుకోవాల్సి ఉంటుంది. జాతీయ వ్యవసాయ మార్కెట్ సృష్టించే భావనను గత బడ్జెట్‌లో ప్రస్తావించడం జరిగింది. దీనికి సంబంధించి కార్యాచరణ నివేదికలను కూడా ప్రభుత్వం సమర్పించింది. అందులో "రాష్ట్రాలు ఏపీఎమ్‌సీ చట్టాలను ప్రత్యక్ష మార్కెటింగ్‌కి, కాంట్రాక్ట్ వ్యవసాయానికి, ప్రయివేటు మార్కెట్ల ఏర్పాటుకి సవరించాల్సి ఉండగా, తొమ్మిది రాష్ట్రాలు ఈ దిశగా అమలు చేశాయి. సమానుగుణంగా రాష్ట్రాలను మోడల్ యాక్ట్‌కి అనుగుణంగా తమ చట్టాలను సవరించుకోమని అడగడం జరిగింది".

2014-15 ఆర్థిక సర్వేలో 'ఒక వ్యవసాయ ఉత్పాదనల కోసం ఒక జాతీయ మార్కెట్-కొన్ని అంశాలు, ముందడుగు" శీర్షికన ఎనిమిదో అధ్యాయంలో కర్నాటక రాష్ట్రం నుంచి కేంద్రప్రభుత్వం ఉదహరిస్తూ, "కర్నాటకలో 155 ప్రధాన మార్కెట్ యార్డుల్లో 51, 354 ఉప యార్డులు ఒకే లైసెన్స్ విధానాన్ని అవలంభిస్తున్నాయి. రాష్ట్రీయ ఈ-మార్కెట్ సర్వీసెస్ లిమిటెడ్ (ఆర్‌ఈఎమ్‌ఎస్)ను కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌సీడీఈఎక్స్ స్పాట్ ఎక్చేంజ్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తూ ఆటోమేటెడ్ ఆక్షన్, పోస్ట్ ఆక్షన్ సదుపాయాలను (తూకం, ఇన్‌వాయిస్, మార్కెట్ ఫీజు వసూళ్లు, లెక్కలు) సరుకుల నిధులు సమకూర్చడం, సాంకేతిక పరిజ్ఞానంతో ధరల సమతుల్యత, గోదాముల్లో నిల్వల ఆధారంగా విక్రయాలను కొనసాగిస్తున్నాయి. విడివిడిగా ఉన్న మార్కెట్లను విస్తారమైన భౌగోళిక ప్రాతిపదికన ఏర్పాటు చేయడం ద్వారా మార్కెట్ మౌలిక వసతుల కల్పనా రంగంలోకి ప్రయివేటు పెట్టుబడుల ప్రవేశానికి ఆస్కారం ఏర్పడుతుంది". అప్పుడు మనం ప్రభుత్వానికి కూడా ఇతర రాష్ట్రాల నుంచి ఈ అతి కీలకమైన సంస్కరణను ఆచరణలోకి తీసుకొని రావడం సాధ్యమవుతుంది.

దీంతోబాటు, 2022 సంవత్సరాని కన్నా ముందే గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు కోట్ల గృహ నిర్మాణాల ప్రకటన కూడా అతి పెద్ద సానుకూల అంశంగా ఉండి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టి చేయడానికి దోహదపడుతుంది. అయితే ఈ బడ్జెట్‌లో కొన్ని అతి ముఖ్యమైన ఉప రంగాల గురించి పూర్తిగా విస్మరించడం జరిగింది. రైతులకు వ్యసాయ ఆదాయం పెరగడానికి నిధులు సమకూర్చే మార్గాల గురించి ఆర్థిక మంత్రి సరిగ్గానే ప్రస్తావించారు, అయితే ఫుడ్ ప్రాసెసింగ్ రంగం గురించి ఎందుకనో మౌనం వహించారు. మేక్ ఇండియాపై ప్రభుత్వం అమిత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం ప్రత్యేకించి మేక్ ఇండియా కింద కేంద్ర ప్రభుత్వం ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చినందున ప్రధానమైన సంస్కరణల ప్రకటన కోసం ఎదురు చూసింది. అయితే ఈ బడ్జెట్‌లో ఈ రంగానికి పండ్లు, కూరగాయల శీతల నిల్వల్లో సేవా పన్ను మినహాయింపు మాత్రమే

దక్కింది. "ఈ కీలక రంగానికి అదనపు విలువను సమకూర్చడానికి పండ్లు, కూరగాయల శీతల నిల్వల్లో సేవా పన్నును మినహాయించడం జరిగింద"ని బడ్జెట్ ప్రసంగంలో విత్తమంత్రి ప్రకటించారు. కూరగాయలు, పండ్ల చిల్లర వర్తకం, లేబులింగ్, వాక్సింగ్, మగ్గపెట్టడం, శీతలీకరణకు ముందు సేవా పన్ను మాత్రమే మినహాయిస్తున్నట్లు విశదీకరించారు. రైలు , రోడ్డు మార్గంలో రవాణ అయ్యే ఆహార పదార్థాలపై సేవా పన్నును మినహాయిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే అందులోకి బియ్యం, తృణధాన్యాలు, పిండిపదార్థాలు, పాలు, ఉప్పు వంటివి మాత్రమే వస్తాయి. వ్యవసాయ ఉత్పత్తుల రవాణ మినహాయింపును ప్రత్యేకంగా పేర్కొంటూ, కొనసాగిస్తున్నట్లు బడ్జెట్‌లో ఉదహరించారు. కుళ్లిపోయే ఉత్పాదనల ధరలను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం సమాయత్తం కావడంతో ఈ చర్యలు రైతుల ఆదాయాన్ని పెద్దగా పెంచవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఈ బడ్జెట్‌లో మరో రంగానికి నిరాశజనక పరిస్థితి ఎదురైంది. అదే వ్యవసాయ ఎగుమతులు. ఈ రంగంలో భారతదేశం అగ్రభాగాన ఉండాలి. దీని కోసం ప్రభుత్వం అవసరమైన మద్దతు సమకూర్చాలి. అందుకోసం ఒక దెబ్బకు రెండు పిట్టల్ని కొట్టాలి. దీంతో రైతులకు మంచి ధరతో పాటు, విదేశీ మారక ద్రవ్య నిల్వలు తరిగిపోకుండా ఉంటాయి. అయితే ఈ బడ్జెట్‌లో ఈ ఉప రంగంపై మౌనమే ఎక్కువగా రాజ్యమేలింది.

పంట బీమా సౌకర్యంపై కూడా విత్తమంత్రి మౌనాన్ని ఆశ్రయించారు. శీతల గిడ్డంగులు, గోదాముల ఏర్పాటు వ్యవసాయ మౌలిక సౌకర్యాల కల్పనలో కీలకమై ఉండగా, ఈ రంగంలోకి మల్టీ బ్రాండ్ రిటైల్ మార్కెట్‌తో పాటు విదేశీ పెట్టుబడులను అనుమతించడం చర్చనీయంశమైంది. శీతల గిడ్డంగుల ఏర్పాటు, గోదాముల కల్పన.. వ్యవసాయ ఉత్పాదనలకు పరిరక్షణగా ఉంటూ, మార్కెట్‌లో తమ ఉత్పత్తులకు సరమైన ధరకు బేరమాడే శక్తిని రైతులకు అందిస్తుంది. అందుకని ఈ రంగంలో ఆర్థికమంత్రి నుంచి కొన్ని నిర్దిష్ట ప్రణాళికలను ఆశించడం జరిగింది. అయితే ఆర్ఐడీఎఫ్ కింద చేపట్టే గ్రామీణ మౌలిక వసతుల కల్పనను మినహాయిస్తే, ఈ అంశంపై నిర్దిష్టమైన ప్రకటన విత్తమంత్రి నుంచి వెలువడ లేదు..

క్లుప్తంగా చెప్పాలంటే 2015-16 సాధారణ బడ్జెట్ రైతుల ప్రాథమిక సమస్యలపై, తాగునీరు, వ్యవసాయ రుణాలు, భూసార ఆరోగ్యం, గ్రామీణ మౌలిక సౌకర్యాల కల్పన, మద్దతు ధరపై చక్కటి దృష్టి పెట్టిందనే చెప్పాలి. అయితే పథకాలకు కేటాయించిన నిధులు మాత్రం సరిపడా లేకపోవడమూ, కేంద్ర ప్రభుత్వం అధికాధికంగా రాష్ట్రాలపై ఆధారపడడమూ నిరాశాజనకంగా ఉంది. ఈ కేంద్ర పథకాలపై రాష్ట్రాలు విధాయకంగా నిధులు వెచ్చించే నిబంధనలు లేకపోవడం ఒక లోటుగా ఉండడంతో ఈ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతాయా అన్నది సందేహాస్పదంగా మారింది. పంట భీమా, ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయ ఎగుమతులు, గోదాముల ఏర్పాటు వంటి ముఖ్యమైన రంగాలపై బడ్జెట్‌లో ప్రస్తావన లేకపోవడంతో ఈ రంగ పరిశీలకులు నిరాశకు గురయ్యారు. ■

*64వ పేజీ తరువాయి...*

## చమురు ధరల నిర్ణాయక అంశాలు

1997-2011 మధ్య కాలంలో క్రూడ్ ఆయిల్ ధరల్లో మార్పులకు కారణాలను సప్లై, డిమాండ్ వంటి ఆర్థిక సమతుల్యత ఆధారంగానే విశ్లేషించడం కష్టసాధ్యమైంది. చమురు ధరల పెరుగుదలకు దోహదపడిన మరిన్ని కారణాలను ఈ అధ్యయనం విశ్లేషించాల్సి ఉంటుంది. ఇవాళ్టి వరకు ఈ విశ్లేషణ స్పెకులేషన్ కారణంగా చమురు ధరలు పెరిగాయని సూత్రీకరించలేదు. అయితే స్పెకులేటర్లు ధరల నిర్ణయంలో కీలక పాత్ర పోషిస్తారన్నది మాత్రం నిజం. ఏది ఏమైనా, చమురు ధరల పెరుగుదలో పెరిగిపోయిన స్పెకులేటర్ల పాత్రపై ఏ కొంచమైన ఆధారం లభించలేదనే చెప్పాలి. చమురు ధరల్లో మార్పులు జనవరి, 2997 మరియు డిసెంబర్, 2011 మధ్య పూర్తిగా కేవలం డిమాండ్, సరఫరా మధ్య ఉన్న ప్రాథమిక వ్యత్యాసంగానే అని చెప్పాలి.

భారతదేశంలో, అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు ధరల మార్పిడి కొనసాగడంలో ఈ రోజుల్లో దేశంలో మరీ ముఖ్యంగా చమురు రంగంలో నెలకొన్న పోటీ తత్వం కారణమవుతోంది. ఏది ఏమైనా, భారతదేశంలో సరఫరా వైపు అంశాలే చమురు ధరల్లో మార్పుకు ప్రధాన కారణమవుతుంటే, ఒక సరఫరాదారు నుంచి సమస్య తలెత్తితే మరో సరఫరా దారును వెతుక్కోవడమే ప్రస్తుత సమస్యకు పరిష్కారమవుతుంది. మరో అతి ముఖ్యమైన కారణమేంటంటే, కేంద్ర ప్రభుత్వ విధానం, అంతర్జాతీయ రాజకీయ సంబంధాలు కూడా భారత దేశంలో చమురు ధరల వ్యత్యాసాలకు కారణమవుతున్నాయి. కేంద్ర పెట్రోలియం శాఖ నుంచి ఇటీవలి చమురు ఎపిసోడ్‌లో తేలింది ఏంటంటే భారత్ మార్కెట్‌లో కూడా ధరలను స్పెకులేటివ్ ధోరణులు ప్రభావితం చేస్తున్నాయి. అందువలన, 2015 కేంద్ర బడ్జెట్ నుంచి ప్రభుత్వ ఆధీనంలోని చమురు రంగం ఆశిస్తున్నది ఏంటంటే, చమురు ధరల యంత్రాంగంలో సుస్థిరమైన విధానాన్ని అవలంభిస్తూ, విస్తారంమైన భారతదేశ ఆర్థిక వృద్ధి పెరుగుదలకి చమురు అత్యావశ్యకమైందనీ, సుస్థిర అభివృద్ధి, పురోగతికి ఆయిల్ అత్యవసరమైన సాధనమని గుర్తెరగాలి.

ఈ విశ్లేషణలో అతి ప్రధానమైన పరిష్కారాలు చూపుతున్నది ఏంటంటే, ఒక గిరి గీసిన కాల వ్యవధిలో చమురు మార్కెట్ ఊహాజనిత మార్కెట్ అంచనాల ప్రకారం సుస్థిరంగా ఉండజాలదు. ఆ తదుపరి, స్పెకులేషన్, అధిక ట్రేడిరగ్, పెరిగిన ధరల వ్యత్యాసం వంటి అంశాలు చమురు మార్కెట్ స్పెకులేటివ్ కృత్రిమ వృద్ధిని సూచిస్తున్నట్లు తేలుస్తోంది. ప్రవర్తనా సిద్ధాంత సారాంశాన్ని అనువర్తించి చర్చిస్తే, ప్రాథమిక చోదక శక్తుల కదలికలను పరిశీలించడం సాధ్యం అవుతుంది. మరో ఆశ్చర్యపోనక్కర్లేని అంశం ఏంటంటే, ఈ సిద్ధాంతాల విశ్లేషణా శక్తి... మదుపరుల ప్రవర్తన, అదే విధంగా సుదీర్ఘకాలంగా అనుచిత ధరల కొనసాగింపు వెనకున్న కారణాలను అర్థకం చేసుకోవడానికి దోహదపడుతుంది. ■

*2వ పేజీ తరువాయి...*

- **బంగారం చలామణి**

► భారతదేశం ఏటా 800-1000 టన్నుల బంగారం దిగుమతితో ప్రపంచంలోనే ఒక ప్రముఖ వినియోగదారునిగా ఉంది. భారతదేశంలో 20వేల టన్నుల బంగారం ఉన్నట్టు అంచనా. ఇందులో చాలా బంగారం వాణిజ్యంలో లేదా చలామణిలో కూడా లేదు. ► **బడ్జెట్‌లో ప్రతిపాదనలు...** ► ప్రస్తుతం ఉన్న బంగారం డిపాజిట్ మరియు గోల్డ్ లోన్ స్కీమ్‌లకు ప్రత్యామ్నాయంగా గోల్డ్ మోనటైజేషన్ స్కీం ఏర్పాటు. ఈ నూతన పథకం ద్వారా డిపాజిట్‌దారులు తాము డిపాజిట్ చేసిన బంగారంపై వడ్డీని పొందవచ్చు, అలాగే వ్యాపారులు తమ నగలపై రుణాలు కూడా పొందే అవకాసం ఉంది. బ్యాంకులు మరియు డిలర్లు అయా బంగారాన్ని తిరిగి చలామణి చేయవచ్చు. ప్రత్యామ్నాయ ఆస్తి ఏర్పాటులో భాగంగా సర్వజనీన బంగారం బాండ్‌ల కేటాయింపు. ఈ బాండ్ల ద్వారా నియమిత వడ్డీ కూడా లభిస్తోంది. ► అశోకుని ధర్మ చక్రం ఉన్న ఇండియా గోల్డ్ కాయిన్‌ల ముద్రణ. ఈ బంగారు కాసుల ద్వారా విదేశాలపై ఆధారపడడం తగ్గించవచ్చు. అలాగే దేశీయంగా లభ్యమయ్యే బంగారాన్ని రీసైకిల్ చేయవచ్చు.

- **నల్లదనం అరికట్టడానికి చర్యలు**

► నల్లదనం అరికట్టడానికి సమగ్ర చట్టాన్ని రూపొందించడానికి ప్రతిపాదించారు. ► విదేశీయ ఆస్తుల వివరాలు వెల్లడించకపోతే పదేళ్ల కఠినకారాగార శిక్ష, ఇది క్షమించరాని నేరంగా పరిగణించడంతో పాటు 300 శాతం అపరాధ రుసుం వసూలు చేయడంతో పాటు సెటిల్‌మెంట్ కమిషన్‌ను సంప్రదించే అవకాసం లేకుండా చేస్తారు. ► ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేయకపోవడం/ తక్కువగా చూపడం లాంటి నేరాలకు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష. ► వెల్లడి చేయని విదేశీ ఆదాయంపై పూర్తిస్థాయిలో పన్నులు. ► ఎలక్ట్రానిక్ పద్ధతిలో రిటర్న్ ధాఖలు చేయడంలో కొత్త పద్ధతి ప్రవేశం. దీనిద్వారా అన్ని పత్రాలు సమగ్రంగా ఒకే చోట కేంద్రికరించబడతాయి. ► దేశీయంగా నల్లధనం నియంత్రణకు బినామీ లావాదేవీలు( నియంత్రణ) బిల్లుకు ప్రవేశపెట్టడానికి ప్రతిపాదన. దీని ద్వారా నల్లధనానికి మూలాధారంగా ఉన్న బినామీ పేర్లలో ఉన్న ఆస్తులను జప్తు చేయడం ద్వారా నల్లధనాన్ని నియంత్రించవచ్చు. అపరాధులను శిక్షించవచ్చు. ► ఆస్తుల క్రయవిక్రయాల్లో రూ.20 వేలకు పైబడిన లావాదేవీల్లో నగదు బదిలీని నిషేదించడం. ► లక్షరూపాయలకు పైబడిన కొనుగోల్లలో పాన్ నెంబరు వెల్లడిచేయడం తప్పని సరి. విదేశీ మారకంతో లావాదేవీలు నిర్వహించే సంస్థలు వాటి సమాచారాన్ని తప్పని సరిగా వెల్లడి చేయాలి. నియంత్రణను పటిష్ఠపర్చడానికి సిబిడిటి మరియు సిబిఈసి తమ డాటా బేస్‌లోని సమచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకుంటాయి.

- **స్వచ్ఛ్ భారత్**

కేంద్ర ప్రభుత్వం విధించే అన్ని పన్నుల్లో రెండు శాతం స్వచ్ఛ్ భారత్ సెస్ విధింపు. ఇది ఎప్పటి నుంచి అమలైంది త్వరలో తెలియజేస్తారు. ఈ సెస్ విధింపు ద్వారా వచ్చిన ఆదాయం స్వచ్ఛ్ భారత్ పనులకు వినియోగిస్తారు. అలాగే క్లీన్ ఎనర్జీ సెస్ క్రింద బొగ్గు లిగ్నెట్ తదితరాలపై విధిస్తున్న సెస్‌ను ప్రతి టన్నుకు రూ. వంద నుంచి రూ.2 వందలకు పెంపు. పారిశ్రామిక అవసరాలకు కాకుండా వినియోగించే ఎథైలిన్ పాలిమర్స్‌తో తయారయ్యే సంచులపై పన్ను 12 నుంచి 15 శాతానికి పెంపు.

- **జామ్ ( జన్‌ధన్ యోజన, ఆధార్ మరియు మొబైల్) త్రయం**

► ఈ జామ్ త్రయం ద్వారా పారదర్శకంగా, అవినీతి లేని విధంగా , పక్కదోవ పట్టని విధంగా సబ్సిడీలను లక్షిత పేదవారికి అందించడం ద్వారా వారికి ఆర్థిక లక్ష్యాలకు పరిపూర్ణత కల్పించడం. డిసెంబర్,2014 నాటికి 720 మిలియన్ల మందికి ఆధార్ సంఖ్యలను అందజేశారు. డిసెంబర్,2015 నాటికి ఒక బిలియన్ మందికి ఆధార్ సంఖ్యలు కేటాయించడానికి సంకల్పించారు. ఆధార్ సంఖ్యలను బ్యాంక్ ఖాతాలతో అనుసంధానించడం ద్వారా నగదు బదిలీ సాధ్యపడుతుంది. జన్‌ధన్ యోజన ద్వారా ఈ బ్యాంక్ అకౌంట్లు మరింత పెరిగే అవకాసం ఉంది. 9.75 కోట్ల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నగదు బదిలీ ద్వారా గ్యాస్ సబ్సిడీ జమచేయడం జరిగింది. రెండు ప్రత్యామ్నాయ బదిలీ విధానాల ద్వారా అంటే ఒకటి మొబైల్ మనీ -ద్వారా 900 మిలియన్ సెల్‌ఫోన్ వినియోగదారుల్లో 600 మిలియన్ యూనిక్ యూజర్ల ద్వారా నేరుగా నగదు బదిలీ యంత్రాగం రూపకల్పన. దీని ద్వారా పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు నగదు బదిలీ ప్రయోజనం. చాలా సెల్‌ఫోన్ ఆపరేటర్లు మొబైల్ నగదు బదిలీకి పేమెంట్ బ్యాంక్‌కు ధరఖాస్తు చేస్తుండడంతో ఆధార్ ఆధారిత నగదు బదిలీకి ఒక చక్కని వేదిక ఏర్పడుతోంది. పోస్టాఫీసు వ్యవస్థ-భారతదేశం లక్షా 55 వేల 15 పోస్టాఫీసులతో (ఇందులో 89.76 శాతం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి) ప్రపంచంలోనే పెద్ద వ్యవస్థగా ఉంది. పోస్టాఫీసు (నగదు బదిలీ లేదా సాధారణ బ్యాంక్) ఆధార్ ఆధారిత లబ్ధిబదిలీ చేయడానికి వినియోగపడుతోంది. ఐఎఫ్ఎస్‌సి కోడ్ కేటాయించడం ద్వారా పోస్టాఫీసులు బ్యాంకుల వలే ఆధార్ ఆధారిత అకౌంట్లు జారీ చేయగలవు.

Publishing date 19th March 2015, posted on 24- 25 March 2015
Yojana (Telugu) March 2015 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2015-17


# విజ్ఞాన ప్రదాయిని యోజన మాస పత్రికకు చందాదారునిగా చేరండి.




వివరాలకు
**ఎడిటర్,**
**యోజన** (తెలుగు)
10-2-1, ఎఫ్.డి.సి. కాంప్లెక్స్
మహావీర్ హాస్పిటల్ ఎదురుగా
ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్ - 500 028.
ఫోన్ : 23310162, 23315288
e-mail : yojana_telugu@yahoo.co.in

**చందా వివరాలు**
1 సంవత్సరానికి - రూ. 100
2 సంవత్సరాలకు - రూ. 180
3 సంవత్సరాలకు - రూ. 250

ప్రచురణల విభాగం విక్రయ కేంద్రం చిరునామా
**పబ్లికేషన్ డివిజన్ సేల్స్ ఎంపోరియం**
ఫస్ట్ ఫ్లోర్, బ్లాక్ - 4, గృహకల్ప కాంప్లెక్స్
ఎం.జె. రోడ్, నాంపల్లి, హైదరాబాద్ -1
ఫోన్ నెం. : 040 - 24605383


Printed and Published by Mrs. Sadhana Rout, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288